09-03Pg1fV:Layout 1 3/9/23 12:06 AM Page 1




తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త




epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం : fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

9-3-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 37, పేజీలు : 10+6 వెల : 6.50



10-03Pg2exHMNWJQE:Layout 1 3/10/23 12:23 AM Page 1






అహ్మదాబాద్‌లో గురువారం భారత్, ఆస్ట్రేలియా నాలుగవ టెస్ట్ మ్యాచ్‌కు వచ్చిన ఉభయ ప్రధానులు మోదీ, అల్బెనీస్

# ఒకరిద్దరి చేతుల్లోనే దేశ సంపద

## భారీ బహిరంగసభలో ఛత్తీస్‌గఢ్ సిఎం భూపేష్ భగేల్

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త :** కేంద్రంలోని బిజెపి పాలనలో దేశ సంపద ఒకరిద్దరి చేతుల్లోకే వెళ్లిందని ఛత్తీస్‌ఘడ్ ముఖ్యమంత్రి భూపేష్ భగేల్ విమర్శించారు. నిరంకుశ పాలన నుంచి పేదలు, రైతులు, నిరుద్యోగులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు విముక్తి కలగాలని తెలిపారు. ప్రజా సంక్షేమ తెలంగాణ ఏర్పాటు దిశగా కాంగ్రెస్‌పార్టీ అడుగులు వేస్తోందన్నారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పాదయాత్ర 23వ రోజు కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో గురువారం కొనసాగింది. కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో భారీ బహిరంగ సభను కాంగ్రెస్ పార్టీ నిర్వహించింది. ఈ భారీ బహిరంగ సభలో ఛత్తీస్ ఘడ్ సిఎం భూపేష్ భగేల్, కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్, ఏఐసిసి రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి మాణిక్ రావ్ ఠాక్రే, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, ఎంపి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, సిఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, కరీంనగర్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ బహిరంగ సభలో సిఎం భూపేష్ భగేల్ మాట్లాడుతూ తెలంగాణ వచ్చినా నిరుద్యోగులకు ఎలాంటి ఉపాధిఅవకాశాలు లభించలేదన్నారు. కెసిఆర్ కుటుంబానికి మాత్రం తెలంగాణలో ఉపాధి లభించిందని ఎద్దేవా చేశారు. కుటుంబ పాలనకు బిఆర్ఎస్ పార్టీ మోడల్‌గా మారిందన్నారు. ఛత్తీస్‌ఘడ్‌లో రైతులకు మద్దతు ధర కల్పించి వారి జీవితాల్లో కాంగ్రెస్ వెలుగులు నింపిందన్నారు. దేశ, రాష్ట్రాల భవిష్యత్తు ప్రజల చేతుల్లోనే ఉంటున్నారు. కాంగ్రెస్ పార్టీ దేశంలో, రాష్ట్రాల్లో అధికారంలోకివస్తే అన్ని వర్గాల ప్రజలకు, నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందన్నారు. ఏఐసిసి రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి మాణిక్ రావ్ ఠాక్రే మాట్లాడుతూ సోనియాగాంధీ కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో తెలంగాణ ఇస్తానని మాట ఇచ్చి నిలబెట్టుకున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సబ్బండ వర్గాలు అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతోనే తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారన్నారు. బడుగు, బలహీన వర్గాలను ముందుకు తీసుకెళ్లేందుకు సోనియా తెలంగాణ ఇచ్చారన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో ఎక్కడ చూసినా అన్యాయాలు, అక్రమాలే కనిపిస్తున్నాయన్నారు. దేశంలో మోదీ, రాష్ట్రంలో కెసిఆర్‌లు ఇద్దరూ దొందూ దొందే అని ఎద్దేవా చేశారు.

# విశ్వనగరంగా విజయవాడ

≫ అవగాహన కల్పించే పలు అంశాలతో అందుబాటులో ఉంటుందన్నారు.కులరహిత సమాజం కోసమే బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు.భారత దేశాన్ని విశ్వవ్యాప్తంగా అత్యంత శ్రేష్టంగా ఎదిగేందుకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చర్యలు తీసుకున్నారన్నారు.రాజ్యాంగ రచనల్లో ఆయన ఆయా ప్రాధాన్యతాంశాలగా అభివృద్ధికి సూచించిన మార్గదర్శకాలు దేశం అభివృద్ధి చెందుతూనే దోహదం చేస్తాయన్నారు.కులరహిత సమాజాన్ని తన రాజ్యాంగరచన ద్వారా దేశంలో నెలకొల్పేందుకు బాబా సాహెబ్ స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. ఆయన స్ఫూర్తితోనే పేదరిక నిర్మూలన అంతిమ లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలన్నీ ఆదర్శనీయంగా తీసుకున్నాయన్నారు. రాష్ట్రం అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీల కోసం ప్రత్యేకంగా సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామన్నారు.మహిళలకు అన్ని విధాలుగా ప్రయోజనం చేకూర్చే కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. అంబేద్కర్ స్ఫూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ వర్గాల ప్రజలకు కలరాయదారని ప్రయత్నించే ఆరాచకశక్తులను అత్యంత కఠినంగా చర్యలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.దళిత,ఆదివాసీ వర్గాలకు వ్యతిరేకంగా నేరాలకు పాల్పడే వారు ఎవ్వరైనప్పటికీ ఉపేక్షించేది లేదని తెలిపెపారు.ఎస్సీ,ఎస్టీ చట్టానికి సంబంధించి రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా పోలీసుశాఖ కఠిన నిర్ణయాలు తీసుకుందన్నారు.తప్పుచేసిన వారు తమ వారైనా సరే.సంబంధిత పోలీసు అధికారులపై ఆ శాఖ అత్యంత కఠినంగా చర్యలు తీసుకుందన్నారు. అణగారిన వర్గాల పోలీసుల దగ్గరకు వెళ్లినా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎస్సీ,ఎస్టీ అత్యాచార హత్యకు గురైన వారి కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తున్నామన్నారు.రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టపరిధిలో 15శాతం వరకు కేసులు తగ్గాయన్నారు. తమ ప్రభుత్వం అణగారిన వర్గాలకు అండగా నిలుస్తోందన్నారు.ఎన్నికల ప్రణాళికల్లో ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నామన్నారు. ఎస్సీలకు, ఎస్టీలకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకునే స్థితిలో ప్రభుత్వం లేదన్నారు. కింది వర్గాలపట్ల గత ప్రభుత్వం చులకనగా వ్యవహరించిందన్నారు.అయితే తమ ప్రభుత్వం బలహీన, బడుగు వర్గాలను ఎవ్వరెన్ని ఆర్భాటలు సృష్టించిన ఆదుకుంటుం దన్నారు. డిప్యూటీ సిఎం కొట్టు సత్యనారాయణ, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, సాంఘిక సంక్షేమశాఖా మంత్రి మెరుగు నాగార్జున, పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, పురపాలక పట్టణాభివృద్ధిశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి, ప్లానింగ్ ఎక్స్ అఫిషియో సెక్రటరి జి.విజయ్‌కుమార్, సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టర్ హర్షవర్ధన్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, ఏపీఐఐసీ వీసీ అండ్ ఎండీ జి,సృజన,విజయవాడ మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# నేడు హైదరాబాద్‌లో బిజెపి భరోసా దీక్ష

**హైదరాబాద్ మార్చి 9 ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ మహిళా గోస- బిజెపి భరోసా పేరుతో మరో దీక్షకు సిద్ధమైంది. సిఎం కెసిఆర్ పాలనలో మహిళలకు జరుగుతున్న అన్యాయాలను ఎండగట్టడంతో పాటు గత తొమ్మిది సంవత్సరాలలో కెసిఆర్ కుటుంబం మహిళలకు చేసినమోసాలను, ద్రోహాన్ని తెలంగాణ సమాజంతో పాటు యవత్ దేశానికి తెలిసేలా చేయడమే లక్ష్యంగా ఈ దీక్ష చేపట్టేందుకు శ్రీకారం చుట్టింది. గురువారంన గ్రేటర్ హైదరాబాద్‌కు చెందిన మహిళా మోర్చా నేతలతో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మహిళా గోస బిజెపి భరోసా దీక్ష చేయాలని నిర్ణయించారు. పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ, జాతీయ కార్యవర్గ సభ్యురాలు విజయశాంతితో పాటు మహిళా మోర్చా నాయకులంతా ఈ దీక్షలో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ 2014 నుండి కెసిఆర్ కుటుంబంమే అధికారంలో ఉందన్నారు.

అంతకుముందు యుపిఎ హయాంలో కెసిఆర్ కేంద్ర మంత్రిగా పనిచేశారన్నారు. కానీ ఏ రోజు మహిళా బిల్లుపై నోరు మెదపలేదన్నారు. పార్లమెంటులో మహిళా బిల్లుపైగానీ, మహిళా సమస్యలపైగానీ స్పందించలేదన్నారు.

# మళ్లీ అరెస్టు

≫ జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. తన సహచరుడిని జైలులోనే ఉంచాలన్న ఏకైక లక్ష్యంతోనే ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులతో కేంద్రం అరెస్టులుచేయిస్తోందని ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ ఆరోపించారు. మనిష్ సిసోడియాను ముందు సిబిఐ అరెస్టుచేసింది. ఆనాటికి సిబిఐ ఎలాంటి ఆధారాలు సేకరించలేకపోయింది. దాడుల్లోకూడా ఆయనవద్ద ఎలాంటి నగదును రాబట్టలేక పోయింది. అయితే శుక్రవారం ఆయన అరెస్టుకేసులో బెయిల్ పిటిషన్ విచారణకు వస్తోంది. మనీష్ శుక్రవారం ఎట్టిపరిస్థితుల్లోను విడుదలవుతారన్న నమ్మకం కేజ్రీవాల్ వ్యక్తంచేసారు. అందువల్లనే గురువారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్టు చేసారని కేజ్రీవాల్ ఆరోపించారు.



రాష్ట్రపతి ముర్ముకు విమానాశ్రయంవద్ద స్వాగతం పలుకుతున్న పంజాబ్ సిఎం మాన్, తదితరులు

# సందడే సందడి..

≫ వచ్చేసారు. మ్యాచ్‌లో టాస్ ఓడిన భారత్ జట్టుకి మోడీ స్టేడియంలో ఉన్నపుడే ఆసీస్ ఫస్ట్ వికెట్‌తీసే ఛాన్స్ వచ్చింది. కానీ వికెట్ కీపర్ కెఎస్‌భరత్ ఆవికెట్‌ను చేజార్చాడు. ఫాస్ట్‌బౌలర్ ఉమేష్ యాదవ్ బౌలింగ్‌లో ఓపెనర్ ట్రావిస్ హెడ్ ఇచ్చిన క్యాచ్‌ని భరత్ నేలపాలుచేసాడు. దాంతోమోడీ నిరాశతో స్టేడియం బయటికి వెళ్లిపోయారు. మ్యాచ్‌కి ముందు భారత ఆటగాళ్లను ప్రధానిమోడీకి కెప్టెన్ రోహిత్‌శర్మ పరిచయం చేయగా రోహిత్‌కి టీమిండియా టెస్టు క్యాప్‌ని మోడీ అందచేసారు. కాగా స్టేడియంకు వచ్చిన ఇద్దరుప్రధానులను బిసిసిఐ ఘనంగా సత్కరించింది. బిసిసిఐ తరపున అధ్యక్షుడు రోజర్‌బిన్నీ ఆసీస్ ప్రధానికి ప్రత్యేక మెమోంటోను అందచేసారు. బిసిసిఐ కార్యదర్శి జైషా ప్రధాని మోడీకి జ్ఞాపికను అందించారు. ఇరుదేశాలమధ్య 75 ఏళ్ల స్నేహబంధానికి గుర్తుగా ఇరువురుప్రధానులు గురువారం మోతేరా స్టేడియంలో సందడిచేసారు. మ్యాచ్‌కు ముందు ఇరుదేశాలప్రధానులు ఇరుజట్ల కెప్టెన్లకు కెప్టెన్సీ టోపీలను అందచేసారు. రెండుజట్లలోని సభ్యులను ఇరుదేశాల ప్రధానమంత్రులకు జట్టు కెప్టెన్లు పరిచయంచేసారు.

# చేనేతల సమస్యలు పరిష్కరిస్తాం

≫ తరం ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో చేనేతలకు అభివృద్ధి శూన్యం అన్నారు. 50ఏళ్లు నిండిన ప్రతి చేనేత కార్మికునికి పెన్షన్ మంజూరు చేస్తామన్నారు. మూడు సంవత్సరాల 9నెలల జగన్ పాలనలో చేనేతల సంక్షేమాన్ని ముఖ్యమంత్రి పూర్తిగా విస్మరించారన్నారు. చేతగాని ప్రభుత్వంలో చేనేతలు పడుతున్న కష్టాలు కళ్లారా చూస్తున్నామన్నారు. నేతన్న నేస్తం పేరుతో కార్మికులకు కడుపుకొడుతున్నారన్నారు. ఈ పథకం ద్వారా 90శాతం మంది కార్మికులకు అనర్హత పేరుతో నేతన్న నేస్తానికి మంజూరు చేయడం లేదన్నారు. రాష్ట్రంలో 12లక్షల మంది చేనేతలు ఉంటే కేవలం 86వేలమందికి మాత్రమే నేతన్ననేస్తం ఇవ్వడం పట్ల ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి అధికారంలోకి రాగానే కార్మికుల కోరిక మేరకు నీరుగట్టువారిపల్లె పట్టుచీరలకు బ్రాండ్ ఉండేలా గుర్తింపు తెస్తామన్నారు. గతంలో చంద్రబాబునాయుడ ఇచ్చిన పథకాలన్నీ జగన్ ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. ముఖ్యంగా చిత్తూరు, అన్నమయ్య జిల్లాలో మంత్రి పెద్దిరెడ్డిరామచంద్రారెడ్డి, ఎంపి మిథున్‌రెడ్డిలు భూ కబ్జాలకు పాల్పడుతూ దోచుకోవడమే పనిగా పెట్టుకొన్నారన్నారు. డీజల్, పెట్రోల్ ధరలతో పాటు నిత్యవసర ధరలు ఆకాశానంటుతున్నాయన్నారు. అనంతరం ముస్లిం మైనార్టీలు, వాల్మీకి భోయలు, పాల ఏకరి సంఘం నాయకులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. ఎన్నో ఏళ్ళుగా ఎస్‌టి రిజర్వేషన్ కోసం పోరాడుతున్న వాల్మీకుల సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. 2024ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రాగానే అందరి సమస్యలు చేపట్టడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపి అభ్యర్థి గంటా నరహరి, మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, తెలుగుయువతరాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు, టిడిపి నాయకులు శ్రీరామనేని జయరామ్‌నాయుడు, రాటకొండ బాబురెడ్డి, డిఆర్.తులసీప్రసాద్, బోడిపాటి శ్రీనివాస్, ఎస్ఎ.మస్తాన్, ఆర్‌జె.వెంకటేష్, మార్పూరి సుధాకర్‌నాయుడు, భవాని ప్రసాద్, మోడెం సిద్దప్ప,పఠాన్‌ఖాదర్‌ఖాన్ అధికసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 13,995 పోస్టులు ఖాళీ

≫ చేస్తోంది. ఆ దిశలో ఆయా శాఖల ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసింది.ఈ సందర్భంలోనే ఖాళీగా ఉన్న సుమారు 15 వేల పోస్టుల్లో పశుసంవర్ధకశాఖ సహాయకుల పోస్టులు 4,765,ఉద్యానశాఖ సహాయకుల పోస్టులు 1496,ఎనర్జీ అసిస్టెంట్లు 1127 పోస్టులు,మహిళా పోస్టులు 1,092, గ్రామ సర్వేయర్ అసిస్టెంట్లు 982, పంచాయతీ అసిస్టెంట్లు 731,సంక్షేమ-విద్య అసిస్టెంట 543,వార్డు సౌకర్యాల అసిస్టెంట్ 459,వార్డు ప్లానింగ్ సెక్రటరీ 436 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.ఈ ఖాళీలన్నింటిపైన ప్రభుత్వం దృష్టి పెట్టింది.వీటన్నింటికి భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చే దిశలో చర్యలు తీసుకోవాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించింది.

# భాస్కర్ అరెస్టు

≫ లున్నాయి,ఈ స్కామ్‌లో జివిఎస్‌భాస్కర్ ప్రధాన పాత్రను పోషించారని సిఐడి దర్యాప్తులో వెల్లడించింది. టిడిపి ప్రభుత్వం సీమెన్స్ కంపెనీ ముసుగులో డొల్ల కంపెనీలతో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందం రూపకల్పనలో భాస్కర్ కీలకంగా వ్యవహరించినట్లు అభియోగం.సీమెన్స్ ఇండియా లిమిటెడ్‌కు అప్పట్లో ఎండీగా ఉన్న సుమన్ బోస్‌తో కుమ్మక్కై అప్పటి ప్రభుత్వంలోని కీలక వ్యక్తులు ఎంవోయూ కుదుర్చుకున్నట్లు ఆరోపణలున్నాయి.ఈ తంతు అంతా భాస్కరే నడిపారని సీఐడీ అభియోగం,ఇక ప్రాజెక్ట్ వ్యయాన్ని థర్డ్‌పార్టీ పరిశీలన నేపంతో సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూల్స్ డిజైన్(సీఐటీడీ)కు నివేదించారు.ఇక్కడ కుడా భాస్కర్ సహా నిందితులతో కలిసి అనుకూల నివేదిక తెప్పించుకున్నారని సిఐడి అభియోగం, భాస్కర్ తన కుట్రను నడిపేందుకు వీలుగా భార్య అపర్ణను ఎపీఎస్ఎస్‌డీసీగా తీసుకున్నారు. ఆమెద్వారా స్కామ్ నడిపించారు. ఈ స్కామ్‌లో ప్రధాన నిందితుడిగా ఉన్న గంటా సుబ్బారావుతో భాస్కర్ స్కామ్ నడిపించారని సీఐడీ వాధిస్తోంది. ప్రస్తుతం నోయిడా నుంచి భాస్కర్‌ను సిఐడి విజయవాడ తరలిస్తుంది. ఇదే కేసులో మూడు రోజుల కితమే ఇదే కేసులో సిఐడి మాజీ ఐఆర్డీఎస్ ఆఫీసర్ అర్జా శ్రీకాంత్‌ను విచారణకు రావాలని ఆదేశించింది.దాంతో ఆయన నేడు విచారణకు హాజరయ్యారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు ఐక్య సంఘటన!

≫ జరిగే ఎన్నికల్లో టిడిపి మద్దతు దారులు మొదటి ఓటును టిడిపి అభ్యర్థికి వేసి రెండో ప్రాధాన్యత ఓటును పిడిఎఫ్ అభ్యర్థికి నాగరాజుకు ఓటు వేయాలని ప్రతిపాదిస్తున్నారు. అదే విధంగా పిడిఎఫ్ మద్దతు దారులు మొదటి ప్రాధాన్యత ఓటును పిడిఎఫ్ అభ్యర్థి నాగరాజుకు వేసి, రెండో ప్రాధాన్యత ఓటును టిడిపి అభ్యర్థి రాంగోపాల్‌రెడ్డికి వేయాలని ప్రతిపాదిస్తున్నారు. ఈ ప్రతిపాదనలు కార్యరూపంలోకి తీసుకొచ్చేందుకు ఉపాధ్యాయ, వామపక్ష నాయకులు టిడిపి ముఖ్యులతో చర్చిస్తున్నారు. ఈ ప్రతిపాదనలు ఏ మేరకు సక్సెస్ అయి ఐక్య సంఘటన ఏర్పడుతుందో వేచి చూడాలి. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో ఐక్య సంఘటన తరహాలో ప్రయత్నాలు జరుగుతున్నాయి. టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చన్నాయుడు ఇటీవల కాలంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎపిటిఎఫ్(257) అభ్యర్థులకు అధికారికంగా మద్దతు ప్రకటించారు. ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ స్థానానికి ఎపిటిఎఫ్ తరుపున పోటీ చేస్తున్న డా.వేపాడ చిరంజీవిరావుకు, పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ స్థానానికి ఏపిటిఎఫ్ తరుపున పోటీ చేస్తున్న ఎల్‌సి.రమణారెడ్డికి టిడిపి మద్దతు ప్రకటిస్తున్నట్లు అచ్చెన్నాయుడు ఓ ప్రకటన విడుదల చేశారు. ఇటీవల చిత్తూరులో జరిగిన సమావేశంలో ఎల్‌సి రమణారెడ్డికి టిడిపి నాయకుల సమక్షంలోనే మద్దతు ప్రకటించారు. అదే విధంగా పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏపిటిఎఫ్ (257) తరుపున పోటీ చేస్తున్న ఒంటేరు శ్రీనివాసరెడ్డికి కూడా టిడిపి బహిరంగంగానే మద్దతు ప్రకటించింది. ఈ విధంగా రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలకుండా టిడిపి సన్నాహాలు చేస్తోంది. అయితే కొన్ని ప్రాంతాల్లో ఐక్య సంఘటన ఏర్పడేందుకు వ్యతికిస్తున్న సందర్భాలు ఉన్నట్లు సమాచారం. ముఖ్యంగా అనంతపురం, కడప, కర్నూలు జిల్లా ఓటర్లు ఉన్న పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎన్నికల్లో కొంత ప్రతిష్టంభన ఏర్పడుతున్నట్లు తెలియ వచ్చింది. పశ్చిమ రాయల సీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానం పరిధిలో కొందరు ఏపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు ఐక్య సంఘటన ఏర్పాటు ప్రతిపాదనకు వ్యతిరేకిస్తున్నట్లు తెలియ వచ్చింది.

ఎన్నో ఏళ్ల పోరాట చరిత్ర ఉన్న ఏపిటిఎఫ్ ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓ రాజకీయ పార్టీకి బహిరంగంగా మద్దతు ఇవ్వడం సాధ్యం కాదని చెబుతున్నట్లు తెలిసింది. ఈ విధంగా టిడిపి, పిడిఎఫ్ ఏపిటిఎఫ్ మధ్య ఓట్లు చీలకుండా ఐక్య సంఘటన ఏర్పాటు అయ్యేందుకు ప్రయత్నాలు జరుగుతున్నార అక్కడక్కడ ప్రతిష్టంభన ఏర్పాడుతోంది. చర్చల ద్వారా కొలిక్కి తీసుకురావాలని టిడిపి, వామపక్ష పార్టీల నతేలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే సినీ నటుడు పవన్‌కళ్యాణ్ నేతృత్వంలోని జనసేన కూడా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలరాదన్న కారణంతో రాష్ట్రంలో పిడిఎఫ్ అభ్యర్థులకు మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర నాయకులు నాదెండ్ల మనోహర్ కూడా ఒక ప్రకటనలో ప్రకటించడం గమనార్హం. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలకుండా ఐక్య సంఘటన ఏర్పడితే ప్రతిపక్షాలు సక్సెస్ అయినట్లేనని ఇది అధికార వైసీపీకి పెద్ద షాక్ లాంటిదేనని పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు. ఈ నెల 13వ తేదిన రాష్ట్రంలో తూర్పు, పశ్చిమ రాయలసీమ, ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు, తూర్పు, పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ శాసనమండలి స్థానాలకు మొత్తం ఐదు చోట్ల ఎన్నికలు జరుగు తున్నాయి. ఈ ఐదు స్థానాల్లో అధికార వైసిపి ఒంటరి పోరుకు సిద్ధమై తమ అభ్యర్థులను బరిలోదించి ఎన్నికల్లో సత్తా చాటాలని చూస్తోంది. ఇందుకు వైఎస్సార్సీ సర్వశక్తులు ఒడ్డుతోంది. ఈ ఎన్నికల్లో విజయం సాధించాలని ఒకవైపు వైఎస్సార్సీ జోరుగా ప్రయత్నాలు చేస్తుంటే.. ! ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీల కుండా ఐక్య సంఘటన ద్వారా సత్తా చాటాలని టిడిపి, జనసేన, వామపక్ష పార్టీలు ఎత్తులకు పైఎత్తులు వేస్తున్నాయి. గ్రాడ్యుయేట్లు, ఉపాధ్యాయ ఓటర్లు ఎవరివైపు మొగ్గు చూపుతారో వేచి చూడాల్సిందే.

### SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:09/03/23

| DAY - SINGAM SERIES Dr No:177 | DAY - KUIL SERIES Dr No:177 |
|---|---|
| 1st Prize Rs.100000/- 252816 | 1st Prize Rs.100000/- 189935 |
| 2nd Prize Rs.7000/- 56013 | 2nd Prize Rs.7000/- 38894 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06006 08264 22223 44736 44898 | 05292 10976 19143 25240 40050 |
| 69987 75552 83297 92522 95621 | 44000 49793 59404 91762 96430 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0876 2234 4039 4090 6365 6953 8826 | 1324 1540 1944 4135 5093 5714 8899 |
| 8874 9359 9822 | 9409 9694 9726 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1156 1647 3951 4840 5571 5959 6066 | 0399 0703 1700 2994 3826 3834 4347 |
| 6082 7343 9993 | 8272 8587 9882 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0211 1330 2882 4613 6335 7745 9008 | 0115 1592 3358 4871 6241 8287 9259 |
| 0238 1658 2891 4669 6474 7762 9282 | 0118 1623 3414 4919 6279 8321 9288 |
| 0350 1686 2898 4767 6665 7766 9435 | 0288 1749 3441 5049 6294 8356 9484 |
| 0483 1734 3103 4790 6744 7801 9580 | 0342 1816 3510 5072 6305 8449 9494 |
| 0621 1815 3275 4791 6745 7844 9693 | 0587 1952 3987 5082 6353 8474 9522 |
| 0636 1862 3288 4792 6747 8004 9694 | 0635 1966 4103 5134 6385 8680 9554 |
| 0660 1987 3299 4867 6776 8006 9794 | 0645 2242 4159 5201 6484 8690 9654 |
| 0737 2106 3307 4940 7130 8103 9850 | 0742 2301 4189 5324 6767 8697 9880 |
| 0862 2168 3329 5079 7356 8425 9875 | 1015 2358 4379 5570 6786 8749 9903 |
| 1056 2233 3501 5516 7358 8432 9933 | 1127 2363 4392 5588 6984 8759 9997 |
| 1070 2523 3534 5582 7421 8464 | 1214 2496 4419 5653 7073 8781 |
| 1081 2544 3610 5596 7429 8482 | 1304 2756 4512 5837 7253 8871 |
| 1109 2600 3690 5605 7431 8514 | 1358 2851 4567 5839 7316 8909 |
| 1195 2664 4025 6007 7465 8597 | 1421 2940 4789 5974 7367 8940 |
| 1303 2866 4068 6325 7498 8811 | 1457 3057 4869 6233 7602 9211 |

### ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:09/03/23

| DAY - ROSA SERIES Dr No:177 | DAY - DEAR SERIES Dr No:177 |
|---|---|
| 1st Prize Rs.100000/- 451748 | 1st Prize Rs.100000/- 637392 |
| 2nd Prize Rs.7000/- 68884 | 2nd Prize Rs.7000/- 39865 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02383 10417 11520 13991 32016 | 16113 25226 26316 31286 37529 |
| 35975 44460 47123 60989 98790 | 78177 81867 83980 87397 94776 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0985 1845 2450 2591 4316 4786 5341 | 0957 2633 2957 4105 4139 4650 6131 |
| 7357 7832 9375 | 7587 9310 9785 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0145 2538 3006 4035 4736 7226 8553 | 0133 0475 3778 4066 4567 6082 6513 |
| 9913 9949 9986 | 8017 9066 9533 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0055 1570 2785 5130 6670 7634 9557 | 0120 1784 3602 5136 6722 8146 9373 |
| 0144 1577 2922 5329 6712 7650 9560 | 0181 2053 3616 5187 6765 8275 9515 |
| 0301 1734 2951 5362 6863 8029 9605 | 0294 2116 3634 5460 6809 8296 9519 |
| 0547 1819 3214 5673 6906 8265 9615 | 0337 2189 4058 5580 6837 8419 9561 |
| 0592 2106 3236 5696 6914 8341 9628 | 0686 2332 4079 5663 7015 8558 9622 |
| 0705 2115 3579 5852 6939 8380 9629 | 0703 2436 4152 6041 7193 8651 9702 |
| 0736 2211 3768 5883 7026 8502 9638 | 0723 2615 4187 6121 7243 8680 9852 |
| 0793 2314 3806 5958 7127 8519 9768 | 0740 2663 4203 6185 7341 8733 9898 |
| 0835 2447 3832 5989 7137 8982 9789 | 0748 2927 4354 6324 7378 8819 9904 |
| 1012 2475 3860 5997 7138 9069 9960 | 0785 2947 4536 6411 7428 8941 9972 |
| 1164 2551 3912 6112 7165 9153 | 0965 3013 4587 6468 7488 9070 |
| 1350 2597 4340 6233 7436 9222 | 0994 3147 4609 6539 7623 9141 |
| 1423 2610 4436 6384 7455 9303 | 1046 3318 4674 6555 7632 9318 |
| 1433 2675 4495 6448 7507 9424 | 1049 3359 4794 6585 7925 9351 |
| 1555 2783 5058 6549 7579 9527 | 1077 3375 4841 6638 8131 9359 |

### THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:09/03/23

| DAY - THANGAM SERIES Dr No:177 | DAY - VAIRAM SERIES Dr No:36 |
|---|---|
| 1st Prize Rs.100000/- 156324 | 1st Prize Rs.50000/- 469587 |
| 2nd Prize Rs.7000/- 37848 | 2nd Prize Rs.7000/- 58467 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10656 36440 44718 64743 67735 | 01241 12338 15739 35542 37162 |
| 67979 78863 87501 88898 91375 | 42848 42898 43984 46532 71302 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 3499 3953 4178 4787 7287 7956 9256 | 0109 3322 3457 4520 4904 4995 6484 |
| 9424 9631 9916 | 6624 7683 7697 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 3469 4099 4156 4336 5579 5898 6251 | 1250 2759 4414 4772 5534 6047 6553 |
| 6984 7922 8464 | 7018 7040 7689 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0119 2079 3507 4421 5510 7025 8913 | 0031 1191 2999 4392 5381 6921 8809 |
| 0164 2222 3692 4530 5774 7028 8926 | 0126 1233 3010 4393 5637 6943 9262 |
| 0268 2267 3710 4651 5833 7039 9132 | 0236 1572 3159 4404 5670 7083 9278 |
| 0548 2329 3719 4756 5837 7257 9206 | 0244 1627 3423 4436 5812 7170 9510 |
| 0550 2425 3774 4831 5992 7430 9281 | 0248 1698 3605 4443 5900 7176 9642 |
| 0608 2491 3884 4968 6052 8068 9575 | 0258 1839 3630 4456 5966 7274 9659 |
| 0614 2603 3894 5056 6101 8111 9616 | 0397 1977 3646 4700 5986 7384 9672 |
| 0835 2699 4026 5105 6137 8166 9761 | 0589 2141 3654 4847 6051 7650 9894 |
| 0894 2743 4114 5137 6222 8179 9812 | 0645 2252 3808 4925 6232 7878 9949 |
| 1073 2917 4131 5235 6271 8188 9894 | 0713 2400 3833 4930 6449 7956 9988 |
| 1180 3260 4166 5387 6467 8260 | 0937 2462 4017 4935 6540 8001 |
| 1324 3344 4172 5403 6508 8330 | 0974 2677 4061 4973 6547 8019 |
| 1413 3379 4264 5411 6816 8364 | 1137 2756 4211 5047 6621 8097 |
| 1928 3436 4278 5462 6956 8484 | 1170 2781 4337 5183 6893 8654 |
| 2078 3473 4330 5484 6987 8772 | 1180 2836 4372 5204 6906 8718 |

### NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:09/03/23

| DAY - NALLANERAM SERIES Dr No:177 | DAY - MANI SERIES Dr No:36 |
|---|---|
| 1st Prize Rs.50000/- 335112 | 1st Prize Rs.50000/- 578418 |
| 2nd Prize Rs.7000/- 10463 | 2nd Prize Rs.7000/- 18045 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06472 28037 43292 49669 54988 | 13880 46735 53549 60000 62678 |
| 60881 75658 77013 85882 91462 | 64399 82504 86020 99199 99254 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0561 1242 6293 6927 7407 7607 7651 | 1289 1798 3249 3683 5462 6437 7736 |
| 9220 9228 9617 | 7879 8682 9124 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1047 1173 2346 7223 7653 8118 8121 | 1749 2317 3524 4779 4825 6452 6489 |
| 8129 8232 8675 | 8027 9134 9759 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0158 1933 3772 4905 6593 7952 9330 | 0147 1516 3056 5037 6929 8301 9133 |
| 0243 1962 3840 4993 6708 8054 9448 | 0226 1576 3176 5558 7010 8427 9177 |
| 0313 1994 3913 5141 6772 8080 9572 | 0256 1638 3713 5805 7086 8447 9236 |
| 0364 2046 4116 5145 7016 8146 9647 | 0657 1660 3810 5990 7417 8471 9241 |
| 0544 2228 4127 5374 7144 8152 9775 | 0722 1682 3875 6047 7476 8659 9316 |
| 0629 2249 4214 5462 7153 8154 9871 | 0781 2036 3878 6123 7543 8676 9459 |
| 0644 2580 4252 5535 7498 8235 9879 | 0790 2127 3968 6209 7575 8775 9775 |
| 0851 2614 4336 5582 7518 8352 9959 | 0928 2181 4200 6296 7685 8780 9841 |
| 0946 2672 4365 5646 7573 8385 9977 | 0945 2401 4342 6332 7733 8820 9928 |
| 1189 2841 4397 6027 7706 8421 9999 | 1010 2668 4510 6454 8015 8865 9991 |
| 1258 2939 4436 6160 7734 8477 | 1075 2699 4541 6628 8049 8899 |
| 1502 3302 4472 6298 7769 8879 | 1109 2712 4726 6706 8053 9024 |
| 1547 3479 4579 6326 7870 8901 | 1221 2804 4750 6823 8097 9060 |
| 1656 3639 4640 6568 7913 9012 | 1308 2891 4829 6864 8177 9079 |
| 1711 3709 4832 6584 7923 9153 | 1384 2966 4880 6895 8190 9122 |

### KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:09/03/23

| DAY - KUMARAN SERIES Dr No:177 | DAY - VISHNU SERIES Dr No:177 |
|---|---|
| 1st Prize Rs.50000/- 844335 | 1st Prize Rs.50000/- 662646 |
| 2nd Prize Rs.7000/- 22712 | 2nd Prize Rs.7000/- 48424 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14485 15282 17587 45824 55523 | 00401 05222 15332 25082 25722 |
| 72179 74633 89246 98951 99840 | 31149 44716 54229 84951 87486 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0907 3051 4206 4560 5464 6967 7659 | 1390 1707 2645 3181 4053 4678 5273 |
| 8253 9220 9621 | 6559 7872 7897 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0249 2314 3477 3513 3557 4925 5379 | 0294 1919 2751 4435 4919 5295 5677 |
| 6655 7013 7294 | 6604 8326 9360 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0059 1744 2839 3850 5500 6825 8462 | 0186 1487 3229 4274 5439 6809 9018 |
| 0149 1894 2876 3915 5526 6896 8521 | 0262 1551 3269 4381 5572 6830 9131 |
| 0169 2058 2902 4157 5543 7103 8630 | 0310 1830 3428 4428 5600 6833 9181 |
| 0189 2145 2960 4232 5546 7188 8947 | 0476 1857 3680 4484 5639 6851 9208 |
| 0317 2148 2977 4356 5689 7226 9244 | 0554 1942 3685 4536 5676 6983 9257 |
| 0485 2233 3081 4475 5701 7349 9274 | 0590 2148 3718 4555 5809 7199 9271 |
| 0817 2526 3098 4497 5742 7669 9436 | 0680 2154 3752 4796 5824 7205 9282 |
| 0876 2540 3140 4557 5809 7794 9753 | 0704 2313 3872 4821 5984 7332 9420 |
| 0987 2542 3207 4585 5841 7866 9958 | 0715 2540 3887 4830 6017 7557 9774 |
| 1023 2606 3438 4682 6018 7890 9973 | 0889 2547 3963 4978 6050 7822 9844 |
| 1254 2627 3495 4868 6024 8125 | 0927 2702 4100 5010 6279 7833 |
| 1533 2644 3582 4897 6087 8202 | 1081 2713 4126 5052 6338 7987 |
| 1568 2781 3594 4904 6520 8365 | 1249 2721 4163 5099 6449 8349 |
| 1591 2802 3713 5127 6618 8373 | 1298 2814 4187 5149 6469 8551 |
| 1617 2836 3734 5172 6778 8422 | 1333 2826 4218 5265 6641 8898 |

### SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:09/03/23

| SWARNALAXMI SERIES Dr No:177 | DAY - LION SERIES Dr No:36 |
|---|---|
| 1st Prize Rs.50000/- 173834 | 1st Prize Rs.50000/- 315130 |
| 2nd Prize Rs.7000/- 51245 | 2nd Prize Rs.7000/- 94392 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16381 16789 27320 38449 49131 | 15586 26531 37355 37944 48546 |
| 51808 62914 73712 84894 95640 | 59301 59930 61926 72648 83930 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0784 1036 1094 3787 4611 5870 5895 | 2022 2309 3169 3295 6014 7302 7827 |
| 6269 8057 8373 | 7831 8353 8414 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0624 1177 3003 4236 4810 4963 5354 | 1937 2218 3061 3101 4830 8341 9351 |
| 7137 8190 8285 | 9628 9781 9959 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0015 1178 2879 4925 5898 7379 8944 | 0028 1413 3506 4947 6572 8220 9297 |
| 0024 1317 3148 5011 5986 7734 9057 | 0064 1521 3517 4971 6643 8287 9307 |
| 0244 1574 3368 5018 6006 7884 9066 | 0165 1603 3730 5146 6784 8322 9525 |
| 0270 1628 3571 5115 6198 8003 9075 | 0557 1906 3774 5228 7167 8361 9600 |
| 0500 1721 3830 5120 6305 8039 9345 | 0583 2334 3876 5360 7196 8382 9626 |
| 0680 1878 3904 5246 6327 8092 9363 | 0712 2397 4058 5515 7220 8453 9627 |
| 0707 1915 3996 5282 6606 8110 9537 | 0754 2554 4239 5533 7230 8470 9868 |
| 0768 2190 4035 5346 6663 8145 9606 | 0796 2789 4311 5723 7356 8534 9960 |
| 0802 2207 4123 5381 6712 8187 9634 | 0800 2956 4322 5940 7419 8663 9980 |
| 0876 2353 4462 5579 6803 8648 9786 | 0910 3033 4424 6142 7482 8717 9994 |
| 0936 2421 4517 5654 6841 8652 | 0963 3065 4538 6332 7548 8837 |
| 0938 2483 4535 5701 7013 8699 | 1058 3292 4716 6365 7724 8954 |
| 0943 2583 4637 5736 7115 8761 | 1117 3336 4763 6380 7813 9007 |
| 0986 2600 4691 5738 7267 8783 | 1231 3393 4881 6421 7847 9046 |
| 1014 2795 4913 5844 7312 8854 | 1335 3471 4942 6505 7852 9262 |

## వారం - వర్జ్యం

10-3-2023 శుక్రవారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, ఫాల్గుణ మాసం, కృష్ణ పక్షం, కార్తె పూర్వాభాద్ర

తదియ రా.08-20; చిత్త తె.06-01

వర్జ్యం మ.01-28 ల 03-07

రా.కా.ఉ.10-30-12.00

యమగండం మ.3-00 ల 4-30 వ

దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ

మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** గృహ లాభం. శుభ కార్యాల కోసం అధిక ధనం ఖర్చు చేస్తారు.

**వృషభం:** కుటుంబ సౌఖ్యం. ఉద్యోగం లభిస్తుంది. రుణాలు తీరుస్తారు.

**మిథునం:** ఉత్సాహంగా గడుస్తుంది. ఉద్యోగులు సంయమనం పాటించండి.

**కర్కాటకం:** ఉద్యోగులకు బాగుంటుంది. వ్యాపారులకు ఆర్థిక లాభాలుంటాయి.

**సింహం:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తికరం. ముఖ్యమైన కార్యక్రమాలు పూర్తవుతాయి.

**కన్య:** దుష్ట సాంగత్యం మంచిది కాదని స్వీయానుభవంతో తెలుసుకుంటారు.

**తుల:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. జాయింటు వ్యవహారాలు పరిష్కారం.

**వృశ్చికం:** కుటుంబ సౌఖ్యం. ఉన్నతాధికారులతో సహనంతో ప్రవర్తించండి.

**ధనుస్సు:** అనుకోని సంఘటనలు జరుగుతాయి. మానసిక ఆందోళన.

**మకరం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి.

**కుంభం:** ధార్మిక చింతన అలవడుతుంది. కోర్టు వ్యవహారాలు సానుకూలం.

**మీనం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులు రుణాలు చేయాల్సి వస్తుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

10-03Pg3exHMNWJQE:Layout 1 3/10/23 12:20 AM Page 1



# ఎవర్‌గ్రీన్ రంగం ఇంజినీరింగ్

**- సృజనాత్మకతతో అపార ఉపాధి అవకాశాలు**
**- వెల్లూరు విట్ డీన్ ఆచార్య రమేష్‌బాబు**

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మార్చి9, ప్రభాతవార్త:** మారుతున్న కాలానికి అనుగుణంగా సమాజ అవసరాలు తీర్చేలా విద్యార్థులు నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని వెల్లూరు( తమిళనాడు)లోని విట్ స్కోప్ డీన్ ఆచార్య కె.రమేష్‌బాబు సూచించారు. వర్సిటీలోని ఇంజనీరింగ్ విద్యార్థులకు గురువారం' రీసెంట్ ట్రెండ్స్ ఇన్ కంప్యూటింగ్ టెక్నాలజీస్' అనే అంశంపై ప్రత్యేక సదస్సు నిర్వహించారు. సదస్సులో పాల్గొన్న ఆచార్య రమేష్‌బాబు మాట్లాడుతూ ఇంజనీరింగ్ అనేది ఎవర్‌గ్రీన్ రంగంగా నిలుస్తుందన్నారు. ఈ కోర్సు దశాబ్దాల నుంచి మనుగడ సాగిస్తుందన్నారు. విద్యార్థులు, నైపుణ్యంను, సృజనాత్మకతను పెంపొందించు కోవాలని సూచించారు. కంప్యూటర్ సైన్స్ అనేది నిరంతరం ఉంటుందని దానిలో వచ్చే మార్పులను అవగాహన చేసుకోవాలన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతోనైతే కంప్యూటర్ సైన్స్‌లో ఉన్నతంగా రాణించవచ్చునన్నారు. ప్రస్తుతం ఉన్న ఐఓటి, బ్లాక్‌చైన్, బయో ఇన్ఫర్‌మేటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ మెషీన్ లెర్నింగ్ వంటి కోర్సులకు అధికంగా డిమాండ్ పెరుగుతుందన్నారు. వాటిపై నాలెడ్జ్ సాధించిన వారికి అపార ఉపాధి అవకాశాలు ఉంటాయన్నారు. వీటిల్లో వచ్చే వేతనాలు సైతం అత్యధికంగానే ఉంటాయని పేర్కొన్నారు. దీనికి కారణం వ్యాపార, ఉత్పత్తి రంగాల్లో రోజుకో క్రొ ఆవిష్కరణ వస్తుందన్నారు. కొత్త కొత్త ఉత్పత్తి వినియోగదారుల ముందు ఉంటోందని పేర్కొన్నారు. వీటి తయారీ వెనుక ఎంతో శ్రమ, పరిశోధన ఇమిడి ఉంటాయని వాటికి సంబందించిన రీసెర్చ్ అ ండ్ డెవలప్‌మెంట్ నిరంతరం కొనసాగుతున్నాయన్నారు. వీసి ఆచార్య రాజశేఖర్ మాట్లాడుతూ మానవ మేథస్సుతోనే సాంకేతికత వృద్ధి చెందుతుందని అవసరాలకు తగినట్లుగానే సాంకేతికతను వినియోగించుకోవాలని సూచిం చారు. వాటికి బానిసలుగా కాకూడ దన్నారు. వర్సిటీలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు ఉద్యో గాలతో వెళ్ళేలా చర్యలు తీసుకుంటున్నా మన్నా రు. అందులోభాగంగా నిరంతరం ఆయా రంగా ల్లో నిష్ణాతులైన వారిని ఆహ్వానించి సదస్సులు నిర్వహిస్తున్నామని, వాటిపై అవ గాహన పెంచుతున్నా మన్నారు. ఇటువంటి కార్యక్రమా లను విద్యార్థులు సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. ఏదైనా కష్టపడితే సాధించవచ్చు అంటారు కానీ అందులో ఇష్టం కూడా ఉండాలని పేర్కొన్నారు. విద్యార్థులు ఆదిశగా నూతన సాంకేతిక పరిజ్ఞానంపై దృష్టిసారించి ఉజ్వల భవితకు బాటలు వేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కరుణ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిద్దయ్య, డీన్ ఆచార్య శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల నిర్వహణపై పూర్తి అవగాహన ఉండాలి

**- ఓటర్ స్లిప్‌తోపాటు గుర్తింపు కార్డు తప్పనిసరి - ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ - రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి**



**అనంతపురం, మార్చి 9 ప్రభాతవార్త బ్యూరో :** ప్రిసైడింగ్ అధికారులు ఈనెల 13వ తేదిన జరిగే శాసనమండలి ఎన్నికల నిర్వహణకి సంబంధించి నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి అయిన అనంతపురం జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో ప్రిసైడింగ్ అధికారులు, సెక్టోరియల్ అధికారులకు నిర్వహిస్తున్న రెండవ శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రిసైడింగ్ అధజకారులు ఎన్నికల నిర్వహణకు సంబంధజంచిన మెటీరియల్‌లోని అంశాలను క్షుణ్ణంగా చదివి అవగాహన చేసుకోవాలన్నారు. శిక్షణా సమయంలోనే అధికారులు తమకున్న సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. ఎన్నికల మెటీరియల్ తీసుకుని వెళ్లే సమయంలో వారికి అందిస్తున్న మెటీరియల్‌ని రిసెప్షన్ కౌంటర్‌లోనే సరి చూసుకోవాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రిసైడింగ్ అధికారులతోపాటు ఇతర సిబ్బంది సైతం అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. అలాగే ప్రతి పోలింగ్ స్టేషన్లలోనూ మైక్రో అబ్జర్వర్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ సిబ్బంది ముందురోజే పోలింగ్ కేంద్రాలకు చేరుకుంటారన్నారు. కాబట్టి వారు వారి పోలింగ్ కేంద్రాల్లోనే ఉండాలని, ఎక్కడ బయట తిరగరాదని తెలిపారు. ఓటింగ్ కంపార్ట్‌మెంట్ ఎక్కడ ఉంచాలో చూసుకోవాలని అక్కడ తగిన వెలుతురు ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఉదయం ఏడున్నర గంటలకల్లా పోలింగ్ ఏజెంట్లను పోలింగ్ కేంద్రాలకు పంపాలని అభ్యర్థులకు చెప్పడం జరిగిందన్నారు. అంతకు ముందే పోలింగ్ సిబ్బంది ఎన్నికల నిర్వహణకు సం బంధించి అన్ని విధాలా సన్నద్ధమై ఉండా లన్నారు. పోలింగ్ ఏజెంట్లు వచ్చాక వారికి బాలెట్ బాక్సులు చూపించి, ఖాళీగా ఉందని ధ్రువీకరించి, డిక్లరేషన్‌లో వారితో సంతకం తీసుకుని సీల్ చేయాలన్నారు. ఈ నెల 13వ తేది ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. ఆ రోజు సాయంత్రం నాలుగు గంటల తర్వాత వచ్చే ఓటర్లను అనుమతించాల్సిన అవసరం లేదన్నారు. అదే సమయంలో అంతలోపు క్యూలో నిలబడి ఉన్న ఓటర్లకు టోకెన్లు ఇచ్చి వారికి మాత్రమే ఓటింగ్‌కు అనుమతించాలన్నారు. పోలింగ్ కేంద్రంలో పోటీ చేస్తున్న అభ్యర్థుల జాబితా, ఎలోటు వేయాలో తెలిపే పోస్టర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఓటర్లుఓటర్ స్లిప్పుతోపాటు ఎన్నికల కమిషన్ గుర్తింపు కార్డును కూడా తప్పనిసరిగా తీసుకుని రావాల్సి ఉంటుందన్నారు. గ్రాడ్యుయేట్స్ ఓటు వేయడం కోసం రెండు కాంపార్ట్‌మెంట్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. బ్యాలెట్ బాక్సు ఒకటే ఉంటుందన్నారు. ఓటర్ కంపార్ట్‌మెంట్‌కి వెళ్లి తనకు నచ్చిన అభ్యర్థికి ప్రాధాన్యత క్రమంలో అంకెలు వేసి, బ్యాలెట్ పేపర్‌ను సక్రమంగా మడిచి బ్యాలెట్ బాక్సులోకి వేయాల న్నారు. ఓటు పోలింగ్ కేంద్రంలోని వచ్చే టప్పుడు తనతోపాటు సెల్‌ఫోన్ తీసుకు రాకూడదని తెలిపారు. పిఓ ఇచ్చిన పెన్‌తో బ్యాలెట్ పేపర్‌లో ప్రాధాన్యత అంకెలను వేసి తిరిగి ఆ పెన్నును అధికారికి అప్పగించేలా సిబ్బంది తగిన జాగ్రత్త వహించాలన్నారు. పోలింగ్ పూర్తయ్యాక ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా సీలింగ్, ఇతర మెటీరియల్ ప్యాకింగ్ చేసుకోవాలన్నారు. అలాగే బ్యాలెట్ పేపర్ అకౌంట్, పేపర్ సీల్ అకౌంట్, పిఓ డైరీ, సక్రమంగా సిద్ధం చేసుకోవాలన్నారు. బ్యాలెట్ పేపర్లు ఎన్ని ఉన్నాయి..? ఎన్ని వాడారు.. వాడనివి ఎన్ని పరిశీలించి బ్యాలెట్ పేపర్ అకౌంట్‌తోపాటు సరి చూసుకోవాలన్నారు. పిఓ డైరీ సక్రమంగా పూరించి ఉండాలన్నారు. ఫార్మాట్‌లన్ని సక్రమంగా పూరించాలన్నారు. డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్, ఎన్నికల శిక్షణ అధికారి నరసింహారెడ్డి, ఎన్నికల నిర్వహణపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ఎస్.ప్రశాంత్‌కుమార్, డిఆర్ఓ గాయత్రిదేవి, కళ్యాణదుర్గం, గుంతకల్లు ఆర్డిఓలు ఏ.నిశాంత్‌రెడ్డి, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# దేశప్రగతికి ఆర్ధిక క్రమశిక్షణ దోహదం

**- ఎఎన్‌యు విసి ప్రొఫెసర్ రాజశేఖర్**

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మార్చి9, ప్రభాతవార్త:** ఆయా దేశాల అభివృద్ధిలో ఆర్థిక ప్రగతే కీలకంగా ఉంటుందని, ఆర్థిక క్రమశిక్షణ కలిగిఉంటే ఏదేశమైనా అభివృద్ధిలో పయనిస్తుందని ఏఎన్‌యు వీసి ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ అన్నారు. వర్సిటీలోని ఆర్థిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో' 75ఏళ్ళ భారతదేశ ఆర్థిక వ్యవస్థ -ఆర్థికవృద్ధి- పంపిణీ సమన్యాయం' అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు గురువారం ప్రారంభమైంది. ఈ సదస్సుకు ముఖ్యఅతిధిగా పాల్గొన్న వీసి మాట్లాడుతూ నేటి సమాజంలో సామాజిక సమన్యాయం చూడాలంటే అది కేవలం ఆర్థిక సమన్యాయంతోనే సాధ్యమౌతుందన్నారు. నాణ్యమైన జీవన ప్రమాణాన్ని పెంపొందిండానికి పటిష్టమైన ఆర్థిక విధానం దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన నిష్పత్తిలో కనీస అవసరాలను పెంపొందించడమే సమన్యాయ పంపిణీ లక్ష్యంగా ఉండాలని సూచించారు. ఇటువంటి ప్రక్రియ విఫలం చెందితే దాని దుష్పరిణామాలు సమాజంపై పడతాయన్నారు. ప్రముఖ ఆర్థిక వేత్తలు జాన్‌రాల్స్, రాబర్ట్ నాజిక్‌లు స్వేచ్ఛాయుత ఆస్థిహక్కు సమన్యాయం పంపిణీలో ఒక భాగమేనని అభిప్రాయపడ్డట్లు పేర్కొన్నారు.

భారతప్రభుత్వం ఎగుమతులను పెంచి దిగుమతులను తగ్గించుకోవడం ద్వారా కోవిడ్ కారణంగా క్షీణించిన దేశ ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టేందుకు చేసిన ప్రయత్నాలు సానుకూల ఫలితాలు ఇస్తున్నాయని వివరించారు. కీలకోపన్యాకులుగా పాల్గొన్న భువనేశ్వర్‌లోని బిర్లా గ్లోబల్ వర్సిటీ పూర్వ వీసి ఆచార్య సుధాకర్ పాండా మాట్లాడుతూ ఆర్థిక ప్రణాళికల అమలుతోనే భారతదేశ అభివృద్ధి మెరుగుపడుతూ వస్తున్నదన్నారు. కరోనా వంటి సమయంలో దేశంలో ప్రపంచానికే ఆదర్శంగా నిలిచి విద్యా వైద్య, ఆర్థిక రంగాల్లో తన సత్తాను చాటిందన్నారు. 75ఏళ్ళ నుంచి ప్రభుత్వాలు ఆర్థిక ప్రణాళికలను రూపొందిస్తూ అభివృద్ధి సాధిస్తూ వచ్చాయనా న్నరు. నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పుడు ఆర్థిక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు పంచవర్ష ప్రణాళికలను రూపకల్పన చేశారని గుర్తుచేస్తూ అందులో వ్యవసాయం, పరిశ్రమలు వంటి వాటిని అభివృద్ధి చేసుకుంటూ వచ్చారన్నారు. ఇందిరాగాంధీ హయాంలో బ్యాంకులను సామాన్యులకు అందుబాటులో ఉంచాలని జాతీయాకరణ చేశారన్నారు. ఎన్‌డిఏ హయాంలో వాజ్‌పేయి, మోడిలు మేక్ఇన్




బిర్లా గ్లోబల్ వర్సిటీ పూర్వ వీసి ఆచార్య సుధాకర్ పాండాను సన్మానిస్తున్న ఏఎన్‌యు వీసి ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్

ఇండియా, ఆత్మనిర్భర్ భారత్, జన్‌ధన్ యోజన వంటి వాటిని అమలుచేశారన్నారు. సదస్సు డైరెక్టర్, ఆర్థిక శాస్త్ర విభాగాధిపతి, సిడిసి డీన్ ఆచార్య కమిడి మధుబాబు మాట్లాడుతూ సదస్సులో ఎంచుకున్న లక్ష్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కరుణ, ప్రిన్సిపాల్ ఆచార్య స్వరూపరాణి, పాలకమండలి సభ్యులు ఆచార్య సరస్వతీ రాజుఅయ్యర్ తదితరులు పాల్గొన్నారు.

# అచ్చెన్నాయుడు సమావేశంతో టిడిపి శ్రేణుల్లో ఉత్సాహం



**కర్నూలు న్యూసిటి, మార్చి 9, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా టిడిపి కార్యాలయంలో జరిగిన అచ్చెంనాయుడు సమావేశంతో టిడిపి శ్రేణుల్లో ఉత్సాహం ఏర్పడిందని తెదేపా నాయకులు పేర్కొన్నారు. ఈసందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో అచ్చెంనాయుడు మాట్లాడుతూ పట్టభద్రుల తెదేపా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డిని ఖచ్చితంగా గెలిపించాలని ఆయన కోరారు. జిల్లాల వారిగా పర్యటనలు నిర్వహించి ముఖ్యమైన నాయకులు కలిసి వారి అభిప్రాయాలు సేకరించి దిశనిర్దేశనం చేయాలన్నారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలే ముందుండి సహకరించాలని జగన్ అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు అయినా ఇంతవరకు ఎన్నో వాగ్దానాలు నేరవేర్చలేదని ఈ విషయాలు ప్రజల దృష్టికి తీసుకెళ్లి ప్రజల్లో చైతన్యం నింపి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి విజయానికి దోహదపడేలా చూడాలన్నారు. ఉపాధ్యాయులకు, యువతను మోసపూరిత వాగ్దానాలుచేసి మభ్యపెట్టిందన్నారు. అనంతరం సోమిశెట్టి వెంకటేశ్వర్లు, బిటి నాయుడు, ఎన్‌ఎండి ఫరూక్, మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ, మాజీ ఎమ్మెల్యేలు బిసి జనార్ధన్‌రెడ్డి,బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, భూమా బ్రహ్మానందరెడ్డి, ఏరాసు ప్రతాపరెడ్డి, జయనాగేశ్వర్‌రెడ్డి, అకెపోగు ప్రభాకర్, గౌరుచరితారెడ్డి, తిక్కారెడ్డి, సుజాతమ్మలు టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుతో వైసీపీకి కనువిప్పు కలగాలని పేర్కొన్నారు.

# క్షేత్ర పాలకునికి షోడశాభిషేకాలు



గురుదక్షిణామూర్తి ఉత్సవం దృశ్యం

## పారవశ్యంలో భక్తులు

**కిట కిట లాడిన ఆలయం**

**శ్రీకాళహస్తి,మార్చి 9 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన పరివారదేవతలకు ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి పూజలు, విశేష అభిషేకాలు నిర్వహిస్తున్నారు. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న భోళాశంకరుని సన్నిధికి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. నిత్యపూజలతో విరాలజిల్లుతున్న ఆలయంలో అడుగుపెట్టి పునీతులౌతున్నారు.కాశిలో మునక శ్రీకాళహస్తిలో అడుగుపెట్టడం ముక్తికి మార్గంగా భావిస్తున్నారు.ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తి ప్రదాన ఆలయం కంచుగడప వద్దకు అడుగుపెట్టగానే గురువు దర్శనభాగ్యం లభిస్తుంది.

**గురుదక్షిణామూర్తికి విశేష పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు,హోమాలు, అభిషేకాలు ఆలయ ఉప ప్రదానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్దలతో నిర్వహించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచి పోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది.

**ఇక్కడి క్షేత్రపాలకుడు గురు దక్షిణామూర్తి:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్ల ప్రధాన ఆలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. ఇక్కడి క్షేత్రపాలకుడు గురుదక్షిణామూర్తియే అంటారు.ఈ నేపధ్యంలో ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. అలాగే ప్రతి గురువారం స్వామి వారికి షోడషాభిషేకాలు నిర్వహించటం నిత్య పూజలుగా ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్యం ధార్మిక కార్యక్రమాలతో పునీతమౌతుంది. ఏ రోజు కా రోజు నిత్యసేవలతో స్వామి అమ్మవార్లు భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు వేలాది మంది భక్తులు తరలి వస్తుండగా పలు సేవలు భక్తులను ఆధ్మాత్మిక చింతనలో విలీనం చేస్తున్నాయి.

**చదువుల రేడుకు విశేషాభిషేకాలు:** ఇక్కడ వెలసిన దక్షిణామూర్తి క్షేత్రపాలకుడుగా విరాలజిల్లుతున్నారు.ఈ ఆలయం వద్ద ప్రతి గురువారం విశేష పూజలు అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా నిర్వహించే పూజలకు ఎంతో ఆదరణ ఉంది. తమిళనాడునుంచి భక్తులు విశేష సంఖ్యలో వస్తారు. ఉభయదారులుగా కూడా ఉన్నారు.ఇక్కడి ఆలయాన్ని భక్తుల భాగస్వామ్యంతో బంగారుతాపటం జరిపించారు.అంతేకాక గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు.ఉదయం ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు.

అనంతరం పాలు,పెరుగు,పంచామృతం,చందనం, పసుపు,తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో,స్వర్ణాభారణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి,కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు.ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఎఇఓ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్సెపెక్టర్ హరియాదవ్,శ్రీనివాసరాజు, సురేష్ స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజ రైనారు.పూజలు,అభిషేకాలను ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

# టిటిడికి ఐడిబిఐ బ్యాంకు బ్యాటరీ వాహనం విరాళం

**తిరుమల,మార్చి 9ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు... వడ్డీకాసుల వేంకన్న దర్శనార్థమ్ కలియుగవైకుంఠమ్ తిరుమలకు వచ్చే వృద్ధులు, దివ్యాంగ భక్తుల రవాణాకు వీలుగా బ్యాటరీ వాహనాన్ని ఐడిబిఐ బ్యాంకు విరాళంగా అందించింది. ఆ బ్యాంకు ఛైర్మన్ రాకేష్‌శర్మ 7.67లక్షల రూపాయలు విలువైన 6 సీట్లు కలిగిన బ్యాటరీ వాహనాన్ని ఆలయం ముందుకు తీసుకువచ్చారు. ఈ వాహనానికి టిటిడి ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్‌బాబు, ఐడిబిఐ బ్యాంకు ఛైర్మన్ శర్మ పూజలు చేశారు. అనంతరం వాహనతాళాలను డిఐ జానకిరామిరెడ్డికి అందజేశారు.



# 'శోభకృత్' ఉగాదికి దివ్యదర్శనం టోకెన్లు!

**- ఎలాంటి దర్శన టిక్కెట్లు లేకుండా కాలినడక భక్తులకే అవకాశం**

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** దాదాపు మూడుసంవత్సరాల క్రిందట కరోనా వైరస్ లాక్‌డౌన్‌తో ఏడుకొండల శ్రీవేంకటేశ్వరుని దర్శనార్థమ్ కాలినడకన విచ్చేసే భక్తులకు రద్దయిన "దివ్యదర్శనం"టోకెన్లు పునరుద్దరించే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం కార్యాచరణ సిద్ధం చేస్తోంది. ఇందుకు సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేస్తూ, ఆఫ్‌లైన్‌లోగానీ,ఆన్‌లైన్‌లో గానీ ఎలాంటి దర్శన టిక్కెట్లు,టోకెన్లు లేకుండా తమ మొక్కులు చెల్లించుకునేందుకు తిరుమలకు వచ్చే భక్తులకు ఈ టోకెన్లు అవకాశం కలగనుంది. ఇప్పటికే రోజువారీగా ఆన్‌లైన్‌లో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు రోజుకు 25వేలు, ఆఫ్‌లైన్‌లో తిరుపతిలో రద్దీలేని రోజుల్లో రోజుకు 15వేల సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు, వారాంతం, రద్దీరోజుల్లో రోజుకు 25వేల టోకెన్లు కేటాయిస్తున్నారు. ఈ టోకెన్లు అందుకున్న సామాన్యభక్తులు తమ దర్శన సమయానికి రెండు గంటల ముందు తిరుమలకు చేరుకుంటే నాలుగైదు గంటల్లోపే ఏడుకొండలస్వామి దర్శనం సంతృప్తిగా చేసుకునేలా టిటిడి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇదేగాక ఆన్‌లైన్‌లో ఆర్జితసేవలు,సిఫార్సులేఖలపై ఆఫ్‌లైన్‌లో ఏరోజుకారోజువి 300 రూపాయలు ప్రత్యేక దర్శన టిక్కెట్లు, వృద్ధులు, దివ్యాంగులకు దర్శన టోకెన్లు తదితరాలు కలిపి మరో ఐదువేలమంది వరకు భక్తులు వస్తున్నారు. ఇవేవీ కూడా దొరకని సామాన్యభక్తులకు ,తమ కష్టాలు తీరాయనో, తమ ఆపదలు తొలగిపోయాయని ముడుపుకట్టి కాలినడకన వచ్చే భక్తులకు ప్రత్యేకంగా ఎలాంటి దర్శన టోకెన్లుగానీ, టిక్కెట్లు లేనివారికి"దివ్యదర్శనం"టోకెన్లు జారీచేయాలనేది టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి ఆలోచన. దీనివల్ల సామాన్యభక్తులు మరికొంతమంది వరకు అదనంగా ఈ దివ్యదర్శనంలో స్వామివారిని దర్శించుకునే వీలుకలుగుతుంది. వీరికి వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్‌లోనుంచి ప్రవేశం కల్పిస్తారు.

**దివ్యదర్శనం"పై పలువురు భక్తుల ఆసక్తి!** 2020 వ సంవత్సరానికి ముందు (కరోనా వైరస్ లాక్‌డౌన్‌కు ముందు)పరిస్థితుల్లో తిరుమలకు వచ్చే భక్తులకు పలురకాలుగాదర్శనాల టిక్కెట్లు అమలయ్యేవి. అంతేగాక ఈ టిక్కెట్లపై లడ్డూప్రసాదాల జారీ కూడా రకరకాలుగా ఉండేది. దీనివల్ల కంపార్టుమెంట్లలో గంటలుగంటలు సామాన్యభక్తులు వేచివుండేవారు. వీరికి అప్పట్లో 4 లడ్డూలను 70రూపాయలకే అందించిన సందర్భాలు ఉన్నాయి. ఇంకా కాలినడకన వచ్చిన "దివ్యదర్శనం"టోకెన్లు కలిగిన భక్తులకు 40రూపాయలకే 2లడ్డూలు అందుకున్నారు. అంతేగాక దర్శన సమయం కూడా కొండపైకి చేరుకున్న రెండుమూడుగంటల్లోపే ఆలయంలోనికి చేరుకుని వెంకన్నను దర్శనం చేసుకునేవారు. ఈ దివ్యదర్శనంలో భక్తులు కేవలం లడ్డూలకోసమే నడచివచ్చేవారనే విమర్శలు అప్పట్లో వెల్లువెత్తాయి. అయితే చివరకు టోకెన్లు రద్దుచేసినా కాలినడకన వచ్చే భక్తుల సంఖ్య మాత్రం తగ్గలేదు. ఆ తరువాత టిటిడి పాలకమండలి తీసుకువచ్చిన సంస్కరణలు, మార్పులతో తిరుమలకు వచ్చిన అన్ని దర్శనాల భక్తులకు ప్రతిఒక్కరికీ ఒక ఉచితలడ్డూ అందజేయాలని నిర్ణయం తీసుకుని ప్రస్తుతం అమలవుతోంది.అయితే కరోనా లాక్‌డౌన్ తరువాత ఏడుకొండల వేంకటేశ్వరస్వామి అన్ని దర్శనాలు పునఃప్రారంభించడం, దేశవిదేశాల నుంచి తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరిగింది. ఈ నేపధ్యంలో దివ్యదర్శనం టోకెన్లు జారీచేయాలని పలువురు భక్తులు "డయల్ యువర్ ఇఓ"కు విజ్ఞప్తి చేశారు. దీనిపై ఇఓ ఏవి ధర్మారెడ్డి కూడా సానుకూలంగానే స్పందించారు. సామాన్యభక్తులకు వీలైనంత వరకు సాధ్యమైన సదుపాయాలు కల్పించే దిశగానే ఆయన పక్కా ప్రణాళికలతో ముందుకు వెళుతున్నారు. ఈ సమయంలో టోకెన్లు జారీపై సమగ్ర నివేదిక తయారుచేసి, విధివిదానాలు ఖరారుచేస్తామని వెల్లడించారు. ఎలాంటి దర్శనం టిక్కెట్లు, టోకెన్లు లేకుండా తిరుమలకు వచ్చేభక్తులకే ఈటోకెన్లు జారీచేసేలా టిటిడి యాప్‌లో సాఫ్ట్‌వేర్ రూపొందించే దిశగా చూస్తున్నామన్నారు. వీలైనంత త్వరగా 22వతేదీ తెలుగునూతన సంవత్సరం శోభకృత్ ఉగాది పర్వదినం ముందుగానీ ఆ రోజునుంచిగానీ అమలయ్యే సూచనలు ఉన్నట్లు తెలుస్తోంది.

# రాష్ట్రంలో ఎలక్షన్లు అన్నీ సెలక్షన్లే!

**- అధికారులు వైఎస్సార్సీ అనుచరులుగా మారిపోయారు**
**- కనీసం ఎమ్మెల్సీ ఎన్నికలైనా పారదర్శకంగా జరగనివ్వండి**
**-కలెక్టర్‌కు బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాష్‌రెడ్డి వినతి**




ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాష్‌రెడ్డి

**తిరుపతి ప్రెస్‌క్లబ్,మార్చి 9 ప్రభాతవార్త:** వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు జరిగిన ఎన్నికలను ఎలక్షన్లుగా కాకుండా కేవలం సెలక్షన్లుగా చేసుకుని గెలిచామని జబ్బలు చరుచుకుంటున్నారని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జి.భానుప్రకాష్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు.గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ గతంలో తిరుపతి కార్పొరేషన్ ఎన్నికలు,తరువాత జరిగిన పార్లమెంట్ ఉప ఎన్నిక,అలాగే టౌన్ బ్యాంక్ ఎన్నికల్లో వేలాది దొంగ ఓట్లు సృష్టించి,రిగ్గింగ్ చేసుకుని గెలిచారని దుయ్యబట్టారు.సిఎంగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుండి ఐఏఎస్,ఐపిఎస్ అధికారులు వైసిపి ప్రభుత్వానికి తాము సహచరులమని మరచిపోయి అనుచరులుగా మారిపోయారని ఆరోపించారు.గతంలో వైఎస్ఆర్ సిఎంగా ఉన్న సమయంలో ఈ విధంగా చేసినందుకే ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు జైలుకు వెళ్లారు.ఆ సంఘటన ఇప్పుడు పునరావృతం అవుతుందని అన్నారు.గతంలో పార్లమెంట్ ఉప ఎన్నికల సందర్భంగా అధికార పార్టీ పక్క జిల్లాల నుండి వేలాది మంది దొంగ ఓటర్లను బస్సుల్లో తిరుపతిలో దింపి అధికారులను,పోలీసులను వారి తొత్తులుగా మార్చుకుని ఏ విధంగా అయితే దొంగ ఓట్లు వేసుకుని గెలిచారో,అదే పరిస్థితి నేడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కొనసాగుతోంది.దీనికి నిదర్శనమే ఖాళీ స్థలంలో 10 ఓట్లు నమోదు,వైసిపి కార్యాలయంలో 36 దొంగ ఓట్లు,ఒకే ఓటరు కానీ..అతనికి తండ్రులు 11 మంది.ఇలా చిత్ర విచిత్రంగా ఆటో డ్రైవర్లు,తోపుడు బండ్లపై కూరగాయలు అమ్మేవారు కూడా పట్టభద్ర ఓటర్లేనని ఎద్దేవా చేశారు.ఎలాగైనా ఎమ్మెల్సీ స్థానాలన్నీ తామే కైవసం చేసుకోవాలని అధికార పార్టీ అడ్డదారులు తొక్కడం సిగ్గుచేటన్నారు.రాష్ట్రంలో ఐపిసి సెక్షన్లు పనిచేయడం లేదని,కేవలం వైసిపి సెక్షన్లు మాత్రమే పని చేస్తున్నాయన్నారు.వాలంటీర్లు ప్రజల కోసం కాకుండా కేవలం వైసిపి నాయకుల కోసం జగనన్న సైన్యంలా పనిచేస్తున్నారని మండిపడ్డారు.దొంగ ఓట్లను నిర్మూలించి,దానికి సహకరించిన అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ నేడు కలెక్టర్‌కు వినతిపత్రం అందచేస్తామన్నారు.ప్రజలకు ఇవి చేశాం,రాష్ట్రంలో పెట్టుబడులు,కంపెనీలు తీసుకొచ్చి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించామని ఓట్లు అడగాలి.కానీ చేసింది చెప్పుకోవడానికి ఏమీ లేదు కాబట్టే ఈ విధంగా అధికార వైసిపి అడ్డదారుల్లో ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలవాలని చూస్తోందని ధీత్కరించారు.

9-3Pg4 :Layout 1 3/9/23 12:16 AM Page 1



వార్త

ప్రతిభ, ప్రావీణ్యం, మేధస్సు అనేవి ఎప్పటికయినా బయటపడతాయి.

-సిమ్మన్స్

# ప్రజారోగ్య రక్షణ అందరి బాధ్యత!

ఏ వరిగోల వారికి ఆనందం అంటారు. దేశంలో వివిధ వ్యాధులతో కోట్లాది మంది ప్రజలు విలవిల్లాడుతుంటే కొందరు నేతలు రాజకీయాల్లో మునిగితేలుతున్నారు. దేశంలో డెంగ్యూ, చికెన్‌గున్యా, స్వైన్‌ఫ్లూ తదితర విషజ్వరాలతో పాటు మలేరియా, డయేరియా, ఒకటేమిటి అన్ని రకాల వ్యాధులు ప్రజారోగ్యంపై దాడిచేస్తూనే ఉన్నాయి. ఇప్పుడు తాజాగా తెలుగు రాష్ట్రాలతోసహా అనేక ప్రాంతాల్లో హెచ్3ఎం2 అనే కొత్తరకం వ్యాధి విస్తరిస్తున్నది. విషజ్వరం, జలుబు, దగ్గు, ఒళ్లునొప్పుల లక్షణాలతో కొన్ని వారాలపాటు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నది. కొవిడ్ తరహాలోనే ఇదికూడా తుంపర్ల ద్వారా వ్యాపించే వైరస్ అని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. స్వల్పస్థాయిలో ముటేషన్‌లు జరగడంతో కేసులు వస్తున్నాయని ప్రధానంగా రోగనిరోధకశక్తి తక్కువగా ఉన్న వారికి ఇది సోకే ప్రమాదం ఉన్నదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. అయితే స్వైన్‌ఫ్లూ ఇతర వ్యాధులతోపోలిస్తే ఈ వ్యాధి ప్రభావం ఎక్కువని నిరంతరం దగ్గు, జ్వరం, శ్వాసకోశ సమస్యలు, వికారం, వాంతులు, గొంతునొప్పి, విరేచనాలు దీనిలక్షణాలని వారు పేర్కొంటున్నారు.కొవిడ్ తీవ్రతతగ్గడంతో దేశంలో అధికశాతం ప్రజలు మాస్కులు వాడడం లేదని ఈ కారణంగా ఈవ్యాధి వ్యాప్తి చెందడానికి అవకాశం ఉందని వారంటున్నారు. ఇక కొవిడ్ తగ్గినట్టుగా కన్పించినా క్రమేపీ విస్తరిస్తున్నట్లు వార్తలు అందుతున్నాయి.గత మూడు వారాలుగా కొవిడ్ కేసులు పెరిగినట్లు అధికార వర్గాలే వెల్లడించాయి. గత మూడు వారాలుగా దేశంలో కొవిడ్ కేసులు దాదాపు పంతొమ్మిదివందలకు పైగా నమోదైనట్లు అధికార రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. వారవారానికి పెరుగుతున్నట్లు రికార్డులు వెల్లడిస్తున్నాయి. దేశంలో కొన్నిరాష్ట్రాల్లో మళ్లీ కొవిడ్ నిబంధనలను అమలు చేసేందుకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధమవుతున్నాయి. ఈ నెల పదినుండి వెయ్యి జ్వర నిర్ధారణ శిబిరాలను నిర్వహించాలని రెండువందలమొబైల్ క్లినిక్‌లు ఏర్పాటు చేయాలని తమిళనాడు ప్రభుత్వం తాజాగా నిర్ణయం తీసుకున్నది. ఈ వ్యాధులతోపాటు కేన్సర్, ఎయిడ్స్ వంటి ప్రాణాంతక వ్యాధులు కూడా ప్రబలిపోతున్నాయి. కేన్సర్ విస్తరణ ఆందోళనకరంగా తయారవుతున్నది. ఎంతో ఆధునిక విజ్ఞానం సముపార్జించుకున్నామని విర్రవీగే మానవజాతిపై ప్రకృతి విసురుతున్న సవాల్‌కు వారూవీరూ అని తేడాలేకుండా అందరూ బలైపోతూనే ఉన్నారు. ఆశక్తి ముందు మానవుడు ఎప్పుడూ తలవంచుకోవాలనే వాస్తవాన్ని చాటుతూ వ్యాధులు ప్రజల ప్రాణాలు తీస్తున్నాయి. అన్నిటికంటే ఇటీవల పెరిగిపోతున్న హృద్రోగ సమస్యలు ఇరవైఏళ్ల యువకుల ప్రాణాలను సైతం హరిస్తున్నాయి. కొవిడ్‌ను తగ్గించుకోవడానికి వాడిన మందుల ప్రభావంతో ఈ గుండెజబ్బులు వస్తున్నాయని కొందరు డాక్టర్లు అభిప్రాయపడుతున్నారు. సైన్స్ ఎంతో అభివృద్ధిచెందిందని, ఎన్నో కొత్త మందులు కనుగొంటున్నామని చెప్పుకుంటున్న మానవుని మేధాశక్తిని సవాల్ చేస్తూ ఎప్పటికప్పుడు కొత్తకొత్త జబ్బులు వస్తూనే ఉన్నాయి. అవి ఎందుకు వస్తాయో, ఎలావస్తాయో చెప్పలేని పరిస్థితి. ఇక సీజన్ మారినప్పుడల్లా విజృంభిస్తున్న దోమలు, వాటివల్ల రోగాలు ప్రబలిపోతున్నాయి. ఈ వ్యాధులు సోకిన లక్ష్మీప్రసన్నుల సంగతి ఎలావున్నా మధ్య తరగతి, ముఖ్యంగా రెక్కాడితే కానీ డొక్కాడని రోజువారీ కూలీలు, చిన్నాచితక వ్యాపారంపై ఆధారపడి జీవనం సాగించే వారి పరిస్థితి దారుణంగా ఉంది.ఒకటి, రెండు రోజులు కాదు. వారాలా తరబడి ఇంటికే పరిమితం కావాల్సి వస్తున్నది.ప్రస్తుతం విస్తరిస్తున్న హెచ్3ఎం2 వ్యాధి జ్వరం, గొంతునొప్పులతో అల్లాడిస్తున్నది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజారోగ్యం పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నదని చెప్పొచ్చు. పెద్దపెద్ద రోగాల సంగతి అటుంచి చిన్నవ్యాధులకు వాడే సూదిమందు, మందుబిళ్లలు కూడా ప్రభుత్వ వైద్యశాలలో దొరకడం లేదు. తెలంగాణ రాష్ట్రంలో పరిస్థితి కొంతమేరకు మెరుగ్గా కన్పించినా దేశంలోని అనేక ప్రాంతాల్లో ప్రధానంగా మారుమూల గ్రామాల్లో ఆందోళనకరంగానే ఉంది. అవసరం మేరకు సిబ్బంది ఉండరు.డాక్టర్లు ఉండరు. సమీక్షలు లేవు. పర్యవేక్షణలు లేవు. దీనికితోడు పారామెడికల్ సిబ్బంది కొరత అన్నీ కలిపి గ్రామీణ రంగంలో ప్రజారోగ్యాన్ని పతనాంచుకు చేరుస్తున్నాయి. ఉన్న కొద్దిపాటి సిబ్బందితో కూడా పనిచేయించుకోలేని స్థితిలో పాలకులు ఉన్నారనేదివాస్తవం. అసలు నిబంధనల ప్రకారం మౌలిక వసతులు, ప్రజారోగ్యవిషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాల్లో పాలకులు ఘోరంగా విఫలమవుతున్నట్లు వచ్చిన ఆరోపణలను తోసిపుచ్చలేం. గతంలో గ్రామీణ ప్రాంతంలో ఇంటింటికి వెళ్లి వారికి సోకుతున్న వ్యాధుల గురించి వివరాలు సేకరించి కొన్ని మందులు కూడా ఇచ్చేవారు. ప్రస్తుతం ఉన్న కొద్దిపాటి సిబ్బంది కూడా గ్రామాలకు వెళ్లే పరిస్థితిలో లేరు. చాలావరకు పట్టణాలకు, వాటి పరిసర ప్రాంతాలకు పరిమితమయ్యారు. అందుకే వ్యాధుల తీవ్రత గూర్చి ప్రభుత్వానికి సమగ్రమైన సమాచారం లేకుండాపోతున్నది. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. రోగులకు సకాలంలో చికిత్స అందించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ఈ జ్వరాలకు మూలకారణాల్లో ప్రధానమైన గ్రామీణ నీటి సరఫరా శాఖ మంచినీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే పంచాయతీరాజ్, పురపాలక శాఖలు పారిశుధ్య విషయంలో పటిష్టమైన చర్యలు చేపట్టాలి. అంతేకాదు ప్రజారోగ్యం సంరక్షణ బాధ్యత పాలకులపై మాత్రమే వదలకుండా ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు కూడా ఈ యజ్ఞంలో పాలుపంచుకోవాలి.

సాంఘిక, ఆర్థిక ప్రజాస్వామ్యం లేకుండా రాజకీయ ప్రజాస్వామ్యానికి మనుగడ లేదు.



అంబేద్కర్

పరుగులెత్తించే ప్రతిపక్షమే ప్రజాప్రభుత్వానికి భద్రత చేకూరుస్తుంది.



బెంజమిన్ డిజ్రాయిలీ

## ప్రజావాక్కు



### ఉద్యోగుల బకాయిలు చెల్లించాలి

నిత్యవసర, విద్యుత్, రవాణా,గ్యాస్ వంటి మానవ వినియోగ వస్తువుల ధరలు గత రెండేళ్లలో విపరీతంగా పెరిగాయి. ప్రభుత్వ ఉద్యోగ, పింఛన్‌దారులకు చెల్లించవలసిన కరవు భత్యం (డిఎ)చెల్లించుటకు ఆంధ్రప్రదేశ్‌ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుంది.వేతనసవరణ బకాయిలు,సరెండర్ లీవ్, జిపిఎఫ్, ఎపిజిఎల్ ఐ రుణాలు, రవాణా ఛార్జీలు, అలాగే మరణించిన ఉద్యోగులకు చెల్లించవలసిన రాయితీలు గత మూడేళ్లగా చెల్లించకపోవడంతో తీసుకునే వేతనానికి ఖర్చులకు పొంతన లేక దర్జాగా బతికిన ఉద్యోగులు అప్పులపాలై అవహేళనకు గురై మానసిక వేదనను అనుభవిస్తున్నారు. పెరుగుతున్న ధరలననుసరించి కేంద్రప్రభుత్వం ప్రకటించినట్టు రాష్ట్ర ప్రభుత్వ, విశ్రాంత ఉద్యోగులకు వెంటనే డిఏ, ఇతర బకాయిలు, రాయితీలు చెల్లించాలి.

-యర్రమోతు ధర్మరాజు, ధవళేశ్వరం

### సెట్ పరీక్షలను వాయిదా వేయాలి

ఇటీవలికాలంలో ఒకే తేదీలలో అనేక రకాల పరీక్షలను నిర్వహిస్తున్నారు. ఈ విధానం వల్ల అష్టకష్టాలు పడి దరఖాస్తులకు ఫీజులు చెల్లించిన అభ్యర్థులు అన్ని పరీక్షలకు హాజరు కాలేక ఏదో ఒకపరీక్షకు మాత్రమే హాజరవుతూ విభిన్న అవకాశాలను ఉన్నపలంగా కోల్పోతున్నారు.ముఖ్యంగా జాతీయస్థాయి పరీక్షలకు తేదీలు ప్రకటించక ముందే రాష్ట్రస్థాయి పరీక్షల తేదీలను ఆయా సంస్థలు ప్రకటించడం వల్ల ఒకే తేదీలలో అనేక పరీక్షలు నిర్వహించాల్సి రావడం అనేది ఆయా పరీక్షల నిర్వహణకు ప్రధాన అవరోధంగా సుస్పష్టంగా కనిపిస్తుంది. ఈ కోవలోనే ఇటీవల రాష్ట్రస్థాయిలో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర అర్హత పరీక్షలతేదీలను జాతీయస్థాయిలో నిర్వహించే జాతీయ అర్హతా పరీక్ష నిర్వహణ తేదీలు వెలువడక ముందే ప్రకటించడం వల్ల నేడు సెట్, నెట్‌ఐదవ ఫేస్ పరీక్షలు సరిగ్గా ఈ నెల 14, 15 తేదీలలో ఏకకాలంలో జరగనున్నాయి.

-జె.జె.సి.పి. బాబూరావు, హైదరాబాద్

### వృద్ధులకు మెరుగైన ఆసరా కల్పించాలి

ఐక్యరాజ్యసమితి ఇటీవల విడుదల చేసిన ఒక అధ్యయన నివేదిక ప్రకారం వృద్ధులకు సామాజిక రక్షణపరంగా మన దేశం 92వ స్థానంలో ఉండడం నిజంగా సిగ్గుచేటు. జీవితపు చరమాంకంలో చుట్టుముట్టే అనారోగ్యసమస్యలు, కన్నవారి నిరాదరణ వంటివి వారి జీవన స్థితిగతులను దుర్భరం చేస్తున్నాయి.సొంతంగా పనులుచేసుకోలేని నిస్సహాయస్థితిలో వారు ఇతరులపై ఆధారపడడం తద్వారా వారి ఛీత్కారాలకు గురవడం బాధాకరం.

సి.రాధాకృష్ణ, కర్నూలు

### కలుషితం అవుతున్న జలాలు

దేశంలో చాలా ప్రాంతాల్లో మానవ వ్యర్థాలను మురుగు కాలువల్లోకి వదులుతున్నారు. దానివల్ల అనేక ప్రాణాంతక వ్యాధులు ప్రబలుతున్నాయి. ఇప్పుడు అందుబాటులోకి వస్తున్న ఆధునిక సాంకేతికతతో వ్యర్థాల తొలగింపునకు మెరుగైన యంత్రాలను వాడేలా ప్రణాళికలను సిద్ధం చేయాలి. మురుగునీరు, ఇతర వ్యర్థాలు ఉత్పత్తి అయ్యే ప్రదేశంలోనే వాటిని సురక్షితంగా భూమిలోకి పంపించే పద్ధతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. అందుకోసం ప్రత్యేక గుంతలు, మురుగునీటి శుద్ధి వ్యవస్థలను ఏర్పాటుచేసుకునేలా చూడాలి. అపార్ట్‌మెంట్లు, కార్యాలయాలు వంటి చోట్ల వ్యర్థజలాన్ని అక్కడే శుద్ధి చేసే ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవాలి. మ్యాన్‌హోళ్లు వంటి వాటిని శుభ్రం చేయడానికి బండికూట్ వంటి రోబోలను విరివిగా వినియోగించాలి. బయో టాయిలెట్లు వంటి సాంకేతికతను ఆచరణలోకి తేవాలి.అందుకు ప్రభుత్వాలుతగినంత నిధులు కేటాయించాలి. అలాగే సఫాయి కర్మచారీల ఆర్థిక పరిస్థితిని అంచనా వేసి, వారికి తగిన జీవనోపాధి కల్పించాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### భవిష్యత్తు అంధకారమే!

రాష్ట్రాభివృద్ధి, తలసరి ఆదాయం గణనీయంగా పెరిగాయని పాలకులు చేస్తున్న వాదనలో నిజం లేదు. వివిధ కారణాలతో పరిశ్రమలు మూతబడుతున్నాయి. కొత్తగా పరిశ్రమలు రావడం లేదు. పల్లెలు, పట్టణాల నుంచి ఉపాధి కోసం ప్రజలు గతంలో ఎన్నడూలేని విధంగా ఇతర రాష్ట్రాలకు భారీగా తరలి వెళుతున్నారు. ద్విచక్ర వాహన కొనుగోళ్లు దేశవ్యాప్తంగా పెరుగుతుంటే అందుకు భిన్నంగా మన రాష్ట్రంలో తగ్గిపోతున్నాయి. కనీసం పెట్టిన పెట్టుబడులు రాక రైతులు రుణాల ఊబిలో కూరుకుపోతున్నారు. మరోవైపు పెరిగిన ధరలతో మధ్యతరగతి ప్రజలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఇది నిజం. పాలకులు కల్లబొల్లి కబుర్లు చెప్పడం తగదు.

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

### కొత్త పంచాయతీలకు గూడు కరవు

కొత్తగా ఏర్పాటు చేసిన పంచాయతీలకు దేనికి పక్కా భవనం లేకపోవడంతో ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోనే సర్పంచులకు మరోసీటు కేటాయించి పరిపాలన సాగిస్తున్నారు. ఇలాఅంగన్‌వాడీ సెంటర్‌లు, పాఠశాలల్లోనే పంచాయతీ నిర్వహించడంతో విద్యార్థులు ఇబ్బందులుపడుతున్నారు. ఇప్పటికీ అయినా కొత్త పంచాయతీలకు శాశ్వత భవనాలు నిర్మించాలి.

-కె. సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేనా?

**ఉపాధ్యాయులు అనుసరిస్తున్న తరగతి గది నిర్వహణ వంటి విషయాలు తరచూ ఉపాధ్యాయులతో చర్చించడం, తమ పిల్లలు అభ్యసనలో ఎదుర్కొంటున్న సమస్యలగురించి చర్చించడం ప్రధానం. సమాజంలో విద్యారంగంలో అనుభవజ్ఞులైన పెద్దల, వివిధ గ్రామీణ వృత్తిరంగాల్లో నిష్ణాతులైన పెద్దలను పాఠశాలకు, పాఠశాల యాజమాన్య కమిటీల ద్వారా ఆహ్వానించి వారి అనుభవాలను, వారికున్న నైపుణ్యాల గురించి విద్యార్థులకు పాఠ్యాంశాలుగా బోధించేలా కృషి చేయాలి. దీనితోపాటు పాఠశాల భద్రత, పిల్లల సంక్షేమం, రక్షణ అజమాయిషీ, పాఠశాల నాణ్యమైన విద్యనందించేలా చేయడం సమాజంపై ఉన్న ప్రధాన లక్ష్యం**

మల్లాడి శ్రీనగేష్

బాలల భవిష్యత్తు, అభివృద్ధి తరగతి గదిలోనే నిర్మిచబడుతుంది. కనుక దానికి సంబంధించిన నైపుణ్యాలను ఉపాధ్యాయులకు ఏర్పరచాలని ఎన్నో అధ్యయనాలు చెబుతున్నాయి. బాలల్లో పెంపొందించాల్సిన శారీరక మానసిక స్థితిగతులను పరిగణనలోకి తీసుకొని అభ్యసన ప్రక్రియలు రూపొందించడం,దీనికితోడు కరోనా లాంటి విపత్కర పరిస్థితిలో విద్యతోపాటు వినోదం, ఆహ్లాదకర వాతావరణంలో విద్యార్థి సంచరించడానికి, విద్యను అభ్యసించడానికి కావాల్సిన మరిన్ని భద్రత అంశాలు జోడించి పాఠశాల అభివృద్ధికి కృషి చేయడం, భవిష్యత్తరాల బాగోగులు సమాజంపైనే ఆధారపడి ఉంటుందని అందరికీ తెలుసు. ఎందుకంటే ఒక ఉపాధ్యాయుడు అన్ని విషయాలలో కేంద్రీకరించడం కష్టతరం. ఉపాధ్యాయులను సమాయత్తం చేయడానికి, పాఠశాలలు, ఆహ్లాదకర వాతావరణంలో కొనసాగించేలా చూడడానికి ముందస్తు ప్రణాళికలు, అదనపు నిధులు చాలా అవసరం. ఇవన్నీ సమపాళ్లల్లో సమకూరితే, పిల్లల్లో ప్రజ్ఞ,వికాసం, చింతన , సాంఘిక, ఉద్వేగ వికాసం వంటి విషయాలలో ప్రేరణ ప్రభావంతోపాటు మార్గదర్శకత్వంలో పిల్లల సామర్థ్యాలను, అభిరుచులను గుర్తించి వారి సామర్థ్యాలను వెలికి తీయడానికి తగిన వ్యూహాలను పాఠశాల యాజమాన్యాలు రచించుకోవాలి. బడిఈడు పిల్లలనందరిని బడివైపు మళ్లించడానికి చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం, ఆడపిల్లలు, దివ్యాంగ పిల్లలకు ప్రత్యేక వసతులుఏర్పాటుకు కృషి చేయడం అందుకు పాఠశాల అభివృద్ధి ప్రణాళికలను తయారుచేయడం వంటి ముఖ్యమైన అంశాలు పాఠశాల యాజమాన్యమే కాదు సమాజంలోని అందరూ కలిసికట్టుగా కృషి చేయాలి. పిల్లల ఆరోగ్యసంక్షేమం, పాఠశాలలో ఎక్కువ వనరులను సమకూర్చి అన్ని పాఠశాలల అభ్యసనా సామర్థ్యాలను పరిపుష్టి చేయడానికి ఒక చక్కని వాతావరణం ఏర్పాటు చేయడం. అనగా అన్ని పాఠశాలల చైల్డ్ ఫ్రెండ్లీ పాఠశాలలుగా తీర్చి దిద్దబడడానికి సమాజం బాధ్యత ప్రధానమైనది. అంతేకాక చదువు విషయంలో బాలురు లేదా బాలికలు అనే వివక్ష లేకుండా అందరికీ పాఠశాల విద్య అందేలా తల్లిదండ్రులను ఒప్పించడంలో, బాలల చదువు పట్ల ప్రత్యేక దృష్టి పెట్టడంలో సమాజంలో అందరితోపాటు స్థానిక సంస్థల పాత్ర కూడా ప్రధానమైనది. దీనితోపాటు పిల్లలు పాఠశాలలో చేరిన తర్వాత వారు తప్పక పాఠశాలకు వెళ్లేలా అజమాయిషీ చేయడం, పాఠశాల అభివృద్ధికి కృషి చేయడం,సురక్షిత వాతావరణాన్ని సమకూర్చడం అందరి బాధ్యత. పాఠశాల యాజమాన్య కమిటీ, తల్లిదండ్రులు, సమాజం, ఉపాధ్యాయులు, ప్రభుత్వం అందరూ ఉమ్మడిగా కలిసి పనిచేయాలి. పిల్లలను పాఠశాలకు పంపించడమేకాదు వారికి కావలసిన సౌకర్యాలు సమకూర్చడంతోపాటు పిల్లల అభ్యసన కూడా ప్రధాన బాధ్యతగా గుర్తించి పాఠశాల ప్రతి విద్యార్థి తగరతి వారీ విద్యా సామర్థ్యాల సాధనకు ఉపాధ్యాయులతోపాటు వారి కృషికి తల్లిదండ్రులు, సమాజం, యువత తమవంతు సాయాన్ని, పాత్రను తప్పక పోషించాలి. పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడానికి విద్యార్థుల తరగతివారీ అభ్యసనా సామర్థ్యాలు సాధించడానికి సమాజం, తల్లిదండ్రుల పాత్ర చాలాప్రధానమైనది. ఎందుకనగా నాణ్యమైన విద్యఅంటే అందరికీ సమాన స్థాయిలో ఎటువంటి వివక్ష లేకుండా అనగా కుల, మత, వర్గ, లింగ, భాష, ప్రాంతీయ, ధనిక, పేద గ్రామ, పట్టణ, సామాజిక వ్యత్యాసం,



దివ్యాంగులు లేదా ఎటువంటి సామాజికపరమైన వివక్ష లేకుండా అందరికి కావలసిన వసతులు, బోధనావ్యూహాలను రచించి సమాన విద్యనందించడం కోసం ప్రతిపాఠశాల ఒక ప్రత్యేక ప్రణాళికతో కృషిచేయాలి. ఈ ప్రయత్నంలో ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీలో భాగస్వాములైన తల్లిదండ్రులు, సమాజం కూడా తమప్రాంత పిల్లల చదువుపట్ల, పాఠశాల అభివృద్ధికి తమవంతు కృషి తప్పనిసరి చేయాలి. ఎందుకనగా పిల్లల భవిష్యత్తు పాఠశాల సమాజంపైననే ఆధారపడి ఉంటుంది. విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం బాలల విద్యలో సమాజం, తల్లిదండ్రుల పాత్ర ప్రధానమైనదని, దానికి పాఠశాలయాజమాన్య కమిటీ, తల్లిదండ్రుల, స్థానిక సంస్థలు ఒక ప్రధాన భూమిక వహించాలని ఇది చట్టపరమైన నిబంధనగా చట్టంలో సెక్షన్ 21, 22లో ప్రధానంగా పొందుపరిచారు.విద్యాహక్కు చట్టం పాఠశాల యాజమాన్య కమిటీలో పాఠశాల అధికారులు, పిల్లల తల్లిదండ్రులు లేదా వారి సంరక్షకులు, ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలని వారిలో 50 శాతం మంది మహిళలు, తల్లిదండ్రులు , బలహీనవర్గాలకు సంబంధించిన పిల్లల తల్లిదండ్రులు పాల్గొని పాఠశాలఅభివృద్ధికి కృషిచేయాలని, పాఠశాలకు ప్రభుత్వం కేటాయించిన నిధులను సక్రమంగా వెచ్చించడం వంటి విషయాలు ప్రధాన బాధ్యతగా చట్టంలో పేర్కొన్నారు. అంతేకాక పాఠశాలను, పిల్లలకు స్నేహపూరిత వాతావరణంలో ఉండేలా ప్రయత్నించడం, నాణ్యమైన విద్యనందించేలా పాఠశాల యాజమాన్యంతో కలిసి పనిచేయడం తద్వారా పిల్లలకు తరగతి, వయసు వారీ విద్యాసామార్థ్యాలను సాధించేలా తల్లిదండ్రుల పాత్రచాలా కీలకమైనది. అందుకు అందరూ తమతమ పాత్రలను సమతూకంతో పోషించినప్పుడే పాఠశాలలు అనుకున్న ఫలితాలు సాధించడానికి వెసులుబాటు కలుగుతుంది. ఆడపిల్లల చదువును ప్రోత్సహించడం, బాల్యవివాహాలను అరికట్టడం, ప్రతి బడిఈడు గల బాలుడు, బాలిక తప్పక పాఠశాలలో చేరేలా చేయడం, అందరూ చదువు సంపదలను సరి సమానంగా అందుకునేలా సమాజం తనప్రధాన బాధ్యతగాగుర్తించి తగిన కృషిచేయడం సమాజం బాధ్యతగా గుర్తించాలి. పాఠశాలల్లో చేరిన విద్యార్థులు బడిమానకుండా పాఠశాలకు హాజరు అవుతున్నారా లేదా అన్న విషయాన్నీ సమాజ పెద్దలు గ్రామపంచాయతీ, యువత పాఠశాల యాజమాన్య కమిటీలతో కలిసి పర్యవేక్షించాలి. హాజరుతోబాటు విద్యార్థుల చదువు, ఆరోగ్యం,వారి భద్రత కూడా పర్యవేక్షించాలి. ఇదే కాకుండా పాఠశాల పరిశుభ్రత, మంచినీరు, కావలసిన వసతులున్నాయా అనే విషయాలను పర్యవేక్షించాలి. తద్వారా పిల్లల్ల హాజరు పెరగడం, చదువు నిరంతరంగా సాగించడం వలన సమాజ పెద్దలు పాఠశాల ఉపాధ్యాయులతో విద్యార్థుల ప్రగతిని గురించి అజమాయిషీ చేయడం వలన పాఠశాల ఒక నాణ్యతా దృక్కోణంలో పయనించడానికి దోహదపడుతుంది. పాఠశాల ప్రగతి సాధించడానికి కావలసిన భౌతికపరమైన వసతుల ఏర్పాటు అందుకు ప్రభుత్వ యాజమాన్యాలతో నిరంతరం చర్చించడం, పాఠశాల వార్షిక అభివృద్ధి ప్రణాళిక ద్వారా సరిపడినన్ని వనరులను సమకూర్చడం, గ్రామంలో ఉన్న పిల్లల రక్షణ ఒక ప్రధాన బాధ్యతగా గుర్తించి తమవంతు సహకారాన్ని అందించాలి. సమాజం బాలలకు ఓ రక్షణ వలయంగా ప్రతిక్షణం కాచి కాపాడాలి. సామాజిక గ్రంథాలయాలను ఏర్పరచి అనగా పుస్తక పఠన, డిజిటల్ గ్రంథాలయాలను వినియోగించుకునేలా యువతను, పిల్లలను ప్రోత్సహించాలి. పాఠశాల నిర్వహణలో, పిల్లలకు అందించే చదువు, ఉపాధ్యాయులు అనుసరిస్తున్న తరగతి గది నిర్వహణ వంటి విషయాలు తరచూ ఉపాధ్యాయులతో చర్చించడం, తమ పిల్లలు అభ్యసనలో ఎదుర్కొంటున్న సమస్యలగురించి చర్చించడం ప్రధానం. సమాజంలో విద్యారంగంలో అనుభవజ్ఞులైన పెద్దల, వివిధ గ్రామీణ వృత్తిరంగాల్లో నిష్ణాతులైన పెద్దలను పాఠశాలకు, పాఠశాల యాజమాన్య కమిటీల ద్వారా ఆహ్వానించి వారి అనుభవాలను, వారికున్న నైపుణ్యాల గురించి విద్యార్థులకు పాఠ్యాంశాలుగా బోధించేలా కృషి చేయాలి. దీనితోపాటు పాఠశాల భద్రత, పిల్లల సంక్షేమం, రక్షణ అజమాయిషీ, పాఠశాల నాణ్యమైన విద్యనందించేలా చేయడం సమాజంపై ఉన్న ప్రధాన లక్ష్యం. ●

# అవినీతి, అభివృద్ధి కవల పిల్లలా?

ఐ.పి.రావు

బ్రిటిష్‌వారుపోయి, దేశంలోప్రజలు సంతోషంగా, సమాన అభివృద్ధి చెందుతారు అని ఆశించిన మన స్వాతంత్ర్య సమర యోధుల ఆశయం తొలి రెండు దశాబ్దాల కాలంలో ఆడియాశలు అయ్యాయి. తొలితరం పాలకులు కాలంలోనే అవినీతి పురుడుపోసుకుని, నేడు బుసలు కొడుతూ భారతదేశ భవిష్యత్తును బెంబేలెత్తిస్తుంది. దేశ సంపద సమానంగా దేశ పౌరులకు అందాలని, సమసమాజ స్థాపన జరగాలని,సామ్యవాద దేశంగా భారత్ ఆవిర్భవించాలని మనరాజ్యాంగ నిర్మాతలు కలలుకంటే, నేడు కేవలం ఒక శాతంవ్యక్తుల చేతుల్లో దాదాపు సగం సంపద కేంద్రీకృతమై ఉండుట దేనికి సంకేతమో నేటిపౌరులు,పాలకులు ఆలోచన చేయాలి. ముఖ్యంగా రాజకీయ వ్యవస్థలో అవినీతి తారాస్థాయికి చేరింది. ప్రజాస్వామ్యానికి వెన్నుముక ఎన్నికలు. పారదర్శకంగా ఎన్నికలు జరిగి, స్వచ్ఛమైన సేవాదృక్పథం కల వారు నాయకులుగా ఎన్నికై, ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందివ్వాలి. అదిపోయి స్వార్థం, లాభం కోసం నేడు రాజకీయాలు వ్యాపారమయం అయిపోయాయి. చివరికి సంపాదనే ధ్యేయంగా రాజకీయాలు మారుతున్నాయి. లాలూప్రసాద్ యాదవ్, జయలలిత, శశికళ, చౌతాల ఇలాఅనేక మంది రాజకీయ నాయకులు పీకల్లోతు అవినీతి కేసుల్లో ఇర్కున్నవారే. నేటి పార్లమెంటు, వివిధ శాసనసభ,మండలి సభ్యులు, మంత్రులు అనేకులు అవినీతి కేసులు ఎదుర్కొంటున్నారు.దీనిలో భాగంగా అన్ని సంస్థలు శాఖలు రాజ్యాంగ స్వతంత్ర ప్రతిపత్తినికోల్పోయి, రాజకీయ నాయకుల చేతిలో కీలుబొమ్మగా మారుతూ, అనేక అక్రమాలకు, అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారుతున్నాయి. సమస్త వ్యవస్థలను అధికార పార్టీలు, నేతలు తమకు అనుకూలంగా మార్చుకొనుట గమనార్హం. శాసన, కార్యనిర్వాహణశాఖలు అవినీతిలో గత దశాబ్దాలుగా అవినీతిలో మునిగిపోయాయి. ప్రజాస్వామ్యంగా ఎన్నికైన ప్రభుత్వాలు, పేద, మధ్యతరగతి వారికి సంక్షేమ పథకాలు అమలు చేసే క్రమంలో, ప్రజాప్రతినిధులు అవినీతికి పాల్పడుతున్నారు. ఇక వివిధ రంగాల అభివృద్ధి చేసే క్రమంలో రోడ్లు, రవాణా, పోర్టులు, పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం వంటి సందర్భంలో రాజకీయ నాయకులు విపరీతమైన అవినీతి, అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ ఆర్థిక అవినీతి అనకొండలుగా మారుతూ అభివృద్ధి మాటున అవినీతికి పాల్పడుతున్నారు.వీరికి కొంతమంది అధికారులు కూడా కొమ్ముకాస్తున్న వైనం మనలను విస్తుపోయేటట్లుచేస్తుంది. ఇటువంటి పరిస్థితుల్లో భారత్‌లో నూటికి దాదాపు సగం మంది పేద మధ్యతరగతి ప్రజల బతుకుల పరిస్థితి ఏమిటిఅనేది బిలియన్ల డాలర్ల ప్రశ్న. ఒకవిధంగా చెప్పాలంటే భారత ప్రజల ప్రాథమిక హక్కులు, రాజ్యాంగ ఆశయాలు, ప్రభుత్వాలు విధి విధానాలను పరిరక్షించే బాధ్యత దాదాపు న్యాయస్థానాలే పరి శీలించేస్థాయి కొనసాగుతుంది.అనగా ప్రజల సమస్యలను తీర్చ వలసిన కోర్టులు, ఇటీవల ప్రభుత్వాలు, పనితీరును సమీక్షించే పనిలో ఉన్నాయి. అనగా ప్రభుత్వాధినేతలు తమకు ఇష్టమైన రీతిలోపరిపాలన చేయడం, నియంతలుగా నిర్ణయాలు తీసుకుని అమలు చేయడం జరుగుతుంది. ఈ విధంగా రాజకీయ, వివిధ వ్యవస్థలు అవినీతి నిలయాలుగా మారి, ప్రజలను, ప్రకృతిని పట్టిపీడిస్తున్నారు. ఇదే అవినీతి కార్యక్రమాలకు పాల్పడిన వారికి చైనా, దక్షిణ కొరియా, హంగేరి వంటి దేశాల్లో కఠిన చర్యలు తీసుకుంటున్నారు.2010లో బ్రిటన్‌వచ్చిన అవినీతి చట్టం చక్కని ఫలితాలు ఇస్తుంది.మనదేశంలో అనేక చట్టాలు, నిఘా సంస్థలు ఉన్నా, చట్టాల్లోని కొన్ని సదుపాయాలను ఆసరాగా తీసుకుని అవినీతిపరులు కాలర్ ఎగరేసుకుంటూ బహిరంగంగా తిరుగు తున్నారు. ఇటీవల కాలంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొనే వారు, బెయిల్‌పై బయటకు వస్తుంటే ఊరేగింపుగా ఆహ్వానం పలకడం పట్ల సర్వత్రా ఆశ్చర్యంగా ఉంది. అసలు ఈ సమాజం ఎటుపోతుందో అనే ప్రశ్న ప్రజాస్వామ్యవాదులకు అంతుబట్టడం లేదు. ముఖ్యంగా ఈ అవినీతి జాడ్యం పారద్రోలాలంటే ప్రజల్లో విద్య, చైతన్యస్థాయిలు పెరగాలి. చట్టాలు పకడ్బందీగా అమలు చేయాలి. కఠినంగా శిక్షలు వేయాలి. ప్రజలు వాస్తవాలు గ్రహించాలి. వ్యక్తిపూజకు స్వస్తిపలకాలి. అప్పుడు మాత్రమే ఈ అవినీతిని కూకటివేళ్లతో పెకిలించగలం. పారదర్శకంగా పాలన అందించాలి. జవాబుదారీతనం పెరగాలి. కార్యనిర్వహక శాఖలు రాజ్యాంగబద్ధంగా పనిచేయాలి. ఎలక్షన్ కమిషన్ అంటే శేషన్ అనే పదం ఎలాగుర్తుందో ఆ మాదిరిగా అన్నివ్యవస్థలు పని చేయాలి. శాసన,కార్యనిర్వహక,న్యాయ,మీడియా వంటి శాఖలు రాజ్యాంగ బద్ధంగా,మంచి ఆశయాలతో పనిచేసినప్పుడే మనదేశం లో ప్రజల బతుకులు మారి, ఆదర్శ భారతావని మనముందు సాక్షాత్కరిస్తుంది. ఆ రోజు కోసం అందరూ కలిసి పనిచేయడమే మన భుజస్కంధాల మీద ఉన్న ప్రస్తుత కర్తవ్యం. ●

# ఖనిజ నిక్షేపాలు వరమా? శాపమా!

ఫిరోజ్‌ఖాన్

బ్యాటరీల తయారీలో కీలకమైన లిథియమ్ నిల్వలను జమ్మూకాశ్మీర్ ఇటీవల కనుగొన్నట్లు కేంద్ర గనులశాఖ ప్రకటించింది. 59 లక్షల మెట్రిక్ టన్నుల లిథియం ఉన్నట్లు అంచనా వేసింది. ఈ అంచనా నిజమైతే ప్రపంచంలోనే అత్యధిక లిథియమ్ నిల్వలున్న దేశాల్లో భారతదేశం రెండోస్థానంలో ఉంటుంది. అంతేకాకుండా జమ్మూకాశ్మీర్, ఎపి, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, జార్ఖండ్, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఒడిశా, రాజస్థాన్, తమిళనాడు, తెలంగాణల్లో 51 చోట్ల ఖనిజ నిల్వలను గుర్తించారు. వాటిలో ఐదు బంగారు గనులు సైతం ఉన్నాయి. అంతేకాకుండా పొటాష్, మాలిబ్డినం వంటి లోహాలను గుర్తించారు. అయితే ఇలాంటి సహజ, ఖనిజ నిక్షేపాలు ఆయాప్రాంతాలకు, దేశ ఆర్థిక వ్యవస్థకు భవిష్యత్తుకు వరమా? శాపమా? అనే చర్చ అవసరమవుతున్నది. లిథిమయ్ అయినా, ఇతర ఖనిజ నిక్షేపాలైనా వాటిని మైనింగ్ చేసి, వెలికితీయాలంటే ప్రకృతి పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడుతుంది. నేల, నీరు, గాలి కలుషితమవుతాయి. ఉదాహరణకు ఒక టన్ను లిథియమ్‌ను ఉత్పత్తి చేయడానికి 2.2మిలియన్ లీటర్ల నీరు అవసరమవుతుంది.పర్యావరణంపై పడే ప్రభావాన్ని పట్టించుకోకుండా లిథియమ్‌ను వెలికితీయడానికి ప్రయత్నిస్తే జోషిమఠ్ లాంటి సంఘటనలు మరింత పెరిగే ప్రమాదముంటుంది. ఎలక్ట్రిక్ వాహనాల్లో వాడే బ్యాటరీల్లో లిథియమ్‌ను వినియోగిస్తున్నారు. దీంతో కర్బన ఉద్గారాలు ఎంతో మేర తగ్గించవచ్చని వాదించే వారూఉన్నారు. అయితే లిథియమ్ మైనింగ్ ద్వారా ఉత్పత్తి అయ్యే కర్బనఉద్గారాలను కూడా మనం తోసిపుచ్చలేం. లాభ, నష్టాలను బేరీజువేసుకొని,అన్నింటిని సమతుల్యం చేసి ముందుకు సాగితేనే ఫలితముంటుంది. పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడుతుండడంతో లిథియమ్ వెలికితీతపై ఇప్పటికే అర్జెంటీనా, బొలివియా వంటిదేశాల్లో పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయి. కేంద్ర గనులశాఖ అంచనా వేసినట్లు జమ్మూకాశ్మీర్‌లో 59లక్షల టన్నుల లిథియమ్ నిల్వలు ఉండి, పర్యావరణంపై కనీస ప్రభావంతో వాటిని వెలికితీసినా అది దేశ ఆర్థిక వ్యవస్థకు, భౌగోళిక పరిస్థితులకు ఏమేరకు లాభసాటిగా ఉంటుందనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. చమురునిల్వలను కొనుగొన్నప్పుడు గల్ఫ్ దేశాలు జాక్‌పాట్ కొట్టినట్లే భారతదేశం పరిస్థితి ఉండబోతున్నదనే వాదన ఉన్నది. ప్రపంచ చరిత్రను పరిశీలిస్తే వివిధ దేశాల్లో పెద్దఎత్తున సహజ నిక్షేపాలను కొనుగొన్నప్పుడు ఆ దేశాలపై పడ్డ ప్రభావాన్నిచూస్తే అనేక ఆసక్తికర విషయాలను మనం గమనించవచ్చు. కొన్ని దేశాలు సానుకూల పరిస్థితులను సృష్టించుకొని అభివృద్ధి దిశలో పయనించగా సరైన ప్రణాళికలు లేకుండా మరి కొన్ని దేశాలు దీర్ఘకాలికంగా అనేకరంగాల్లో వెనుకబాటుకు గుర



య్యాయి. గతంలో గల్ఫ్ దేశాలతోపాటు నార్వే, ఆస్ట్రేలియా, బోత్సువాన, రువాండ లాంటి దేశాల్లో పెద్ద ఎత్తున చమురు నిల్వలను కొనుగొన్నారు. వీటివల్ల ఆ దేశ ఆర్థిక వ్యవస్థ రూపురేఖలే మారిపోయాయి. అదే సమయంలో అనేక వ్యతిరేక ఉదాహరణలు సైతం కనిపిస్తాయి.సహజ ఖనిజ నిక్షేపాలే కొన్నిదేశాలకు శాపంగా మారినట్టు చరిత్ర చెబుతున్నది వాస్తవం 'డస్ డిసీజ్' పేరుతో నెదర్లాండ్ ఎదుర్కొన్న పరిస్థితులు ప్రపంచానికి ఇప్పటికీ ఒక ఉదాహరణంగా ఉన్నాయి. 1959లో నెదర్లాండ్స్‌లో భారీ ఎత్తున గ్యాస్ నిల్వలను కనుగొనగా, అప్పటి నుంచి ఆ దేశం వాటిని పెద్దఎత్తున ఎగుమతి చేయడం ప్రారంభించింది. ఇన్‌స్టంట్‌గా అది దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంతో లాభం చేకూర్చినా, దీర్ఘకాలిక వృద్ధిలో తీరని నష్టాన్ని మిగిల్చింది. ఒక దశాబ్దం తర్వాత అంటే 1970-77మధ్యలో పరిశీలిస్తే ఆ దేశ నిరుద్యోగ రేటు 5.1 శాతానికి చేరుకున్నది. అంతకుముందు అది ఒక శాతానికి మాత్రమే పరిమితమై ఉన్నది. ఎందుకంటే పెట్టుబడులంతా ఒకే రంగంలో కేంద్రీకృతమవడం, ఇతర రంగాలు, తయారీ పరిశ్రమలను పట్టించుకోకపోవడంతో ఇలాంటి పరిస్థితి ఉత్పన్నమైందని ఆర్థిక విశ్లేషకులు నిర్ధారించారు. అంతేకాకుండా 1908లో ఇరాన్‌లో 1922లో వెనిజులాలో ఆయిల్ నిల్వలను కనుగొన్నారు.ఈ రెండు దేశాల్లోనూ ఇతర రంగాలు అభివృద్ధి చెంది ఉండకపోవడం, అక్షరాస్యత అంతంత మాత్రంగానే ఉండడంతో పెట్టుబడులు,మానవ వనరులన్నీ ఆయిల్ రంగంవైపు మళ్లాయి. దీంతో ఆ దేశ ఆర్థికవ్యవస్థ మొత్తం ఒకే వనరుపై ఆధారపడి నడపాల్సి వచ్చింది. దీంతో మిగిలిన రంగాలు భారీ నష్టాలను చవిచూశాయి. ఎన్నో సహజ వనరులు, ఖనిజ నిక్షేపాలున్నా అవినీతి, సరైన ప్రణాళిక లేకపోవడంతో కాంగో, జింబాబ్వే లాంటి దేశాలు ఇప్పటికీ పేదరికంలోనే మగ్గుతున్నాయి. గల్ఫ్ దేశాల కరెన్సీ పూర్తిస్థాయిలో పెట్రో ఉత్పత్తులపై ఆధారపడి ఉన్నది.ఇతర ఎలాంటి వస్తువులను ఆ దేశాలు ఎగుమతి చేయవు. దీంతో డచ్ డిసీజ్ లాంటి పరిస్థితులను అవి ఎదుర్కోలేదు. అదే సమయంలో ఆస్ట్రేలియా, నార్వే దేశాలను పరిశీలిస్తే ఖనిజ నిక్షేపాలతోపాటు ఇతర రంగాలపై కూడా దృష్టి సారించాయి. విద్య, మౌలిక సదుపాయల కల్పనలో పెద్ద ఎత్తున ఖర్చు చేసి డచ్‌డిసీజ్ లాంటి పరిస్థితులు రాకుండా తప్పించుకోగలిగాయి. అంతేకాకుండా సౌది, దుబాయి, యూఏఈ వంటి దేశాలు తమ ప్రాంతాలను టూరిస్ట్ హబ్‌లుగా మార్చి తమ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఎంత పెద్ద ఎత్తున సహజ వనరులు, ఖనిజ నిక్షేపాలు దొరికినా పూర్తిస్థాయిలో వాటిపై ఆధారపడకపోవడమే మంచిది.ఆ నిక్షేపాల వద్ద ఒకరిద్దరు వ్యాపారులు మాత్రమే లాభపడేలా కాకుండా సరైన ప్రణాళికలు రూపొందించి ప్రజలందరికీ లాభం జరిగేలా చర్యలు చేపట్టాలి. ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసి, లాభాలను విద్య, మౌలిక సదుపాయాల కల్పనలో ఖర్చు చేయాలి. అంతేకాకుండా వివిధ రంగాల్లో పెట్టుబడులు పెడుతూ దేశ ఆర్థిక వ్యవస్థను వైవిధ్యపర్చాలి. అవినీతికి ఆస్కారమివ్వొద్దు. అప్పుడే అన్ని పరిస్థితులను ఎదుర్కొనేలా దేశ ఆర్థిక వ్యవస్థను తయారు చేయవచ్చు. లేకుంటే ఆ సహజ వనరులు, ఖనిజ నిక్షేపాలే దేశానికి శాపంగా మారుతాయి. ●








పరిశ్రమల శాఖ, ఐటి శాఖ మంత్రివర్యులు గుడివాడ అమర్నాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేస్తున్న మా ప్రియతమ నేత విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్, రెడ్డి రామకృష్ణ, ఇతర బోర్డు డైరెక్టర్లు (ప్రభాతవార్త, నక్కపల్లి)



నూతనంగా రాష్ట్ర ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన మా ప్రియతమ నేత ఆడారి ఆనంద్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న సీనియర్ డెయిరీ డైరెక్టర్ రెడ్డి రామకృష్ణ (ప్రభాతవార్త, నక్కపల్లి)

## రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి కొత్తబాటలు

### -జీఐఎస్‌లో 1020కోట్లతో 8 ఒప్పందాలు-ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం మార్చి 9, ప్రభాతవార్త

రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి కొత్త బాటలు పడుతున్నాయని ఇటీవల విశాఖలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్ట్ మెంట్ సదస్సులో జరిగినట్లు రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ట్విట్టర్ వేదికగా గురువారం పలు అంశాలు వెల్లడించారు. జీఐఎస్ ఒప్పందాలు ఫలితంగా విశాఖలో 200కోట్లతో ఫ్రాల్ట్రీ ప్రాసెసింగ్ యూనిట్, ప్రకాశం జిల్లాలో లిక్విడ్ ఎగ్ ప్రాసెసింగ్ ప్లాంట్ గుంటూరులో ప్రోటీన్ ప్రాసెసింగ్ యూనిట్లు పులివెందలలో మోగా వ్యాక్సిన్ మాన్యుఫా ౣక్చరింగ్ హబ్, బాపట్ల, నూజివీడు, ఏలూరులో 4 మీట్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆయా ప్రాంతాలల్లో నెలకొల్పనున్న యూనిట్లు ప్లాంట్, ద్వారా 3,750మందికి మిగతా 7లో

## ఏపీ ఎంఎస్ఎమ్ఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియామకమైన ఆడారి ఆనంద్‌కుమార్



విశాఖపట్నం, మార్చి 9, ప్రభాతవార్త

ఏపీఎంఎస్ఎమ్ఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త, విశాఖడైరీ చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ నియమిం చారు. విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం, జిల్లాల వైఎస్సార్సీపీ ప్రాంతీయ సమన్వయకర్త వై.వి. సుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. పసుపు కొచ్చాను అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. మంత్రి గుడివాడ అమర్నాథ్‌ను మిందిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా ఇన్చార్జి మంత్రి వి రజనిని ఆనంద్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రజనికి ఆనంద్ సింహాద్రప్పన్న చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం ఆడారి ఆనంద్‌కి జిల్లా ఇన్‌చార్జి మంత్రి రజిని శాలువ కప్పి అభినందనలు తెలిపారు.



## ఎంపీ విజయసాయిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే, దేవన్‌రెడ్డి



విశాఖపట్నం, మార్చి 9, ప్రభాతవార్త

ఎంపీ వి.విజయసాయిరెడ్డి గురువారం విశాఖపట్నం విచ్చేసిన సందర్భంగా విమానాశ్రయంలో వైసీపీ శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ నేపథ్యంలో ఎంపీ వి.విజయ సాయిరెడ్డిని మర్యాదపూర్వకంగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, ఆయన తనయుడు గాజువాక ఇన్‌చార్జి తిప్పల దేవన్‌రెడ్డి తదితరులు ఆయన కలిశారు. అనంతరం ఆయనకు ఘనంగా శాలువాతోను పూలబోకేతోను సత్కరించారు.

## సీతంరాజు సుధాకర్ గెలుపుకై అవంతి అలుపెరగని ప్రచారం





8లో

## జాతీయ విపత్తుల వేదికకు హాజరు

### 10న ఢిల్లీకి నగర మేయర్ పయనం

విశాఖపట్నం, మార్చి 9, ప్రభాతవార్త

నేషనల్ ప్లాట్ ఫారం డిజాస్టర్ రిస్క్ రెడ్యూస్ (ఎన్పీడీఆర్ఆర్) అర్బన్ లోకల్ బాడీస్ తరుపున సభ్యురాలిగా ఆమెను ఏపీ ప్రభుత్వం నామినేట్ చేసింది. ఈనెల 10, 11వ తేదీల్లో న్యూఢిల్లీలో జరగనున్న ఆ విభాగం జాతీయ విపత్తుల మూడో సెషన్‌లో మేయర్ పాల్గొంటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏపీ తరుపున ప్రాతినిధ్యం వహించేందుకు ఎనీ ౢడీఆర్ఆర్ వేదికకు శుక్రవారం ఢిల్లీ బయలుదేరనున్నట్టు ఒక ప్రకటనలో తెలిపారు.



## ముస్లిం ఆత్మీయ సమావేశం విజయవంతం చేయాలి

### -వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.హెచ్. ఫరూఖీ



విశాఖపట్నం, మార్చి 9, ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కి మద్దతుగా శుక్రవారం సాయంత్రం నిర్వహించనున్న ముస్లింల ఆత్మీయ సమావేశం విజయవంతం చేయాలని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ హెచ్ ఫరూఖీ కోరారు. పోర్టు స్టేడియం సమీపం విద్యుత్ నగర వద్ద ఆయన కార్యలయంలో గురువారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. విశాఖ మిగతా 7లో

## ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ట భద్రత



- పోలింగ్ బూత్‌లను పరిశీలించిన సీపీ శ్రీకాంత్

వార్త 13లో

## ఉద్యోగులు ఉద్యమాలు చేయాల్సి వస్తోంది

### -బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు



విశాఖపట్నం, మార్చి 9, ప్రభాతవార్త

లా సన్స్ బే కాలనీలో గల బీజేపీ కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశం బీజేసీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు మాట్లాడుతూ ప్రభుత్వ హామీలు నెరవేరక పోవడంతో ఉద్యోగులు రాజకీయ పార్టీల మాదిరిగా ఉద్యమాలు చేయాల్సి రావడం గతంలో ఎప్పుడు చూడలేదన్నారు. ప్రభుత్వం ఉద్యోగులను దొంగ దెబ్బ తీయాలని చూస్తుంది. ఉద్యోగుల పోరాటానికి బీజేపీ అండగా వుంటుంది అని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం ఎమ్మెల్సీ ఎన్నికలు దృష్ట్యా ఉద్యోగులకు కొన్ని హామీ అన్నారు. ప్రజల కోసం పనిచేసే ఉద్యోగులు డిమాండ్ల విషయంలో ప్రభుత్వానకి లొంగి పోవద్దు అని సూచించారు. ఉద్యోగుల సర్వీస్ ప్రభుత్వానికి గాని వైసీపీ కి కాదు అన్నారు. ఉపాధ్యయులు బదిలీల కోసం కోర్టుని ఆశ్రయించారు. అని గుర్తు చేశారు. ప్రభుత్వ ఉద్యోగులంతా డీఏ మిగతా7లో



విశాఖ ఎయిర్‌పోర్టులో విజయసాయిరెడ్డికి ఘన స్వాగతం పలికిన వైసీపీ శ్రేణులు, మహిళా నాయకులు. గురువారం విశాఖపట్నంకు విచ్చేసిన ఎంపీ వి.విజయసాయిరెడ్డికి వైసీపీ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. (విశాఖపట్నం ప్రభాతవార్త)

## పరిపాలనా రాజధానిలో మరిన్ని వాణిజ్య సంస్థలు

### - సీఎంఆర్ మాల్స్‌కి ప్రజలు ప్రత్యేక ఆదరణ- సీఎంఆర్ మాల్ ప్రారంభోత్సవంలో టీటీడీ చైర్మన్ వైవి.సుబ్బారెడ్డి





విశాఖపట్నం, మార్చి 9, ప్రభాతవార్త

విశాఖ పరిపాలన రాజధాని కాబోతున్న సందర్భంగా ఇటువంటి వ్యాపార సంస్థలు మరిన్ని రాన్నుయని, ఎప్పటికీ సీఎంఆర్ మాల్స్ కి ప్రజల ఆదరణ ఎప్పుడు ప్రత్యేకం అని టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఆశీలమెట్ట దరి సంపత్ వినాయగర్ ఆలయం పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన సీఎంఆర్ బంగారు నగల షోరూంను ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ ద్వారా విశాఖ ప్రపంచ ప్రజల ఆదరాభిమానాలు పొందినదని అన్నారు. ఈ నగర సుందరీకరణకు జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న కృషి చేస్తున్నారని అలాగే ఏపీకి ప్రపంచ గుర్తింపు వచ్చిందన్నారు. సీఎంఆర్ లాంటి వాణిజ్య సంస్థల ద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఇటువంటివి మరిన్ని మిగతా 7లో





## ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ముత్తంశెట్టి





విశాఖపట్నం, మార్చి 9, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు జీవీఎంసీ భీమిలి జోన్ ఏమియా స్కూల్ లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా టీచింగ్ మిగతా7లో

## పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కి మద్దతుగా ప్రచారం చేసిన వై.వి.సుబ్బారెడ్డి



విశాఖపట్నం, మార్చి 9,ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం విశాఖ ఉత్తర నియోజకవర్గం 14వ వార్డు సీతమ్మధార ఏపిఈపిడిసిఎల్ సీఎండీ ఆఫీసులో మిగతా7లో



## కార్మిక సంఘ నాయకుడు మంత్రి మూర్తికి నివాళులు అర్పించిన ఎంపీ విజయసాయిరెడ్డి

గాజువాక, మార్చి 9, ప్రభాతవార్త

ఇటీవల అనారోగ్య కారణంతో మృతి చెందిన స్టీల్‌ప్లాంట్ ఉద్యోగ సంఘాల నాయకుడు మంత్రి రాజశేఖర్ సోదరుడు కార్మిక సంఘ





నాయకుడు మంత్రి మూర్తి కుటుంబ సభ్యులను విశాఖపట్నం గాజువాకలోని ఆయన నివాసంలో రాజ్యసభ సభ్యులు మిగతా 7లో

## మే 14,15,16 తేదీల్లో పాడేరు శ్రీమోదకొండమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు

### పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి




పాడేరు,మార్చి 8,(ప్రభాతవార్త):

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత,మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు మే నెల 14,15,16వ తేదీల్లో ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఛైర్‌పర్సన్, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, ప్రధానకార్యదర్శి కొట్టగుళ్లి సింహాచలంనాయుడు,గౌరవ అధ్యక్షులు డాక్టర్ తమర్భ నరసింగరావు,గ్రామ పెద్దలు నిర్ణయించారు.పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి కళ్యాణమండపంలో ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుళ్లి సింహాచలంనాయుడు అధ్యక్షతన అమ్మవారి ఉత్సవ తేదీల ఖరారు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే,ఆలయ కమిటీ ఛైర్‌పర్సన్ కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మే 14,15,16 తేదీల్లో పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు అంగరంగ వైభవంగా రాష్ట్ర జాతరగా నిర్వహించడానికి నిర్ణయించామని ఈ అమ్మవారి జాతర మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించడానికి అన్ని వర్గాల ప్రజలు సహాయసహకారాలు అందించి విజయవంతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పిలుపు నిచ్చారు.ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది ఘనంగా నిర్వహించడానికి చర్యలు తీసుకుంటామని దీనికి అందరి సహకారం అవసరమన్నారు.అందరూ ఈ ఏడాది కూడా తల్లి పండగను కలిసి కట్టుగా జరుపుకోవడానికి సహకరించాలన్నారు.అమ్మవారి పండగను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రకటించి కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి తెలిపారు.ఈ సమావేశంలో మాజీ మంత్రి మత్స్యరాస మణికుమారి,పాడేరు సర్పంచ్ కొట్టగుళ్లి ఉషారాణి,మాజీ ఎంపిపి బొర్రా విజయరాణి,ఎస్‌వివి రమణమూర్తి,గంగపూజారి శివకుమార్,ఉప సర్పంచ్ బూరెడ్డి రామునాయుడు,మాజీ సర్పంచ్ వర్తన పిన్నయ్యదొర,కమిటీ ప్రతినిధులు రొబ్బానాగభూషణం రాజు,వలసి కృష్ణారావు,లాయర్ ప్రసాదనాయుడు,టిడిపి సీనియర్ నాయకులు కొట్టగుళ్లి సుబ్బా రావు,కుర్భాది రామారావు,లకే భాస్కర్,కురుసా ఉమామహేశ్వరరావు,బొడ్డేటి వరలక్ష్మి,సీది మంగ్గన్న దొర,సాధనాల గోపినాయుడు,ధర్మారావు,యాధగిరి శ్రీనివాస్,వేంగడ బలరాంమజ్జి,కొట్టగుళ్లి రామారావు, ఉప్పల వెంకటరత్నం,శివరాత్రి శ్రీనివాస్‌కుమార్ గ్రామ పెద్దలు,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.అనంతరం శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఉత్సవ కమిటీని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి సమక్షంలో ప్రకటించారు.

## పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మికి బర్త్‌డే శుభాకాంక్షల వెల్లువలు




పాడేరు,మార్చి 8,(ప్రభాతవార్త):

పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి జన్మదినోత్సవం తలారిసింగిలో ఉన్న ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం సందడిగా మారింది.పాడేరు ఎమ్మెల్యే బర్త్‌డే సందర్భంగా ఎమ్మెల్యేకు జన్మదిన శుభా కాంక్షలు తెలిపేందుకు అరకు ఎంపి గొడ్డేటి మాధవి,అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ,ఎంపి భర్త శివప్రసాద్ ఎంపిపిలు,ఎంపిటిసిలు,సర్పంచులు,వైసిపి నాయకులు,కార్యకర్తలు ,ఎమ్మెల్యే అభిమానులు అధి క సంఖ్యలో వచ్చి ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి కి పూల బొకేలను అందజేసి శాలువాలను కప్పి,శ్రీ మోదకొండమ్మ అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు.అలాగే ఎంపి మాధవి,అరకు ఎమ్మెల్యే పాల్గుణ,శివప్రసాద్,ఎంపి సోదరుడు గొడ్డేటి మహేష్, తదితరులు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి చేత బర్త్‌డే కేకును కట్ చేసి కేకును ఎమ్మెల్యేకు తినిపించి బర్త్‌డే శుభాకాంక్షలు తెలియ జేసారు.పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి కి శుభాకాంక్షలు తెలిపినవారిలో ఏపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ నరసింగరావు,ఎంపిపి సొనారి రత్నకుమారి,మాజీ ఎంపిపి సీదరి మంగ్గన్నదొర, జెడ్పి అధ్యక్షులు సీదరి రాంబాబు,సర్పంచులు వంతాల రాంబాబు,జనపనన్నదొర,గల్లేలి అశ్విని,పార్వతమ్మ,వంతాల సీతమ్మ,ఎంపిటిసి గిడ్డి వరలక్ష్మి,మాజీ ఎంపిపి రమణమూర్తి,దశమూర్తి,లకే రామకృష్ణ,పసుపుల సత్యనారాయణ,కొట్టగుళ్లి కొండాజీ,కొట్టగుళ్లి నాగేంద్ర,అల్లాడ నాగేష్,ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుళ్లి సింహాచలంనాయుడు,ఉప్పల వెంకటరత్నం,శివరాత్రి నాగేశ్వరరావు,శివరాత్రి శ్రీనివాస్‌కుమార్,కొట్టగుళ్లి రామారావు వైసిపి అభిమానులు అధిక సంఖ్యలో హాజరై ఎమ్మెల్యేకు జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడంతో క్యాంప్ కార్యాలయం అంతా కోలాహలంగా మారింది.అలాగే ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి జన్మదినోత్సవం శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చిన వారితో సందడిగా మారింది.

## ఏపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ నరసింగరావు ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

### అరకు ఎంపి మాధవి, ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి,మహిళా సర్పంచులు, ఎంపిటిసిలకు ఘనంగా సత్కారం


పాడేరు, మార్చి 8,(ప్రభాతవార్త



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ నరసింగరావు ఆధ్వర్యంలో అరకు ఎంపి గొడ్డేటి మాధవి,పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్య లక్ష్మి, పాడేరు ఎంపిపి సొనారి రత్నకుమారి,వైస్ ఎంపిపి, మహిళా ఎంపిటిసిలకు,మహిళా సర్పంచులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.తలారిసింగి స్థానిక ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి క్యాంప్ కార్యాలయంలో మహిళా ప్రజా ప్రతినిధులను అందరికీ మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ నరసింగరావు పూలబొకేలను అందజేసి శాలువాలను కప్పి జ్ఞాపికలను అందజేసి ఘనంగా సన్మానించి అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియ జేసారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు,కార్యకర్తలు,సర్పంచులు,ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మికి బర్త్‌డే శుభాకాంక్షలు తెలిపిన ఎంపి విజయసాయిరెడ్డి

పాడేరు,మార్చి 8,(ప్రభాతవార్త):



పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి కి రాజ్యసభ సభ్యులు,వైసిపి జాతీయ ప్రధానకార్యదర్శి విజయసాయిరెడ్డి ట్విట్టర్‌లో హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేస్తూ మీరు సంపూర్ణ ఆరోగ్యం,దీర్ఘాయుష్షుతో మరెన్నో ఆనందకరమైన పుట్టిన రోజులు జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ఎంపి విజయ సాయిరెడ్డి ట్వీట్ చేసారు.ఎంపి ,పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి విజయసాయిరెడ్డి తనకు బర్త్‌డే శుభాకాంక్షలు తెలియజేయడంతో ఎంపి విజయసాయిరెడ్డికి భాగ్యలక్ష్మి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

## శ్రీ అయ్యప్ప స్వామి వారి పుట్టిన రోజు సందర్భంగా ఆలయం వద్ద భారీ అన్నసమారాధన

### హాజరైన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి,డా.నరసింగరావు, సర్పంచ్ ఉషారాణి

### కార్మికులకు శాలువాలు, పేద మహిళలకు ఆర్థిక సహాయం

పాడేరు, మార్చి 8,ప్రభాతవార్త



పాడేరు శ్రీ అయ్యప్పస్వామి జన్మదినోత్సవం సందర్భంగా అయ్యప్పస్వామి ఆలయం ధర్మకర్త కొట్టగుళ్లి సుబ్బారావు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి ఆలయం వద్ద భారీ అన్నసమారాధన కార్యక్రమం బుధవారం నిర్వహించారు.ఈ అన్నసమారాధన కార్యక్రమానికి పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి,ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ నరసింగరావు,పాడేరు మేజర్ పంచాయితీ సర్పంచ్ కొట్టగుళ్లి ఉషారాణి,శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొట్టగుళ్లి సింహాచలంనాయుడు ముఖ్యఅతిధులుగా హాజరై అన్నసమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు.స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీమకరించడానికి వందలాదిగా ప్రజలు హాజరై స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు.అలాగే పేదలకు పాడేరు సర్పంచ్ కొట్టగుళ్లి ఉషరాణి,ఆలయం ధర్మకర్త కొట్టగుళ్లి సుబ్బారావు,ఎస్‌బిఐ మేనేజర్ శ్రీధర్ చేతుల మీదుగా పంచాయితీ పారిశుధ్య కార్మికులకు శాలువాలను కొంత మంది పేద మహిళలు ఆర్థిక సహాయాన్ని అందజేసారు.అన్నసమారాధన కార్యక్రమానికి సుమారు మూడు వేలమందికి పైగా ప్రజలు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వేంగడ బలరాం మజ్జి,ఉప్పల వెంకటరత్నం,కొట్ట గుళ్లి రామారావు,కొట్టగుళ్లి కొండాజీ, అల్లాడ నాగేష్,నాగేంద్ర,హౌసింగ్ ఎఇ రాజబాబు తదితరులు పాల్గొన్నారు.



## పాడేరులో ఘనంగా హోళీ వేడుకలు

పాడేరు,మార్చి 8,ప్రభాతవార్త:



పాడేరు పట్టణంలో హోలీ వేడుకలు యువతీ యువకు లు ఘనంగా బుధవారం నిర్వహించు కున్నారు.హోలీ సందర్భంగా వివిద రకాల రంగులతో మోఖం పై శరీరంపై ఒకరినొకరు జల్లుకుంటూ ఎంతో సరదాగా గడిపారు .చిన్న పిల్లలు సైతం కలర్స్‌ను చేతపట్టుకొని చిన్నాపెద్దా తేడాలే కుండా మోఖాలపై రాస్తూ అందరినీ పరుగులు తీయిస్తూ సందడిగా హోలీ పండగను జరుపుకున్నారు.హోలీ సందర్భంగా విద్యార్థులు ,సిఆర్‌పిఎఫ్ జవాన్లు హోలీ పండుగ సందర్భంగా రంగులు పూసుకుంటే నృత్యాలు చేస్తూ హోలీ ఎంజాయ్ చేసారు.

## బుద్దాపిరమిడ్‌లో పౌర్ణమి ధ్యాన కార్యక్రమం

నక్కపల్లి, మార్చి 8 ప్రభాతవార్త



పాయకరావుపేట నియోజకవర్గం ఎస్‌రాయవరం మండలం నర్సీపట్నంరోడ్ రైల్వేస్టేషన్‌ప్రాంతంలో ఉన్న బుద్దాపిరమిడ్‌లో ఫౌండర్ బుద్దంరాజుగోపాలరాజు అన్నపూర్ణ దంపతుల ఆధ్వర్యంలగతరోజు మంగళవారం రాత్రి మొదలుకుని నేటిరోజు బుధవారం ఉదయం వరకూ జరిగిపౌర్ణమి ధ్యానంలో అనేకమంది ధ్యానులు పాల్గొన్నారు. ధ్యానులు అందరితో గోపాలరావారియొక్క మనోభావాలను పంచుకున్నారు. ధ్యానంలోనికి ఏవిధంగా వచ్చిన విషయంఅందరిద్వారా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గోపాలరాజు మాట్లాడుతూ ధ్యానులఏమంత్రము ఉపాశించకుండా ఓరూపము ధ్యానించకుండా ఏనామము తలచుకోరాదఏకాగ్రతతో మనస్సును ఆలోచనారహితస్థితిలో ఉంచే అనాపానసతి ధ్యానచేయాలన్నారు. మాంసాహారం భుజింపరాదని శాకాహారం శ్రేష్ఠమని చెప్పారు.41 రోజులు స్థిరచిత్తంతో ప్రతిరోజూ ధ్యానం అభ్యశించడం వల్ల తద్వాంవచ్చేప్రయోజనాలు మాటలతో వర్ణించలేనివిగా తెలిపారు. అది సాధన ద్వారానేసాధ్యపడుతుందన్నారు. ఉన్నది ఒక్కటే ధ్యానమని అదే శ్వాసమీద ధ్యాస అనిఅన్నారుధ్యానం ద్వారా జ్ఞానం పెంపొందుతుందని జ్ఞానం ద్వారా కర్మరహితం, కర్మరహితం ద్వారానేమోక్షం సాధ్యమన్న గురోపదేశాన్ని అంతా గ్రహించగలగాలన్నారు. ఇక్కడ పిరమిడ్ నిర్మాణంసంకల్పబలం వల్లే సాధ్యపడిందన్నారు. అనంతరం వేంపాడుకు చెందిన కుచ్చర్లపాటి కృష్ణంరాజుఆయన సతీమణి పార్వతీదేవి, కుమార్తె అంబికాప్రసన్న కుమారుడు ఆదిత్యవీరంతా ధ్యానంలోనికవచ్చిన విశేషాలను వివరించారు. ధ్యానులు శేషయ్య, ఏసుబాబు డిఎల్‌పురం గ్రామానికి చెందినడిబాబ్జి, జితాతారావు అలాగే సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, అవతారంరాజు కెప్రకాశరావు వీరంతా ధ్యానఅనుభవాలను తోటివారికి తెలియజేశారు. తదుపరి బుద్దాపిరమిడ్‌లో ఏకధాటిగా జరిగిన పౌర్ణమిధ్యానంలో అంతా పాల్గొన్నారు. ధ్యానులకు అవసరమైన వసతి అల్పాహారసౌకర్యాలను గోపాలరాజు అన్నపూర్ణ దంపతులు సమకూర్చారు.

## ఘోరంగా అధికలాభాలకు అమ్మేస్తున్న పంచాయితీ కమ్యూనిటీ స్థలాలు

### అమ్మకాలను అరికట్టడంలో పంచాయితీ విఫలం

### పంచాయితీ స్థలాలకు బోర్డుపెడితే కొనేధైర్యం అమ్మేదమ్ము

### ఎవరికి ఉంటుంది-ఉన్నబోర్డులు పీకేస్తుంటే పట్టించుకోని పంచాయితీ

పాయకరావుపేట, మార్చి 8 ప్రభాతవార్త




పంచాయితీ కమ్యూనిటీస్థలాలు ఘోరంగా ఒక్కొక్కటిగా అమ్మేస్తున్నారు. ఇప్పటికే చాలాస్థలాలుఅమ్మి వేసినప్పటికీ పంచాయితీ అధికారులు స్థలాలు అమ్మినవారిపై కఠిన చర్యలుతీసుకోవడంలేదు. దీంతో కొంతమంది దళారులు తయారై ఉన్న కొద్దిపాటిస్థలాలు కూడఅమ్మేందుకు సిద్ధమవుతున్నారు. ఇందులో భాగంగా స్థానిక పోలీస్‌స్టేషన్ ఎదురుగఇటీవల సర్వేనెంబర్ 201/3ఎ లో లేఅవుట్ స్థలంలో పంచాయితీకి 300గజాలస్థలం కటాయించారు. ఈస్థలం విలువ సుమారు రూ50లక్షలు ఉంటుందని అంచనా. పంచాయిఅధికారులు కళ్ళుకప్పి గుట్టుచప్పుడు కాకుండా ఈస్థలం అమ్మేసినట్లు తెలిసింది. ప్రభుతనిభందనలప్రకారం స్థలం లేఅవుట్ చేసినప్పుడు ఎకరాకు 10సెంట్లు భూమి పంచాయితీకి కటాయించాలి. అయితే లేఅవుట్‌దారులు నూటికి 90శాతం లేఅవుట్‌లలో కేవలం 5శాతం మాత్రవేపంచాయితీకి కమ్యూనిటీ నిమిత్తం స్థలం కేటాయించారు. అయితే ఈస్థలాలు కొంతమంమంచి స్థలాలు కేటాయించగా మరికొంతమంది ఎందుకుపనికిరాని కోసు స్థలాలు కేటాయించారుపంచాయితీ కేటాయించే స్థలాలలో ఇది పంచాయితీస్థలం అని కొన్నిస్థలాల్లో బోర్డులపెట్టగా మరికొన్ని స్థలాల్లో బోర్డులు పెట్టలేదు. అదేవిధంగా ఈస్థలాలు పంచాయితీ పేరుమీద రిజిస్ట్రేషన్లు కూడా లేఅవుట్‌దారులు చేయించలేదు. పంచాయితీ బోర్డులుఎట్టరు సరికదా పెట్టిన కొద్దిపాటి బోర్డులు ఆయాస్థలాల్లో ఉన్నాయా లేదా అనేవిషయంవాస్తవానికి దృష్టిపెట్టలేదు. కానీ పంచాయితీ నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల పంచాయితీస్థలాల్లో ఉన్న బోర్డులు ఏకంగా పీకేసి లేఅవుట్‌దారులు అమ్మకాలకు సిద్ధపడుతున్నారు.కాగా రాజుగారిబీడు వెనుకవైపు సర్వేనెంబర్ 184, 185లలో సుమారు 200గజాకోసుస్థలం పంచాయితీ కమ్యూనిటీకి కేటాయించారు. ఇందులో పంచాయితీ స్థలఅని బోర్డు కూడా పెట్టారు. ఈబోర్డును కొంతమంది దళారులు పీకేసి కోసు స్థలాన్ని సైతం ప్రక్కనే ఉన్న మరోవ్యక్తికి సంభందించి కోసు స్థలాన్ని కలిపేసి ఆస్థలాన్నిమంచి అందంగా జున్నుముక్కలా తయారుచేసారు. ఈస్థలం అమ్మకానికి సిద్దంచేసినటుతెలిసింది. ప్రభాతవార్త లేఅవుట్‌స్థలాల కబ్జాపై వార్తాకథనం ప్రచురించింది. అయితే డబ్బులుమింగేసిన అధికారులు కబ్జాచేసిన స్థలంలో 10రోజులైనా ఇంకాపంచాయి తీస్థలంకు సంభందించిన బోర్డుపెట్టలేదు. దీనిని బట్టిచూస్తే పంచాయితీ అధికారుల సహాయసహకారాలతో ఈస్థలం కూడా త్వరలోనే అమ్మివేయడానికి సిద్దంగా ఉన్నట్లుఅర్ధంఅవుతుంది. ఈకమ్యూనిటీస్థలం ప్రాంతంలో నివశిస్తున్న కొంతమంది సిదివినాయక పేరుతో ఓమండపాన్ని నిర్మించుకుని మిగిలినస్థలాన్ని ఏదో ఒకపార్కులామార్చుకోవచ్చు అని ఆలోచన చేస్తున్నారు. ఈస్థలంలో ఉన్న పంచాయితీ బోర్డుపీకి వేయడంతో ఆకాలనీవాసులు ఈస్థలం ఎక్కడ అమ్మేస్తారో అని ఆందోళచెందుతున్నారు. పంచాయితీ బోర్డుతీసివేసిన ఆకాలనీకి చెందిన సురేష్ అనేవ్యకిపిర్యాదుచేసినా పంచాయితీ పట్టించుకోలేదు. పంచాయితీ పాలకవర్గసభ్యులు ఇటీవలస్థానిక పోలీస్‌స్టేషన్ వెనుక అమ్మివేయబడిన స్థలాన్ని పరిశీలించి పంచాయితీఅధికారి దృష్టికి తీసుకువెళ్ళారు. ఇలా ఎన్నో స్థలాలు అమ్మివేయబడ్డాయి. మరికొనిస్థలాలు అమ్మకానికి సిద్దంగా ఉన్నాయి. ప్రతి పంచాయితీ స్థలంలో ఇది పంచాయిస్థలం అని బోర్డువేస్తే ఎవరికి అమ్మే దమ్ము ఉంటుంది. అదేవిధంగా ప్రభుత్వస్థలంన అంతధైర్యంగా కొనే ధైర్యం ఎవరికి ఉంటుంది. అధికారులు మీస్వార్ధంతో జేబులు నింపుకోకుండమేల్కొని భవిష్యత్‌లో కమ్యూనిటీస్థలాలు ఆవసరం ప్రభుత్వానికి చాలా ఉంటుంది.దీన్ని దృష్టిలో ఉంచుకుని పంచాయితీ స్థలాలు కాపాడే వైపు అందరూ దృష్టిపెట్టాలనిప్రజలు కోరుతున్నారు. కొన్ని సర్వేనెంబర్ లేఅవుట్లలో పంచాయితీకి కేటాయించిన కమ్యూనిటస్థలాలు పంచాయితీ లేఅవుట్ అప్రూవల్ చేసినప్పటికీ చూపించి మళ్ళీ అదేలేఅవుట్‌ను కొనిరోజుల తర్వాత లేఅవుట్ కాఫీని పంచాయితీలోనే తారుమారుచేసి పంచాయితీస్థలం లేనట్లుగా మరో లేఅవుగ్ కాఫీని సృష్టించి ఆలేఅవుట్ కాఫీఆధార ంగా పంచాయితీ స్థలాలఅమ్మివేస్తున్నట్లు తెలిసింది. పంచాయితీలో జరుగుతున్న ఈస్కామును ఐక్యతతో అందరూఅరికట్టి పాయకరావుపేట భవిష్యత్‌ను బంగారుబాటలు వేయాలని పలువురు కోరుతున్నారు.

## ప్రజల ఆస్తులు బడాబాబులకు తాకట్టుపెడుతున్న బీజేపీ ప్రభుత్వం

### పిసిసి డెలిగేట్ జగతా శ్రీనివాస్


పాయకరావుపేట, మార్చి 8 ప్రభాతవార్త



ఆదాని తదితర బడాబాబులు డొల్లకంపెనీలకు ప్రజా ఆస్తులు అయిన ఎల్‌ఎస్‌సి ఎస్‌బిఐలనబీజేపీ ప్రభుత్వం తాకట్టుపెట్టి ప్రజలకు నష్టం కలిగించేవిధంగా వ్యవహరిస్తుందనిజిల్లాకాంగ్రెస్ కమిటీ పిసిసి డెలిగేట్ జగతాశ్రీనివాస్ ఆరోపించారు. పిసిసి అధ్యక్షులగిడుగురుద్రరాజు పిలుపుమేరకు బీజేపీ ప్రజావ్యతిరేక విధా నాలకు నిరసనగా జగతాశ్రీనివాసఆధ్వర్యంలో పాయకరావుపేట స్టేట్‌బ్యాంకు మెయిన్‌బ్రాంచ్ వద్ద బుధవారం కాంగ్రెస్ కార్యకర్తలధర్నాకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జగతాశ్రీనివాస్ మాట్లాడుతూ వ్యాపారవే తఆదాని బీజేపీ పార్టీకి అండగా ఉంటూ ఒకపథకం ప్రకారం ప్రజా ఆస్తులు ప్రభుత్వంద్వారాదోచుకుంటున్నారని అన్నారు. ప్రజా ఆస్తులను దోచుకుంటున్నవారిపై తిరుగుబాటుచేసి ప్రజలు తమ ఆస్తులను కాపాడుకోవాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిసిసిడెలిగేటగారాసూర్యారావు, కాంగ్రెస్‌నాయకులు పోలవరపు అప్పలరాజు, కెసత్యనారాయణ,శ్రీనివాస్, సుబ్బారావు రాజు తదితరులు పాల్గొన్నారు.

## హత్యకు గురైన దళితయువకుడు కుటుంబానికి సంఘీభావం ప్రకటించిన కామ్రేడ్ జెవి సత్యనారాయణమూర్తి

పాయకరావుపేట, మార్చి 8 ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం పిఎల్‌పురం గ్రామంలో హత్య కావింపబడిన దళితయువకుడు నాగేంద్ర కుటుంబాన్ని సిపిఐ జాతీయ సహాయకార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తి బుధవారపరామర్శించి సంఘీభావం వ్యక్తం చేశారు. వుయ్‌వాంట్‌జస్టీస్ అనే పేరుతో ఏర్పాటుచేసినసమావేశంలో సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ ఈకేసులో నాగేంద్రను హత్యచేసిన వారిఅరెస్టుచేసి వారికి శిక్షపడేవరకూ సిపిఐ పార్టీ పోరాటంచేస్తుందని అన్నారు. బాధిత కుటుంబానికఎప్పుడు ఏఅవసరం వచ్చినా సిపిఐ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలోసిపిఐ అనకాపల్లి జిల్లాకార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ, సిపిఐ నాయకులు మాకిరెడ్డి రామునాయుడుకెసన్యాశిరావు, రావుజగ్గారావు, గురుబాబు, వెలుగుల అర్జునరావు, బందుల సుబ్బలక్ష్మి,రాజబాబు, రౌతు రామచంద్ర, జీడిపల్లి అజయ్, పార్థ, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## రాజయ్యపేటలో రవిరాజు ఎన్నికల ప్రచారం

నక్కపల్లి, మార్చి 8 ప్రభాతవార్త



బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి మాధవ్‌కు తమ మొదటిప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని బీజేపీకిసాన్‌మోర్చా ఉత్తరాంధ్రాజోనల్ ఇన్చార్జ పాకలపాటిరవిరాజు పట్టభద్రులకు విజ్ఞప్తిచేసారు. నక్కపల్లి మండలంరాజయ్య పేటగ్రామంలో బీజేపీ ఎమ్మెల్సీ మాధవ్ గెలుపుపట్ల పట్టభద్రులు తోడ్పడాలని రవిరాజుఈసందర్భంగా కోరారు. ఈకార్యక్రమంలో కెవెంకటేశ్వరరావు, నానాజీ, శ్రీరంగంరమేష్, బివెంకటరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దళితయువకుడి హత్యకేసులో వీడిన మిస్టరీ

### - ఒక మహిళతో సహా ముగ్గురు వ్యక్తులు అరెస్టు - మహిళతో ఉన్న సన్నిహిత సంబందమే హత్యకు కారణం : డిఎస్‌పి ప్రవీణ్‌కుమార్

పాయకరావుపేట, మార్చి 8 ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం పడాలవాని లక్ష్మీపురం గ్రామంలో సంచలనం ఒకెత్తించిన దళితయువకుడు వడ్లమూరివీరనాగేంద్ర హత్యకేసులో ఎట్టకేలకు మిస్టరీ వీడింది.హత్యజరిగిన 9రోజులకు నిందుతుల్ని అదుపులోనికి తీసుకున్నారు. ఒకమహిళతోపాటు ఇద్దరు యువకులు మేడిశెట్టిరాజేష్, నాగేంద్ర వివాహేత రసంభందం ఉంది. ఈకారణంగానే ఈహత్యజరిగినట్లు పోలీసులు నిర్ధారించారు. కాగా దళితయువకుడు నాగేంద్రను ఒక పథకం ప్రకారంమహిళ సిద్దాపద్మ ఆమె తమ్ముడు బళ్ళవెంకటేష్ పద్మతో వివాహేతరసంభందం ఉన్నమేడిశెట్టి రాజేష్ ముగ్గురు కలిసి హత్యచేసారు. పోలీసులకథనం ప్రకారం ఈహత్యకసంభందించిన వివరాలు ఇలా ఉన్నాయి. గతనెల ఫిబ్రవరి 27వతేదీ రాత్రి పడాలవానిలక్ష్మీపురంగ్రామానికి చెందిన నాగేంద్ర అనే దళితయువకుడ్ని అదేగ్రామానికి చెందిన సిద్దపద్మ వీరిమదఉన్న సన్నిహితసంభందంతో రాత్రి 12గం టలసమయంలో ఇంటికి రమ్మని పిలిచిందిఆసమయంలో ఇంటికి వచ్చిన నాగేంద్రను గతకొంతకాలంగా మరోవ్యక్తి మేడిశెట్టిరాజేష్ అనే వ్యక్తితో సన్నిహిత సంభందం పెట్టుకున్న పద్మ, పద్మ తమ్ముడుబళ్ళవెంకటేష్, ముగ్గురూ కలిసి ఓపథకం ప్రకారం నోరు ముక్కు మూసి ఊపిరి ఆడకుండానొక్కి చంపారని డిఎస్‌పి ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. రాత్రి ఒంటి గంటన్నర సమయంలో చంపివేసిన నాగేంద్రను పద్మకు సంభందించిన టూవీలర్‌పై రాజేష్, వెంకటేష్ అనేఇద్దరు వ్యక్తులు మేడిశెట్టిసూర్యనారాయణ అలియాస్ దివాణం అనే వ్యక్తికి చెందిన బావివద్దకు తీసుకువచ్చి అక్కడ నాగేంద్రను కాళ్ళూచేతులు కట్టి నూతిలో పడేసారు. ఓపథకప్రకారం జరిగిన ఈ హత్యకు సంభందించి అడిషినల్ ఎస్‌పి జిసత్యనారాయపర్యవేక్షణలో పాయకరావుపేట సిఐ అప్పలరాజు, సిఐ గణేష్, సిఐరమణయ్య,సిఐ నారాయణరావు, సిఐరవికుమార్ అలాగే పాయకరావుపేట, నక్కపల్లి, ఎస్‌రాయవరం, ఎస్‌ఐలజోగారావు, రమేష్, పొన్నాడప్రసాద్ తదితరులు కేసు దర్యాప్తుచేసి నిందుతులైమేడిశెట్టిరాజేష్, బళ్ళవెంకటేష్, సిద్దపద్మవీరిని అరెస్టుచేసి రిమాండుకు తరలిస్తున్నటుడిఎస్‌పి ప్రవీణ్‌కుమార్ చెప్పారు. కాగా దళితసంఘాలు కుటుంభసభ్యులు ఆరోపించిమేడిశెట్టిసూర్యనారాయణ అలియాస్ దివాణం కుటుంభంలోని మిగిలిన వ్యక్తులకు ఎలాంటసంభందంలేనట్లు పోలీసులు నిర్ధారణ చేసారు.

## హత్యకేసులో ఇంకా నిందితులు ఉన్నారు

### వారిని తక్షణం అరెస్టు చేయాలి : దళితసంఘాలు డిమాండ్

పాయకరావుపేట, మార్చి 8 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం పడాలవానిలక్ష్మీపురం గ్రామానికి చెందిన దళితయువకుడు నాగేంద్ర హత్యకేసులో ఇంకా కొంతమంది నిందుతులు ఉన్నారని వారిని కూడా అరెస్టుచేయాలఅప్పటివరకూ తమ ఉద్యమం ఆపమని తుని పాయకరావుపేట ఎస్సీ వెల్ఫేర్‌అసోసియేషన్ జనరల్‌సెక్రటరీ బోడపాటిఅప్పారావు, అంబేడ్కర్ ఇండియామిషన్ రాష్ట్రకమిటీసభ్యులు కొల్లాబత్తుల దిలీప్‌కుమార్,మరికొంతమంది నాయకులు డిమాండ్‌చేసారు. ఈహత్యకేసులో మొత్తం 7గురు పాల్గొన్నట్లు తమకుఅనుమానం ఉందని ముగ్గురు వ్యక్తులు ఈహత్య చేసారంటే తమకు నమ్మశక్యంగా లేదని వారు పేర్కొన్నారు. నిందుతుడు మేడిశెట్టిరాజేష్‌కు సంభందించిన కుటుంభసభ్యులు హస్తంకూడా ఇందులో ఉందని మొదటినుండీతాముచెపుతున్నామని అయితే ఆకుటుంభసభ్యులను కేసునుంచి తప్పించే ప్రయత్నపోలీసులు చేస్తున్నారని వీరు ఆరోపించారు. నాగేంద్రను ఒకమహిళతో సహా ముగ్గురువ్యక్తులు హత్యచేసారని ఇద్దరు వ్యక్తులు శవాన్ని టూవీలర్ మీద తీసుకువచ్చి నూతిలపడేయడం అసాధ్యమని ఈహత్యలో సుమారు 7గురు వ్యక్తులు పాల్గొన్నారని అనుమానంఉందని తాము అనుమానిస్తున్న మిగిలిన వ్యక్తులను కూడా విచారించి అరెస్టుచేయాలదళితసంఘాలు డిమాండ్‌చేసాయి. పోలీసులు ఆరోపిస్తున్న నాగేంద్ర హత్యకు వివాహితమహిళ పద్మతో సన్నిహితసంభందం కారణం కాదని భూవివాదం కారణంగా నాగేంద్రనహత్యచేసారని అనుమానం వ్యక్తంచేసారు. పోలీసులు ఈవిచారణ ఇక్కడితఆగకుండా ఇంకా కొనసాగించాలని విచారణ ముగిస్తే తాము పోరాడి విచారసాగిస్థామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో దళితనాయకులు పెదపాటిమేఘ రంజన్‌పల్లా విలియంకేరి, ఎమ్మార్పీఎస్‌ఉమ్మడిజిల్లాఅధ్యక్షులు డొక్కాఅజయ్ బాబు ఇంజరపుసూరిబాబు, కశింకోట సత్తిబాబు, బందులసుబ్బలక్ష్మి, తదితరులు ఉన్నారు.

## సబ్‌డివిజన్ పోలీసు కార్యాలయంలో మహిళా దినోత్సవం

పరవాడ, మార్చి 8, ప్రభాతవార్త



సృష్టిలో స్త్రీకి ప్రత్యేక స్థానం ఉందని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా డిఎస్పీ పోతిరెడ్డి శ్రీనువాసరావు అన్నారు. స్థానిక సబ్‌డివిజినల్ పోలీసు కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కార్యాలయంలో పనిచేసే మహిళలకు డిఎస్పీ శ్రీనువాసరావు అభినందనలు తెలిపారు. తన వద్ద పనిచేసే మహిళా సిబ్బందితో కేక్ కట్ చేయించి వారికి శాలువాలతో ఘన సన్మానం నిర్వహించి బహుమతులు అందజేసారు. ఈసందర్భంగా డిఎస్పీ శ్రీనువాసరావు మాట్లాడుతు తమతో పాటు నిత్యం విధి నిర్వాహణలో సహాయ సహకారాలు అందిస్తున్న తమ కార్యాలయంలో మహిళా ఉద్యోగులతో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వారితో కలసి వేడుకలు జరుపుకోవడం షంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ సమ్మిట్‌తో యువతలో కోటి ఆశలు

నక్కపల్లి, మార్చి 8 ( ప్రభాతవార్త)

విశాఖలో లక్షల కోట్ల ఎంఒయు ఒప్పందాలు-వందల్లో పరిశ్రమల ఏర్పాటు చేస్తారన్న ప్రకటలను రాష్ట్రప్రజనీకంలో కోటి ఆశలు రేకెత్తిస్తున్నాయి. విశాఖపట్నంలో రెండు రోజుల పాటు జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో 13.41 లక్షల కోట్లతో దేశ, విదేశీ కంపెనీలతో 378 ఒప్పందాలు కుదిరాయని ప్రభుత్వం ప్రకటించడం హర్షణీయం. సమ్మిట్‌లో ఒప్పందాలతో పత్ర్యక్షంగా పరోక్షంగా దాదాపు 6 లక్షల మందికి ఉపాధి అవకాశాలు ఉంటాయని ప్రభుత్వం చెబుతోంది. చిన్నతరహా, భారీ పరిశ్రమల ఏర్పాటులో రాష్ట్రం ఏళ్లతరబడి వెనుకబడే ఉంది. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలైన సహకార చక్కెర కర్మాగారాలు ఒక్కొక్కటి మూత పడుతున్నాయి. ఏళ్లతరబడి ఆధునీకణ లేకపోవడంతో చక్కెర కర్మాగారాలు నష్టాలు చవిచూస్తున్నాయి. వ్యవసాయ ఆధారిత పరిశ్రమల పట్ల ప్రభుత్వాలు అలసత్వం వహిస్తున్నాయి. కొత్త పరిశ్రమల ఏర్పాటు దేవుడెరుగు ఉన్న పరిశ్రమలు మూతపడకుండా అవసరమైన చర్యలు తీసుకోలేకపోతున్నాయి. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి భూములు అందుబాటులో ఉన్నప్పటికీ ప్రభుత్వాలు పరిశ్రమల ఏర్పాటులో ఆశించిన ప్రగతి సాధించడంలేదు. పరిశ్రమల ఏర్పాటులో ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా యువత ఉపాధి అవకాశాల కోసం దేశ, విదేశాల్లో ఉద్యోగాల కోసం వెళ్లవలసివస్తోంది. వందల కిలోమీటర్ల తీర ప్రాంతం ఉన్న ఆంధ్ర రాష్ట్రంలో సముద్ర ఆధారిత పరిశ్రమలు ఆశించిన స్థాయిలో లేకపోవడం గమనార్హం. మత్స్యకారులకు స్థానికంగా ఉపాధి అవకాశాలు లేకపోవడంతో ఒడిశా రాష్ట్రం పూరిపారాదీప్, కొణార్క్ వంటి ప్రాంతాలకు వలసవెళ్తున్నారు. రాష్ట్రంలో తీరప్రాంతం వెంబడి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పిసీపీఐఆర్‌లో పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి భూసేకరణ, నిర్వాసితులకు నష్టపరిహారం ఏళ్లతరబడి జరుగుతూనే ఉంది. ఇక్కడ పరిశ్రమల ఏర్పాటుతో వేలాది మందికి ఉపాధి అవకశాలు ఉండడమే కాకుండా ఇతర ప్రాంతాలకు వలసలు తగ్గే అవకాశాలు మెండుగా ఉన్నాయి. గ్లోబల్ సమ్మిట్ పరిశ్రమల ఏర్పాటులో వెనకబడ్డ ఉత్తరాంధ్ర జిల్లాలకు ఎంతో మేలుజరుగుతుందని యువత భావిస్తోంది. ముఖ్యంగా సాఫ్ట్‌వేర్ రంగం ఉత్తరాంధ్రలో శైశవ దశలోనే ఉందనడంలో ఎటువంటి సందేహం లేదు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో నామమాత్రంగానే సాఫ్ట్‌వేర్ కంపెనీలు ఉన్నాయి. ఇక్కడ ఇంజనీరింగ్, ఇతర కోర్సులు అభ్యసించిన యువత హైదరాబాద్, బెంగుళూరు, చైన్నె పట్టణాలతో పాటు విదేశాలకు ఉద్యోగాలకోసం వెళ్తున్నారు. విశాఖ సాఫ్ట్‌వేర్ రంగం అభివృద్ధి చెందడానికి మౌళిక వసతులు ఉన్నప్పటికీ గత ప్రభుత్వాలు విశాఖను పూర్తిగా నిర్లక్ష్యం చేసాయన్న ఆందోళన వ్యక్తమవుతోంది. విశాఖలో రెండు రోజులపాటు జరిగిన గ్లోబల్ సమ్మిట్ రాబోయే కాలంలో విశాఖకు ఎంతో ప్రయోజనం చేకూర్చుతుందని భావిస్తున్నారు. తీరప్రాంతం వెంబడి పిసీపీఐఆర్ ఏర్పాటుకు వేలాది ఎకరాల భూసేకరణ జరిగింది. ఒక్క నక్కపల్లి మండలంలోనే దాదాపు 3వేల వరకు పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం సేకరించింది. విశాఖలో గ్లోబల్ సమ్మిట్‌లో పరిశ్రమల యాజమాన్యాలు తీసుకున్న నిర్ణయాల వల్ల ఉత్తరాంధ్రలో ముఖ్యంగా పాయకరావుపేట నియోజకవర్గానికి ఎంతో మేలు జరగనుంది.ఉపాధి అవకాశాలకు అర్రులు చాస్తున్న రాష్ట్ర యువతకు విశాఖలో జరిగిన గ్లోబల్ సమ్మిట్ కొత్త ఆశలు రేకెత్తిస్తున్నాయి. గత ప్రభుత్వాలు దేశ, విదేశీ యాజమాన్యాలతో కుదుర్చుకున్న వందల ఒప్పందాలు కాలగర్భంలో కలిసిపోయాయి. ఇటువంటి పరిస్థితుల్లో విశాఖపట్నంలో రెండు రోజులు పాటు జరిగిన గ్లోబల్ సమ్మిట్‌లో దేశ, విదేశా సంస్థలనుంచి పలు పరిశ్రమల నుంచి అనిల్ అంబానీలు వంటి దిగ్గజాలు పాల్గొనడంతో సమ్మిట్ రాష్ట్రానికి పరిశ్రమలు వెల్లువెత్తుతాయన్న ఆశలు రేకెత్తిస్తున్నాయి.

## రాజవొమ్మంగి సిడిపిఓగా దేవామణి

రాజవొమ్మంగి, మార్చి 8, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి ఐసిడియస్ సిడిపిఓగా ఎల్.దేవామణి విధుల్లోకి చేరారు.ఇప్పటివరకూ సిడిపిఓగా పనిచేసిన మణెమ్మ అన్నమయ్యజిల్లా పిడికార్యాలయానికి బదిలీ అయ్యి అక్కడ నుండి డిప్యూటేషన్‌పై శ్రీకాకుళం పిడి కార్యాలయంలో విధుల్లో చేరారు. అల్లూరిజిల్లా దుంబ్రిగూడ ప్రాజెక్టు కార్యాలయ పరిధిలో గ్రేడ్..1 సూపర్‌వైజర్‌గా పనిచేసిన ఎల్.దేవామణి సిడిపిఓగా ప్రమోషన్‌పై రాజవొమ్మంగి ప్రాజెక్టు కార్యాలయలో చేరారు.

## బాల్యవివాహాన్ని నిలుపుదల చేయించిన అధికారులు

రాజవొమ్మంగి, మార్చి 8, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం దూసరపాము గ్రామంలో 8తేదీ తెల్లవారుజామున జరుగవలసిన వివాహాన్ని ఐసిడియస్ అధికారులు పోలీసులు సహాకారంతో నిలుపుదల చేయించారు. దూసరపాము ఐసిడియస్ సూపర్‌వైజర్ నాగజయలక్ష్మి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రాజమహేంద్రవరం చైల్డ్‌లైఫ్ నుండి 7తేదీన దూసరపాము గ్రామంలో మైనర్ బాలికకు వివాహం చేస్తున్నట్లు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారన్నారు. రాజవొమ్మంగి పోలీసులు సహాకారంతో దూసరపాము సచివాలయ మహిళా పోలీసు శిరీష, దూసరపాము..1 అంగన్‌వాడీ కేంద్ర వర్కరు లక్ష్మీప్రసన్నలు కలిసి వివాహం జరగాల్సిన ఇంటికి వెళ్ళి అమ్మాయి వయస్సు నిర్ధారణకు ఆధార్ కార్డు పరిశీలించగా మైనర్‌గా తెలిసిందన్నారు. 7తేదీన కుటుంబీకులను నుండి అమ్మాయికి వివాహం నిలుపుదల చేస్తామని లెటర్‌ను తీసుకోవడం జరిగిందని సూపర్‌వైజర్ అన్నారు. కాకినాడ జిల్లా జగ్గంపేట మండలంలో గల ఓసచివాలయంలో ఉద్యోగిగా పెళ్ళికొడుకు పనిచేస్తున్నాడని సమాచారం. అక్కడ అధికారులు పిర్యాదుతో అసలు విషయం వెలుగులోకి వచ్చిందని దూసరపాము స్థానిక ప్రజలు అనుకొంటున్నారు. దూసరపాము గ్రామంలో పెళ్ళికోసం వేసిన టెంట్లను బుధవారంన సాయంత్రం తీసి వేయడం జరిగింది. రాజవొమ్మంగి సిఐకు చైల్డ్‌లైన్ నుండి ఫోన్ వచ్చిందని ఎస్ఐ టి.గోపినరేంద్రప్రసాద్ అన్నారు.

## సీతంరాజు సుధాకర్‌కు మద్దతుగా మంత్రి అమర్నాథ్ ప్రచారం

అనకాపల్లి, మార్చి 8, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజక వర్గానికి జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిగా బరిలో ఉన్న సీతంరాజు సుధాకర్‌కు మద్దతుగా రాష్ట్రపరిశ్రమల శాఖమంత్రి గుడివాడ అమర్నాథ్ ఎన్నికల ప్రచారం చేపట్టారు. అనకాపల్లి జిల్లా కొత్తూరుగ్రామంలోని సాయినగర్ టీచర్స్ కాలనీలో జిల్లా పరిషత్ వైస్‌ఛైర్మన్ భీశెట్టి సత్యవతి ఆధ్వర్యంలో మంత్రి అమర్నాథ్ బుధవారం ప్రచారంలో పాల్గొన్నారు.పట్టభద్రుల వద్దకు వెళ్ళి సీతంరాజు సుధాకర్‌కు ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం అనకాపల్లి పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో మంత్రి అమర్నాథ్ సమావేశమై ఎన్నికలలో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. పార్టీ అభ్యర్థి విజయమే లక్ష్యంగా పనిచేయాలనిఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఎంపిపి గొర్లెసూరిబాబు, అనకాపల్లిమండల కార్యదర్శి భీశెట్టి జగన్, జడ్పీటిసి శ్రీధర్‌రాజు, జడ్పీటిసి ఈర్ల అనూరాధ, కొత్తూరు సర్పంచ్ సప్పారాపు లక్ష్మి ప్రసన్న , కలగా లక్ష్మి గున్నయ్యనాయుడు, పెద్దిశెట్టి గోవింద, మార్కెట్‌కమిటీ చైర్పర్సన్ పలక యశోదరవి, మలసాల కిషోర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనకాపల్లి జిల్లా పార్టీ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు

అనకాపల్లి, మార్చి 8, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా వైసిపి కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి అమర్నాథ్, అనకాపల్లి ఎంపి సత్యవతమ్మ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ మహిళలను గౌరవప్రదంగా చూసే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరేనని అన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనేక పథకాలను రూపొందించారన్నారు. కార్యక్రమానికి అధ్యక్షతవహించిన జిల్లా వైయస్ఆర్‌సిపి మహిళా విభాగం అధ్యక్షురాలు ఈర్ల అనూరాధ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌రెడ్డి మహిళలకు అన్ని రంగాల్లో పెద్దపీట వేస్తున్నారన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పదవులను ఇచ్చిన ఘనత సిఎం జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఎంపి సత్యవతమ్మ మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా ఆర్థిక, రాజకీయ సమానత్వంకోరుకుంటున్నారని ఇందుకు అనుగుణంగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలో చెందిన పదవులను 50 శాతం మహిళలకు ఇచ్చారన్నారు.మహిళల రక్షణకోసం దిశ యాప్ ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రికి మహిళలంతా రుణపడి ఉంటారన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు మహిళా నాయకులు పాల్గొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కట్‌చేసి అందరికి పంచిపెట్టారు.

## కాసులు కురవని గ్లోబల్ సదస్సు ఈ సినిమాకి రూ. 254 కోట్లు ఖర్చు

### మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీష్

అనకాపల్లి, మార్చి 8, ప్రభాతవార్త



నేతి బీరకాయలో నెయ్యి ఎలా ఉంటుందో గ్లోబల్ పెట్టుబడిదారుల సదస్సులో గ్లోబల్ అనే పదానికి అర్థం ఉండదని మాడు నాలుగు తేదీల్లో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం నిర్వహించిన సదస్సు బట్టి అర్థమవుతుందని మాజీ ఎమ్మెల్సీ బుద్ధనాగజగదీశ్వరావు (ప్రభుత్వంను) విమర్శించారు. ఈ సదస్సులో విదేశీ పారిశ్రామికవేత్తలువచ్చి హాజరుకానప్పుడుదానిని ఎలా గ్లోబల్ సదస్సు అని పిలుస్తారని ప్రశ్నించారు. దీనిపై సందేహం కలుగుతుందని, పరిశ్రమల మంత్రి అమర్నాథ్ రోజుకో మాట వారానికో కథ చెబుతున్నారు. ఇప్పటికైనా నిజాయితీగా ఉండాలని జగదీష్ హితవు పలికారు. గ్రీన్ ఎనర్జీ పేరుతో పెట్టుబడులను ప్రకటించిన అదానీది, ఇండోసోల్, శిరిడిసాయి, ఎకోరెన్ వంటి నాలుగైదుసంస్థలు కూడా జగన్‌రెడ్డి ఆస్థాన సంస్థలే అన్నవిషయం జగమెరిగిన సత్యం అని అభివర్ణించారు రెండు లక్షల 35 వేలకోట్లకు పైగా ఎన్‌టీపిసి కుదుర్చుకున్నట్లు ప్రకటించిన ఒప్పందాలు కూడా పాతవేనని, అయితే ఎన్టీపిసి ప్రముఖులు ఎవరు కూడా హాజరు కాలేదన్నారు. గతంలో చేసుకున్న ఒప్పందాలుజరిగాయని గొరంతలు కొండంతలు చేసి చెప్పుకోవడం హాస్యాస్పదం అని మొత్తం మీద ఈ సదస్సులో అక్కితలేత తప్ప పరిమితంలు లేవని అర్థమవుతుందన్నారు.ఈ ఒప్పందాలలో ప్రకటించిన పెట్టుబడులు ఎప్పుడు కార్యరూపం అలుస్తాయోజగన్‌రెడ్డి అయినా నిజాయితీగా స్పష్టం చేయాలని సిఎం సొంత జిల్లాలో శంకుస్థాపన చేసిన పథకాలైనా ఎప్పుడు పూర్తవుతాయో ఆనేది వెల్లడించాలని డిమాండ్‌చేసారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు డాక్టర్ నారాయణరావు, పట్టణ కార్యదర్శి కోట్ని రామకృష్ణపాత్రో పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

### -కేక్ కట్‌చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద్

అనకాపల్లి, మార్చి 8, ప్రభాతవార్త



వైకాపా పాలనలో రాష్ట్రంలోని మహిళలకు రక్షణ లేదనీ మాజీ శాసనసభ్యులునియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి పీలాగోవిందసత్యనారాయణ ఆరోపించారు. మహిళలకు రక్షణ కల్పించడంలో సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఫెయిల్ అయ్యారని అన్నారు. లేని దిశ చట్టం పేరుతో మహిళలని జగన్‌రెడ్డి మోసం చేస్తున్నారని అన్నారు. బుధవారం అనకాపల్లి పట్టణంలో మాజీఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అనకాపల్లి పట్టణంలో టిడిపి జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబునాయుడు జరిగిన జూమ్ మీటింగ్‌లో అనకాపల్లి నియోజకవర్గం మహిళలు పాల్గొన్నారు.ఈ సందర్భంగాచంద్రబాబునాయుడు మహిళలతో కొద్దిసేపు మాట్లాడారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగానికి కేక్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.టిడిపి ప్రభుత్వంలో మహిళలకు న్యాయం ఉండేది కోసం ఆదరణ పథకం పెట్టి, కుట్టుమిషన్లు ఇచ్చామని అన్నారు. డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసిన ఘనత టిడిపి దే నని అన్నారు.ఈ కార్యక్రమంలో 84వ వార్డుకార్పోరేటర్ మాదంశెట్టిచినతల్లి, టిడిపి రాష్ట్రమహిళా ఉపాధ్యక్షురాలు కొణతాల రత్నకుమారి, సేనాపతి స్వరూపా, శంకర్ల పద్మలత, తెలుగు మహిళా నాయకులు కాయల ప్రసన్నకుమారి, ఉడతాపద్మా, అమరావతి, సూర్యప్రభ, సిరంశెట్టి వెంకటలక్ష్మి, మాదంశెట్టి నీలబాబు ,దేవి తదితరులు పాల్గొన్నారు.

## ఘోషా ఆసుపత్రిలో ఘనంగా మహిళా దినోత్సవం

జగదాంబ, మార్చి 8, ప్రభాతవార్త



వాల్తేర్‌రాయల్ రౌండ్ టేబుల్ 356, శ్రీస్వామి వివేకానంద సంస్థ ప్రతిరోజూ ఘోషాఆసుపత్రిలో పేషెంట్ల సహాయకుల 10 రూపాయలకే నాణ్యమైనభోజనాన్ని అందిస్తున్నారు.న బుధవారంమహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఘోషా ఆసుపత్రిలోని పేషెంట్లసహాయ, వారి సహాయకులకు, గర్భిణీస్త్రీలకు భోజనంతో పాటు ప్రత్యేకంగా ఎగ్ బిర్యాని పొట్లాలు రాష్ట్ర వివేకానంద సంస్థ గౌరవాధ్యక్షుడు డాక్టర్ సిఎం జహీర్ అహ్మద్, రౌండ్‌టేబుల్ సభ్యులుముక్కుందీఅహ్మద్ చేతుల మీదుగా అందజేసారు. డాక్టర్ జహీర్ అహ్మద్ మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లోనూ ముందున్నారని, వారి పాత్ర చాలా విశేషమైనదన్నారు. మగవాడి విజయం వెనుక ప్రతి స్త్రీ సహకారం ఉంటుందన్నారు. రామకృష్ణ పరమ హంస తన భార్యలోను, కాళీమాతదేవిని సయ్య ఆమెకి పూజలుచేస్తుండేవారన్నారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు,సీనియర్ సభ్యులు గజలక్ష్మి, సంస్థ మహిళా సభ్యులు నాగమణి, సుజాత, రత్నఉఆదేవి, రాణి, అచ్యుత,పోలితల్లి, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## మహిళలకు చట్టసభలో సముచిత స్థానం : ఎంపిపి గోము వెంకటలక్ష్మి

రాజవొమ్మంగి, మార్చి 8, ప్రభాతవార్త



మహిళలు వంటింటికే పరిమితం కాకుండా నేడు చట్టసభల్లో సముచిత స్థానం పొందుతున్నారని రాజవొమ్మంగి యంపిపి గోము వెంకటలక్ష్మి అన్నారు. బుధవారం అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలకేంద్రంలో మహిళా సమైఖ్య కార్యాలయంలో మండల సమైఖ్య అద్యక్షురాలు కొనకం వరలక్ష్మి అద్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్స వ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా యంపిపి గోము వెంకటలక్ష్మి, యంపిటిసి కనిగిరి గంగదుర్గలను మండల సమైఖ్య లీడర్లు శాలువాలని కప్పి పుష్పగుచ్చాలను ఇచ్చి సత్కరించారు. మండల సమైఖ్య లీడర్లు, సిసిలు, విఓలీడర్లను విఓఏలు సన్మానించారు. యంపిపి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుంటున్నారని అన్నారు. రాజవొమ్మంగి యంపిటిసి గంగదుర్గ మాట్లాడుతూ ముఖ్యమంత్రి మహిళలకు అత్యదిక ప్రాదాన్యతను ఇస్తున్నారన్నారు. మహిళా దినోత్స వ విశిష్టతను ఉపాధిహామీ ఏపిఓ సురేష్‌కుమార్ వివరించారు. మహిళలు ఆటలు, గిరిజన సాంస్రృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఏపియం ఆదినారాయణ, యంపిపి గోము వెంకటలక్ష్మి, యంపిటిసి కనిగిరి గంగదుర్గ, సమైఖ్య లీడర్లు కె.వరలక్ష్మి, పూసం లింగమ్మ, దేవి, సిసిలు పూర్ణిమ, గౌరమ్మ, నిర్మల, సూర్యనారాయణ, సింహాచలం, నానిబాబు, సిబ్బంది యం.రాజశేఖర్, అనూష, మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవం

గొలుగొండ మార్చి 8, ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్స వం మండల కేంద్రంలో ఉన్న వెలుగు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. వెలుగు అద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో డ్వాక్రా సంఘాల ప్రతినిదులు, గ్రామైక సంఘాల సభ్యులు,వెలుగు సిసిలు పాల్గోని ప్రాముఖ్యతను వివరించారు. అన్ని రంగాల్లో మహిళలు పురుషులతో సమానంగా పోటీ పడుతున్నారని అన్నారు. ప్రస్తుతం ఉన్న విదానాల్లో అన్ని రంగాల్లో స్ర్తీలు ఏంతో ప్రాముఖ్యతను సాగించారని అన్నారు.

## చిరంజీవిరావు గెలుపునకు విస్తృత ప్రచారం

గొలుగొండ మార్చి 8 ప్రభాతవార్త

పట్టపద్రుల ఎమ్మెల్సీ ఏన్నికల్లో టిడిపి బలపర్చి వేపాడ చిరంజీవిరావును గెలిపించాలని జోగంపేటలో మాజీ సర్పంచ్ సుర్ల సీతారామూర్తి మద్దత్తు దారులతో కలసి విస్తృతంగా ప్రచారం సాగిస్తున్నారు. ప్రభుత్వ పాలను ఏండగట్టేందుకు విధ్యావంతులకు ఇదే మంచి అవకాశం అన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

5వ పేజీ తరువాయి

మహిళలకు పెద్దపీట వేస్తున్నారని మహిళల కొరకు అనేక సంక్షేమ పధకాలు ప్రవేశపెట్టి వారిని ఆర్థికంగా పైకి తీసుకువస్తున్నామని తెలిపారు. మహిళలను కుటుంబ సారధులుగా చేయాలన్నదే వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అని ఇందులోభాగంగానే ప్రభుత్వ పధకాల ప్రయోజనాలను ఎక్కువగా మహిళల పేరిట ఇళ్ల స్థలం అమ్మఒడి లాంటి గొప్ప పధకాలను అమలు చేస్తుందన్నారు. ఆపదలో చిక్కుకున్న మహిళలు సహాయం కొరిన వెంటనే అక్కడకు పోలీసులు చేరుకుని రక్షణ కల్పించే వ్యవస్థ కొరకు వినూత్నమైన ఫీచర్లతో, ఆధునిక సాంకేతిక వ్యవస్థతో రూపొదించిన దిశ మొబైల్ యాప్‌ను ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు అన్నారు. ఈ యాప్ దేశ వ్యాప్తంగా ప్రశంసలు పొందుతూ జాతీయ స్థాయిలో ఎన్నొ అవార్డులను పొందినన్నారు. దాదాపు కోటి మందికి పైగా మహిళలు ఈ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకొని ఉపయోగించేలా రాష్ట్రం ముఖ్యమంత్రి ఈ రాష్ట్రంలోని ప్రతి మహిళకు ఒక రక్షా బంధనం లా సోదరుడిగా నిలబడ్డారన్నారు. ప్రతి మహిళా తన కుంటుంబానికి అందిస్తున్న సేవలు వెలకట్టలేమని సమాజ అభివృద్ధిలోను, కుటుంబాలను తీర్చిదిద్దడంలోను మహిళల విధేయతకు విలువకట్టలేము అన్నారు. అనంతరం 28వ వార్డులో లైన్స్ క్లబ్ వద్ద ఏర్పాటు చేసిన మహిళా పారిశుద్ధ్యం కార్మికులకు చీరలు బహుమతులు పంచారు. ఈ కార్యక్రమంలో 28వ వార్డు వైఎస్సాఆర్సిపీ ఇంచార్జి పల్లా దుర్గారావు ఇతర వైఎస్ఆర్సిపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మహిళా మూర్తులను గౌరవించే వైసీపీ ప్రభుత్వం

5వపేజీ తరువాయి

సరి సమాన అవకాశాలు కల్పించే విధంగా మా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని అన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలు మేరకు నియోజక వర్గ పరిధిలో గల మహిళల అభ్యున్నతికి అవసరమైన అన్ని అవకాశాలను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటున్నామని, అందులో భాగంగానే మాడుగులలో మహిళా మార్పు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా ప్రజా ప్రతినిధులు మహిళలు పాల్గొన్నారు.

## సమ్మిట్‌కు ముందే జీవోలు

5వ పేజీ తరువాయి

7,200 మెగా వాట్ల ప్రాజెక్ట్‌కు అప్పనంగా దోచి పెట్టడంలో ఆర్థం ఏంటి అని ప్రశ్నించారు. ఇండోసెల్ 10 లక్షల ఆథరైజ్డ్ కేపిటల్ కలిగి వున్న కంపెనీ ప్రతిపాదన చేసిన నెలలోపే ఎలా ఒప్పందానికి వస్తారు. షిరిడీ సాయి ఎలక్ట్రికల్ ్స కంపెనీ భూముల కోసం గొంతెమ్మ కోరికలు కోరింది. 2లక్షలు 50వేల ఎకరాలు లీజుకు కావాలని కొనుక్కోడానికి ఎకరా 3లక్షల చొప్పన భూమి కొనుక్కోడానికి ఒప్పందాలు ఎలా చేస్తారు. పెట్టుబడి సామర్థ్యంలేని కంపెనీలకు బ్యాంక్ గ్రౌండ్ ఎవరున్నారు.అవసరమైన మేరకు అటవీ భూములను ఇవ్వాలని దారాదత్తం చేయాలని ప్రభుత్వం రాయడం అన్యాయం అని దుయ్యబట్టారు. జీఓలు ఇచ్చాక సమ్మిట్ లో ఎమ్వోయు చేసుకున్న పరిస్థితి ఇక్కడే చూస్తున్నాము అని తెలిపారు. 2021 నుంచి ఈ తతంగాలు నడియాయి అన్నారు. నేషనల్ హైడ్రోపవర్ కార్పొరేషన్ రెండేళ్ల క్రితం 7ప్రాజెక్టులను ఏపీలో ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. 45 ఏళ్ల అనుభవం వున్న ప్రభుత్వ సంస్థ ప్రతిపాదనను ఎలా తోసిపుచ్చుతారు. దాదాపు ఏడాది తర్వాత ఎన్‌హెచ్‌పిసికి జవాబు ఇస్తూ ప్రైవేటు కంపెనీలకు ఇచ్చేశామని చెప్పడం దారుణం అని అన్నారు. ఏ అనుభవం లేని వాళ్లకు జీఓలు విడుదల చేసి భూములు ఎలా కట్టబెట్టాలని చూస్తారు వ్యవహార దక్షత లేని వారికి గ్రీన్‌ఎనర్జీ ప్రాజెక్టులు ఎలా కేటాయిస్తురు అన్నారు. ఎన్‌హెచ్‌పిసి ని తొకే ్గసి ప్రవేటు కంపెనీలకు ఎలా కట్టబెడతారు అన్నారు. 31,500కోట్లు సామర్థ్యం కలిగిన ఎన్‌హెచ్‌పిసి ని ఎలా పక్కన పెడతారు అని ప్రశ్నించారు. ఏజెన్సీ లో గ్రీనరీ అనేది లేకుండా చేయాలని చూస్తున్నారు. వనరులను దోచుకోడానికి రెన్యువబుల్ ఎనర్జీ పేరువాడతారా అని ఆయన ప్రశ్నించారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ ఈ మొత్తం వ్యవహారం వెనుక క్విడ్ ప్రోకో కనిపిస్తోంది. ఎవరైతే ఇన్వాల్వ్ అయ్యారో వారు సెంట్రల్ జైల్‌కు వెళ్లడం ఖాయం అని హెచ్చరించారు. మీడియా సమావేశంలో బీజేపీ విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు ఎం రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం - ఆంధ్రప్రదేశ్ స్త్రీలకు మొక్కుబడి రోజు కాదు

5వ పేజీ తరువాయి

దినోత్సవం ఆనందోత్సాహాలతో జరుపుకొవడం మొదలైంది. వేలాది ఏళ్ల నుంచీ స్త్రీలకు సమాన గౌరవం ఇవ్వాలనే భావనలు ఉన్నా భారతదేశంలో కూడా ఆడబడుచుల అభివృద్ధికి సాధికారతకు ఉన్న ప్రాధాన్యం గురించి గుర్తుచేసుకోవడం ఈరోజు నుంచి ఆరంభమైంది. 2019 మే 30న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాయకత ్వంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి ఏపీలో మహిళల అక్షరాస్యత జాతీయ సగటు అక్షరాస్యతతో పోల్చితే తక్కువ 2017-18లో జాతీయ సగటు 70.3శాతం ఉండగా ఏపీలో ఇది అప్పుడు 59.9 శాతం ఉంది వైఎస్సార్సీపీ సర్కారు మొదటి నుంచి మహిళా సంక్షేమానికి తీసుకున్న అనేక చర్యలు అమలు చేస్తు ్న కార్యక్రమాల ఫలితంగా రాష్ట్రంలో స్త్రీల అక్షరాస్యత 2021-22 నాటికి అనూహ్యారీతిలో 67.35 శాతానికి పెరిగింది. ఇంతటి మహిళా ప్రగతికి రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అనేకం దోహదం చేశాయి. వాటిలో ప్రధానమైనది అమ్మ ఒడి, తల్లులు తమ పిల్లలను బడులకు పంపడానికి ఈ కార్యక్రమం ఎంతగానో ప్రొత్సహించింది. పిల్లల చదువు ఖర్చుల కోసం ఏటా తల్లి బ్యాంకు ఖాతాల్లోకి రూ.15వేలు చొప్పున ప్రభుత్వం అమ్మఒడి కింద జమచేస్తోంది ఫలితంగా స్కూళ్లలో చేరే పిల్లల సంఖ్య గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా పుస ్తకాల బ్యాగుతో బడులకు పరిగెత్తే బాలికల సంఖ్య ఎక్కువైంది. ఉన్నత పాఠశాలల స్థాయిలో బడులకు పరిగెత్తే బాలికల సంఖ్య ఎక్కువైంది. ఉన్నత పాఠశాలల స్థాయిలో బడుల్లో చేరే ఆడపిల్లల సంఖ్య (జీఈఆర్) చాలా వేగంగా పెరగడానికి అమ్మఒడి తోడ్పడింది. 2016-17లో ఈజీఈఆర్ సగటు రేటు జాతీయస్థాయిలో 80.97శాతం ఉండగా ఏపీలో ఇది 76.8శాతం మాత్రమే వైఎస్సార్సీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త పదకాల కారణంగా 2019-20లో బాలికల బడుల ప్రవేశాల రేటు ఏపీలో 81.2శాతం పెరిగింది. జాతీయ సగటు రేటు మాత్రం అప్పుడు 77.8శాతం వద్ద ఆగిపోయింది. ఆడపడుచుల అభ్యున్నతికి అనక పథకాలు ప్రవేశపెట్టారు. ఒక్క అమ్మ ఒడితోనే ఆగకుండా వైఎస్సార్సీపీ సర్కారు మహిళల సంక్షేమం కోసం అనేక పథకాలు రూపొందించి అమలు చేస్తోంది. మహిళల సాధికారత కోసం వైఎస్సార్ సున్నా వడ్డీ, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్‌కాపునేస్తం వైఎస్సార్ ఈబీసీ నేస్తం వంటి అనేక పథకాలు ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేస్తున్నారు. రాష్ట్ర సర్కారు అనేక పథకాల కింద నేరుగా స్త్రీల బ్యాంకు ఖాతాల్లోకి నగదు బదిలీ చేయడంతో సాధికారతతో పాటు వారి కొనుగోలు శక్తి ఏటా పెరుగుతోంది. గ్రామ, వార్డు వాలంటీర్ల వ్యవస్థ ప్రవేశపెట్టాక ప్రభుత్వ మహిళల వాకిళ్లకు వచ్చేసింది వాలంటీర్లు అవసరమైనప్పుడల్లా మహిళలకు ఫోన్ల ద్వారా కీలక సమాచారం అందిస్తున్నారు. రేషన్ సరుకులు ఇళ్లకే తెచ్చి ఇస్తున్నారు. తెలుగునాట స్త్రీలు చిన్న చిన్న అవసరాలకు బయటకు పరుగులు తీసే అవసరం లేకుండా గ్రామ వార్డు సచివాలయం వ్యవస్థలు వారికి అండగా నిలుస్తున్నాయి. మహిళా పోలీసు వ్యవస్థ దిశ చట్టం దిశా యాప్ ఆడపడుచుల భద్రతకు అన్ని గ్రామాల్లో రక్షణ కవచంలా పనిచేస్తున్నాయి. 2004-2009 మధ్య జననేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అఖిలాంధ్ర మహిళాలోకం అన్నగా ప్రవేశపెట్టిన అనేక పథకాలకు అదనంగా 2019మే ఆఖరు నుంచి వైఎస్సార్సీపీ సర్కారు అమలు చేస్తు ్న పలు కార్యక్రమాలు మున్నెన్నడు లేని స్థాయిలో మహిళల సర్వతోముఖాభివృద్ధిగా దోహదం చేస్తున్నాయి.


## విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

కొయ్యూరు, మార్చి 8, ప్రభాతవార్త

విద్యార్థులు ఎటువంటి మానసిక ఒత్తిడికి లోనుకాకుండా, ప్రశాంతంగా చదివి, పరీక్షలను చక్కగారాసి, ఉత్తమఫలితాలు సాధించాలని కొయ్యూరు ఎంపిపి బడుగురమేష్‌బాబు ఆకాంక్షించారు. బుధవారం మండలంలోని కాకరపాడు గిరిజన సంక్షేమ గురుకులజూనియర్ కళాశాలలో ద్వితీయసంవత్సర ఇంటర్మీడిట్ విద్యార్థులకు మొదటి సంవత్సర విద్యార్థులు ఇచ్చిన ఫేర్‌వెల్ పార్టీలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిపి బడుగురమేష్ ఈనెల 15 నుండి 29 వరకు పరీక్షలు రాయనున్న ఇంటర్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అటుపై ఆయన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ-గురుకులంలో అలవర్చుకున్న క్రమశిక్షణను జీవితంలో కూడా అవలంభించుకోవాలని, తద్వారా ఎంచుకున్న రంగంలో ఉన్నతశిఖరాలను అధికోహిస్తారని తెలియజేశారు. అటుపై వీడ్కోలు విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిపి బడుగురమేష్‌బాబుకు కళశాల యాజమాన్యం ప్రిన్సిపాల్ సత్యరాజులు, వైస్‌ప్రిన్సిపాల్ సూరిబాబు, అధ్యాపకులు రామకృష్ణ, విజయ్, కృష్ణ, నాగరత్నం, చిట్టమ్మ, ఈశ్వర్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురి చేస్తున్న ప్రభుత్వం

చోడవరం, మార్చి 8, ప్రభాతవార్త



ఏపీటీఎఫ్ చోడవరం జోన్ సమావేశమం స్థానిక చోడవరం మెయిన్ పాఠశాలలో రాష్ట్ర ఉపాధ్యక్షులు తమరాన త్రినాద అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా పూర్వ రాష్ట్ర కార్యదర్శి బీ.వెంకటపతిరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురిచేస్తున్న ప్రభుత్వ విధానాలు విడనాడాలని వారిని ప్రశాంతంగా వారి పని వారు చేసుకునే వాతావరణం కల్పించాలని ఉపాధ్యాయులకు రావలసిన బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన 6సంవత్సరాల నిండిన పిల్లలను బడిలో చేర్చుకోవాలని నిబంధన వలన పిల్లలందరినీ ప్రైవేటు బడుకుల పంపడం వలన త్వరలోనే ప్రభుత్వ బడులు మూతబడతాయని పేదపిల్లలకు విద్య దూరమవుతుందని ప్రభుత్వాల విధానాలు విద్య ప్రైవేటీకరణకు అనుకూలంగా వున్నాయని దీనిని ఏపీటీఎఫ్ వ్యతిరేస్తున్నామని దీనిపై పోరాట కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎం.మహాలక్ష్మీనాయుడు, కార్యదర్శి ఎస్.దుర్గాప్రసాద్, స్టేట్ కౌన్సెలర్స్ శ్రీదేవి, మాజీ మండల సాధారణ కార్యదర్శి టీవీరమణ, వీ.గోవిందరావు, జీకేమూర్తి, చోడవరం, బుచ్చియ్యపేట, మాడుగుల, చీడికాడ, రావికమతం, దేవరాపల్లి, కోటపాడు మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిల్లా కౌన్సిలర్లు ముఖ్యకార్యకర్తలు పాల్గొన్నారు.

## సెంట్రల్ బ్యాంకులో మహిళా దినోత్సవం

చోడవరం, మార్చి 8, ప్రభాతవార్త

విశాఖ సెంట్రల్ బ్యాంకు ఆఫీసులో ప్రపంచ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి సెంట్రల్ బ్యాంకు మహిళ ఎంప్లాయిస్ అందరూ కలిసి సెంట్రల్ బ్యాంకు చైర్మన్ అనిత సెంట్రల్ బ్యాంకు సీనియర్ డైరెక్టర్ అయిన మూడెడ్ల మహాలక్ష్మి శంకరరావు లను ఘనంగా సన్మానించారు. వివిధ రకాల గేమ్స్ కూడా కండక్ట్ చేశారు. కార్యక్రమంలో సెంట్రల్ బ్యాంకు ఎంప్లాయిస్‌తోపాటు బెన్నవోలు గ్రామ సర్పంచ్ మూడెడ్ల శంకరరావు పాల్గొన్నారు.

## పాకలపాడులో ఎమ్మెల్సీ ఓట్లు తొలగింపుపై విచారణ

గొలుగొండ మార్చి 8, ప్రభాతవార్త

ఎమ్మెల్సీ ఓట్లు తోగించారంటూ పాకలపాడు నుండి అందిన ఫిర్యాధుపై అనకాపల్లి అర్‌డిఓ చిన్నికృష్ణ బుదవారం విచారణ నిర్వహించారు. గ్రామ సచివాలయంలో ఫిర్యాధు దారులను పిలిపించి నమెదు వివరాలు సేకరించారు. తొలగింపుకు గల కారణాలపై అరాతీస్తు నమెదైన నాటికి సమర్పించి పత్రాలు వాటి పూర్తి వివరాలకు సంబదించి అన్న కాఫీలును సేకరించారు. ఆన్‌లైన్ లేక అఫ్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకున్నది విచారణ కోరారు. పమర్పించి పత్రాలపై గెజిటెడ్ అధికారి దృవీకరణ లేక పోవడంతో తిరస్కరణకు గురైయన్నారు. 23 అఖరి తేదీన ధరఖాస్తు చేయడం వారి పూర్తి వివరాలు కోరే సమయానికి అన్‌లైన్ అగిపోవడం జరగినట్లు స్థానిక అధికారలు విచారణ అధికారికి వివరణ ఇచ్చారు. నమెదు చేసిన 7ధరఖాస్తుల్లో మూడింటికి అటస్టేషన్ లేక పోడం,ఒకటి రెండు సార్లు నమెదు జరిగిందన్నారు.

## శాంతిదుర్గమ్మ ఆలయంలో ప్రత్యేకపూజలు

కొయ్యూరు, మార్చి8, ప్రభాతవార్త



పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లిభాగ్యలక్ష్మి జన్మదినవేడుకలను మండలంలో వైసిపినేతలు ఘనంగానూ, వినూత్నంగానూ నిర్వహించారు. మండలంలోని రేవళ్లశాంతిదుర్గమ్మ ఆలయంలో ఎంపిపి బడుగురమేష్‌బాబు నేతృత్వంలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి యొక్క బర్త్‌డేకేక్‌ను కట్‌చేసి, పలువురి స్వీట్లు పంచిపెట్టారు. శాంతిదుర్గమ్మ ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం స్థానికులతో మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతోపాటుపడుతున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మరిన్ని జన్మదినాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నాగేంద్ర, వైసిపినేతలు కొండపల్లిదేవుడు, బూరుగుకుశల, పూజారులు మూలపర్తి సూరిబాబు, బండారునూకరాజు పాల్గొన్నారు. మండలపరిషత్ కార్యాలయంలో ఎంపిపి బడుగు రమేష్‌బాబు నేతృత్వంలో వైసిపినేతలు జల్లిబాబులు, ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ, పాటిశేఖర్, బండిసుధాకర్, వైస్‌ఎంపిపి అంబటినూకాలమ్మ, చీడిపాలెంసర్పంచ్ నత్తూరుసోమన్నదొర, కాళ్లవనంబాబు, సావిత్రి తదితరులు ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి బర్త్‌డే వేడుకలను కేక్‌కట్‌చేసి జరుపుకున్నారు.

## అంగరంగవైభవంగా శాంతిదుర్గమ్మ జాతర మహోత్సవాలు

కొయ్యూరు, మార్చి 8, ప్రభాతవార్త



మండలంలోని రేవళ్లలో అంగరంగవైభవంగా ఈనెల6నుండి సాగుతున్న శాంతిదుర్గమ్మ జాతరమహోత్సవాలు బుధవారంతో ముగిసాయి. ఈ జాతర సంధర్భంగా గ్రామంలోని శాంతిదుర్గమ్మ ఆలయంలో నిర్వహించిన ప్రత్యేకపూజలు, అభిషేకాలకు చుట్టుప్రక్కల గ్రామాలనుండి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఈనెల 7న రాత్రి గ్రామంలో నిర్వహించిన డ్యాన్స్‌బేబీడాన్స్ కార్యక్రమం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. బుధవారం మధ్యాహ్నం గ్రామంలోని ఆలయప్రాంగణంలో భారీఅన్నసంతర్పణ నిర్వహించగా, చుట్టుప్రక్కల గ్రామాలనుండి పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఎంపిపి బడుగురమేష్‌బాబు అన్నసంతర్పణలో పాల్గొని భక్తులకు ప్రసాదాన్ని వడ్డించారు. అటుపై గ్రామంలోని వీధివీధిలో మేళతాళాలతోఅంగరంగవైభవంగా అమ్మవారి ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు ఉపసర్పంచ్ నాగేంద్ర, పెద్దలు కొండపల్లిదేవుడు, బూరుగుకుశల, సత్తిబాబు, మట్టపర్తి అప్పలరాజు, అలాగే పూజారులు మూలపర్తి సూరిబాబు, బండారునూకరాజు తదితరులు, భక్తులు పాల్గొన్నారు.

## మహిళలు అన్నిరంగాల్లో ముందుకురావాలి

కొయ్యూరు, మార్చి 8, ప్రభాతవార్త



మహిళలు అన్ని రంగాల్లో ముందుకురావాలని కొయ్యూరు సిఐ ఎ.స్వామినాయుడు పిలుపు నిచ్చారు. అంతర్జాతీయ మహిళాదినోత్సవం సంధర్భంగా బుధవారం మండలంలోని బంగారంపేటలో నిర్వహించిన కార్యక్రమంలో కొయ్యూరు సిఐ స్వామినాయుడు ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మహిళలేనిదే సృష్టేలేదని, మహిళలు అన్నిరంగాల్లో అద్భుతమైన ప్రతిభకన బర్చుతూ ఇటు కుటుంబం, అటు ఎంచుకున్న రంగంలోనూ ముందుకు సాగుతున్నారన్నారు. మహిళలు ఉన్నత విద్యాభ్యాసాలు చేయాలని, ఇంకా ఎన్నో అభివృద్ధికార్యక్రమాలు చేపట్టాలని సిఐ ఆకాంక్షించారు. చిన్నవయస్సులో వివాహాలు చేసుకోరాదని, ఆడపిల్లలను బాగా చదివించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఐ చాణక్య, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రీమెల చంద్రరావు, ఎంపిటిసి ఇరువాడసత్యవాణి, సిపిఐమండలకార్యదర్శి ఇరువాడదేముడు, పలువురు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## చోడవరం ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవం

చోడవరం, మార్చి 8, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా చోడవరంలో స్త్రీ విముక్తి సంఘటన ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ పోరాటం దినం సందర్భంగా స్థానిక అంబేద్కర్ భవనంలో సభ నిర్వహించారు. సభకు అధ్యక్షత వహించిన స్త్రీ విముక్తి సంఘటన ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఓవీవీఎస్‌లక్ష్మీ ్మకుమారి మాట్లాడుతూ ఎక్కడబడితే అక్కడ మద్యం ఏరులై ప్రవహించేటట్టు మద్యం పాలసీని ప్రభుత్వాలు అమలు చేస్తూ ప్రజల జీవితాలను చీకటి కోరల్లోకి నెట్టివేస్తున్నాయన్నారు. మార్చ 8 పోరాట స్ఫూర్తితో ఈ దుర్మార్గమైన ప్రభుత్వాల మద్యం పాలసీపై పోరాడాలన్నారు. ముఖ్య వక్తగా వచ్చినటువంటి విశాఖ జిల్లా జనసాహితి అధ్యక్షులు ఐటీఆర్‌వి శివాజీరావు మాట్లాడుతూ ఓవైపు ప్రభుత్వాల మద్యం పాలసీలు ప్రజల మెదళ్లను మద్యం మత్తులో ముంచి వుంచుతుంటే మరోవైపు సినిమాలు, టీవీ ఇంటర్నెట్ తదితరాలు తమ విష సంస్కృతిని యధేచ్ఛగా వ్యాపింపజేస్తూ ప్రజలు ముఖ్యంగా విద్యార్థులు యువజన రంగాల పిల్లలను నేరస్తులుగా మార్చుతున్నాయన్నారు. నేటి ఆర్థిక సామాజిక రాజకీయం పరిస్థితుల్లో మహిళలు అడుగడుగునా లైంగిక వేధింపులకు అత్యాచారాలకు వివక్షకు గురవుతున్నామని దీన్ని ప్రజా చైతన్యంతోనే ఎదుర్కోవాలని అన్నారు. ఈ సభలో గోవాడ భవన నిర్మాణ కార్మికుల మహిళ సంఘం కార్యదర్శి బియ్యపు వేముడమ్మ, బానయ్య కోనేరు పేదల మహిళ సంఘం కార్యదర్శి కె.కల్పన తదితరులు మాట్లాడారు. పార్వతి ఆహ్వానం పలుకగా బానయ్య కోనేరు పేదల సంఘం సభ్యులు అలోచింపచేసే పాటలు పాటారు. సభలో పెద్దయెత్తున విద్యార్థినులు, ఉపాధ్యాయులు మహిళలు పాల్గొన్నారు. సభకు ముందుగా మద్యం పాలనీని వ్యతిరేకిస్తూ స్థానిక డిగ్రీ కళాశాల నుంచి అంబేద్కర్ భవనం వరకు నినాదాలనిస్తూ ర్యాలీ చేశారు.

## ఘనంగా హోలీ సంబరాలలో పాల్గొన్న ఎంపీ జీవీఎల్

గాజువాక, మార్చి 8, ప్రభాతవార్త



నగరంలోని పాండురంగాపురం కాలనీలో రాజ్యసభ ఎంపీ జీవీఎల్ నరసింహారావు క్యాంపు కార్యాలయంలో కార్యకర్తల నడుమ హోలీ సంబరాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీ జీవీఎల్, మైథిలీ దంపతులు దాండియాలో పాల్గొన్నారు. ఉత్తరా భారతీయులు వచ్చి శుబాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గాజువాక బిజెపి నాయకులు కరణంరెడ్డి నరసింగరావు, తివారీ లలిత్‌గౌర్, ఆర్పిసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లా చినతల్లి ఆధ్వర్యంలో మహిళ దినోత్సవ వేడుకలు

గాజువాక, మార్చి8, ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి ఆధ్వర్యంలో గాజువాక నియోజకవర్గంలో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ముఖ్య అతిధిగా వచ్చేసి మహిళ విభాగం అంతా కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నాం. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని కొనియాడారు. జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయిన తరువాత మహిళలకు అనేక సంక్షేమ పధకాలు రాజకీయ పదవులలో ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. కార్యక్రమంలో డైరక్టర్లు ప్రమీల, అండిబోయిన లక్ష్మీ, మంత్రి మంజుల, ఈశ్వరి, సూర్య, అన్నపూర్ణ, లక్ష్మీ, రామలక్ష్మీ, పద్మ, ఆశ, కనక, సత్యవతి, ఉమా, తామస్, స్వాతి, విజయలక్ష్మీ, రమ, మేరీ, పరదేవి, రమణ, భూపతిశ్రీనివాసరావు, గోవింద, లక్ష్మీ అన్నారు.

## మంత్రి మూర్తికి నివాళులు అర్పించిన అమర్‌నాధ్

గాజువాక, మార్చి8, ప్రభాతవార్త



స్టీల్‌ప్లాంట్ ఇంటక్ కార్మిక నాయకుడు మంత్రి సత్యనారాయణ మూర్తి అకాల మరణం యావత్ కార్మికలందరినీ కలిచివేసింది. మంత్రి భౌతికాయాన్ని టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తిరెడ్డి, కార్పొరేటర్లు, అధికారులు పెద్ద ఎత్తున సందర్శించి నివాళులు అర్పించారు. బుధవారం ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాధ్ మూర్తి స్వగృహానికి వెళ్లి కుటుంభ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలిపారు. అనంతరం మూర్తి చిత్రపటానికి నివాళులు అర్పించారు. అఖిల భారత ఇంటక్ నాయకులు మంత్రి రాజశేఖర్ సోదరుడు మంత్రి మూర్తి అకాల మరణం ఎంతో బాధనె మిగిల్చిందని వారి కుటుంభంతో మూడు తరాల అనుబంధం కలిగి ఉందని అన్నారు.

## వేపాడ చిరంజీవిరావును గెలిపించండి: బొండా జగన్

గాజువాక, మార్చి 8, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా 87వ వార్డు లక్ష్మీపురం కాలనీలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి, స్థానిక కార్పొరేటర్ బొండా జగన్ ఇంటింటికి వెళ్లి పట్టభద్రులతో నేరుగా మాట్లాడారు. టీడీపీ బలపరిచిన వేపాడ చిరంజీవరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## ప్రపంచాన్ని మార్చగల శక్తి మహిళలదే: ఎంపీ జీవీఎల్

గాజువాక, మార్చి 8, ప్రభాతవార్త



సమాజంలో మార్పు దిశగా మహిళలు రాణించాలని భాజపా రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు అన్నారు. మహిళ శక్తిని మించింది మరేదీలేదన్నారు. గాజువాక లయన్స్ కల్బ్ హాల్లో కెఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ మహిళ దినోత్సవ వేడక నిర్వహించారు. ఈ సందర్భంగా వివిద రంగాల్లో నిష్ణాతులైన మహిళలకు అవార్డులతో పాటు పూల మాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా జీవీఎల్ మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మహిళాభ్యున్నతికి తోడ్పాటునందిస్తుందని తెలిపారు. ఫౌండేషన్ చైర్మన్ కర్ణంరెడ్డి నరసింగరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి సుహాసినీ ఆనంద్, కరణంరెడ్డి జ్యోతి, అంతర్జాతీయ సంగీత అవార్డు గ్రహీత కృష్ణవేణి, ప్రిన్సిపాల్ దుర్గాభవాని, లక్ష్మీప్రసన్న, సుజాత, అమ్మాజీ, వెంకటశ్రీలక్ష్మీ, గూటూరు శంకర్‌రావు, బొండా యల్లాజీరావు, భువనేశ్వరి, రోహిణి, శ్రీదేవి, శోభారాణి, కళావతి, రాధ, స్వాతి, వెంకటశ్రీలక్ష్మీ, రాజనాల పూర్ణా, నిహారిక, శిరీష, లలిత, రాజేశ్వరి, లక్ష్మీసామ్రాజ్యం, లావణ్య, భవానీ, వనిత, సుస్మితదాస్, బాల, సావిత్రి, విజయ, ఆటోడ్రైవర్ నూకలక్ష్మీ తదితరులును ఘనంగా సన్మానించారు.

## నేడు జల్లివారిగూడెంలో పోలవరం ఇరిగేషన్ సర్వే

వి.ఆర్.పురం, మార్చి 9,ప్రభాతవార్త

మండలంలోని ములకనపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని జల్లివారిగూడెం గ్రామంలో పోలవరం ప్రాజెక్ట్ ఇరిగేషన్ శాఖ అధికారుల సూచనల మేరకు, ఇళ్ళ సర్వే నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ శ్రీధర్ పేర్కొన్నారు. గ్రామస్తులు రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఓటర్ కార్డు, ఇంటి పన్ను రశీదులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. సర్వే బృందంలో రెవెన్యూ అధికారులతో పాటుగా, ఇంజనీయరింగ్, సచివాలయ సిబ్బంది, గ్రామ సర్వేయర్లు పాల్గొంటారని తెలిపారు. సర్వే చేయటానికి తమ తమ ఇళ్లకు వచ్చే సర్వే సిబ్బందికి సహకరించాలని కోరారు.

## సాగునీటి ఎద్దడి నివారించాలి : ఆదివాసి జేఏసీ డిమాండ్



దేవీపట్నం, మార్చి 9 ప్రభాతవార్త

రబీ పంటకు ముసురుమిల్లి ప్రాజెక్టు కాలువ ద్వారా నీళ్లు సక్రమంగా అందకపోవడంతో వరి, మొక్క జొన్న మొదలైన పంటలు ఎండిపోతున్నాయని కావున ముసురు మిల్లి ప్రాజెక్టు ఇరిగేషన్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి సాగు నీటి ఎద్దడి నివారించాలని ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవీపట్నం మండలంలోని ఇందుకూరు, ఇందు కూరు పేట, దేవారం శరభవరం గ్రామపంచాయితీలలో సుమారు 22 గ్రామాలు పైనే రైతులు సుమారు 5 వేల ఎకరాలలో ముసురుమిల్లి ప్రాజెక్టు కాలువ ద్వారా రబీ పంటకు నీళ్లు వస్తా యని నమ్మకంతో వరి, మొక్కజొన్న, అపరాలు లాంటి పంటలు వేయడంతో నీళ్లు రాక పోవడంతో పంటలకు పెట్టిన పెట్టుబడులు వస్తాయో లేదా అని రైతులు తీవ్రంగా దిగులు చెందుతున్నారన్నారు. ముసురు మిల్లి ప్రాజెక్టు కాలువ నీరు రాకపోవడంతో కరెంటు మీటర్లు పెట్టుకుని బోర్లు ద్వారా నీటిని పంట పొలాలకు పెట్టుకుంటున్నారన్నారు. కావున సంబంధిత శాఖ అధికారులు ముసురు మిల్లి ప్రాజెక్టు ఇరిగేషన్ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు యుద్ధ ప్రాతిపదికన స్పందించి సాగునీటి ఎద్దడి నివారించాలని ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ డిమాండ్ చేశారు.

## సీతంరాజు సుధాకర్ గెలుపుకై అవంతి అలుపెరగని ప్రచారం

భీమునిపట్నం, మార్చి 9, ప్రభాతవార్త

మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎన్ ఆర్ఐ మెడికల్ కళాశాలలో సీతారాం సుధాకర్ కోసం ఓటు అభ్యర్థన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి టిటిడి చైర్మన్ మూడు జిల్లాల కో–ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. సమావేశంలో భాగంగా ముఖ్య అతి ధులను అవంతి శ్రీనివాసరావు ఆయన కుమారుడు శివనందేశ్ పుష్పగుచ్ఛం అందించి సాదర స్వాగతం పలికారు. ఓటు అభ్యర్థనలో భాగంగా వైవి సుబ్బారెడ్డి, విడదల రజని, అవంతి శ్రీనివాసరావు గ్రాడ్యు యేట్‌లతో సీతంరాజు సుధాకర్ విద్యావంతుడే సౌమ్యుడే కాక తన సొంత నిధులతో ఎన్నో సమాజ సేవ లు అందించారని ఈ నాలుగేళ్లలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కరోనా సమయంలో దేశం మొత్తం ఆర్థిక ఇబ్బందులతో సతమతమై గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్న సమయంలో కూడా ఇచ్చిన మాట వెనక్కు తీసుకోకుండా సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు చేసిన ఘనతతో పాటు పక్క రాష్ట్రాల ముఖ్యమంత్రులు సైతం అనుసరించేలా చేసిన దేశంలో ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అలాంటి నాయకుడి పాలనలో మొన్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమెట్ ద్వారా లక్షల కోట్ల రూ.కం పెనీలతో ఒప్పందం చేసుకున్నారని తద్వారా నిరుద్యోగులకు ఉపాధి హామీ కలుగుతుందంతో పాటు ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుంది కనుక మన ఉత్తరాంధ్ర మన అభివృద్ధి అనే దృఢ సంకల్పం నినాదంతో మొదటి ప్రాధాన్యత ఓటు సీతంరాజు సుధాకర్‌కి వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం వైసిపి శ్రేణులు పాల్గొన్నారు.

## పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఉప విద్యాశాఖాధికారి



ఎస్.రాయవరం, మార్చి 9, ప్రభాతవార్త

మండలంలోని దార్లపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా ఉప విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమ్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. స్కూల్ ఆవరణ తరగతి గదులను పరిశీలించిన ఆయన పలువురు విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం అందించిన ట్యాబు వినియోగంపై వివరాలు అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల పనితీరును పరిశీలించి పాఠశాలలో గల సైన్స్ ల్యాబ్, గ్రంథాలయం వినియోగంపై పలు సూచనలు చేశారు. మండల విద్యాశాఖాధికారి మూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కనకదుర్గ అమ్మ వారి విగ్రహ ప్రతిష్ఠ



మాడుగుల, మార్చి9 ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల చీడికాడ మండలం తంగుడుపల్లి గ్రామంలో శ్రీ కనకదుర్గ అమ్మ వారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ విశ్రాంత ఉప కులపతి మూర్రు ముత్యాల నాయుడు, మాడుగుల తెలుగుదేశం నాయకులు పైల ప్రసాదరావు, పొత్తుని సురేష్, రెడ్డి సన్యాసినాయుడు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి పైలా ప్రసాదరావు రూ. 10వేలు, పొత్తుని సురేష్ రూ. 15వేలను, ఆలయ కమిటీకి అందజేశారు. ఆలయ కమిటీ వారు సత్కరించారు. ఈ కార్యక్రమంలో జెర్రిపోతుల అప్పారావు జెర్రిపోతుల జగ్గారావు బల్లి అప్పలనాయుడు బల్లి సత్యం నాయుడు జెర్రిపోతుల రాజు బల్లి కొండలరావు పాల్గొన్నారు.


## రాష్ట్ర స్థాయి టైక్వాండో పోటీలు విజయవంతం చేయాలి



యలమంచిలి, మార్చి 9 ప్రభాతవార్త

రాష్ట్ర స్థాయి టైక్వాండో పోటీలు విజయవంతం చేయాలని ఛాంపియన్‌షిప్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ సత్యనారాయణ కోరారు. రాష్ట్రస్థాయి పోటీలకు సంబంధించిన వాల్ పోస్టర్లు గురువారం విడుదల చేసిన సందర్భంగా పోటీల వివరాలను తెలిపారు. ఈనెల 10న శుక్రవారం (నేటి నుంచి) నుంచి ఆదివారం వరకు మూడు రోజులపాటు యలమంచిలి వైవిస్టార్ ఇండోర్ స్టేడియంలో రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్, క్యాడెట్ టైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీలకు రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాల నుంచి 550 బాలబాలికలు పాల్గొంటున్నారని తెలిపారు. యలమంచిలిలో 25 ఏళ్ల క్రితం ప్రారంభమైన టైక్వాండో క్రీడకు సంబంధించి రాష్ట్రస్థాయిలో పోటీలు నిర్వహించడం ఇదే మొదటిసారి అని తెలిపారు. వయసును బట్టి రెండు కేటగిరీలకు సంబంధించి 12 విభాగాల్లో బాలబాలికలకు విడివిడిగా పోటీలు జరుగుతాయని ఈ పోటీల్లో బంగారు పతకం సాధించిన విజేతలు 29న నుంచి రాజస్థాన్ జైపూర్‌లో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అవుతారని తెలిపారు. ఈ పోటీలను పట్టణ ప్రజలు తిలకించి టైక్వాండో క్రీడను ఆదరిస్తారని వారు కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ములంపాక అచ్చం నాయుడు, జాతీయ క్రీడాకారులు యలమంచిలి టైక్వాండో క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## క్రైస్తవ స్మశాన వాటికకు స్థల కేటాయించాలని వినతి



యలమంచిలి, మార్చి 9 ప్రభాతవార్త

యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ సభ్యులు యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో మండల పరిధిలో గ్రామాల్లో క్రైస్తవ స్మశాన వాటికకు స్థల కేటాయింపు కొరకు సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. క్రైస్తవ సంఘ సేవకులు గత అనేక సంవత్సరాలుగా సేవ చేయుచున్నారు. యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో క్రైస్తవులు ఎవరైనా చనిపోతే వారిని క్రైస్తవ సాంప్రదాయ ప్రకారం సమాధి చేసుకునే విషయంలో ఒక నిర్దిష్ట స్థలం అనగా క్రైస్తవుల ప్రత్యేక స్మశాన వాటిక లేనందున బహు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఈ విషయం పలుమార్లు అధికారుల వద్దకు ప్రజాప్రతినిధులు నాయకుల వద్దకు వెళ్లి సమస్యను వివరించడం జరిగిందని అయినా నేటికీ క్రైస్తవుల కొరకు ప్రత్యేక స్మశాన వాటిక కొరకు స్థలం కేటాయించకపోవడం వల్ల ఈనాటికీ ఈ సమస్య ఉన్నదని కావున ఈ సమస్య తీవ్రతను గుర్తించి తమరు వెంటనే క్రైస్తవులు ప్రత్యేక స్థలం స్మశాన వాటికను ఇప్పించగలరని యలమంచిలి యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ సేవకులు తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ అధ్యక్షులు పీటర్ వైస్ ప్రెసిడెంట్ ఎం.ఉదయ్ కుమార్ సిహెచ్ రాజు సెక్రెటరీ ఎం మోసెస్ జాయింట్ సెక్రెటరీ డి ప్రభుదాస్ కే జగదీష్ పాల్ మొదలగువారు ఉన్నారు.

## యలమంచిలి మండలంలో పర్యటించిన జిల్లా వ్యవసాయ అధికారి



యలమంచిలి, మార్చి 9 ప్రభాతవార్త

యలమంచిలి మండలంలో జిల్లా వ్యవసాయ అధికారి బి.మోహన్‌రావు గురువారం పర్యటించారు. మండలంలోని తెరువుపల్లి గ్రామంలో పొలంలోని క్షేత్రస్థాయి పర్యటన చేశారు. రైతులతో మాట్లాడుతూ పొలంబడిలో రైతులు నేర్చుకున్న అంశాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. డివిజన్ స్థాయి సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను ఏపిపి వీహెచ్ఏలు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. పిఎం కిసాన్ సిహెచ్సి గ్రూపులను ఏర్పాటును సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల్లో పనిచేస్తున్న వ్యవసాయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యాసరచన, క్విజ్ పోటీల్లో డిగ్రీ విద్యార్థులకు బహుమతులు



నర్సీపట్నం మార్చి 9ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన వ్యాసరచన, క్విజ్ పోటీల్లో నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినులు ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించారు. విజేతలకు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రాజు అధ్యాపకులు అభినందించారు.

## వ్యవసాయశాఖ ఉద్యోగి కుటుంబానికి సహ ఉద్యోగులు ఆర్థిక భరోసా



యలమంచిలి, మార్చి 9 ప్రభాతవార్త

ఇటీవల విధి నిర్వహణలో దురదృష్టశాత్తు అనారోగ్యానికి గురై మరణించిన వ్యవసాయ విస్తరణ అధికారి బివి ప్రసాద్ కుటుంబానికి ఆర్థికంగా ఆదుకునే నిమిత్తం సహ ఉద్యోగులు అధికారులు రూ.1 లక్షా 20వేలు జిల్లా వ్యవసాయ అధికారి బి.మోహన్ రావు సహాయ వ్యవసాయ సంచాలకులు ఆర్‌వి ప్రకాష్ రాంబిల్లి మండల వ్యవసాయ అధికారి సుమంత్ చేతులమీదుగా వారి కుటుంబ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి కెవి సత్యనారాయణ జిల్లా అధ్యక్షులు పి సంజీవ కార్యదర్శి బి కిరణ్ కోశాధికారి ఎం శ్రీను సీనియర్ సహాయకులు టి లక్ష్మీనారాయణ ఏవో సౌజన్య శంకర్ గోవింద్ పాల్గొన్నారు.

## అపరిష్కృత సమస్యలపై పరిష్కారం కోరుతూ వినతి



యలమంచిలి, మార్చి 9 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్స్ అసోసియేషన్ ఏపీ గుంటూరు పిలుపుమేరకు పెన్షన్ దారులు పలు అపరిష్కృత సమస్యలపై పరిష్కారం కోరుతూ దశల వారి పోరాటంలో భాగంగా గురువారం యలమంచిలి తహశీల్దార్, ఉప ఖజానా శాఖ అధికారి, ద్వారా 9 సమస్యలపై ప్రభుత్వానికి వినతిపత్రం సమర్పించారు. బకాయి ఉన్న డిఏ, పిఆర్‌సి ఏరియర్స్ బకాయి పడ్డ డియర్ విడుదలకు ఉత్తర్వులు జారీ చేయాలని, 12వ పిఆర్సి పే కమిషన్ నియమించాలని తదితర అంశాలపై వినతిపత్రం సమర్పించారు. యలమంచిలి తాలూకా యూనిట్ అధ్యక్షులు సిహెచ్ సోమేశ్వరరావు కార్యదర్శి జి.సాంబమూర్తి, కార్యవర్గ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉదయ్ శ్రీనివాస్‌కు డాక్టరేట్





రంపచోడవరం మార్చి 9 ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ గంగవరం మండలంకు చెందిన ఉదయ్ శ్రీనివాస్‌కు డాక్టరేట్ రావడం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన గిరిజన మిత్ర నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఉదయ్ శ్రీనివాస్‌కు బెంగళూరు గాంధీభవన్లో జరిగిన స్నాతకోత్సవంలో ది అమెరికన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఫాతిమా మధు కిషన్ చేతుల మీదుగా డాక్టరేట్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ముందు ముందు జాతీయ స్థాయిలో మీ సేవలో అందించాలని అన్నారు. ఈ స్నాతకోత్సవం కార్యక్రమంలో కొరియాకు చెందిన శాంతి రాయబారులు జాసనఛ, సాకిం, కర్ణాటకకు చెందిన శాంతి రాయబారులు డాక్టర్ స్టెల్లా డాక్టర్ సత్యమూర్తి పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవం వేడుకలు



రంపచోడవరం, మార్చి, 3 ప్రభాతవార్త

రంపచోడవరం యుటిఎఫ్ బిల్డింగ్ నందు మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సహ అధ్యక్షురాలు కవిత మాట్లాడుతూ ఉపాధ్యాయులను ఉద్దేశించి వారి హక్కుల కోసం వారి బాధ్యత కోసం అనేక విషయాలు తెలిపారు. అలాగే మండల విద్యాశాఖ అధికారి కేవివి సత్యనారాయణ దొర మహిళల ఉద్యమాలు గురించి పోరాటాల గురించి మహిళల అభ్యున్నతి కోసం అనేక విషయాలు తెలిపారు. గోకవరం మండలం విద్యాశాఖ అధికారి గౌరమ్మ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా కమిటీ తరఫున కే సత్యవేణి టి మంజుల సిహెచ్ మౌనిక ఎం సుస్మిత ఎం శ్యామల మొదలగు మహిళా కమిటీ సభ్యులు మండలంలో ఉన్న మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఆటలు పోటీలు నిర్వహించి గెలిచిన వారికి పాల్గొన్న వారికి బహుమతులు ప్రధానం చేశారు. మండల అధ్యక్షులు సిహెచ్ సనాతన బాబు, మండల ప్రధాన కార్యదర్శి ఎన్ వెంగళరావు, అధ్యక్షులు, యూటీఎఫ్ కార్యకర్తలు మొదలగువారు పాల్గొన్నారు.

## వరల్డ్ కిడ్నీ డే సందర్భంగా కిడ్నీ సమస్యలపై అవగాహన



రంపచోడవరం, మార్చి 3, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం ఏరియా హాస్పిటల్‌లో వరల్డ్ కిడ్నీ డే సందర్భంగా డాక్టర్ సురేష్ ఆధ్వర్యంలో ప్రజలకు కిడ్నీ సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్ ప్రజలకు అసలు కిడ్నీ సమస్యలు ఎందుకు వస్తాయి దానికి నివారణ ఏమిటి దాని యొక్క మూలాలు అనేదానిపై రోగులకు ప్రజలకు క్షుణ్ణంగా చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రి కౌన్సిలర్ సురేష్ కిడ్నీ సమస్యలతో బాధపడుతున్న వారు ఎటువంటి ఆహారం తీసుకోవాలి మొదలగు జాగ్రత్తలు తెలిపారు.

## చిన్నపిల్లలు, వృద్ధులపై జాగ్రత్తలు తీసుకోండి : ఆర్వి నగర్ వైద్యాధికారిణి సౌమ్య



చింతపల్లి మార్చి 9 ప్రభాతవార్త

గడిచిన రెండు రోజుల నుంచి వాతావరణ మార్పులతో చిన్నపిల్లలు, వృద్ధులపై దగ్గు, జలుబు, తలనొప్పి వంటి వైరల్ జ్వరాలు ప్రబలుతున్నాయని అటువంటి లక్షణాలు ఎవరికైనా సోకితే ఆశ కార్యకర్త, ఏఎన్ఎంల సహకారంతో దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించాలని ఆర్వీ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి కె.సౌమ్య అన్నారు. గురువారం చిన్న గడ్డ గ్రామంలో ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత కొద్దిరోజులుగా ఫ్లూ వైరస్ లక్షణాలు మొదలవుతున్నాయని వాటిని ఎదుర్కొనేందుకు ఇప్పటినుంచి సిబ్బంది సిద్ధంగా ఉండాలని ఆమె సూచించారు. ఈ వైరస్‌పై ఇంటింటికి వెళ్లి ఫీవర్ సర్వే నిర్వహించి ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని ఆమె తెలిపారు. చిన్నపిల్లలు వృద్ధులపై ఈ వైరస్ ప్రభావం చూపుతుందని వారిపై ఇంటి యజమానులు జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యశాఖ సిబ్బందికి ఎప్పటికప్పుడు తెలియపరచాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం ఏఎన్ఎం దిబ్బ వెంకటరమణమ్మ, ఎం.ఎల్.హెచ్.పి దీప్తి, హెల్త్ అసిస్టెంట్ ఇరిటా చిట్టిబాబు, ఆశా కార్యకర్తలు సరస్వతి, భవాని, అప్పలమ్మ, నీలమ్మ, అచ్చమ్మ, 104 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి

### మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు పూర్ణచంద్రరావు



చింతపల్లి, మార్చి 9, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ బలపరిచిన వేపాడ చిరంజీవి రావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వెయ్యాలని మండల టి.డి.పి. అధ్యక్షుడు పూర్ణచంద్రరావు కోరారు. మండలంలోని కిటుముల పంచాయితీ బౌడ గ్రామంలో గురువారం మండల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థి ఈ ప్రాంతంలో ఉన్న సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తి, కావున తప్పకుండా గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందన్నారు. వైకాపాను ఎదుర్కోవాలంటే కచ్చితంగా చిరంజీవిరావు గెలిపిం చడానికి నాయకులందరూ కృషి చేయాలని తెలిపారు. మొదటి ప్రాధన్యత ఓటు వేసేలా ప్రజలకు తెలియచెయ్యాలన్నారు. ఈ సమావేశంలో ఐటిడిపి ఇన్‌చార్జ్ శ్రీధర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు గెమ్మలి వెంకట్రావు యూనిట్ ఇన్‌చార్జీ సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ నాయకులు రామకృష్ణ, కాసింవల్లి, రామారావు, సంజీవరావు, శంకర్రావు, బూత్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## పశు విజ్ఞాన సదస్సు కార్యక్రమం

హుకుంపేట, మార్చి 8 ప్రభాతవార్త



పశు విజ్ఞాన సదస్సు కార్యక్రమం ద్వారా వీధి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని శాఖ జిల్లా అధికారి డాక్టర్ స్వామి నాయుడు తెలిపారు. హుకుంపేట మండలం మత్యాపురం పంచాయితీ కొట్నపల్లి గ్రామంలో గురువారం పశు విజ్ఞాన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో ఆర్థికంగా పెరగడానికి ఉపయోగపడుతున్న ఆవులు గేదెలు ఎద్దులు మేకలు గొర్రెలు తదితర మూగజీవులు ఆరోగ్యాలు కాపాడడం కోసం ఈ పశువిజ్ఞాన సదస్సు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు నెలల పైబడిన ప్రతి పశువుకు గాలికుంటు వ్యాధులు రాకుండా టీకా కార్యక్రమం నిర్వహిస్తున్నమన్నారు. కావున ప్రతి రైతు పశువులకు ఎటువంటి అనారోగ్యం చేసిన వెంటనే స్థానిక పశువైద్యాధికారిని సంప్రదించాలని కోరారు. రానున్న వేసవికాలం దృష్టిలో ఉంచుకొని పశువులకు ఎటువంటి వ్యాధులు రాకుండా మరిన్ని టీకాల వేస్తామని తెలిపారు. గ్రామంలో తమ సిబ్బంది వచ్చిన వెంటనే తప్పకుండా టీకాలు వేయిం చుకొని పశువుల ఆరోగ్యం కాపాడుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి కే.చరణ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సాధువులకు అన్నదానం



చింతపల్లి మార్చి 9 ప్రభాతవార్త

ఆంధ్ర గోల్డ్ మెన్ ముక్కా శ్రీను జన్మదినం సందర్భంగా గ్రామంలో ఉన్న సాధువులకు, నిరుపేదలకు గురువారం జిల్లా వినియోగదారుల హక్కుల కమిషన్ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఇటువంటి కార్యక్రమం నిర్వహించడం తమ టీంకు ఆనందంగా ఉందని మరిన్ని మంచి కార్యక్రమాలు చెయటానికి అల్లూరి జిల్లా వినియోగదారుల సంఘం ప్రణాళి కలు రూపొందిస్తున్నామని దూనబోయిన రమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందుగ శేఖర్, ఇమ్మంది మెదగిరి, ఈరెల్లి రాజేష్, గుత్తల లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే నైతిక విలువలు అలవర్చుకోవాలి

ఆనందపురం, మార్చి 9 ప్రభాతవార్త

వృక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆనందపురం మండలం శొంట్యం గ్రామం, జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు అవగాహన సదస్సు, పరీక్ష సామాగ్రి అందించారు. స్కూల్ కమిటీ చైర్మన్ బోదపు బంగారురాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వృక్ష ఫౌండేషన్ అధ్య క్షులు కాకర సురేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు తమ మంచి భవిష్యత్తును నిర్మించుకునే పునాది విద్య, సంపాదించిన జ్ఞానం, నైపుణ్యాలు జీవితాంతం మీతోనే ఉంటాయని, విద్య ద్వారానే కెరీర్ ఆకాం క్షలను కొనసాగించడానికి అవసరమైన నైపుణ్యాన్ని పొందవచ్చని విద్య ద్వారా మంచి వ్యక్తిగా మారవచ్చన్నారు. విద్య అంటే కేవలం డిగ్రీ పొందడమే కాదు, ఇది జ్ఞానం యొక్క సాధన, సృజనాత్మకపు ఆలోచన, అభివృద్ధి, ఆసక్తికరమైన అంశాల పరిశోధన అని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. నేటి ప్రపంచంలో విద్యార్థుల విజయానికి కమ్యూనికేషన్ నైపుణ్యాలు చాలా ముఖ్యమని సమాజంలో విస్తృతమైన సంబంధాలను ఏర్పరచుకోవడానికి, విభేదాలను పరిష్కరించడానికి, మీ ఆలోచనలు స్పష్టంగా వ్యక్తీకరిం చడానికి సమర్థవంతమైన కమ్యూనికేషన్ స్కిల్స్ కీలకమని, అందువల్ల మీ కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంపొందించుకొని మిమ్మల్ని మీరు నమ్మకంగా, స్పష్టంగా వ్యక్తీకరించే సామర్థ్యాన్ని మెరుగుపర చుకోవడం ద్వారా జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలరని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అక్కిరెడ్డి దేముడుబాబు మాట్లాడుతూ విద్యార్థులకు అవగాహన కల్పించటం వలన విద్యార్థులకు ఎంతో ఉపయోగం కలుగుతుంది అని వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్న సురేష్ కుమార్‌కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హెచ్ఎం.కేవీ సుబ్బారావు, పీడీ ఎల్.కన్నారావు, ఫౌండేషన్ సభ్యులు పి మెహర్, కాకర కిరణ్, సిమ్మ సాయి పాల్గొన్నారు.

## ఇంటి వద్దకే వైద్యం కార్యక్రమం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం



ఆనందపురం మార్చి 9 ప్రభాతవార్త

ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించడానికి ప్రభుత్వం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నదియా పేర్కొన్నారు. పొడుగుపాలెం కుసులవాడ గ్రామాలలో గురువారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల వద్దకు ప్రభుత్వ వైద్య సదుపాయాలను కల్పిస్తుందని వీటిని సద్వినియోపరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్.కె.సదియా మెడికల్ ఆఫీసర్, డాక్టర్ స్వరాజ్యం, ఏ పైడిరాజు, బి.కోటేశ్వరరావు లావణ్య, ఆశ వర్కర్లు పద్మావతి, వెంకట్ లక్ష్మి అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవిను గెలిపిద్దాం : మాజీమంత్రి కిడారి



అనంతగిరి, మార్చి 9 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ బలపర్చిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావును గెలిపించాలని మాజీమంత్రి అరకులోయ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కిడారి శ్రావణ్ కుమార్ కాశీపట్నం పంచాయితీ కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ విద్యా వంతుడు గిరిజనుల సమస్యలపై అవగాహన కలిగి సామాజిక సేవ భావం కల్గినటువంటి చిరంజీవిరావును గెలిపించుకోవాలని పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు. అలాగే విద్య అర్హత లేని వారికి ఓటహక్కు కల్పించి దొంగ ఓట్లు వేసేందుకు ప్రయత్నాలు చేస్తున్న వారికి తగిన బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జనపరెడ్డి లక్ష్మీ మాజీ సర్పంచ్ దేముడు నాయకులు పుష్పనదం పెరుమల నిర్మల బిడ్డ లక్ష్మణరావు నెగల సుందరరావు ఎర్రిబాబు అంగరయ్య శ్యామ్ పాల్గొన్నారు.

### టీడిపి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న

## టీడిపి అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ



ముంచంగిపుట్టు, మార్చి 9 ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండల కేంద్రంలో అరకు నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావును గెలిపించాలని ముంచంగిపుట్టు మండల కేంద్రంలో టీడీపీ మహిళలతో కలిసి ఇంటింటికీ ప్రచారం చేస్తూ దూసుకుపోతున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీగా అత్యధిక మెజారిటీతో వేపాడ చిరంజీవి రావును గెలిపించాలని ప్రచారం చేశారు.

## పిడిఎఫ్ అభ్యర్థి డా.కె.రామప్రభ గెలుపుకు ముమ్మర ప్రచారం



ముంచంగిపుట్టు, మార్చి 9 ప్రభాతవార్త

పిడిఎఫ్ అభ్యర్థి డా.కె.రామప్రభ గెలుపు కోసం ముంచంగిపుట్టు మండలంలో ముమ్మరంగా వాడ వాడల గ్రామంలో విద్య సంస్థల సచివాలయంలో బంగారు మెట్ట గిరిజన ఆశ్రమ పాఠశాల నుండి మొదలుకొని సచివాలయం, కీలగడ ముంచంగిపుట్టు ప్రభుత్వ జూనియర్ కాలేజీ స్కూలులలో ప్రచారం చేస్తున్న గిరిజన సంఘం నాయకులు ఈ సందర్భంగా లక్ష్మిపురం సర్పంచ్ కె త్రినాథ్ మాట్లాడుతూ గిరిజన ఉద్యోగులు యువత, ప్రజల కోసం పనిచేసేది, ఏకైక అభ్యర్థి పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కోరెడ్ల రమా ప్రభ అని డాక్టర్ కోరెడ్ల రమా ప్రభకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. గిరిజనులకు 100 శాతం ఉద్యోగాలు ఇచ్చే జీవో నెం.3ను రద్దు చేస్తే, వైసీపీ జగన్ ప్రభుత్వం, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని ప్రతి పక్ష నేత చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ, ఈ మూడు పార్టీల్లో ఉన్న ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, శాసన సభలో, పార్లమెంట్‌లో శాసన మండలిలో మాట్లాడటం లేదని, వీరి ఎమ్మెల్సీ అభ్యర్థులు, ఉద్యోగుల కోసం, పట్టభద్రుల సమస్యలపై పనిచేసిన అనుభవం లేదన్నారు. తాజా మాజీ ఎమ్మెల్సీ టీడీపీ, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి ఎమ్మెల్సీ మాధవ్ తన పదవీ కాలంలో గిరిజనుల కోసం ఒక్కమాట శాసన మండలిలో మాట్లాడిన పాపాన పోలేదన్నారు. ప్రజా సమస్యలు పట్టని వైసీపీ, టీడీపీ, బీజేపీ అభ్యర్థులను ఓడించి, పట్టభద్రుల సత్తా చూపించాలని, ఉద్యమ అభ్యర్థి డా.రమాప్రభని, అఖండ మెజారిటీతో గెలిపించాల్సిన అవసరం మన గిరిజనుల పైనే ఉందన్నారు. జీవో నెం.3 పునరుద్ధరణ, సీపీఎస్ రద్దు, ఓపీ ఎస్ సాధన, ఏజెన్సీ ఐటీడీఏ ప్రాంతంలో స్పెషల్ డీఎస్సి వంటి సమస్యలు పరిష్కారం కావాలంటే ఏకైక మార్గం పీడీఎఫ్ అభ్యర్థిని గెలిపించడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల కార్యదర్శి ఎంఎం శ్రీను జిల్లా ఉపాధ్యక్షుడు కె.నర్సయ్య నాయకులు పి.రాందాస్, దోంబ్రు పి.భీమరాజు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీగా వేపాడ చిరంజీవి రావును గెలిపించుకుందాం



ముంచంగిపుట్టు, మార్చి 9 ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండల కేంద్రంలో ఉత్తరాంధ్ర పట్టభద్రులు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావునీ అరకు వేలి నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు ముంచంగిపుట్టు మండల కేంద్రంలో కించాయి పుట్టు, జర్జుల, జర్రెల, పంచాయితీ గ్రామాలలో పట్టభద్రులు మమేకం అయి పట్టభద్రులను కలిసి అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజా రిటీ గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రటరీ పాంగి శాస్త్రీబాబు, టిఎన్ఎస్ఎఫ్ అధికార ప్రతినిధి పెలమళ చిరంజీవి, భీమేష్, సదాశివం టీడిపి సీనియర్ నాయకులు కిముడు రామదాసు, కూడ సుబ్రమణ్యం, టీడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ క్రీడాకారులకు క్రీడా సామాగ్రి అందజేత



నర్సీపట్నం మార్చి 9 ప్రభాతవార్త

నర్సీపట్నంకు చెందిన యుఎస్ఏలో ఉంటున్న ఎన్నారై పెట్లా మూర్తి నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియంలో ఉన్న క్రీడాకారులకు రూ.30వేల విలువ గల క్రీడా సామాగ్రిని గురువారం ఎన్టీఆర్ స్టేడియంలో పెట్లా మూర్తి తనయురాలు పర్నిక, అకాడెమీ డైరెక్టర్స్ వెలగా నారాయణరావు, సుతాపల్లి శ్రీకాంత్ చేతుల మీదుగా అందజేశారు. సీనియర్ బాక్సర్లు మౌనిక, ప్రియాంక, తేజస్విని, లాస్య, జ్యోతి, శశిలకు కూడా వీటిని అందజే శారు. ఈ సందర్భంగా మూర్తి మాట్లాడుతూ నర్సీపట్నంలో క్రీడాకారులు మంచి నైపుణ్యంతో నేషనల్ స్థాయిలో మంచి పేరు తీసుకువస్తున్నందున ఈ క్రీడారంగంలో నింజాస్ స్పోర్ట్స్ అకాడమీ చాలా కృషి చేస్తుందని, కానీ క్రీడా సామాగ్రి సరిగా లేకపోవడం వలన వారు పడుతున్న అవస్థలు చూసి తన వంతు గా గ్లాజులు, బెండేజులు వూపూ పాడ్లు, హెడ్ గార్డులు, మెడిసిన్ బాల్ వంటి సామగ్రిని అందజేసినట్లు తెలిపారు. విద్యార్థులకు ప్రోత్సహించి ఈ క్రీడా సామాగ్రి వలన ఎంతో మంది నిరుపేద క్రీడాకారులకు బాగా ఉపయోగపడతాయని సీనియర్ కోచ్ యర్రా శేఖర్ పేరెంట్స్ పంచాడ హరినాథ్, ఎం.విజయ్‌లు ఎన్నారై మూర్తిని అభినందించారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years
గురువారం, 09 మార్చి 2023

# వైఎస్ఆర్ ఆశయాలకు అనుగుణంగా జగన్ పాలన



**విజయనగరం, మార్చి08 (ప్రభాత వార్త) :**
దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఆలోచనలు, ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ప్రేమపూర్వకమైన పాలనను అందిస్తున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్రైస్తవ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షురాలు మాకిరెడ్డి ఆశా జాన్ అన్నారు. పార్టీ క్రైస్తవ మైనార్టీ సెల్ అధ్యక్షురాలుగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంలో నగరంలోని సిమ్స్ చర్చిలో మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రైస్తవ పాస్టర్లకి రాష్ట్ర వ్యాప్తంగా 10 వేల మందికి నెలకు 5 వేల రూపాయల చొప్పున గౌరవ పారితోషికాన్ని ఇస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కిందన్నారు. అదేవిధంగా విదేశీ విద్యను అభ్యసిస్తున్న క్రైస్తవ మైనార్టీ విద్యార్థులకు ఏడాదికి 5 లక్షల రూపాయలను ఆర్థిక సాయం చేస్తున్నారన్నారు. అలాగే జెరూసలేమ్ యాత్ర నిమిత్తం కూడా ఆర్థిక సహాయం అందజే స్తున్నారని తెలిపారు. ఈనేపథ్యంలో జగన్ లక్ష్యం రానున్న ఎన్నికల్లో 175కి 175 స్థానాలను గెలిపించడంలో క్రైస్తవ సమాజ మంతా ఒక బాధ్యతగా స్వీకరించాలని సూచించారు. అలాగే ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా వైకాపా తరపున పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్‌కి ఓటు వేసి గెలిపించ చాల న్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఆశా జాన్ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ పెద్దలకు పేరుపేరున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమా వేశంలో జిల్లా సంఘ కాపరుల అధ్యక్షులు కె.జె.ఫిలోమాన్, సిమ్స్ చర్చి అధ్యక్షులు పి.ఆనంద్, నగర అధ్యక్షులు సునీల్, ఎం.ఎ. నాయుడు, కె.మేరీబాయి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారితే జనసేన లక్ష్యం : గురాన అయ్యలు



**విజయనగరంటౌన్, మార్చి08 (ప్రభాత వార్త) :**
సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో మహిళలు స్వావలంబన సాధించేలా జనసేన పార్టీ కృషి చేస్తుందని జనసేన పార్టీ నాయకులు గురాన అయ్యలు అన్నారు. స్థానిక జీఎస్ఆర్ హోటల్‌లో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాది స్వర్ణ, వైద్యురాలు కాంచన, ఉపాధ్యాయురాలు పెనుమత్స జయ తదితరులను సత్కరించారు. ఈ సందర్భంగా అయ్యలు మాట్లాడుతూ మహిళల యొక్క గొప్పతనాన్ని తెలియజేసేలా, మహిళా సాధికారతకు పట్టం కట్టేలా ప్రతి సంవత్సరం మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను జరుపుకుంటున్నామన్నారు. మహిళ అంటే చిన్న చూపు తగదని, సమాజ నిర్మాణంలో మహిళలదే కీలక పాత్ర అన్నారు. ఈ ఏడాది మహిళా దినోత్సవ వేడుకల భావం (థీం) జెండర్ సమానత్వమని, ఈ ఉద్దేశ్యాన్ని అందరూ పాటించాలని, ప్రతి ఇంటిలో మహిళను పురుషులతో సమానంగా చూడాలన్నారు. ఆడ, మగ పిల్లల్ని తేడాలు లేకుండా పెంచాలన్నారు. సమాన అవకాశాలను, విద్యనూ, నైపుణ్యాన్ని ఆడ పిల్లలకు ఇచ్చినప్పుడే ఈ థీంను సాధించగలమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు త్యాడ రామకృష్ణ (బాలు), ఎంటి రాజేష్, ఎం.పవన్ కుమార్, కోలగట్ల తేజ, కంది సురేష్, బి.సంతోషి తదితరులు పాల్గొన్నారు.

### ప్రజారవాణా సంస్థ ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో
## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**విజయనగరం కార్పొరేషన్, మార్చి 8 ప్రభాతవార్త :**
అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు జిల్లా ప్రజారవాణా సంస్థ ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. నేషనల్ మజ్దూర్ యూని యన్, ఎస్‌డబ్ల్యుఎఫ్, ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో విజయనగరం డిపోమేనేజర్ శ్రీనివాసరావు, ఎస్.కోట డిపో మేనేజర్ రమేష్ పాల్గొని ఉద్యోగుల ఉద్దేశించి మాట్లాడారు. విజయనగరం డిపోమేనేజర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని చెప్పారు. విధి నిర్వహణలో మహిళా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేషనల్ మజ్దూర్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.జి.రాఫిల్, బి.ఎస్.రాములు, డిపో కార్యదర్శి చంద్రమౌళి, డిపో అధ్యక్షులు బి.రామా రావు, యూనియన్ నాయకులు కె.సత్యం, కె.దుర్గరాజు పాల్గొన్నారు. డిపోలో జరిగిన కార్యక్ర మంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ హిమబిందు పాల్గొని మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని ఉద్బోదించారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ బి.ఆదినారాయణ, ఎస్.టి.ఐ దుర్యోదన ఎస్.డబ్ల్యు.ఎఫ్ నాయకులు రాములు పాల్గొన్నారు.

## సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటెయ్యండి



**గజపతినగరం మార్చి 8 ప్రభాతవార్త :**
వైకాపా పార్టీ బలపరిచిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వైకాపా పార్టీ నాయకులు, గజపతి నగరం ఉప సర్పంచ్ కర్రి రామ్ నాయుడు, కర్రి నానాజీ కోరారు. బుధవారం పట్టణంలో ఇంటింటికి వెళ్లి పట్టభద్రులను కలిసి ఓటు కోసం వారు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బి.కృష్ణ బి.సత్యనారాయణ, కర్రీ శ్రీను పాల్గొన్నారు. అలాగే పురిటిపెంట పంచాయతీ పరిధిలోని పట్టభద్ర ఓటర్లను ఉప సర్పంచ్ మండల సురేష్ ,మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకట్రావు, పిఎసిఎస్ అధ్యక్షులు కరణము ఆదినారాయణ తదితరులు ఇంటింటికి వెళ్లి పట్టబద్రులను కలిసి సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో రేగ సురేష్, సన్యాసిరావు పాల్గొన్నారు.

## స్ఫూర్తి మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం వేడుకలు



**పాచిపెంట, మార్చి 8 ప్రభాతవార్త :**
అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా పాచిపెంట మండలంలో పనుకువలస గిరిజన గ్రామంలో బుధవారం అంతర్జాతీయ మహిళ దినోత్సవం స్ఫూర్తి మహిళా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సాలూరు రూరల్ సీ.ఐ. ఎస్ ధనంజయరావ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా, ఆయన మాట్లాడుతూ మహిళలు యొక్క ప్రాధాన్యత్ను వివరిస్తూ వారి హక్కులను వివరించారు. మహిళలు అన్ని రంగాల్లో తమ తమ ప్రావీణ్యతను కనపరుస్తూ పురుషులకు పోటీగా నిలబడిన మహిళలు ఎంతోమంది ఉన్నారని ఆయన అన్నారు. అదేవిధంగా మహిళలు అనేక చోట్ల గృహహింసలకు వరకట్నాల వేధింపుల్లో బలైపోతున్నారని వాటిని అధిగమించడానికి మహిళలు నడుంబిగించి పోరాడవలసిన బాధ్యత ఉందని ఆయన అన్నారు. అలాగే బాల్య వివాహాల వలన అనర్థాలను ఆయన వివరించారు. అన్ని రంగాల్లో మహిళలే ముందున్నారని ఆయన మహిళలు గుర్తు చేశారు. వారి హక్కులను సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత మహిళలపై ఉందని వీరికి అండగా పోలీస్ వ్యవస్థ ఎల్లప్పుడు ఉంటుందని సిఐ అన్నారు. స్ఫూర్తి మహిళా మండలి డైరెక్టర్ బలగ రాధ ఆధ్వర్యంలో జరిగింది. సందర్భంగా మహిళలను ఉద్దేశించి కుమారి మాట్లాడుతూ మహిళలకు ప్రభుత్వం ఎన్ని చట్టాలు తెచ్చినప్పటికీ మహిళలే ఆమె అన్నారు. ప్రతి మహిళ తమ పిల్లలకు మంచి విద్యాబుద్ధులను చెప్పి క్రమశిక్షణతో మెలిగే విధంగా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాలూరు రూరల్, సిఐ ధనంజయరావుకు దుస్సాలుతో సన్మానం చేపట్టారు. మాజీ జెడ్పిటిసి మంచాల పారమ్మలకు దుస్సాలువ కప్పి పుష్పగుచ్చాలిస్తూ ఘనంగా సత్కరించి సన్మానించడం జరిగింది.

## మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి : కేసలి అప్పారావు




**గుర్ల, మార్చి 8ప్రభాతవార్త :**
మహిళా మనులంతా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ కేశలి అప్పారావు అన్నారు. బుధవారం స్థానిక కేజీబీవి పాఠశాలను సందర్శించి ఆయన ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ సిబ్బంది ఉపాధ్యాయేతర సిబ్బందినీ మహిళా దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలు అభ్యున్నతికి అందరూ కృషి చేయాలని కోరారు.సమాజంలో అందరూ మహిళలకి అధిక ప్రాధాన్యత, గౌరవం ఇవ్వాలని సూచించారు. మహిళా సాధికారత దిశగా అడుగులు ముందుకు వేయాలని కోరారు. మహిళల భద్రతకు అందరూ బరోసా కల్పించాలని కోరారు. ప్రస్తుతం మహిళలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ప్రతీ మహిళా తమ తమ రంగాలలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. విద్యను అభ్యసిస్తున్న బాలలును ఉద్దేశించి మాట్లాడుతూ త్వరలో జరగబోయే పరీక్షలను దృష్టిలో పెట్టుకొని ఒక ప్రణాళికా బద్ధంగా చదువుకొని విజయం సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవి ప్రిన్సిపల్ జానకి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

### రాష్ట్ర శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాంను
## మర్యాదపూర్వకంగా కలసిన అవనాపు విక్రమ్



**విజయనగరం, మార్చి08 (ప్రభాత వార్త) :**
శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారమరాజు జిల్లాలకు వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ యూత్ వింగ్ జోనల్ ఇన్‌ఛార్జ్‌గా నియమితు లైన నేపథ్యంలో అవనాపు విక్రమ్ రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారామ్‌ను శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలసలో ఆయన స్వగృ హంలో మర్యాదపూర్వకంగా కలిసారు. పుష్పగుచ్చం అందించి, శాలువాతో సత్కరించారు. తాను పార్టీకి అందిస్తున్న సేవలకు గుర్తింపుగా యూత్ వింగ్ బాధ్యతలను అప్పగించినందుకు పార్టీ అధిష్టా నానికి అవనాపు విక్రమ్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన బాధ్యతలతో పార్టీని బలోపేతం చేయడంలో యువశక్తిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా నిలిపేందుకు కృషి చేస్తానని విక్రమ్ తెలిపారు. యూత్ వింగ్ జోనల్ ఇన్‌ఛార్జ్‌గా నియమితులైన అవనాపు విక్రమ్‌ని ఈ సందర్భంగా స్పీకర్ తమ్మినేని సీతారామ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం యువజన విభాగం జిల్లా అధ్యక్షులు మెంటాడ స్వరూప్, యువజన నాయకులు పాల్గొన్నారు.

## టైలరింగ్‌తో మహిళలు ఆర్థికంగా ఎదగాలి



**కొత్తవలస, మార్చి 8 ప్రభాతవార్త :**
వియ్యంపేట గ్రామపంచాయతీ కొట్టావానిపాలెం గ్రామంలో టైలరింగ్ శిక్షణ కేంద్రం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం నెహ్రూ యువ కేంద్రం వారి సహకారంతో సబల సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి శిక్షణా పరికరాలను కుట్టుమిషన్‌లను రస్త కుంటబాయి వ్యవసాయ పరిశోధన కేంద్రం నుండి సహకరం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ టి ఎస్ ఎస్ కె.పాత్ర పాల్గొనడం జరిగింది. ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని మహిళలు ఆర్థికంగా స్థిరపడినప్పుడే కుటుంబాలు అభివృద్ధి చెందాయని తెలియజేశారు. నేటి సమాజంలో పెరుగుతున్న ఖర్చు దృష్ట్యా కుటుంబంలో భార్యభర్తలు కూడా సంపాదన చాలా అవసరమని తెలియజేశారు. ఈ నేపథ్యంలో మహిళలు శిక్షణ వైపు మొగ్గ చూపాలని ఈ విధంగా వృత్తి నైపుణ్యాలలో శిక్షణలో పొందినప్పుడు ఆదాయం సంపాదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సి జెడ్ సీఈవో రామ్ గోపాల్ పాల్గొనడం జరిగింది. ఆయన మాట్లాడుతూ మహిళలకు ఆర్థికంగా ఎదగడానికి ఋణ సదుపాయం కల్పించడానికి బ్యాంకులు సిద్ధంగా ఉన్నాయని, బ్యాంకులో గాని ప్రభుత్వరంగ సంస్థలు సిద్ధంగా ఉన్నాయని తెలియజేశారు. మహిళలు ప్రభుత్వ పథకాలను వినియోగించుకుని ఆర్థికంగా ఎదగాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోటవానిపాలెం శిక్షణ యువతలు, సబల సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలు చట్టాల కోసం తెలుసుకోవాలి
### కురుపాం ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ రోహిణిరావు



**కురుపాం, మార్చి 8 ప్రభాతవార్త :**
మహిళలు చట్టాలు కోసం ముఖ్యంగా తెలుసుకోవాలని కురుపాం ఫస్ట్ క్లాస్ కోర్టు మేజిస్ట్రేట్ మద్ది రోహిణిరావు అన్నారు. బుధవారం మహిళ దినోత్సవం సందర్భంగా కురుపాం కోర్టులో మహిళ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ పలు చట్టాలపై అవగాహన పరిచారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బరటం చంద్రమౌళి, స్వామి,లీగల్ వలంటీరి లు అందవరపు కోటేశ్వరరావు, గోవింద, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే యూత్ ఎంపవర్ మెంట్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో కురుపాం మండలం గ్రామంలో మహిళా దినోత్సవ ఆదివాసీ సంప్రదాయ నృత్యాల,పాటలతో మహిళ దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక బియ్యాలవలస పంచాయితీ సర్పంచ్ పువ్వల అజ్జరి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా శెట్టి పద్మావతి, జి.సుజాత, కురుపాం మేజర్ పంచాయితీ సర్పంచ్ గార్ల సుజాత, కురుపాం మండలం వ్యవసాయ అధికారి పువ్వల.నాగేశ్వరరావు హాజరయ్యారు, వక్తలు అందరూ మాట్లాడుతూ మహిళలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా చైతన్య వంతులుగా తయారైన రోజే దేశం అభివృద్ధిచెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీయ్యాల వలస పంచాయితీలోని మహిళా సంఘాలు, సొసైటీ కార్యదర్శి షేక్‌గౌస్, మాజీ సర్పంచ్ పత్తి, పాల్గొన్నారు.

## నవధాన్యం సాగు చేద్దాం.. నేల తల్లికి జీవం పోద్దాం



**బొండపల్లి, మార్చి 8 ప్రభాతవార్త :**
ప్రకృతి వ్యవసాయంలో భాగంగా నవధాన్యాలు సాగుతోనే నేలతల్లి సారవంతమైన రైతులకు పంటల ఉత్పత్తి పెరుగుతుందని ప్రకృతి వ్యవసాయ మండల యాంకర్ రొంగలి బంగారం తెలిపారు. బుధవారం మండలంలోని దేవుపల్లి, గొల్లుపాలెం, జె.గుమడాం గ్రామాలలో రైతులకు నవధాన్య సాగు చేద్దాం -నేలతల్లికి జీవం పోద్దామనే అంశంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రొంగలి బంగారం మాట్లాడుతూ మండల వ్యవసాయాధికారి మల్లికార్జునరావు, డిపిఎం ఎం.ఆనందరావు ఆదేశాలు మేరకు ఈ అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. వరి పంట వేయడానికి 45 రోజులు ముందు, ఒక ఎకరాకు 13 కేజీలు నవధాన్యాలు వేయడం వల్ల భూమి గుల్ల బారడమే కాకుండా నీటిని బాగా పీల్చుకుంటుందని గుర్తు చేశారు. రబీలో నీటి ఎద్దడికి పంట నిలబడుతుందని, భూమిలో సేంద్రీయ కార్బనం పెరిగి సూక్ష్మ జీవులు వృద్ధి చెంది సహజ పద్ధతిలో పంటకు పోషకలు అందిస్తాయన్నారు. పోషకాలు భూమిలో కలపడం వల్ల భూమికి 30 రకాల స్థూల, సూక్ష్మ పోషకాలు అందుతాయని దీనివల్ల వరి అన్నం, కూరగాయల తినన వారికి పోషకాలు అంది వ్యాధి నిరోధక శక్తి పెరుగుతోందన్నారు. వ్యవసాయంలో రైతులకు సాగు ఖర్చు తగ్గుతుందని ఆమె అన్నారు. భూమిని నవధాన్యాలతో కప్పి ఉంచడం వల్ల పచ్చని మొక్కలు వాతావరణంలోని కార్బన్‌డైయాక్సైడ్‌ను గ్రహించి భూమిలోకి చేరవేయడం వల్ల భూతాపం తగ్గుతుందని అన్నారు. అనంతరం నవధాన్యాలు సాగునేల తల్లికి బాగు, నవధాన్యాలు వేయండి భూసారం పెంచండి, నవధాన్యాలు వేయండి అదిక దిగుబడులు సాధించండనే నినాదాలతో ర్యాలీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ రాపాక అచ్చుంనాయుడు, ఐసిఆర్‌పి మీనాకుమారి, సౌమ్య, రామునాయుడు, కృష్ణ, గ్రామ పెద్దలు రైతులు మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**గరుగుబిల్లి, మార్చి 8 ప్రభాతవార్త :**
మండలంలోని మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ కలిశెట్టి ఇందుమతి, ఎంపిటిసి నారాయణమ్మ, మండల సమాఖ్య అధ్యక్షుడు గంట లక్ష్మి, ఓఎలు స్వాతి, గౌరి, వరలక్ష్మి, సుజాత, ఉష, కల్యాణి, మండల అకౌంటెంట్ శాంతిలను దుశ్శాలువాతో సన్మానించి మోమెంటోలు అందజేశారు.

## ఎమ్మెల్యే కడుబండిపై అసమ్మతి సెగ



**శృంగవరపుకోట, మార్చి08 (ప్రభాత వార్త) :**
ఎస్.కోట వైసీపీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనువాసరావుపై నియోజకవర్గంలో రోజు రోజుకూ అసమ్మతి సెగ పెరుగుతుంది. మొన్నటి వరకు ఎస్.కోట మండలంలో ఇప్పుడు లక్కవరపుకోట మండలంలో అలాగే జామి, వేపాడ, కొత్తవలస మండలాల్లో కూడా ఎమ్మెల్యే కడుబండిపై కనపడని అసమ్మతి నెలకొంది. అలాగే ఎమ్మెల్సీ రఘురాజు వర్గంతోనూ విభేదాలు ఇలా అన్ని విధాలుగా ఎమ్మెల్యే కడుబండిపై అసమ్మతి సెగ ఒకరకంగా తారాస్థాయికి చేరింది. ఇక పార్టీకి సంబంధించి సీనియర్ నేతలను పట్టించుకోకపోవడం పార్టీ సమావేశాలకు పిలవకపోవడం వర్గవిభేధాలతో ఎమ్మెల్యే కడుబండికి అసమ్మతి సెగ రాజుకుంటుంటోంది. ఈమేరకు లక్కవరపుకోటలో బుధవారం ఎమ్మెల్యే కడుబండిపై మండలంలో పార్టీ సీనియర్ నాయకులు కురాకుల సూర్యారావు (సూరితాత) ఆధ్వర్యంలో ఆయన ఇంటివద్ద నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అసమ్మతి నేతలు, కార్యకర్తలతో అసమ్మతి సభ ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే కడుబండి తీరుపై అధిష్టానం దృష్టికి తీసుకువెళ్ళేందుకు అసమ్మతి సభను ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే కడుబండి తీరుమారకపోతే తరువాత పరిణామాలు తీవ్రంగా ఉంటాయని సభలో పార్టీ నేతలు, కార్యకర్తలు నుంచి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అయితే ఈ విషయం ఉత్తరాంధ్ర ఇన్‌ఛార్జ్, టిటిడి చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డికి తెలియడంతో ఆయన ఆదేశాలు మేరకు ఎమ్మెల్సీ రఘురాజు చొరవతో అసమ్మతి సభ వాయిదా వేశారు. ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనుండడంతో సభ వాయిదా పడిందని, ఎమ్మెల్సీ ఎన్నికల తరువాత ఎస్.కోట నియోజకవర్గం అసమ్మతి నేతలు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించనున్నారని సమాచారం. మొత్తం మీద ఎస్.కోట నియోజకవర్గంలో ఎమ్మెల్యే కడుబండిపై చాపకింద నీరులా అసమ్మతి సెగ రోజురోజుకు తారస్థాయికి చేరుకుంటుందనడంలో ఎటువంటి సందేహం లేదు. మరి ముందుముందు ఎమ్మెల్యే కడుబండిపై ఈ అసమ్మతి సెగ ఏస్థాయికి చేరుకుంటుందో చూడాల్సిందే.

### మహిళలను అన్ని రంగాలలో శక్తివంతులను చేయడమే
## ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ధ్యేయం
### – డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



**విజయనగరం, మార్చి08 (ప్రభాత వార్త) :**
మహిళలను అన్ని రంగాలలో శక్తివంతులను చేయడమే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ధ్యేయమని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి, జిల్లా పరిషత్ చైర్మన్, జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి నివాసంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ మహిళా పక్షపాతిగా ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్ని పథకాలను మహిళల పేరిట మంజూరు చేయడం హర్షించ దగ్గ విషయమన్నారు. మహిళా సాధికారతకు, ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కృషి జరుగుతుందన్నారు. అందువల్లనే మహిళలు ఎంతో ఆనందంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని కొనియాడారు. రాష్ట్రంలో మహిళలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎంత భరోసా గా ఉన్నారన్నారు. మహిళల రక్షణ కోసం దిశా చట్టాన్ని తెచ్చి, ప్రత్యేకంగా జిల్లాకొక దిశా పోలీస్ స్టేషన్లను నెలకొల్పారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో మహిళలకు డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తానని మోసపూరిత వాగ్దానాలు చేసిన చంద్రబాబు మోసం చేశారన్నారు. అయితే ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి పగ్గాలు చేపట్టిన తర్వాత డ్వాక్రా రుణాలను దశలవారీగా మాఫీ చేస్తున్న తీరు అభినందనీయమన్నారు. అందువల్లనే జగన్మోహన్ రెడ్డి పట్ల మహిళలకు నమ్మకం ఏర్పడిందని అన్నారు. పొదుపు సంఘాలను విస్తృత పరిచి మహిళల కుటుంబాలలో ఆర్థిక భరోసాను కల్పిస్తున్నారన్నారు. మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా పరిషత్ చైర్మన్, వైసీపీ జిల్లా సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళా సాధికారతకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పెద్దపేట వేస్తూ రాష్ట్ర అభివృద్ధిలో మహిళా భాగస్వామ్యాన్ని అధికం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలన్న ఉద్దేశంతో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. వైయస్సార్ ఆసరా, చేయూత, భరోసా వంటి పథకాలు అమలు చేయడమే కాకుండా ప్రతి ఒక్క పేదవానికి సొంతటికలను సహకారం చేసే దిశగా మహిళల పేరిటే ఇళ్ల పట్టాలను పంపిణీ చేసిన మనసున్న ప్రజా నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. సుమారు 3 కోట్ల 54 లక్షల మంది మహిళల ఖాతాలకు నేరుగా 83,590 కోట్ల రూపాయల నగదును జమ చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి దేనన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం మహిళా రిజర్వేషన్లు కచ్చితంగా అమలు చేశారని అన్నారు. నామినేటెడ్ పదవుల్లో కూడా 50 శాతం కన్నా పైగానే మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని గుర్తు చేశారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే మహిళలందరూ ఆనందంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ధ్యేయమన్నారు. జిల్లాకు చెందిన మహిళకు ఉప ముఖ్యమంత్రి పదవిని ఇవ్వడమే కాకుండా ??ం మంత్రులుగా మహిళలనే ఎంపిక చేయడం గర్వంగా ఉందన్నారు. మహిళలు స్వశక్తితో ఎదిగి అన్ని రంగాలలో రాణించేందుకు అవసరమైన అన్ని చర్యలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకుంటున్నారని పునరుద్ఘాటించారు. ఈ సమావేశంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, రేవతి దేవి, వైసీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు మూకల కస్తూరి, నగర అధ్యక్షుడు ఆశపు వేణు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత లక్ష్యంగా పయనించాలి



**పార్వతీపురం, మార్చి 8 ప్రభాతవార్త :**
మారుతున్న కాలానికి అనుగుణంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక సహాయంగా మహిళ సాధికారతే లక్ష్యంగా పయనించాలని రెండవ అదనపు జిల్లా జడ్జి ఎస్.దామోదర రావు అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక ఆర్‌సిఎం కార్యాలయ ఆవరణలో సమాజంలో మహిళల కీలక పాత్ర, వరకట్నం నిషేదం, మహిళల హక్కులు, లింగ వివక్షత, తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి మహిళ ఒక గృహిణి మాత్రమే అనే పదానికి తావు లేకుండా సమాజంలో అందరూ సమానమే అనె విధంగా ప్రతి రంగంలోనూ మహిళలు ప్రథమ స్థానంలో నిలవాలని అన్నారు. సమాజంలో సామాజిక ఆర్థిక మానసిక బలహీనత లను అధిగమిస్తూ ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకొని పోటీ తత్వం పెంచుకోవాలన్నారు. రాజ్యాంగపరంగా సంక్రమించిన హక్కులను అమలుపరిచే విధంగా అన్యాయం జరిగిన ప్రతి ప్రాంతంలో సంఘటితంగా ఎదుర్కొనాలని సూచించారు. మహిళకు చట్టాలపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. స్త్రీ, శిశు సంక్షేమ అధికారి కేతిరెడ్డి విజయ లక్ష్మి మాట్లాడుతూ మహిళలు ఆర్థిక సాధికారత సాధించేందుకు ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తోందని అన్నారు . మహిళల హక్కులు వినియోగించుకొని సమాజాభివృద్ధికి తోడ్పడాలని అన్నారు . ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి జి. యజ్ఞ నారాయణ, అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ డి.సౌజన్య, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ.రమేష్, న్యాయవాదులు ,ఐసిడిఎస్ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

## డీసీఎంఎస్ చైర్‌పర్సన్ డాక్టర్ అవనాపు భావన



**విజయనగరం కార్పొరేషన్, మార్చి 8 ప్రభాతవార్త :**

అన్ని రంగాల్లోను మహిళలు ముందంజలో ఉంటున్నారని డీసీఎంఎస్ చైర్‌పర్సన్ డాక్టర్ అవనాపు భావన అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయనగరం యూత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక కోట వద్ద గల విజయ బ్లడ్‌బ్యాంకులో వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ భావన మాట్లాడుతూ మహిళలు ఏన్నో ఉన్నత పదవులు సాధిస్తున్నారని, అబల కాదు సబల అని నిరూపిస్తున్నారని తెలిపారు. ఒంటరిగా విదేశాలకు కూడా వెళ్లి ఉద్యోగాలు చేస్తున్నారని చెప్పారు. మహిళలు భవిష్యత్‌లో మరింత ముందుకు దూసుకెళ్ళాలని ఆమె కోరారు. అంకాలజీ ఎం.డి డాక్టర్ నవ్య మాట్లాడుతూ క్యాన్సర్‌పై ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై పూర్తిస్థాయిలో అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. దైనందిన జీవితంలో వివిధ పనుల్లో పడి మహిళలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విజయనగరం యూత్‌ఫౌండేషన్ అధ్యక్షుడు షేక్ ఇల్తామాష్, ఫౌండేషన్ సభ్యులు అశోక్, సాయి, శరత్, రాము, విజయబ్లడ్‌బ్యాంక్ మేనేజర్ శివ తదితరులు పాల్గొన్నారు.

## దేవుని బంద కబ్జా కనబడటం లేదా..?

**– ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు వంగల దాలినాయుడు**



**పార్వతీపురం, మార్చి08 (ప్రభాత వార్త) :**

మున్సిపాలిటీలోని దేవుని బందలో కబ్జాలు కనబడలేదా...? అని ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు వంగల దాలినాయుడు అన్నారు. బుధవారం పార్వతీపురం మున్సిపాలిటీలోని శ్రీకాంత్ హోటల్ వెనుకన, ఎస్ఎన్‌పీ నగర్‌లోని కబ్జాలకు గురవుతున్న దేవుని బందను ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి పట్టణ అధ్యక్షులు సిగడం భాస్కరరావు, మండల అధ్యక్షులు బలగ శంకర్రావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్వతీపురం మున్సిపాలిటీలోని 343 సర్వేనెంబర్‌లో గల 4.96 ఎకరాల విస్తీర్ణం గల దేవుని బందను కబ్జాదారులు ఆక్రమిస్తున్నారన్నారు. అయినప్పటికీ సంబంధిత రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్, సచివాలయ అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హమన్నారు. పార్వతీపురం కొత్త జిల్లాకు కేంద్రం కావడంతో స్థలాల విలువ పెరిగిందన్నారు. దీంతో పట్టణ నడిబొడ్డున ఉన్న దేవుని బందను ఆక్రమించేందుకు పలువురు కబ్జాదారులు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఇప్పటికే కొందరు భవనాలు నిర్మించుకోగా, కొందరు మట్టి పోయటం చేశారన్నారని, కొందరు పాకలు వేయటం, కొందరు తమకున్న కొద్ది స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేసి, దానికి దేవుని బంద స్థలాన్ని కలుపుకోవడం తదితర చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ చెరువు సమీపంలో ఉన్న భారత భవనం వీధి మొదలుకొని వివేకానంద కాలనీ వరకు ఉన్న ఆయా వీధులకు చెందిన వరద నీరు, మురుగునీటిని తనలో కలుపుకొని ప్రజలకు సహకరించేదన్నారు. అలాగే భూగర్భ జలాల పరిరక్షణకు, ఆ ప్రాంతంలో ప్రజలకు తాగునీరు అందించేందుకు ఉపయోగపడేదన్నారు. ఒకప్పుడు సాగు భూములకు చక్కగా సాగునీరు అందించే దేవుని బంద ప్రస్తుతం అక్రమార్కులు చేరలో బందీ అవుతుందన్నారు. గతంలో స్థానికుల ఫిర్యాదుల మేరకు సంబంధిత అధికారులు ఒక బోర్డు పెట్టి ఊరుకున్నారన్నారు. బోర్డు పెట్టినప్పటికీ కబ్జాదారులు దర్జాగా కబ్జాకు పాల్పడుతున్నారని తక్షణమే సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి దేవుని బంద విస్తీర్ణానికి కొలతలు వేసి సరిహద్దులు నిర్ణయించాలన్నారు. ఎవరైతే దేవుని బంద ఆక్రమించారో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తమ చెరువుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో చర్యలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు.

## ఘనంగా జరుపుకున్న మహిళా దినోత్సవం



**రాజాం, మార్చి 8 ప్రభాతవార్త :**

మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని, మహిళా దినోత్సవ సందర్భంగా షెడ్యూల్ కులాల సంఘం ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఏ దేశంలో నైనా, ఏ రాష్ట్రంలోనైనా, ఏ పట్టణంలోనైనా, గ్రామంలోనైనా ప్రపంచంలో ఎక్కడైనా మంచి దేశంగా మంచి సమాజంగా ఏర్పడాలంటే మహిళలు ముందు ఉండాలని, మహిళలతోనే ఆర్థిక సోవలంబన సాధ్యపడుతుందని రాష్ట్ర షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం, అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, నక్క. తవిటయ్య, అల్లిన. తవిటి రావు తెలిపారు. మహిళా దినోత్సవ సందర్భంగా రాజాం పట్నంలోని ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సృష్టికి మూలం మహిళ, మహిళలు ఎక్కడైతే పూజించబడతారో, గౌరవించబడతారో, సంతోషంగా ఉంటారో అక్కడ దేవతలు అనుగ్రహం ఉంటుందని మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సన్మాన కార్యక్రమంలో, కే. సుదర్శనం, ఎం. కృష్ణమూర్తి, కే. జగన్నాథరావు, సుందర్రావు ,అప్పన్న, బుర ,అప్పారావు మాస్టారు, గుడిబండ. సూర్యనారాయణ, పాల్గొన్నారు.


## పంట పొలాలకు అక్రమ విద్యుత్ వాడితే చర్యలు

**వంగర మార్చి 8 ప్రభాతవార్త :**

మండలంలో కొన్నిగ్రామాల్లో పంట పొలాల్లో చేలు పాడువుతున్నాయన్న నెపంతో అక్రమ విద్యుత్ వాడుతున్నాడని, దీనిని రైతులు వెంటనే నిరోధించకపోతే చర్యలు తప్పవని ఎలక్ట్రికల్ ఏఇ వినయ కుమార్ హెచ్చరించారు. జొన్న చెరుకు, తదితర పంటచేలను, అడవి పందులు,పశువులు వలన నాశనం అవుతున్నాయని,పంటపొలాలకు అక్రమంగా విద్యత్‌లైన్ నుంచి కనెక్షన్ తీసి పంట పొలంచుట్టూ విద్యుత్ వైరును చుట్టూ పెడుతున్నారని,దీనివల్ల ప్రజలు, పశువులు వంటి వాటికి ప్రాణాలు పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అలా జరిగితే పొలంగల రైతులపై చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలియజేశారు. మండల పరిధిలో ఇటీవల చాలా గ్రామాలలో పంట భూముల్లో కంచె పెడుతుండటం, తమ సిబ్బంది ప్రత్యక్షంగా చూశారని, తమ సిబ్బందిలో ఒకరు పొలంలో వైరువల్ల ప్రమాదానికి గురైయ్యేవారని, తృటిలో ఈ ప్రమాదం నుంచి, తప్పుకొన్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.అక్రమంగా విద్యుత్‌ను వాడటం నేరమని, అంతేకాకుండా ఎవరైనా ఈ కంచెవల్ల మరణిస్తే, ఆ పొలంగల రైతుపై చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. విద్యుత్ దొంగతనంగా వాడటం వల్ల అడవి పందులు,పశువులే కాకుండా మనుషులకు ప్రమాదం సంభవిస్తుందని,దీనిని రైతులు పరిగణనలోకి తీసుకుని దొంగ విద్యుత్ కంచెను పొలాల్లో కట్టటం నిరోదించాలని, లేనిచో బాద్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. మండలంలో భాగింపేట, నీలయ్యవలస, శ్రీహరిపురం తదితర గ్రామాల్లో ఈ విధంగా రైతులు అక్రమంగా విద్యుత్ దుర్వినియోగం, ప్రజల ప్రాణాలతో చెలగాటం,ఆడుతున్నారని వినయ్‌కుమార్ మండిపడ్డారు. ఇలాంటివి ఏగ్రామంలో నైనా జరిగితే చర్యలు తప్పవన్నారు.

## సమాజంలో ప్రధమ స్థానం మహిళలదే

**విజయనగరంటౌన్, మార్చి08 (ప్రభాత వార్త) :**



రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ ఆడారి రుక్మిణి, శ్రీ గౌరీ సేవా సంఘం అధ్యక్షులు కాండ్రేగుల శేఖర్ రావు అన్నారు. నగరంలోని సంత పేట, గవర వీధిలోని శ్రీ గౌరీ సేవా సంఘ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శ్రీ గౌరీ మహిళా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహిళా సంఘం అధ్యక్షురాలు కనిశెట్టి అమ్మాని అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు శ్రీ గౌరీ సేవా సంఘం అధ్యక్షులు కాండ్రేగుల శేఖర్, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ ఆడారి రుక్మిణి ముఖ్య అతిధిలుగా హాజరై ప్రసంగించారు. రాజకీయ రంగంలో దేశానికీ ప్రధమ పౌరులుగా, రాష్ట్రపతిగా నేడు ముర్ము ద్రౌపది ఎటువంటి సౌకర్యాలు లేని గిరిజన ప్రాంతం నుండి తన స్వయం కృషితో రాష్ట్రపతి కాగలిగారన్నారు. అన్ని సౌకర్యాలు ఉన్న ప్రాంతంలో నివసిస్తున్న మహిళలు అనుకుంటే సాధ్యం కానిదేది ఏది లేదన్నారు. సేవా రంగంలో మదర్ తెరీసాను ఆదర్శంగా తీసుకొని విజయనగరంలోని కొత్త గవర వీధి రామమందిరం వద్ద శ్రీ గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫుడ్ బ్యాంకులో ఉచితంగా సేవలు అందిస్తున్న మహిళలకు మహిళా దినోత్సవం సందర్భంగా సన్మానాలు చేసిన అభినందించారు. సంఘం ఆధ్వర్యంలో ప్రతి రోజు చేపట్టే ఉచిత అన్నదానంలో సహకారం అందిస్తున్న 15 మంది మహిళలను రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ ఆడారి రుక్మిణి, సంఘ అధ్యక్షులు కనిశెట్టి అమ్మాని, సెక్రటరి పొలమరట్టి రూప, కోశాధికారి మళ్ల పూజ, సీనియర్ సభ్యులు మళ్ళ వరలక్ష్మి, మళ్ళ గాయత్రీ, మళ్ళ సుగుణ, భీమశెట్టి కళావతి, మొల్లేటి లావణ్య తదితరుల చేతుల మీదుగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ గౌరీ సేవా సంఘం సెక్రటరీ కనిశెట్టి సుధాకర్, కోసాధికారి మొల్లేటి చిన్నారావునాయుడు, ఉపాధ్యక్షులు కాండ్రేగుల ఉదయ్, యోగా గురువు మళ్ళ కాశి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతతో అభివృద్ధి సాధ్యం : జడ్జి కనకలక్ష్మి



**గజపతినగరం మార్చి 8 ప్రభాతవార్త :**

మహిళా సాధికారతతో అభివృద్ధి సాధ్యం అవుతుందని గజపతినగరం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ బి.కనకలక్ష్మి అన్నారు. బుధవారం మండలంలోని మరుపల్లి ఓలం కంపెనీలో చేపట్టిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి మహిళ ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకొని, ఆ దిశగా శ్రమించాలన్నారు .అన్ని రంగాల్లో మహిళలు రాణించగలరని అన్నారు. మహిళలకు సాధ్యం కానిదంటూ ఏమీ లేదని, శ్రమించే తత్వం ఉంటే విజయం మన సొంతమవుతుందన్నారు. అన్ని రంగాల్లో పురుషులతో దీటుగా మహిళల పని చేస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రమణాజీ, పొట్నూరు శ్రీనివాస్ ,ఆదినారాయణ, జెర్రిపోతుల జగదీష్, సాయి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ పాలనలో మహిళలకు రక్షణ కరువు



**– మాజీ ఎమ్మెల్యే కోళ్ల**

**శృంగవరపుకోట, (ఎల్.కోట), మార్చి 8 ప్రభాతవార్త :**

సీఎం జగన్ పాలనలో రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందని మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. బుధవారం లక్కవరపుకోటలోని మాజీ ఎమ్మెల్యే కోళ్ల నివాసం వద్ద మహిళా దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో టీడీపీ అధినేత చంద్రబాబు మహిళలతో ముఖాముఖి(జూమ్ మీటింగ్) ద్వారా మాట్లాడారు. వైసీపీ పాలనలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు, మహిళల పట్ల అరాచకాలు,అత్యాచారాలు గురించి చంద్రబాబు మహిళలను అడిగి తెలుసుకున్నారు. వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రం అంధకారంలోకి వెళ్లి పోయిందని రౌడీ, దౌర్జన్య పాలన సాగుతోందని అన్ని వ్యవస్థలను సీఎం జగన్ నాశనం చేశారని రాష్ట్రాన్ని పూర్తిగా అప్పుల్లో మునిగి పోయిందని, మహిళలు ఈరోజు భయబ్రాంతులకు గురవుతున్నారని చంద్రబాబు తెలిపారు. వైసీపీ పాలనలో 52వేల మంది మహిళలుపై వేదింపులు,900మంది మహిళలుపై అత్యాచారాలు జరిగాయని తెలిపారు. టీడీపీ ప్రభుత్వం లోనే మహిళలకు రక్షణ, స్వేచ్ఛ కలుగుతుందని మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేరని తెలిపారు. రానున్న ఎన్నికల్లో టీడీపీపార్టీ మల్లి అధికారంలోకి వస్తుందని వైసీపీ పాలనలో మహిళలకు అన్యాయం చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లో వదిలే ప్రసక్తేలేదని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గంలో వివిధ విభాగాల్లో నున్న టీడీపీ మహిళలా నాయకులు, టీడీపీ మహిళలా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సైన్స్ సదస్సుకు సరాఫ్ పాఠశాల విద్యార్థి

**గరివిడి, మార్చి 8 ప్రభాతవార్త :**

జాతీయ సైన్స్ సదస్సుకు శ్రీరాం నగర్ శ్రీమతి గోదావరిదేవి సరాఫ్ సీనియర్ సెకండరీ పాఠశాలకు చెందిన ఎస్.కోమల సాయి అనే ఏడో తరగతి విద్యార్థి ఎంపికయ్యాడు. ఈ నెల 9 నుంచి 16 వరకు బీహార్ రాష్ట్రం పాట్నా లో భారత ప్రభుత్వ ఆధ్వర్యంలో జరగనున్న జాతీయ సదస్సులను ఎస్.కోమల సాయి ఎంపికవ్వడం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ బలిచేపల్లి రది, వైస్ ప్రిన్సిపాల్ ఎన్.జయ ఇతర ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు. పాఠశాల, జిల్లాస్థాయి రాష్ట్ర స్థాయిలో పలు సదస్సుల్లో అత్యుత్తమ ప్రతిభ కనభరించిన సాయి జాతీయ స్థాయి సదస్సులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గరివిడి కీర్తిని, పాఠశాల ఖ్యాతిని జాతీయ స్థాయిలో ఇనుమడింప జేస్తారని ఆశిద్దాం.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘన.!



**రాజాం, మార్చి 8 ప్రభాతవార్త :**

రాష్ట్రంలో ఎమ్మెల్సీల ఎన్నికలు జరుగు తున్న తరుణంలో ఎన్నికల కమిషన్ విధించిన నిబంధనలను పూర్తిగా విస్మరిం చిన అధికారులు రాజాం మున్సిపాలిటీలో దీనికి పూర్తి విరుద్ధంగా ఉంది. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా వాలంటీర్ల సహాయంతో రేషన్ బియ్యాన్ని ఇంటింటికి పంపిణీ చేసే వాహనాలపైన ఉన్న జగన్మోహన్‌రెడ్డి ఫోటోలు కనిపించి ఉంచడంతో అధికారుల చిత్తశుద్ధి పూర్తిగా కనిపిస్తుంది. తక్షణమే అధికారులు స్పందించి అలాంటి వాహనాలను గుర్తించి చిత్రాలకు ముసుగు వేయవలసిందిగా స్థానికులు కోరుతున్నారు.

## విశాఖ ఇన్వెస్టర్స్ సమ్మిట్ విజయవంతం : ఎమ్మెల్యే కడుబండి



**శృంగవరపుకోట, మార్చి 8 ప్రభాతవార్త :**

ఇటీవల విశాఖలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ విజయవంతమైందని ఎమ్మెల్యే కడుబండి శ్రీనువాస రావు తెలిపారు. బుధవారం ఎస్ కోటలోని సుబ్బిరామిరెడ్డి కల్యాణ మండపంలో నియోజకవర్గ వైసీపీపార్టీ నాయకులు,కార్యకర్తలతో సమ్మిట్ విజయోత్సవ సంబరాలు కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే కడుబండి మాట్లాడుతూ యువతకు ఉద్యోగం, ఉపాధి కల్పించేందుకు సీఎం జగన్ ఎంతో ముందుచూపుతో విశాఖలో గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ కార్యక్రమం నిర్వహించారన్నారు. ఈ సమ్మిట్ కార్యక్రమంలో పలు దేశాల్లో నుంచి వ్యాపార దిగ్గజాలు, పెట్టుబడుదారులు పాల్గొన్నారని ఈమేరకు రాష్ట్రంలో ఉన్న మౌళిక సదుపాయాలు,ఉత్పత్తి సామర్థ్యాలు,అనుకూల అవకాశాలు గురించి రాష్ట్ర ప్రభుత్వం వారికి వివరించిందన్నారు. దీంతో సమ్మిట్‌లో పలు దేశాల వ్యాపార సంస్థలు ప్రతినిధులు 13లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులుతో మొత్తం 352 అవగాహన ఒప్పందాలుపై సంతకాలు చేశారన్నారు. ఈపెట్టుబడులుతో సుమారు ఆరు లక్షల మందికి ఉద్యోగవకాశాలు దక్కుతాయని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక కార్యకలాపాలుకు,అభివృద్ధికి దేశంలోనే ముఖ్య కేంద్రంగా చోటుచేసుకునే అవకాశం ఉందన్నారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం వైసీపీ ప్రభుత్వంలో సీఎం జగన్ నాయకత్వంలో దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని ఎమ్మెల్యే కడుబండి శ్రీనువాసరావు తెలిపారు. ఈకార్యక్రమంలో బాగంగా ముందుగా సమ్మిట్ విజయోత్సవంతో కేక్ కట్ చేసి అనంతరం మందుగుండు సామాగ్రిని కాల్చారు. ఈకార్యక్రమంలో కొప్పలవెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కలనాయుడుబాబు,రాష్ట్ర ఫోక్ డైరెక్టర్ వాకాడరాంబాబు,వేపాడ ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు,పంచాయతీ రాజ్ జోనల్ ఇన్ ఛార్జ్ ఎం.సత్యనారాయణ,పుణ్యగిరి ట్రస్టు బోర్డు చైర్మన్ రామకృష్ణ, నియోజకవర్గంలో పలువురు వైస్ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచ్, వార్డమెంబర్, వైసీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం



**కొత్తవలస, మార్చి 8 ప్రభాతవార్త :**

మహిళాదినోత్సవ సందర్భంగా కొత్తవలస ఆర్యవైశ్య సంఘం సభ్యులు అందరూ కలిసి సంఘంలో విశిష్ట స్థానంలో ఉన్న మహిళలు గౌరవించారు. కొత్తవలస జడ్పీటీసీ సభ్యురాలు శ్రీదేవి,మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో వామ్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ మూరుకురి తాత, కొత్తవలస ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ విన్నకోట సర్వేశ్వరరావు, మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ విన్నకోట సతీష్, వార్డు మెంబర్లు పూసల రఘు, కారుమూరి కృష్ణ, మామిడి త్రినాథ్, మామిడి రమేష్, కోల్లా వెంకట్రావు, రామకోటి, పూసర్ల పరమాత్మ కలిసి అభినందనలు తెలిపారు.

## పశువులకు మౌత్ వ్యాక్సిన్



**సంతకవిటి, మార్చి 8 ప్రభాతవార్త :**

మండలంలో గరికపాడు ఆర్.బి.కె పరిధిలో ఉన్న సోమన్నపేట గ్రామంలో గాలి కుంటు వ్యాధి టీకాలు పశువులన్నింటికీ ఫుట్ అండ్ మౌత్ వ్యాక్సిన్ ప్రతి ఆరునెలలకు వేయించాలి. ఈ కార్యక్రమంలో పశువులు, గొర్రెలు, మేకలు, పందులు అన్నిటికి వ్యాధినిరోధక టీకాలు వేయడం జరిగింది. దూడలకు మొదటి టీకా నాలుగు నెలలవయసులో,వేయటం జరిగింది. ఈ వ్యాక్సిన్ కార్యక్రమంలో జి.ఎస్.పురం డాక్టర్ అనిల్ కుమార్, పశు వైద్య బృందం పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డి బలపరిచిన అభ్యర్థిని గెలిపించండి

**– డిప్యూటీ సీఎం రాజన్న దొర**



**పాచిపెంట, మార్చి 8 ప్రభాతవార్త :**

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి బలపరిచిన ఉత్తరాంధ్ర పట్టబదుల ఎమ్మెల్సీ ఉమ్మడి (విశాఖపట్నం జిల్లా, విజయనగరం జిల్లా శ్రీకాకుళం జిల్లా) వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్ది సీతంరాజు సుధాకర్ పట్టభద్రులు తమ మొదట ప్రాధాన్యతపై ఓటు వేయాలని సాలూరు ఎమ్మెల్యే, ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమశాఖ మంత్రి పట్టభద్రులను కోరారు. పాచిపెంట మండలం పాంచాలి పంచాయితీలో బుధవారం ఎమ్మెల్సీ అభ్యర్థికి మొదట (1) ప్రాధాన్యత ఓటు వేయమని ఎమ్మెల్సీ ఓటర్లను ఇంటింటికి వెళ్లి డిప్యూటీ సీఎం అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గొట్టాపు ముత్యాలనాయుడు, ఎంపీపీ ప్రతినిధి వీరంనాయుడు, మండల కన్వీనర్ తట్టికాయల గౌరీశ్వరరావు, మాజీ జడ్పీటీసీ సలాది అప్పలనాయుడు వైస్ ఎంపీపీ కె.రవీంద్ర, మాజీ వైస్ ఎంపీపీ గండిపిల్లి రాము, స్థానిక మాజీ సర్పంచ్ శానపతి నారాయణరావు, పెద్దిబాబు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## జీతాలు అడిగితే ఉద్యోగాలు తీసేస్తామని బెదిరిస్తారా?

**– ఉద్యోగాలు తీసివేస్తే ఆ అధికారి ఇంటి ముందు ఆమరణ నిరాహారదీక్ష చేస్తా**

**– ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్**




**విజయనగరంటౌన్, మార్చి08 (ప్రభాత వార్త) :**

ఆసుపత్రుల్లో పొట్టకూటి కోసం ప్రాణాలకు తెగించి పనులు చేస్తున్న పారిశుద్ధ్య, సెక్యూరిటి కార్మికుల పట్ల మెడికల్ సూపరింటెండెంట్ చాలా నిర్లక్ష్య వైఖరితో ఉన్నారని, జీవో ప్రకారం పెంచిన జీతాలు చెల్లించాలని అడిగితే ఉద్యోగాలు తొలగిస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని, అదే జరిగితే ఉద్యోగాలు తొలగించే అధికారి ఇంటి ముందు ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ హెచ్చరించారు. యూనియన్ పిలుపు మేరకు జిల్లాలో అన్ని హాస్పిటల్లో 2 గంటల పాటు పనులు నిలుపుదల చేసే కార్యక్రమంలో భాగంగా విజయనగరం ఘోషా ఆసుపత్రి వద్ద 2 గంటల సమయం పనులు నిలుపుదల చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి అనుబంధం) ఆధ్వర్యంలో గత వారం రోజులుగా తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉద్యమాలు చేస్తుంటే కాంట్రాక్టర్లు, జిల్లా వైద్యాధికారులు కనీసం స్పందించకుండా మొండివైఖరితో ఉంటారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెరిగిన జీతాలు అడిగితే ఉద్యోగాలు తీసేస్తామని బెదిరింపులకి పాల్పడటం దుర్మార్గమన్నారు. ఉద్యోగాలు ఎవరైతే తీసేస్తారో వారి ఇంటి ముందే తానే స్వయంగా ఆమరణ నిరాహారదీక్ష చేస్తానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన ఫేస్ రికగ్నైజింగ్ సిస్టం (ఎఫ్.ఆర్.ఎస్.) అంటే సెల్ ఫోన్ల ద్వారా హాజరు విధానాన్ని బలవంతంగా అమలు చేయాలని చూస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2021లో శానిటేషన్ వర్కర్స్‌కి 16000, సెక్యూరిటి గార్డులకి 11,912 వేతనం ఇవ్వాలని జీఓలు విడుదల చేస్తే వాటిని పట్టించుకోకుండా కొత్తగా వచ్చిన ఎఫ్.ఆర్.ఎస్.ను బలవంతంగా అమలు చేయడానికి కార్మికులపై ఒత్తిడి చేస్తారని మండిపడ్డారు. సమస్యలు పరిష్కారం చేయండి అని వినతిపత్రాలు ఇచ్చిన పట్టించుకోకపోవడం చూస్తూ ఉంటే కాంట్రాక్టర్లుతో సూపరింటెండెంట్ లాలూచీ పడ్డారేమే అనుమానం వస్తుందన్నారు. సమస్యలు పరిష్కరం అయ్యేవరకు తమ పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఘోషా శానిటేషన్, సెక్యూరిటి, పెస్ట్ కంట్రోల్ సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

## గృహస్థ జీవనంలో మహిళలదే అగ్రస్థానం!

**– నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి**



**విజయనగరం కార్పొరేషన్, మార్చి 8 ప్రభాతవార్త :**

తరాలు మారినా... యుగాలు మారినా గృహస్థ జీవనంలో మహిళలదే అగ్రస్థానమని నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి అన్నారు. ఎవరు అవునన్నా, కాదన్నా తల్లిగా, భార్యగా ఇంటి పెద్దరికం మహిళలదేనని చెప్పారు. అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మహిళలకు భారతీయ సంస్కృతి అగ్రస్థానం కల్పించందన్నారు. సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా మహిళల్లో కూడా విప్లవాత్మకమైన, వినూత్నమైన మార్పులు వస్తున్నాయని తెలిపారు. ఉద్యోగాలతో పాటు రాజకీయాల్లో కూడా మహిళలు అగ్రస్థానంలో ఉన్నారని ఆమె పేర్కొన్నారు. మహిళలను అన్ని రంగాల్లోను శక్తివంతులను చేసేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కృతనిశ్చయంతో ఉన్నారని తెలిపారు. డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి మాట్లాడుతూ మహిళా సాధికారతకు, ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని చెప్పారు. మహిళల రక్షణ కోసం దిశ చట్టాన్ని తెచ్చి ప్రత్యేకంగా జిల్లాకోక దిశ పోలీస్‌స్టేషన్‌ను నెలకొల్పిరని చెప్పారు. మహిళలు స్వశక్తితో ఎదిగి అన్ని రంగాల్లో రాణించేందుకు అవసరమైన చర్యలు ముఖ్యమంత్రి తీసుకుంటున్నారని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ ఇసరపు రేవతీదేవి, వైసీపీ జిల్లా అధ్యక్షురాలు మూకల కస్తూరి తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

**సంతకవిటి, మార్చి 8 ప్రభాతవార్త :**

ఈ నెల 13న జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా టీడీపీ సీనియర్ నాయకులు మాజీ తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ కోళ్ల అప్పలనాయుడుతో కలిసి మామిడిపల్లి సురవరం మండవ కురిటి మిర్తివలస పంచాయతీ పరిధిలో ప్రతి ఓటరు దగ్గరకు వెళ్లి ఉత్తరాంధ్ర పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా తెలుగుదేశం తరపున విద్యావంతులు వేపాడ చిరంజీవిరావుకు సీరియల్ (2)లో 1 వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గట్టి భాను క్లస్టర్ ఇంచార్జ్ మొయ్య నారాయనప్పడు మాస్టర్ మండల జనరల్ సెక్రటరీ రాజు మండల తెలుగు యువత అద్యక్షుడు శ్రీను, ఈశ్వరరావు మురళి రమేష్ రామారావు పాల్గొన్నారు.

## 10 నేరాలకు పాల్పడిన నిందితుడు అరెస్టు

**– 2 లాబ్ టాప్ లు, 6 బైకులు స్వాధీనం – 1వ పట్టణ సిఐ బి. వెంకటరావు వెల్లడి**



**విజయనగరం క్రైం మార్చి 8 ప్రభాత వార్త:**

విజయనగరం పట్టణంలో దోపిడితో పాటు పలు నేరాలకు పాల్పడిన నిందితుడిని అరెస్టు చేసినట్లుగా విజయనగరం 1వ పట్టణ సీఐ బి. వెంకట్రావు తెలిపారు. బుధవారం ఆయన ఎస్ఐలు భాస్కరరావు అశోక్ కుమార్‌లతో కలిసి పోలీసు స్టేషన్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. సిఐ బి.వెంకటరావు మాట్లాడుతూ విశాఖపట్నం పెదవాల్తేరుకు చెందిన నిందితుడు కర్రి శివరామ కృష్ణ ఓఎల్ఎక్స్‌లో వచ్చిన ప్రకటనలను చూసి, వాటిని కొనుగోలు చేసేందుక గాను వారి వద్దకు వెళ్ళి, వారికి మాయమాటలు చెప్పి, ఆయా వస్తువులను బలవంతంగా వారి వద్ద నుండి తీసుకొని పోవడం చేస్తుండేవాడన్నారు. ఈ తరహాలో ఆ వ్యక్తి హైదరాబాద్ సిటీ కమీషనరేట్ పరిధిలో 18 నేరాలకు పాల్పడ్డాడన్నారు.ఈ తరహాలో గుర్ల మండలం గరికివలసకు చెందిన కోరాడ సత్యం అనే వ్యక్తి తన వద్దగల ల్యాప్‌ట్యాప్‌ను అమ్మేందుకుగాను ఓఎల్ఎక్స్‌లో ప్రకటన ఇవ్వగా, వాటిని కొనుగోలు చేసేందుకుగాను ఈ నెల 4న నిందితుడు ఎపి 31 బిక్యూ 3753 మోటారు సైకిలుపై విజయ నగరం ఆర్ అండ్ బి ప్రాంతంకు రావాలని, కోరాడ సత్యం ను కోరారు. అక్కడ లాప్ టాప్‌ను పరిశీలించి, అతన్ని మభ్యపెట్టి లాబ్‌టాప్ పట్టుకెళ్లేందుకు ప్రయత్నించే క్రమంలో నిందితుడు కర్రి శివరామకృష్ణ కోరాడ సత్యం పై దౌర్జన్యం చేసి, కత్తితో బెదిరించి, చాతీపై గుద్ది, లాప్‌టాప్‌ను బలవంతంగా తీసుకొని పరారీ అయిపోయాడు. ఈ సంఘటనపై సత్యం ఫిర్యాది 1వ పట్టణ పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదుచేసి, దర్యాప్తు ప్రారంభించారు. సిఐ బి.వెంకటరావు ఆధ్వర్యంలో ఎస్ఐ వి.అశోక్ కుమార్, హెడ్ కానిస్టేబులు ఎం.అచ్చిరాజు, కానిస్టేబుళ్ళు పి.శివశంకర్, టి.శ్రీనివాసరావు, ఎస్.అజయ్ కుమార్లు దర్యాప్తు బృందం నిందితుడిని అదుపులోకి తీసుకొని, విచారణ చేసి, నిందితుడు ఇదే తరమాలో విశాఖపట్నం సిటీలో 4, పార్వతీపురం పట్టణంలో ఒకటి, విజయనగరం 1వ పట్టణ పోలీసు స్టేషను పరిధిలో 5 నేరాలకు పాల్పడినట్లుగా గుర్తించారు. నిందితుడి వద్ద ఆయా కేసుల్లో 2 లాప్ టాప్లు, రెండు మొబైల్ ఫోన్లు, ఆరు మోటారు సైకిళ్లను రికవరీ చేసామని 1వ పట్టణ సిఐ బి.వెంకటరావు తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీతంరాజు గెలుపునకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి

### ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె కె రాజు

విశాఖపట్నం, మార్చి 9, ప్రభాతవార్త



ఈనెల 13న జరగనున్న ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపునకు ప్రతీ ఒక్కరూ క్షేత్రస్థాయిలో పనిచేయాలని 50, 51వ వార్డుల పార్టీ శ్రేణులకు సూచించారు. ఈమేరకు మాధవధార కనకదుర్గ కళ్యాణ మండపంలో పొన్నాడ అప్పారావు మాస్టర్ పట్టభద్రుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ పట్టభద్రుల ఎన్నికల్లో పార్టీ నిర్ణయించిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్ విజయానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నడపల చంద్రమౌళి, 50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్, తమ్మినేని నరసింగరావు, సనపల నరసింహ స్వామి బుడుమూరి తిరుమల రావు, ధర్మవతి అన్నెపు సన్యాసి నాయుడు, సనపల నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.



## సమరయోధులను స్మరించుకుందాం

విశాఖపట్నం, మార్చి 9, ప్రభాతవార్త



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రాలో అజ్ఞాత స్వాతంత్ర్య వీరులు వీర వనితలు పుస్తకాన్ని ఆవిష్కరించిన రాజ్యసభ సభ్యులు జివి ఎల్ నరసింహారావు. ఆజాది కి అమృత్ మహోత్సవ 75వ స్వాతంత్ర వేడుకలు పురస్కరించుకొని భారతప్రధాని నరేంద్ర మోదీ నిర్దేశించిన ప్రధాన మంత్రి యువ మెంటార్ షిప్ కార్యక్రమంలో భాగంగా విశాఖ ఆంధ్ర యూనివర్సిటీ తెలుగు విభాగం పరిశోధక విద్యార్థి దేవరకొండ ప్రవీణ్ కుమార్ రచించిన ఆంధ్రాలో అజ్ఞాత స్వాతంత్ర్య వీరులు వీర వనితలు పుస్తకాన్ని రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహారావు తన క్యాంపు కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జీవీఎల్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర ఉద్యమంలో కోట్లాది సమరయోధుల పోరాట ఫలితం బలిదానమే నేటి మన స్వేచ్ఛ భారతమని అన్నారు. ప్రధాని మోదీ తలపెట్టిన నాటి త్యాగధనులను స్మరించుకొని వీరి పోరాట పటిమను నేటి యువతరానికి ఆదర్శవంతంగా తెలియజేయాలని సంకల్పంతో ప్రారంభించిన ఈ యజ్ఞంలో పదహారు వేలమంది యువ రచయితలు పాల్గొనగా వీరిలో దేశ వ్యాప్తంగా 75మందిని ఎంపిక చేశారు. ఏపీలో ముప్పయిమంది అజ్ఞాత సమరయోధుల చరిత్రను ఈ పుస్తకంలో పొందుపర్చారు. ఈ సందర్భంగా పుస్తక రచయితను జీవీఎల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఏపీ వైద్య విభాగ కన్వీనర్ రూపాకుల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 28న సింగల్ వికెట్ టోర్నీ ప్రారంభం

ఆరిలోవ, మార్చి 9, ప్రభాతవార్త

స్కోడా ఆటో ఇండియా సంస్థ స్కోడా సింగల్ వికెట్ (ఎస్-ఎస్డబ్ల్యూ) టోర్నమెంట్ సిజన్2ని ప్రకటించింది. భారతదేశమంతటా 59 నగరాల్లో 32వేలకు పైగా యువ క్రికెటర్లను కవర్ చేయాలనే లక్ష్యంతో ఉందని, ఈ టోర్నమెంట్ వచ్చే నెల ఏప్రిల్ 28న ప్రారంభమవుతోందని సంస్థ బ్రాండ్ డైరెక్టర్ పీటర్ సోల్క్ తెలిపారు. ఈ సీజన్‌లో బాలికల అండర్-16 విభాగాన్ని ప్రవేశపెట్టామని తెలిపారు. సిటీ ట్రయల్స్, ఫైనల్స్ అన్ని విభాగాలకు ఈ ఏడాది ఏప్రిల్, మే నెల్లో అంతటా జరుగుతాయన్నారు. మేలో ముంబయిలో జరిగే జాతీయ ఫైనల్స్‌లో మొత్తం 180 మంది బాలురు. బాలికలు ఆడతారని, 59 నగరాల్లో నిర్దేశిత జోన్లలో ఈ పోటీ జరుగుతోందన్నారు.

## 12వ వార్డులో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

ఆరిలోవ, మార్చి 9, ప్రభాతవార్త



మార్చి 13వ తేదీన జరగనున్న పట్టభద్రులు ఎన్నికల్లో తెదేపా పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని 12వ వార్డు ఇంచార్జు ఒమ్మి అప్పలరాజు అన్నారు. ఈమేరకు గురువారం ఆరిలోవ సెక్టర్ - 3లో గల లీలా సుందరయ్య నగర్‌లో ఉన్న సెంటెన్స్ నవజీవన్ ఆరోగ్య కేంద్రం, విశాఖ మేరియా మ్యూట్యువల్లీ ఎయిడెడ్ మహిళా సొసైటీ బ్యాంకులో ఉన్న పట్టభద్రులైన సిస్టర్స్‌ను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించి వేపాడ చిరంజీవిరావు గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో వార్డు అధ్యక్షులు గాడి సత్యం, పార్లమెంట్ కమిటీ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు, ఒమ్మి పోలరావు, నమ్మి గణేష్, ఇళ్ళా లక్ష్మి, బండారు శంకరరావు, కొత్తలి గోపాల్, రేపాక బసవ దేవుళ్ళు తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

### ప్రారంభ దశలో గుర్తిస్తే చికిత్స ద్వారా అరికట్టవచ్చు

### అపోలో సీనియర్ నెఫ్రాలజిస్ట్ డా॥ టి. రవిరాజు




ఆరిలోవ, మార్చి 9, ప్రభాతవార్త

ప్రపంచ కిడ్నీ దినోత్సవం పురస్కరించుకొని గురువారం ఆరిలోవ అపోలో హాస్పటల్స్‌లో సీనియర్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ టి రవిరాజు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిడ్నీ వ్యాధిని మొదటి దశలోనే గుర్తించినట్లయితే డయాలసిస్ వరకు వెళ్ళనవసరం లేదని, చికిత్స ద్వారా అరికట్టవచ్చునన్నారు. ముఖ్యంగా డయాబెటిక్, బిపిని నియంత్రించకపోవడం, జంక్ ఫుడ్స్ తీసుకోవడం వలన కిడ్నీలు పాడయ్యే ప్రమాదం ఉందన్నారు. ఇతరరేతర కారణాలతో కూడా అన్ని వయస్సుల వారికి కిడ్నీలు చెడిపోయే ప్రమాదం నుండి బయటపడాలంటే అవగాహన ప్రధాన మార్గమన్నారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా డయాలసిస్ సౌకర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందించడం సుభపరిణామన్నారు. ఈ సమావేశంలో నెఫ్రాలజిస్టులు డాక్టర్ పిఎస్ వంశీధర్, అనిల్ కుమార్ మహాపాత్ర, యూరాలజీ విభాగం వైద్యులు పాల్గొన్నారు.

## గ్లకోమాపై అవగాహన అవసరం

ఆరిలోవ, మార్చి 9, ప్రభాతవార్త



కంటిలో ఒత్తిడి పెరుగుదలతో వచ్చే గ్లకోమా అంధత్వానికి దారితీస్తుందని, దీన్ని నివారించడానికి ఈ వ్యాధిపై ప్రజలకు అవగాహన ఎంతో అవసరమని ఎల్వీ ప్రసాద్ కంటి వైద్యులు డా॥ సాయి అశ్వంత్ , డాక్టర్ శివాని అన్నారు. ఈమేరకు ఆసుపత్రిలో గురువారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో డాక్టర్లు మాట్లాడుతూ గ్లకోమా చాలా వరకు సాధారణంగా 40 ఏళ్ల వయస్సు పైబడినవారికి ముఖ్యంగా తీవ్రమైన మయోపియా లేదా మధుమేహం ఉన్న వారిని ప్రభావితం చేస్తుందన్నారు. గ్లకోమా కుటుంబ చరిత్ర ఉన్న వారికి లేదా కంటికి గాయాలు అయిన వారికి లేదా కంటి శస్త్రచికిత్సలు జరిగిన వారికి వచ్చే అవకాశలున్నాయన్నారు. గ్లకోమా వ్యాధి తెలుసుకునేందుకు ప్రతి ఏడాది కంటి పరీక్ష చేయించుకోవాలని తెలిపారు. గ్లకోమా కంటి వ్యాధిని త్వరితంగా గుర్తించడం మరియు చికిత్స చేయడం పట్ల అవగాహన పెంపొందించడానికి ఈ నెల 12వ తేది ఉదయం బీచ్ రోడ్డులో అవగాహన ర్యాలీని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ఆర్ఐఎన్ఎల్‌లో వైభవంగా జరిగిన మహిళా దినోత్సవ వేడుకలు

### -మహిళా ఉద్యోగులు ఆర్ఐఎన్ఎల్ కే గర్వకారణం

### : స్టీల్‌ప్లాంట్ సిఎండి అతుల్‌భట్

విశాఖపట్నం, మార్చి 9, ప్రభాతవార్త



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని గురువారం ఆర్ఎన్ఐఎల్ లో డిజిట్ ఆల్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ ఫర్ లింగ సమానత్వం పేరుతో లెర్నింగ్ అండ్ డెవలప్మెంట్ సెంటర్ ఆడిటోరియంలో ఘనంగా జరుపుకున్నారు. సిజిఎం (హెచ్ఆర్) జి గాంధీ కార్పరేట్ సేవలు ఈ సమావేశానికి స్వాగతం పలికారు. విఐపిఎస్ కోఆర్డినేటర్ స్మితా చంద్రావతి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తన నివేదికను అందిజేసి బహుమతి విజేతలందరికీ అభినందనలు తెలిపారు. కెజివి సరిత సూపరింటెండెంట ఆఫ్ పోలీస్ (మహిళా రక్షణ సెల్) సిఐడి ప్రభుత్వం ఈ వేడుకల్లో గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆమె తన అనుభవాలను పంచుకుని మహిళా ఉద్యోగులందరిలో ప్రేరణ కలిగించారు. కెజివి సరిత మాట్లాడుతూ సంక్షోభ నిర్వహణ బహువిధి సహకార కృషి వంటి విశిష్ట లక్షణాలు మహిళకు సహజసిద్ధమైన ఆభరణాలను పేర్కొన్నారు. ఆర్ఐఎన్ఎల్ ప్రగతిలో మహిళా ఉద్యోగుల ప్రయత్నాలను ఆమె విశేషంగా అభినందించారు. వారు తక్కువ సంఖ్యలో ఉన్నప్పటికి క్లిష్టమైన జోన్‌లలో పోస్ట్ చేయబడి సంస్థ పురోగతిలో ప్రధాన పాత్ర పోషిస్తున్నందుకు విశాఖ ఉక్కు మహిళా ఉద్యోగులను ఆమె కొనియాడారు. అతుల్‌భట్ మాట్లాడుతూ ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున మనమందరం లింగ సమానత్వం కోసం మన నిబద్ధతను పునరుద్ఘాటిద్దాం అని దృఢ సంకల్పంతో ముందుకు సాగాలని అన్నారు. ఆర్ఐఎన్ఎల్ లో మహిళా ఉద్యోగులు దాదాపు అన్ని డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తున్నారు. వారి వారి ప్రాంతాలలో చాలా మంది మహిళా ఉద్యోగులు వ్యవహారాలకు నాయకత్వం వహించడం అలాగే కొంత మంది మహిళా ఉద్యోగులు ఆర్ఐఎన్ఎల్ లో డిపార్ట్‌మెంట్ హెడ్‌లుగా కూడా పనిచేయడం చాలా గర్వించదగ్గ విషయం అంటూ తెలిపారు. వివిధ రంగాలలో ప్రతిభ చూపించిన మహిళలకు బహుమతి ప్రదానం, అందరికి అంతర్జాతీయ స్థాయిలో సంస్థకు గుర్తింపు తెచ్చిన 19మంది మహిళలకు అతుల్‌భట్, డైరెక్టర్స్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ సీవో కెజివి సరిత , (ఫోరమ్ ఆఫ్ ఉమెన్ ఇన్ పబ్లిక్ సెక్టార్) విప్స్ ఆర్ఐఎన్ఎల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా మహిళా ఉద్యోగుల విజయాలను వివరిస్తూ ముద్రించిన వార్షిక పత్రిక దిశను విడుదల చేశారు. విస్టీల్ మహిళా సమితి ప్రెసిడెంట్ నుపుర్ భట్, ఆర్ఐఎన్ఎల్ సిఎండి అతుల్‌భట్ కేజీవీ సరిత ను ఘనంగా సన్మానించారు. డి కె మొహంతి కమర్షియల్ డైరెక్టర్, డైర్ (ప్రాజెక్ట్) అదనపు ఛార్జ్ డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎస్కె రాజు, ఐఎఎస్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ నుపుర్ భట్, విస్టీల్ మహిళా సమితి అధ్యక్షురాలు ఆర్ఐఎన్ఎల్ సీనియర్ అధికారులు, పెద్ద సంఖ్యలో మహిళా ఉద్యోగులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, విస్టీల్ మహిళా సమితి సభ్యులు ఓబీసీ స్టీల్ ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్ ఎస్సీ, ఎస్టీ సంఘాల ప్రతినిధులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మావోయిస్టు అగ్రనేత జగన్ తల్లి అనారోగ్యంతో మృతి

### ఎస్పీ ఆదేశాలతో అంత్యక్రియలు నిర్వహించి ఆర్థిక సహాయం అందించిన పోలీసులు

గూడెం కొత్తవీధి, మార్చి 9 ప్రభాతవార్త



గూడెం కొత్తవీధి మండలం దుప్పులవాడ పంచాయితీ కొమ్ములవాడ గ్రామంలో మావోయిస్టు అగ్రనేత కాకూరి పండన్న అలియాస్ జగన్ తల్లి సీతమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. గత 25సం.లుగా కుమారుడు మావోయిస్టు ఉద్యమంలో ఉంటూ కుటుంబానికి దూరమయ్యాడు. కుమారుడు దూరమయ్యాడనే వేదనతో మంచం పట్టిన ఆమెను పోలీసు శాఖ అధికారులు పలుమార్లు గ్రామానికి వెళ్లి సందర్శించి ఆర్థికంగా సహాయపడుతూ ఉండేవారు. కుమారుడు దూరమయ్యాడనే వేదనతో మంచం పట్టిన ఆమె తుది శ్వాస విడిచింది. సీతమ్మ మరణించిన విషయం తెలుసుకున్న ఎస్పీ సతీష్ కుమార్ గూడెంకొత్తవీధి మండలం పోలీసులకు అంత్యక్రియలకు హాజరు కావాలని ఆదేశించారు. గూడెంకొత్తవీధి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌కుమార్ వెంటనే సీలేరు సబ్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణకు సంఘటన స్థలానికి చేరుకుని అంత్యక్రియలు నిర్వహించాలని సూచించారు. సంఘటన స్థలానికి చేరుకున్న సీలేరు ఎస్సై రామకృష్ణ గ్రామస్తుల సహాయంతో దగ్గరుండి అంత్యక్రియలు నిర్వహించి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించారు. మానవత దృక్పథంతో మావోయిస్టు తల్లి అనే భావన లేకుండా పోలీసులు సహాయం అందించడాన్ని పలువురు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## కృష్ణా కళాశాల అధ్యాపకునికి డాక్టరేట్

విశాఖపట్నం, మార్చి 9, ప్రభాతవార్త



కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాల వాణిజ్య శాస్త్ర విభాగంలో పనిచేస్తున్న గెద్దాడ అరుణ్‌కుమార్ కు ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆచార్య సంధ్యా శ్రీదేవి ఆచార్య పి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ద రోల్ ఆఫ్ వర్క్ కల్చర్ ఇన్ ఇన్ను యోన్సింగ్ ద ఫర్ఫార్మెన్స్ ఆఫ్ టీచర్స్ ఇన్ డిగ్రీ కాలేజెస్ ఇన్ విశాఖ డిస్ట్రిక్ట్ అనే అంశంపై పరిశోధన చేసినందులకకు గాను ఏయూ డాక్టరేట్‌ను ప్రకటించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ విజయబాబు అభినందించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి జయ, అదే విధంగా కళాశాల స్టాఫ్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ సిహెచ్ విష్ణుమూర్తి డా.పోలా ఉమామహేశ్వరరావు అకడమిక్ కోఆర్డినేటర్ సిహెచ్ లలిత వాణిజ్య శాస్త్ర విభాగం అధ్యాపకులు డాక్టర్ జి శ్రీనివాసరావు, డా. రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మూత్ర పిండాల వ్యాధి దినోత్సవంపై అవగాహన సదస్సు

జగదాంబ, మార్చి 9, ప్రభాతవార్త



ప్రపంచ మూత్రపిండాల దినోత్సవం అంటే మూత్రపిండాల ప్రాధాన్యతపై దృష్టి సారించి వాటి ఆరోగ్యానికి సంబంధించిన అవగాహన, ప్రచారం ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించడను.ఈనెల 9వతేదీన ప్రపంచ కిడ్నీ దినోత్సవంగా జరుపుకొన్నారు. ఈ ఏడాది కిడ్నీ దినోత్సవం యొక్క అంశంగా'ఊహించని వాటికిసిద్ధపడు తుంది, ఆపదలో ఉన్నవారికి మద్దతు ఇస్తుంది.(ప్రిపేరింగ్ ఫర్ ది అన్ఎక్స్‌పెక్టెడ్, సపోర్టింగ్ ది వాల్యూనరబుల్) ఆసియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్‌నెఫ్రాలజీ అండ్ యూరాలజి హాస్పిటల్ మూత్రపిండాల సంరక్షణకు సమగ్రమైన ఉత్తమ కేంద్రం వారు ప్రపంచ కిడ్నీ దినోత్సవంను పురస్కరించుకుని మూత్ర పిండాలపై అవగాహన కల్గించే చొరవను కార్యక్రమాలనుచేపట్టారు. ఆరోగ్య జీవనం సాగించడంలో ప్రజలకు తోడ్పాటును అందించాలనే దానికి కట్టుబడి ఆసియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజి హాస్పిటల్‌లో ఈ మూత్రపిండాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో అనేక మంది హాజరై మూత్రపిండాల వ్యాధులకు సంబంధించిన అనుమానాలను నివృత్తి చేసుకున్నారు.ఈ సందర్భంగా ప్రముఖ యూరాలజిస్టు, ఎండి డాక్టర్‌జి.రవీంద్రవర్మ మూత్రపిండాల వ్యాధిని సకాలంలో గుర్తించి, సరైన చికిత్సను అందిస్తే ఈ వ్యాధితో భాధపడుతున్న రోగుల నూరోగ్యకరమైన జీవన మార్గంలో పయనింపచేయవచ్చునని, విజయవంతమైన జీవితంతోపాటు విలువలు, లక్ష్యాలు సంబంధించిన సామాజికవిధులను కొనసాగించవచ్చునన్నారు. హెల్త్‌కేర్ సిస్టమ్‌సనుంచి అధికఫలితాలను పొందే విధంగా వారికి మంచి వాతావరణం కల్పించటం ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తుచేసారు. ఆరోగ్యకరమైనాహారం తీసుకొవడం, రక్తంలోని చక్కెరను పరీక్షంచడం, నియంత్రించడం, రక్తపోటును పరీక్షించడం, నియంత్రించడం, రోగి తగినంత పరిమాణంలో ద్రవపదార్థాలు తీసుకోవడం, మూత్రపిండాల పనితీరును పరీక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ యూరాలజిస్ట్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ అమిత్ సప్లే, హాస్పిటల్ డాక్టర్ డి.వాణి, సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్, ఎఐఎన్‌యు హాస్పిటల్, సాధారణ ప్రజానీకం పలువురు సిబ్బంది ఈ అవగాహన సదస్సలో పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ బి ఫామ్ పత్రాలు సమర్పించిన కోలాగురువులు

జగదాంబ, మార్చి 9, ప్రభాతవార్త

విజయవాడ తాడేపల్లి సిఎం క్యాంప్ కార్యాలయంలో గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రస్తుత మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ కోలాగురువులుకు ఎమ్మెల్సీ బి-ఫాం పత్రాన్ని అందుకున్నారు. అనంతరం ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణరెడ్డితో కలిసి కోలాగురువులు శాసనసభ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను సమర్పించారు.

## గీతంలో న్యాయ అవగాహన సదస్సు




రుషికొండ, మార్చి 9, ప్రభాతవార్త

భారత ప్రభుత్వ న్యాయ మంత్రిత్వ శాఖ, న్యాయ విభాగం గీతం స్కూల్ ఆఫ్ లా మరియు భోపాల్‌లోని న్యాయరంగ ఈ జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం సంయుక్తంగా రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న న్యాయ అవగాహన సదస్సు గురువారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ప్రారంభమైంది. ప్రాధమికంగా పౌరుల తెలుసుకోవలసిన న్యాయ పరమైన అంశాలు పౌరుల బాధ్యతలపై సమత స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థాపకుడు రవి రెబ్బాప్రగడ ప్రసంగించగా సైబర్ నేరాలు వాటిన నియంత్రించే చట్టాలపై సిబిఐ విశ్రాంతి ఐపిఎస్ అధికారి వి వి లక్ష్మీనారాయణ, గీతం స్కూల్ ఆఫ్ లా డైరెక్టర్ ప్రొఫెసర్ అనితారావు తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా న్యాయ అవగాహన పై వివిధ నినాధాలు, సచిత్ర అంశాలతో ఎగ్జిబిసన్‌తో పాటు న్యాయ అంశాలపై క్విజ్ పోటీ నిర్వహించారు. సమకాలీన అంశాలను ఇతివృత్తంగా తీసుకుని విద్యార్థులు ప్రదర్శించిన వీధినాటిక ప్రజలను చైతన్య పరిచేదిగా ఉంది. న్యాయ వృత్తిలో పాటించాల్సిన మెలకవులపై విద్యార్ధులకు ప్రాక్టికల్ అనుభవాన్ని అందించడంతో పాటు వాదోపవాదాలపై న్యాయస్థానంలో వృత్తి నైపుణ్యాన్ని పెంచటానికి ఈ కార్యక్రమం ఎంతోగానో ఉపయోగపడుతుందని గీతం స్కూల్ ఆఫ్ లా డైరెక్టర్ ప్రొఫెసర్ ని బి అనితారావు తెలిపారు. కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ లా అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఫైబ్ రూ.10వేల కోట్ల రుణ వితరణ మైలురాయి

విశాఖపట్నం, మార్చి 9, ప్రభాతవార్త

భారతదేశంలో వినియోగదారులకు రుణాన్ని అందించే అతి పెద్ద యాప్ ఫైబ్ తన 7వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటూ వినియోగదారులకు కంపెనీ రూ. 10వేల కోట్ల విలువైన 4మిలియన్ల రుణాలను వితరణచేసింది. కమ్యూనికేషన్ ఆధారిత యూ ఐ కలిగి ఉన్న తన 3.0 యాప్ వెర్షన్‌ను కూడా కంపెనీ విడుదల చేసింది. ఫిన్‌టెక్ స్పేస్‌లో అతిపెద్ద గేమిఫైడ్ ప్లాట్‌ఫారమ్ ఫైబ్ కార్నివాల్ ను నిర్వహిస్తున్నట్లు ప్రకటించింది. కొత్త యాప్‌లో కార్నివాల్ ఆఫ్‌అప్‌గ్రేడ్స్‌కు అనుగుణంగా ఈ థీమ్ వుంటుంది. ఉత్సాహభరితమైన వినోదభరితమైన గ్రాఫిక్‌లతో పాటు క్యాంపెయిన్ ఉంటుంది. ఫైబ్ అందించే రుణ సేవలు, ఉత్పత్తులకు సంబంధించిన సమాచారాన్ని పొందుతారు. ఫైబ్ సహవ్యవస్థాపకులు, సిఈఓ అక్షయ్ మెహ్రోత్రా ధన్యవాదాలు తెలిపారు. ఈనేపధ్యంలో ఆయన యువ వర్కింగ్ ప్రొఫెషనల్స్‌కి నగదు రుణాలు ఇచ్చే అంశంలో మేము మాకస్టమర్స్‌కి డేటాకకు మెరుగైన సాంకేతికత భద్రతను అందించేందుకు మేము నిరంతర ప్రయత్నాలు ఈ కొత్త యాప్ లాంచ్ ద్వారా మెరుగుపరచబడతాయి.

## మైనర్ వివాహం అడ్డగింత

ఆరిలోవ, మార్చి 9, ప్రభాతవార్త

స్థానిక 10వ వార్డు రవీంద్రనగర్ ఓ ఫంక్షన్ హాల్‌లో జరుగుతున్న మైనర్ వివాహాన్ని చైల్డ్ లైన్ అధికారులు అడ్డుకున్నారు. వివరాల్లోకి వెళ్తే పలాసకు చెందిన ఓ కుటుంబం తన అమ్మాయిని వైజాగ్ రవీంద్రనగర్‌ప్రాంతానికి చెందిన అబ్బాయికిచ్చి వివాహం చేసేందుకు పెద్దలు నిశ్చయించి గురువారం పెళ్లి జరిపేందుకు ఏర్పాట్లు చేశారు. మరో కొద్ది గంటల్లో జరగవల్సిన వివాహాన్ని చైల్డ్ లైన్ అధికారులకు అడ్డుకున్నారు. మైనర్ బాలికకు వివాహం చేస్తున్నారని హెల్ప్ లైన్ 1098 ద్వారా పిర్యాధి రావడంతో ఐసిడిఎస్ సూపర్వైజర్ బి. సరిత, చైల్డ్ లైన్ (ఎస్ఇఇడి) జి. మీనాకుమారి, సుబ్బలక్ష్మి, ఆర్.ఐ. ప్రవీణ్‌కుమార్, ఆరిలోవ పోలీసులు అక్కడకు చేరుకొని వివాహాన్ని అడ్డుకున్నారు. 18 ఏళ్ళు నిండకుండా అమ్మాయికి పెళ్ళి జరవకుండాదని అమ్మాయి తల్లిదండ్రులకు తెలియజేశారు. అనంతరం తల్లిదండ్రుల వద్ద నుండి 18ఏళ్ళు నిండిన తరువాత వివాహం జరుపిస్తామని నివేదిక తీసుకున్నారు.

**బహిరంగ ప్రకటన**

నా క్లయింటున్న విశాఖ జిల్లా పాయకరావుపేట కాపురస్తులు శ్రీమతి మేడిశెట్టి వెంకటలక్ష్మి భర్త అప్పారావు గారు నాకిచ్చిన భోగట్టాపైని ఇందుమూలంగా మీకు తెలియచేయునది ఏమనగా ఈ దిగువు షెడ్యూలు దాఖలా ఆస్తిని క్రయం పొందగోరి తేదీ 19/11/2022న సదరు గ్రామస్థులైన 1 కొణపల కనకదుర్గ విజయకుమార్ S/o సత్యనారాయణ, 2 కొణపల వారినాథ్ S/o సూర్యనారాయణ గార్లవల్ల క్రయ అగ్రిమెంటు వ్రాయించుకుని యున్నారనిన్ని అందువలన సదరాస్తిపై ఎవరికైనా ఎటువంటి అభ్యంతరాలు ఉన్నచో ఈతేదీ లగాయితూ 10 దినములలోగా నా క్లయింటుకు తెలియ చేయగలరనిన్నీ అట్లుకాని పక్షంలో సదరాస్తిని కాక్లయింటు నిరాటంకంగా క్రయం పొందగలరనిన్నీ సదరు విషయమై ఎటువంటి అభ్యంతరములు నా క్లయింటును బైండుచేయజాలవని తెలియ చేయడమైనది.

షెడ్యూలు

విశాఖ జిల్లా ప్రస్తుతం అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం నక్కపల్లి స,,రి,,లో చేరిన పాయకరావుపేట గ్రామపంచాయితీ పాయకరావుపేట గ్రామం తాలూకు 7వ వార్డు పోసినవారి వీది7-46 దాఖలా నివేసిన స్థలం అందలి పెంకుటిల్లు అందలి సుమారు చ,గ 98.58లు గల ఇల్లుస్థలం కొలతలు, హద్దులు

తూర్పు : అ 39.0లు పంచాయితీరోడ్డు
దక్షిణం : అ 22.0లు రోడ్డు
పడమర : అ 39.0లు దారా అప్పారావు గారి ఇల్లుస్థలం
ఉత్తరం : అ 23.0లు ఇతరుల ఖాళీస్థలం

ధూళినూకరాజు
MA..MA..BL న్యాయవాది
అడ్డురోడ్డు తిమ్మాపురం.
ఎస్‌రాయవరం మండలం అనకాపల్లి జిల్లా
ఫోన్‌నెంబర్లు 9247144894
యలమంచిలి 9010810640
తేదీ 9-3-2023

**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM**
# 31-31-21, Ground & 1st Floor, Sri Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020, Andhra Pradesh.

**O.A. 1002/2022**

Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.

**Canara Bank, Chataparru Branch, West Godavari District**
**VS**
**Kakarlamudi R Kiran, Kakarlamudi Sreehari**

To
1. **Kakarlamudi R Kiran, S/o. Sri Hari,** H. No. 4-4-102, Gudalabasthi, Old Road, Hayathanagar, K.V. Rangareddy, Telangana-501505.
2. **Kakarlamudi Sreehari, S/o. Kakarlamudi Venkata Das,** 31-29-7/13, Near Nirmala School, Vadlapudi, Visakhapatnam-530048.

**SUMMONS TO DEFENDANTS BY WAY OF PAPER PUBLICATION**

WHEREAS OA/299/2023 was listed before Hon'ble Presiding Officer/Registrar on 16.03.2023.
WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons/notice on the said Application under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs. 90,04,940.00/- (application along with copies of documents etc., annexed).
In accordance with sub-section (4) of Section 19 of the Act, you, the defendants are directed as under:-
(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/ or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer / Registrar on **16.03.2023** at 10:30 A.M. failing the application shall be heard and decided in your absence.
**Given under my hand and the seal of this Tribunal on this 28th day of February 2023.**

**Signature of Officer Authorized to issue Summons**
**Debts Recovery Tribunal, Visakhapatnam**

**బ్యాంక్ ఆఫ్ బరోడా**
बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda
ఎం.వి.పి.కాలనీ బ్రాంచ్, విశాఖపట్నం-530017

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

(APPENDIX IV సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **బ్యాంక్ ఆఫ్ బరోడా, ఎంవిపి కాలనీ బ్రాంచ్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీ ముగి మోహన కుమార్, తండ్రి : ముగి సత్యనారాయణ, సహ-ఋణగ్రహీత : శ్రీ ముగి కృష్ణారావు, తండ్రి : శ్రీ ముగి సత్యనారాయణ & హామీదారు: శ్రీ ముగి సత్యనారాయణ, తండ్రి : శ్రీ ముగి శివనారాయణ,** డి.నెం.9-61/2, వసంత్ విహార్, ఫ్లాట్ నెం.507, డి-బ్లాక్, కొమ్మాది, మధురవాడ, జివిఎంసి పరిధి, విశాఖపట్నం - 530048. వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.29,71,995.11/-** (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల డెబ్బై ఒక్క వేల తొమ్మిది వందల తొంభై ఐదు రూపాయల పదకొండు పైసలు మాత్రమే) + **తేది.13-06-2022** నుండి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి, డిమాండ్ నోటీసు తేదీ నాటికి మీరు చెల్లించిన **రూ.68,100/-** మినహాయించి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.11-10-2022న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్సు 2002 నందలి రూలు 9 ప్రకారము **తేది.04-03-2023న** దిగువ పేర్కొన్న ఆస్తి **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బకాయి మొత్తం **రూ.29,71,995.11/-** (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల డెబ్బై ఒక్క వేల తొమ్మిది వందల తొంభై ఐదు రూపాయల పదకొండు పైసలు మాత్రమే) + **తేది.13-06-2022** నుండి వడ్డీ మరియు స్వాధీనత తేది నాటికి మీరు చెల్లించిన **రూ.1,58,100/-** మినహాయించి, ఇతర ఖర్చులు సంభవనీయ ఖర్చులకు **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి యొక్క ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు**

సమాన తనఖాలో గల ఆంధ్రప్రదేశ్ - 530048, విశాఖపట్నం, జివిఎంసి పరిధి, మధురవాడ, కొమ్మాది, సర్వే నెం.19/1 & 19/2 లోని "వసంత్ విహార్", డి-బ్లాక్, 5వ అంతస్తులోని డోర్ నెం.9-61/2తో గల ఫ్లాట్ నెం.507 ఇంటి ఆస్తి శ్రీ ముగి మోహన కుమార్ గారి పేరున కలదు. **ఫ్లాట్ హద్దులు: ఉత్తరం:** వెడల్పు వరండా, **తూర్పు :** ఓపెన్ స్పేస్, **దక్షిణం :** ఫ్లాట్ నెం.508, **పడమర :** ఫ్లాట్ నెం.506. **అపార్ట్‌మెంట్ హద్దులు: ఉత్తరం :** 40 అ॥ల వెడల్పు రోడ్డు, **తూర్పు :** శ్రీమతి రఘుపాత్రుని సరోజిని గారికి చెందిన భూమి, **దక్షిణం :** సర్వే నెం.19/4లోని భూమి, **పడమర :** గెడ్డ.

**తేది: 04-03-2023** సం/- అధీకృత అధికారి
**ప్రదేశం: విశాఖపట్నం** బ్యాంక్ ఆఫ్ బరోడా

## వేపాడ చిరంజీవిని గెలిపించుకుందాం



నక్కపల్లి, మార్చి 8 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గాల నుంచి టిడిపి అభ్యర్థిగా వేపాడ చిరంజీవిరావులో గెలిపించు కునే విషయంలో సహకరించాలని పట్టభద్రులను రాజయ్యపేట తెలుగుదేశం పార్టీ నాయకులు మంగళవారం కలసి విజ్ఞప్తి చేశారు. పట్టభద్రుల ఇళ్లకు వెళ్లి వారిని కలసి చిరంజీవి రావు మాస్టారు గెలుపు కోసం ఓటును వెయ్యాలని విన్నవించుకున్నారు. ఎస్.రాయవరం మండలంలో పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం పార్టీ నాయకులు గుర్రం రామకృష్ణ, వంగలపూడి గోవిందుల ఆధ్వర్యంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాశి నాయుడు సారధ్యంలో పట్టభద్రులను కలసి చిరంజీవిరావును మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపిం చాలని ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో పిక్కి గంగరాజు, పిక్కి కోదండరావు, మడదా రాం బాబు, వాసపల్లి శివ, వాసపల్లి రాము, చేపల రామకృష్ణ, కారే నల్ల తదితరులు ఉన్నారు.

## ఉప్మాక తీర్థంలో ఉచిత వైద్య శిబిరం

నక్కపల్లి, మార్చి 8 ప్రభాతవార్త



మండలంలోని ఉపమాక గ్రామంలో ఆలయానికి వచ్చే భక్తుల కోసం విశాఖ లయన్స్ క్లబ్, అడ్డరోడ్డుకు చెందిన డాక్టర్ పి.అనిల్ వర్మ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఇందులో అనేక మంది రోగులను పరీక్షించి వారికి ఉచితంగా విలువైన మందుల పంపిణీ చేశారు. రక్తపోటు, మధుమేహం వంటి పరీక్షలు ఉచితంగా చేశారు. ఈ సందర్భంగా రోగులకు డాక్టర్ అనిల్ వర్మ పలు సూచనలు చేశారు. మారిన వాతావరణం నేపథ్యంలో ప్రతీ ఒక్కరూ కనీస ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కచ్చితంగా మాస్క్ ధరించాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ఎతుమ్మడం, దగ్గడం చేయకూడదని సూచించారు. పిల్లల ఆరోగ్యం పట్ల మరింత శ్రద్ధ కనబర్చాలని సూచించారు



## వైఎస్సార్సీపి ఐటీ విభాగపు జిల్లా అధ్యక్షులుగా పోతంశెట్టి రాజేష్

నక్కపల్లి, మార్చి 8 ప్రభాతవార్త

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఐటి విభాగపు జిల్లా అధ్యక్షులుగా మండలంలోని కాగిత సర్పంచ్ పోతంశెట్టి రాజేష్‌ను రాష్ట్ర పార్టీ నాయకత్వం నియమించింది. ఈ మేరకు జిల్లా అధ్యక్షులు ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ప్రకటించారు. తన నియమకానికి కృషి చేసిన వారికి ధన్యవాదాలు తెలిపారు. రాజేష్‌ని మండలానికి చెందిన పార్టీ నాయకులు అభినందించారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళలకు సన్మానం

ఎస్.రాయవరం. మార్చి 8 ప్రభాతవార్త



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎస్.రాయవరం మండలం అడ్డురోడ్డులో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహిళలకు సన్మానం చేశారు. తెదేపా పొలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత ఆదేశాలమేరకు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు రమా కుమారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ అన్నిరంగాల్లో మహిళలు రాణిస్తున్నారని, రాజకీయాల్లో మహిళలకు సముచిత స్థానం కల్పించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, ఎన్ని సమస్యలు ఎదురైనా వీరోచితంగా పోరాడి మహిళలు తమ హక్కులను కాపాడుకోవాలని ఆమె అన్నారు. అనంతరం సుమారు 15 మంది తెలుగు మహిళా నాయకులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా కార్యదర్శి లాలం కాశీ నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు అమలకంటి అబద్ధం, గుర్రం రామకృష్ణ, వెంకట్రాజు, నక్కపల్లి మండల తెదేపా అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్, కోన అప్పలరాజు, అనకాపల్లి జిల్లా పార్టీ మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజుల, నర్సీపట్నం జెడ్.పి.టి.సి. రమణమ్మ, ఇతర మహిళలు, స్థానిక నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భేటీ బచావో... భేటీ పడావో నినాదాలతో ర్యాలీ..



ఎస్.రాయవరం, మార్చి 8, ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండలంలోని సర్వసిద్ధి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వద్ద మెడికల్ ఆఫీసర్లు డా.ఎస్.ఎస్. శక్తి ప్రియ, డా.ఎన్.వాసంతి ఆధ్వర్యంలో బేటీ బచావో – బేటీ పఢావో అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. డా.శక్తి ప్రియ మాట్లాడుతూ అన్నిరంగాల్లో పురుషులతో సమానమైన ప్రతిభ పాటవాలు చూపెడుతున్న మహిళలు ఇప్పటికి కొన్ని చోట్ల వివక్షతను ఎదుర్కొంటున్నారని, స్త్రీ లేని సమాజం దేవుడు లేని గుడి వంటిదని, స్త్రీలను గౌరవించడం అనేది ప్రపంచానికి నేర్పిన మన దేశం ఇప్పటికైనా స్త్రీలపై జరుగుతున్న అఘాయిత్యాలపై మరిన్ని కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నదని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి నాగేశ్వరావు, సత్యన్నారాయణ, హెల్త్ విజిటర్ రమణ, ఫ్యామిలీ డా.కాన్సెప్ట్ క్లినిక్ క్లస్టర్ హెల్త్ అసిస్టెంట్ ప్రసాద్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, గ్రామ సచివాలయ హెల్త్ సెక్రటరీ, ఆసుపత్రి సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### స్కూల్ విద్యార్థినులతో ర్యాలీ...

సైతారుపేట గ్రామంలో గల జెడ్.పి. హైస్కూల్ విద్యార్థినులు కాపాడండి.. కాపాడండి.. ఆడపిల్లను కాపాడండి అంటూ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ వాసంతి మాట్లాడుతూ మహిళలు తమ హక్కులను కాపాడుకోవడానికి ఉన్న ఏకైక మార్గం విద్య మాత్రమేనని, చదువు మాత్రమే మహిళల సాధికారతను నిలుపుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

కోటవురట్ల, మార్చి 8 ప్రభాతవార్త



కోట ఉరట్ల మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు మండల సమాఖ్య మీటింగ్ హాల్‌లో ఏపీఎం. రమణికుమారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహిళలు అందరూ మానసికంగా ఆరోగ్యంగా బాగుండాలని, ఈ విధంగా ఉన్నప్పుడే మహిళలలు అన్ని రంగాలలో ముందంజలో ఉంటారని ఏపీఎం సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల సమాఖ్య పాలకవర్గం సభ్యులు, ఈసీ సభ్యులు, సీసీలు, అకౌంటెంట్, వివోఎలు హాజరయ్యారు.

## వైకాపా ఎమ్మెల్సీ అభ్యర్థి సుధాకర్‌ను గెలిపిద్దాం



### ఎమ్మెల్యే బాబురావు గ్రామాల్లో ప్రచారం

నక్కపల్లి, మార్చి 8 ప్రభాతవార్త

మండలంలోని వేంపాడు, డిఎల్ పురం గ్రామంలో బుధవారం ఎమ్మెల్సీ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దఎత్తున ప్రచారం నిర్వహించారు. మొదటి ప్రాధాన్యత ఓటును సుధాకర్‌కు వేయాలని కోరారు. ముఖ్యమంత్రి చేపట్టిన సంక్షేమ పథకాలు దృష్టిలో పెట్టుకొని సుధాకర్‌ను గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే అన్నారు. సీతంరాజు సుధాకర్‌కి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు శీరం నరసింహమూర్తి, లోడగల చంద్రావు, సర్పంచ్‌లు కిల్లాడ రామకృష్ణ, బొలం బాబ్జి, సురాకాసుల గోవింద్, పోతంశెట్టి రాజేష్, జంబో రాజు, ఎరుపల్లి నాగేశ్వరావు, బచ్చుల రాజు, ఏడిది సూర్యనారాయణలు పాల్గొన్నారు.

## సీతంరాజు సుధాకర్‌కు మద్దతు ఇవ్వండి

నక్కపల్లి, మార్చి 8 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గాల నుంచి వైకాపా అభ్యర్థిగా సీతంరాజు సుధాకర్‌ను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపాదించారని తన గెలుపు విషయంలో పట్టభద్రులైన ప్రతి ఒక్కరు సహకరించాలని కోరుతూ నక్కపల్లి పట్టణంలోని పట్టభద్రులను వైకాపా నాయకులు కలుస్తూ ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం ఉపసర్పంచ్ వీసం అచ్చిరాజు ప్రచార నిర్వహించారు. మొదటి ప్రాధాన్యత ఓటును సుధాకర్ వేయాలని ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. కొల్లాటి తాతాజీ, నానాజీ, దేశెట్టి గంగా నాగేశ్వరావు, మామిడి వరహాలు, మహేష్ ప్రచారంలో ఉన్నారు.



ఎస్.రాయవరం మండలంలో పనిచేస్తున్న మహిళా పోలీసులను అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన ఎస్సై ప్రసాద్, సిబ్బంది ఉన్న దృశ్యం (ఎస్.రాయవరం, ప్రభాతవార్త)

## మహిళలను గౌరవిస్తే సమాజం అభివృద్ధి చెందుతుంది : వైకాపా నేత వీసం



నక్కపల్లి, మార్చి 8 ప్రభాతవార్త

ఎక్కడైతే మహిళ గౌరవిస్తామో అక్కడ దేవతలు ఉంటారని శాస్త్రాలు చెబుతుంటాయి. ఆ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకునే మహిళలను గౌరవిస్తే సమాజం వర్ధిల్లుతుందని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా నక్కపల్లి వైకాపా కార్యాలయం వద్ద పలు కార్యక్రమాలు నిర్వహించారు. జడ్పిటిసి కాసులమ్మ, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, మాజీ సర్పంచ్ తుమ్మ కల్పనలను ఘనంగా సత్కరించి వారికి అభివాదం చేశారు. ఈ దేశానికి రైతు వెన్నుముక అయితే సమాజానికి కుటుంబ వ్యవస్థకు మహి ళలే కీలకమని అన్నారు. మండల పట్టణ నాయకులు గంట తిరుపతిరావు భార్గవ్, వీసం అచ్చిరాజు, అల్లాడ కొండ బాబు, గంగా నాగేశ్వరరావు, ముద్ద శ్రీను, ఎల్లేటి సత్యనారాయణ, గొడుగులు బంగార్రా జు, కొల్లాటి నానాజీ, కొప్పిశెట్టి హరిబాబు, వెదుళ్ళ పాపారావు, గొర్ల గోవిందు, పండు సురేష్ తదితరులున్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

నర్సీపట్నం, మార్చి 8 ప్రభాతవార్త



నర్సీపట్నం సిటీ క్లబ్ ఆవరణలో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఏజెంట్ ఫెడరేషన్ (లియాఫీ) ఆధ్వర్యంలో బుధవారం రాత్రి మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ వేడుకలను పురస్కరించుకొని గత వారం రోజులుగా, నర్సీపట్నంలో కాలేజీ స్థాయిలో, సామాజిక అభివృద్ధిలో మహిళల పాత్ర అనే అంశాలపై వ్యాసరచన పోటీలు, కరెంట్ అఫైర్స్ క్విజ్ పోటీలు నిర్వహించారు. అలాగే స్టార్ వనిత, పరిపూర్ణ మహిళ, అనే పోటీలను నిర్వహించారు. ప్రథమ బహుమతిగా పదివేల రూపాయలు, ద్వితీయ బహుమతిగా ఎనిమిది వేల రూపాయలు, తృతీయ బహుమతిగా రూ.6వేల నగదు, ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమం ఆర్గనైజింగ్ కమిటీ అధ్యక్షులు, 16వవార్డు కౌన్సిలర్ వీరమాచినేని జగదీశ్వరి, (లియాఫి) సెక్రటరీ దేవాడ సత్యనారాయణ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో మహిళలకు పెద్దపీట వేశారని చెప్పారు. మహిళా సాధికారత, మహిళల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా నవరత్న పథకాలు, మహిళల పేరుతోనే పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. రాజకీయ పదవుల్లో సైతం మహిళలకు ప్రాధాన్యత ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మహిళలు అన్ని రంగాల్లోనూ పురోగతి సాధించాలనేదే మా ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గణేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ అనిత, నర్సీపట్నం ఎంపీపీ రాజేశ్వరి, మున్సిపల్ కౌన్సిలర్లు సుబ్బలక్ష్మి భేతిరెడ్డి రత్నం అయ్యర్క కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కనకమహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### మెరక ప్రాంతాల్లో వీసం విస్తృత ప్రచారం

## సీతంరాజు సుధాకర్‌ను గెలిపిద్దాం...



నక్కపల్లి, మార్చి 8 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల వైఎస్సార్ సిపి ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించవలసినదిగా కోరుతూ బుధవారం మండలంలోని రేబాక, రమణయ్యపేట, దోసలపాడు, గుల్లిపాడు గ్రామంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ దక్షిణం నియోజక వర్గ పరిశీలకులు వీసం రామకృష్ణ జడ్పీటీసీ గోసల కాసులమ్మ, పొడగట్ల వెంకటేశ్వరావు వైస్ ఎంపీపీ ఈశ్వరావు, రేబాక సర్పంచ్ శ్రీను, చందనాడ సర్పంచ్ భార్గవ్, సర్పంచ్ కర్రి శ్రీను, ఎంపీటీసీ కాసు, ఎంపీటీసీ తిరుపతి రావు, జిల్లా విద్యార్థి విభాగ అధ్యక్షులు హరిబాబు, ఎంపీటీసీ గొర్ల గోవిందు, మాజీ ఎంపీటీసీ వీర్ల ఏసుబాబు, సింహాద్రి, కాకర వెంకట్రావు, తుమ్మ సత్యనారాయణ, సర్పంచ్ వెదుళ్ళ రమణ, ఎదుల పాపారావు ఎంపీటీసీ పక్కుర్తి రమణ, మాజీ సర్పంచ్ ప్రకాష్ తదితరులు ఆయనతోపాటు ప్రచారంలో పాల్గొన్నారు. మొదటి ప్రాధాన్యత ఓటును సుధాకర్‌కు వేసి ఎమ్మెల్సీగా గెలిపించాలని రామకృష్ణ మెరక ప్రాంతంలో ఉన్న పట్టభద్రులకు కలసి విన్నవించుకున్నారు.

## గ్రామీణ బ్యాంకులో ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు

మాడుగుల మార్చి 8 ప్రభాతవార్త



అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మాడుగుల గ్రామీణ వికాస్ బ్యాంకులో బుధవారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బ్రాంచ్ మేనేజర్ డి.సుబ్బుకృష్ణ ఆధ్వర్యంలో మహిళలతో సమావేశం ఏర్పాటు చేసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహిళల పాత్ర పట్ల అభినందనలు తెలియజేసి సమాజంలో మహిళలు పాత్ర కీలకమని మేనేజర్ చెప్పారు. ఈ సందర్భంగా ఉత్తమ మహిళలకు బ్యాంకు సేవ మహిళలకు బ్యాంకు తరపున బహుమతిగా సమావేశం హాజరైన మహిళా ప్రతినిధులకు బ్యాంకుకు వచ్చిన మహిళ కస్టమర్లకు ప్రత్యేక బహుమతులను అందజేశారు. మాడుగుల వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు పుట్టా మాధవికి ఉత్తమ మహిళా అవార్డు అందజేయగా, వెలుగు ప్రతినిధులు లక్ష్మి, బి.సత్య, బ్యాంకు మిత్ర లక్ష్మి ఇంకా పలువురు మహిళలను అభినందిస్తూ బహుమతులను అందజేశారు. వచ్చే ఏడాది బ్యాంకు తరపున మహిళా దినోత్సవ వేడుకలు మనతో ఘనంగా నిర్వహిస్తామని మేనేజర్ సుబ్బు కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఫీల్డ్ అధికారి, క్యాషియర్, వెంకటేశ్వరరావు, దిలీప్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ పూజ కార్యక్రమాలు



చోడవరం మార్చి 8 ప్రభాతవార్త

శ్రీ లక్ష్మీ జయంతి సందర్భంగా బుధవారం చోడవరం వాసవి యూత్ ఆధ్వర్యంలో శ్రీ పూజ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చోడవరం శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి దేవాలయంలో ప్రత్యేక పూజలు కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు వారి విద్యా, వ్యాపార, వాణిజ్య రంగాలు అభివృద్ధి పథంలో నడవాలని ఆకాంక్షిస్తూ వాటి తాళాలను పూజలో పెట్టిపూజ చేయించి భక్తులకు తిరిగి ఇవ్వడం జరిగింది. ఈ శ్రీ పూజకు 576 మంది భక్తులు తమ పేర్లతో పూజలు నిర్వహించుకున్నారు. వారి గోత్రనామాలతో దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీకాంత్ పూజలు నిర్వహించారు. పూజ చేయించిన భక్తులకు శ్రీ పూజ పురస్కరించుకొని లక్ష్మీదేవి, వాసవి అమ్మవారుల ప్రతిమలు గల వెండి కాసులను కూడా ప్రత్యేక పూజలో పాల్గొన్న భక్తులకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ కల గర్ల శేషగిరిరావు వాసవి క్లబ్ జోన్ చైర్మన్ పల్లపోతుల సంతోష్ కుమార్, యూత్ క్లబ్ ప్రెసిడెంట్ కొల్లూరు మణికుమార్, సెక్రటరీ కేతవరపు రామకృష్ణ, ట్రెజరర్ పూసర్ల కిరణ్, ఐపిపి పూసర్ల రామకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ గున్నయ్య శెట్టి, వికెఎస్‌పి ఇన్‌చార్జ్ బత్తుల శ్రీనివాస్, చార్టెడ్ ప్రెసిడెంట్ సత్యవరపు శ్రీనివాసరావు, శ్రీ పూజ ప్రాజెక్ట్ చైర్మన్ బత్తుల శేఖర్, యూత్ డైరెక్టర్స్ యూత్ క్లబ్ సభ్యులందరూ పాల్గొన్నారు.

## సెంట్రల్ బ్యాంకులో మహిళా దినోత్సవ వేడుకలు

చోడవరం మార్చి 8 ప్రభాతవార్త



సెంట్రల్ బ్యాంక్ ఆఫీసులో ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సెంట్రల్ బ్యాంకు మహిళా ఎంప్లాయిస్ అందరూ కలిసి సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ అనిత ని సెంట్రల్ బ్యాంక్ సీనియర్ డైరెక్టర్ మూడెడ్ల మహాలక్ష్మి శంకరరావుని ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ రకాల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. సెంట్రల్ బ్యాంక్ ఎంప్లాయిస్‌తో పాటు బెన్నవోలు గ్రామ సర్పంచ్ మూడెడ్ల శంకరరావు పాల్గొన్నారు.

## దళిత మహిళా శక్తి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



చోడవరం మార్చి 8ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని బుధవారం చోడవరం మండలం కేంద్రంలో గ్రామీణ మహిళలు అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో నాలుగు మండలాల మహిళలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర అధ్యక్షులు మరియమ్మ మాట్లాడుతూ మహిళలు దేశవ్యాప్తంగా తమ తమ హక్కులను కాపాడుకుంటూ మహిళలు ఏ రంగంలోనైనా గ్రామ స్థాయి నుండి ఎమ్మెల్యేలు ఎంపీలు స్థాయి వరకు ముందుండాలని దేనికి శ్రీ శక్తి తక్కువ కాదన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చోడవరం ఎస్ఐ బి అప్పలనాయుడు పాల్గొని మహిళల సమస్యలపై మాట్లాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో అనకాపల్లి అనిత, ఎంపీపీ కాసులమ్మ, చోడవరం సర్పంచ్ బండి నూకాలమ్మ, రాము, బాల యోగి, గంగాధర్, మరువాడ ఈశ్వరరావు, సియాద్రి శ్రీను తాడి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

భీమునిపట్నం, మార్చి 8, ప్రభాతవార్త



కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ వారి కుట్టు శిక్షణా కేంద్రంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శిక్షణ పొందుతున్న మహిళలకు, ఫౌండేషన్ ఛైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతినిధులు కె.శ్రీనివాస రావు, కె.వి.భానోజి రావు, ఇన్‌ఛార్జ్ సి.హెచ్. పావని, శిక్షకులు షేక్ సుభాని, ఎన్.రత్న, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

## 14న నర్సీపట్నంకు శ్రీశంకర్ విజయేంద్ర సరస్వతి స్వామి రాక



నర్సీపట్నం మార్చి 8 ప్రభాతవార్త

శ్రీకంచి కామకోటి పీఠాధీశ్వరులు జగద్గురు శ్రీశంకరాచార్య శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి మహాస్వామి ఈ నెల 14వ తేదీ సాయంత్రం నర్సీపట్నం విచ్చేయనున్నారని నిర్వాహకులు పేర్కొన్నారు. బుధవారం శ్రీదుర్గామల్లేశ్వరి ఆలయంలో దీనికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకన్య జంక్షన్ నుంచి శోభయాత్ర ప్రారంభమైన టిటిడి కల్యాణ మండపం చేరుకొని సాయంత్రం 6గంటలకు భక్తులకు అనుగ్రహభాషణం చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీదుర్గామల్లేశ్వరి ఆలయ కమిటీ చైర్మన్ చెరుకూరి సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ డి.వి.సూర్యనారాయణ రాజు, ప్రముఖ న్యాయవాది మెట్టా ప్రభాకర్, పురోహితుల సంఘం అధ్యక్షులు రామం, వైద్యులు డాక్టర్ లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ కంటి వెలుగు పథకం కింద కంటి వైద్య శిబిరం

నర్సీపట్నం మార్చి 8 ప్రభాతవార్త



నర్సీపట్నం సాయిబాబా మందిరం ప్రాంగణంలో బుధవారం షిర్డిసాయి సేవా సమాజ్ వారి నేతృత్వంలో వైఎస్సార్ కంటి వెలుగు పథకం కింద విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రముఖ వైద్యులు మద్దు వెంకటరమణ ప్రారంభించారు. ఈ శిబిరానికి సుమారు 150 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారు. వారిలో 40 మందికి ఆపరేషన్లు అవసరమైందని గుర్తించారు. ఈ 40 మందికి ఉచితంగా ఆపరేషన్ చేయించేందుకు విశాఖ శంకర్ ఫౌండేషన్ నేత్ర చికిత్సాలయంనకు సొంత వాహనంలో తీసుకువెళ్లడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. మరలా ఆపరేషన్ అనంతరం స్వయంగా ఇక్కడకు తీసుకురావడం జరుగుతుందని చెప్పారు. ప్రెసిడెంట్ కర్రి రాంగోపాల్, సెక్రటరీ వి.రామ చంద్రాజు, కోశాధికారి లంక ఈశ్వరరావు వైస్ ప్రెసిడెంట్ పోతుల సత్తిబాబు, జాయింట్ సెక్రటరీ నంబారి సత్తిబాబు కమిటీ సభ్యులు ఎస్ఐసి వెంకటేశ్వరరావు కర్రి దుర్గాప్రసాద్, మీసాల సత్యనారాయణ, మంతెన రమణారావు, త్రినాధరావు, కె.శ్రీనివాసరావు రామారావు తదితరులు పాల్గొన్నారు.



## మహిళా సాధికారిత కోసం సీఎం కృషి


### మున్సిపల్ చైర్‌పర్సన్ గుడబండి ఆదిలక్ష్మీ

నర్సీపట్నం మార్చి 8 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మహిళా సాధికారితపై దృష్టి పెట్టి సంక్షేమ పథకాలను వారి పేరు మీదనే అందజేస్తున్నారని నర్సీపట్నం మున్సిపల్ చైర్మపర్సన్ గుడబండి ఆదిలక్ష్మీ అన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించు కొని ఆమె మాట్లాడుతూ మహిళా అభ్యున్నతికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విశేష కృషి చేస్తున్నారని సమాజంలో మహిళల అభివృద్ధి ఎంతో మంది త్యాగధనులు తమ జీవితాలు త్యాగం చేశారన్నారు. వైసిపి ప్రభుత్వంలో మహిళలకు అన్ని రంగాల్లోనూ పెద్దపీట వేస్తుందన్నారు. మహిళల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందన్నారు. నర్సీపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే ఉమాశంకర్‌గా గణేష్ మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రోత్సహిస్తున్నారన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

నర్సీపట్నం మార్చి 8 ప్రభాతవార్త



నర్సీపట్నం నారాయణ స్కూల్‌లో బుధవారం మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలకు ఆటలు, పాటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షతన వహించిన ప్రిన్సిపాల్ రెడ్డి శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ భారతీయ సాంప్రాయం స్త్రీలకు ప్రాధాన్యత ఇస్తూ ఉందన్నారు. స్త్రీ సృష్టికి మూలం అని, అలాంటి స్త్రీ లేకపోతే జన్మ, జీవనం గమనం లేదన్నారు. నేటి ఆధునిక ప్రపంచంలో స్త్రీ అన్ని విషయాలలోనూ పురుషులతో పాటు సమానంగా అభివృద్ధి చెందుతున్నారని తెలియజేస్తూ మహిళందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రీజనల్ ఇన్చార్జ్ కాము, రవికుమార్, అకడమిక్ డీన్ నాగరాజు, వైస్ ప్రిన్సిపాల్స్ నాగేశ్వరరావు, శ్రీ లక్ష్మీ, గంగాదేవి, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర బృందం పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర పి.డి.ఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి రమాప్రభకు ఓటు వెయ్యండి

### గిరిజన సంఘం జిల్లా వర్కంగ్ ప్రెసిడెంటు బొనంగి చిన్నయ్యపడాలు



చింతపల్లి మార్చి 8 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి రమాప్రభకు ఓటు వెయ్యాలని గిరిజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోనంగి చిన్నయ్య పడాల్ అన్నారు. బుధవారం హోలీ పండుగ సెలవు దినం కావడంతో చింతపల్లి మండలంలోని పట్టభద్రుల ఓటర్ల దగ్గరకు ఇంటింటికి వెళ్లి రమాప్రభకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. విజ్ఞాన వంతురాలు సామాజిక సేవ దృక్పధం ఉన్న మహిళ, ఉద్యమ పటిమ ఉన్న నేపథ్యం సమస్యలపై స్పందించే గుణం ఉన్నాయని అందుకే పట్టభద్రులందరూ రమాప్రభను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాంగి ధనుంజయ్ పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

భీమునిపట్నం, మార్చి 8, ప్రభాతవార్త



జోన్–1 జీవీఎంసీ అధ్వర్యంలో జోనల్ కమిషనర్ వారి అధ్యక్షతన బుధవారం మహిళా దినోత్సవ వేడుకలు 3వ వార్డు, రెల్లి వీధి వద్ద గల మస్టర్ పాయింట్ కమ్యూనిటీ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలకు పలు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎల్.ఎఫ్.రిసోర్స్ పర్సన్స్ అందరినీ, యూపీహెచ్‌సి సిబ్బందిని జోనల్ కమిషనర్ వారు సత్కరించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ రాము, డా.అఖిల, జీవీఎంసీ యుసిడి సిబ్బంది, ఎస్ఎల్ఎఫ్ ఆర్‌పి పాల్గొన్నారు.



## ఘనంగా మహిళా దినోత్సవం

భీమునిపట్నం, మార్చి 8, ప్రభాతవార్త

మహిళా దినోత్సవ సందర్భంగా ఎర్నింటి పద్మావతి కొంత మంది స్త్రీ మూర్తులను ఎంపిక చేసి వారిని ఆదర్శ గృహిణిగా గుర్తించారు. పూర్వం ఈమె విజయనగరం జిల్లాలో గల జర్జాపుపేటలో ఉషోదయ మహిళా మండలి సెక్రటరీగా వ్యవహరించారు. ఆ రోజుల్లో ఎన్నో కార్యక్రమాల్లో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం, అనియత విద్యా కేంద్రం ఇంకా విద్యార్థులకు సంస్కృతి కార్యక్రమాలను నిర్వహించే వారు. ఆ ఉత్సాహంతో నేడు స్త్రీమూర్తులను గుర్తించి వారికి బొట్టు పెట్టి చీర, జాకెట్ ఇచ్చి లచ్చుబుగ త పద్మావతి, ఎర్నింటి కుసుమాంజలి, బుగత ప్రియాంక, పోలు బోతు జయలక్ష్మి, తాలాడ ఆశాలతల ను సత్కరించారు. ఆమెకు స్త్రీల పట్ల ఉన్న ప్రేమ, అభిమానం, గౌరవ, ఆప్యాయతను తెలియజేస్తుంది.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

భీమునిపట్నం, మార్చి 8, ప్రభాతవార్త



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా భీమిలి పార్టీ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగం గా సేవల్లో క్రీడల్లో రాణించిన మహిళలను అవంతి శ్రీనివాసరావు సన్మానించారు. అవంతి శ్రీనివాస రావు మాట్లాడుతూ రాజ్యాంగంలో డా.బిఆర్ అంబే ద్కర్ పొందుపరిచిన మహిళా హక్కులతో పాటు రిజర్వేషన్‌లు వలన ఎంతో మంది మహిళలు రాజకీయ విద్యా వ్యాపార దిగ్గజాలుగా ఎదిగారని నేలలోనే అంతరిక్షంలో అడుగిడిగే స్థాయికి వెళ్ళారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మహిళలు పక్షపాతి అని పదవుల్లో రిజర్వేషన్‌లతో పెద్దపీట వేయడమే కాక ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి మహిళా సాధికారక ముఖ్యమంత్రి అయ్యారని పుట్టిక ఆరంభం నుంచి అంతం వరుకూ అనుక్షణం జీవితాల్లో వెలుగులు నింపి తోడై ఉండి నడిపించే భూమి మీద కనిపించే దైవం ఎవరంటే అది మహిళే అని ఎంతైనా వారి రుణం తీర్చుకోలేనిదని మాట్లాడుతూ మహిళలు అందరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపారు. జీవిఎంసి మహిళా అధ్యక్షురాలు, మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

## ఎన్నికల నిబంధన ఉల్లంఘించిన ఎంఈఓపై సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు

ఆనందపురం, మార్చి8 ప్రభాతవార్త

ఎంఎల్‌సి ఎన్నికల నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ నిబంధనలను ఉల్లంఘిచినందున ఆనందపురం మండల విద్యాశాఖాధికారిణి ఎస్ఎస్ పద్మావతి గత నెల 28న ఆనందపురం ఢిల్లీ పబ్లిక్ పాఠశాలలో ఉపాధ్యాయులతో సమావేశం అని పిలిచి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. భీమిలి శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొని వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలని సమావేశంలో తెలిపారు. ఈ మేరకు ఉపాధ్యాయ సంఘాలు, పలు ప్రజా సంఘాలు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు జిల్లా ఎన్నికల అధికారి, కలక్టరు ఎంఈఓను సస్పెన్షన్ చేస్తూ ప్రకటన జారీ అయినట్లు పలు ప్రజా సంఘ నాయకులు తెలిపారు. ఎంఎల్‌సి ఎన్నికల నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ నిబంధనలను అనుసరించి ప్రభుత్వ ఉద్యోగులు విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ. మల్లిఖార్జున తెలిపారు. మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

# వైద్య సిబ్బందిపై కొరడా ఝుళిపించిన ఐటీడీఏ పీవో రోణంకి గోపాలకృష్ణ

## దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

### -విధులకు హాజరు కానీ సిబ్బందికి షోకజ్ నోటీసులు జారీ



గూడెంకొత్తవీధి మార్చి 9 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలం దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఐటీడీఏ పీవో రోణంకి గోపాలకృష్ణ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. వైద్యాధికారులు, వైద్య సిబ్బందిపై కొరడా ఝుళిపించారు. తనిఖీ సమయంలో వైద్యాధికారి కె.వి.నాగభూషణం, సీనియర్ అసిస్టెంట్ ఎన్వీఏ నారాయణరావు, విధులకు హాజరు కాకపోవడంతో మార్చి నెల జీతాలు నిలుపుదల చేయాలని ఆదేశించారు. మూమెంట్ రిజిస్ట్రేషన్‌లో నమోదు చేయలేదని ఎంపిహెచ్ఎలు ఎం.ఈశ్వరమ్మ, వి.సుభాష్నమ్మలకు షోకాజ్ నోటీస్ జారీ చేశారు. ఆరోగ్య కేంద్రం వద్ద నిర్మిస్తున్న బర్త్ వెయిటింగ్ హాలు నిర్మాణం వేగంగా పూర్తి చేయాలని డిఈని ఆదేశించారు. అక్కడే శిధిలావస్థలో ఉన్న భవనాన్ని తొలగించాలని ఆదేశించారు. రికార్డులను పరిశీలించి అన్నివేళలు అందుబాటులో ఉంటూ ప్రజలకు పూర్తిస్థాయి వైద్యాన్ని అందించాలని డాక్టర్ డీకే హిమబిందుకు సూచించారు. పెదవలసలో నిర్మించిన సిసి రోడ్డును, చింతపల్లిలోని ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. గిరిజన సంక్షేమశాఖ డిఈ చాణుక్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదాలకు చర్యలు : ఈపీడీసీఎల్ సూపరింటెండెంట్ ఎల్.మహేంద్రనాథ్

గూడెంకొత్తవీధి మార్చి 9 ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి మండలం వంచుల పంచాయితీ పరిధిలో ఆంధ్రప్రదేశ్ ఈపీడీసీఎల్ విశాఖపట్నం సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీరు ఎల్.మహేంద్రనాథ్ పర్యటించారు. విద్యుత్తు ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపడుతున్నటువంటి పనులను పరిశీలించారు. చింతపల్లి, జీకేవీధి మండలాలలో శిధిలావస్థకు చేరిన 530 విద్యుత్ స్తంభాలు మార్పు చేయడం జరిగిందని తెలిపారు. జరుగుతున్న పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈ రమణ, లైన్ ఇన్‌స్పెక్టర్ గంగరాజు, జీకేవిధి లైన్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ పాల్గొన్నారు.

# సిఆర్పిఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సిమ్లా టూర్‌కి తరలింపు



గూడెంకొత్తవీధి మార్చి 9 ప్రభాతవార్త

సిఆర్పిఎఫ్ పోలీసు వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 14 నెహ్రూ నేషనల్ ట్రైబల్ యూత్ యక్షన్ ప్రోగ్రాంలో భాగంగా గురువారం జీకే వీధి మండలం నుండి 20 మంది విద్యార్థులను ఎంపిక చేసి సిమ్లా టూర్‌కి పంపించడం జరిగిందని జీకేవీధి ఎస్ఐ అప్పలసూరి తెలిపారు. ఈ టూర్లో వివిధ రాష్ట్రాల నుండి విద్యార్థులు పాల్గొని వారం రోజులపాటు సిమ్లా పరిసర ప్రాంతాలను సందర్శించి ఆ ప్రాంతంలో ఉన్నటువంటి సాంస్కృతి విధానాలు తెలుసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ 234 బెటాలియన్ డి.ఎస్.పి బిరేంద్ర కుమార్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకు మద్దతు పలకాలి

## జీకేవీధి మండల టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు గుంటా బుజ్జి బాబు

గూడెంకొత్తవీధి మార్చి 9 ప్రభాతవార్త



ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేపాడ చిరంజీవిని గెలిపించుటకు మద్దతు పలకాలని జీకేవిధి టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు గుంట బుజ్జిబాబు కోరారు. ఈ సందర్భంగా పలు గ్రామాల ఉద్యోగ ఉపాధ్యాయ పట్టభద్రులను టిఎన్ఎస్ఎఫ్ తరపున విజ్ఞప్తి చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయ నిరుద్యోగ సమస్యల కోసం పోరాడే వేపాడ చిరంజీవిని మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పట్టభద్రులకు అభ్యర్థన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి ముక్కలి కళ్యాణి, మాజీ ఎంపిటిసి అంబురంగి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డిఓ భాస్కర్ రెడ్డి సుడిగాలి పర్యటన



ఆనందపురం, మార్చి 9, ప్రభాతవార్త

ఆనందపురం మండలంలో భీమిలి ఆర్డిఓ భాస్కర్ రెడ్డి మండలంలో పలు పంచాయితీలు సందర్శించారు. అందులో భాగంగా శిర్లపాలెం గ్రామపంచాయితీ పరిధిలో ఉన్న 260 ఎకరాల అన్ సెటిల్ విలేజ్ భూములు సందర్శించి సర్వేర్ల పనితీరు ఎంతవరకు వచ్చిందని తహాశీల్దార్ రామారావు అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సొంత్యం రవిరాజు పెట్రోల్ బంక్ పక్కనే ఉన్న ఖాళీ స్థలాన్ని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇటీవల ఈ బంకు పక్కన ఖాళీ స్థలంలో పాకలు వేసుకున్న లబ్ధిదారులను బంకు యజమాని అర్ధరాత్రి దాడులు చేసి భయభ్రాంతులకు గురి చేసిన సంగతి తెలిసిందే. ఈ విషయమై సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాల అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అనందపురం తహాశీల్దార్ లోకవరపు రామారావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మణికంఠ, గ్రామ సచివాలయ సర్వేలు, అధికారులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపి అభ్యర్థి సీతాంరాజు సుధాకర్‌ని గెలిపించాలి

జి.మాడుగుల, మార్చి 9 ప్రభాతవార్త



జి.మాడుగుల మండల కేంద్రంలో ఈనెల 13న జరగబోయే ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల ప్రసరంలో భాగంగా గ్రాడ్యుయేట్‌నీ కలిసి వైఎస్ ఆర్సిపి అభ్యర్థి సీతాంరాజు సుధాకర్‌ని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ జి.మాడుగుల వైఎస్సార్సీపి మండల నాయకులు నర్మనీ మత్య కొండం నాయుడు, అబ్జర్వర్ ఎస్వి రమణమూర్తి, గబ్బాడి సన్యాసి దొర, మండల కన్వీనర్ కె.కళ్యాణ్, సూర్యప్రకాష్, సాగిన లక్ష్మణ్, కోరాబు కొండాబాబు, మత్యరాస గాయిత్రి మాజీ మార్కెట్ కమిటీ, చైర్మన్ ఎంపీటీసీ మత్యరాస విజయకుమారి, ఈ కార్యక్రమంలో గ్రాడ్యుయేట్లు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# పివిఎన్ మాధవ్‌కు ఓట్లు వేసి గెలిపించాలి



జి.మాడుగుల, మార్చి 9 ప్రభాతవార్త

జి.మాడుగుల మండలం బీజేపీ ఎమ్మెల్సీ అభ్యరి పివిఎన్ మాధవ్ గ్రాడ్యుయేట్ ఎలక్షన్, వంజరి, గేమ్మిలి పంచాయితీ పరిధిలో గ్రామాలలో బీజేపీ మండల అధ్యక్షులు సలుగు సతీష్ పడాల్ గ్రాడ్యుయేట్ ఓటర్లును కలసి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షులు బుజ్జిరెడ్డి, కిసాన్ మండల మోర్చా అధ్యక్షులు గెమ్మెలి వెంకటరమణ, మండల బీజేవైఎం ఉపాధ్యక్షులు కవడం సోమలింగం, బీజేపీ మండల కార్యదర్శి అంగనాయిని సూర్య ప్రకాష్, బీజేపీ సీనియర్ నాయకులు సలుగు పెద్దిపడాల్ పాల్గొన్నారు.

# 14న నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

పీఎం పాలెం, మార్చి 9 ప్రభాతవార్త



జిల్లా సంయుక్త కలెక్టర్ విశాఖపట్నం వారి అధ్యక్షతన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వరరావు బృందంతో నులిపురుగుల నిర్మూలన దినోత్సవం జిల్లా కాన్ఫరెన్స్, సమన్వయ సమావేశం జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా 14న జరగబోయే నులిపురుగుల నిర్మూలన దినంలో భాగంగా విశాఖపట్నం జిల్లాలో గల 1నుండి 19 సం.ల వయస్సు గల బాల బాలికలకు అంగన్వాడీ, ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలలు, కళాశాల లో చదివే విద్యార్థిని, విద్యార్థులకు, పాఠశాలలకు వెళ్లని వారు, కౌమార బాల బాలికలకు నులిపురుగుల నిర్మూలన నిమిత్తం అల్బెండజోల్ మాత్రలను అన్ని విద్యా సంస్థల్లోను, అంగన్వాడీ కేంద్రాల్లో ఉచితంగా ఇవ్వబడునని తెలిపారు. ఈ సందర్భంగా నులిపురుగుల నివారణ నియమావళి గోడ పత్రికను సంయుక్త కలెక్టర్, డిఎంహెచ్ఓ, ప్రోగ్రాం అధికారులతో ఆవిష్కరించారు. ఈ మాత్రలను ఒక సం.నుంచి రెండు సం.ల వయస్సు గల పిల్లలకు సగం మాత్రను నీటిలో కరిగించి తాగించాలి 2-3సం వయస్సు కల పిల్లలకు పూర్తి మాత్రను మధ్యాహ్నం భోజనం చేసిన అరగంట తర్వాత చప్పరించేటట్టు చూడాలి. రెండో త్రైమాసికంలో ఉన్న గర్భిణులకు అల్బెండజోల్ 400ఎంజి ఇవ్వబడునని, దీనికి జిల్లా యంత్రాం గం అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని ఈ మాత్రను చప్పరించడం వలన ఎటువంటి దుష్పరిణామాలు కలగ వని 14న ఈ మాత్రలు తీసుకోనివారికి ఈ నెల 18న జరిగే మాపప్ రౌండ్ కార్యక్రమంలో తప్పని సరిగా వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాన్ని సంయుక్త కలెక్టర్, విశాఖపట్నం వారి ఆదేశాల మేరకు విద్యాశాఖ, మహిళ, శిశు అభివృద్ధి సంక్షేమ శాఖ, ఇతర శాఖల సహకారంతో నిర్వహించు చున్నారని అర్హులైన వారు అందరూ విధిగా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సంయుక్త కలెక్టర్, విశాఖపట్నం, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి వారు కోరుతున్నారు. ఈ సమావేశానికి డా.రమేష్ కిషోర్, జిల్లా సమన్వయకర్త, డా.ఎస్.జీవనరాణి, డా.సమత, జిల్లా సమన్వయకర్త ఆర్‌బిఎస్‌కె సంబంధిత వైద్యులు, సయ్యద్ బేగం, హెల్త్ ఎడ్యుకేటర్, ఆరోగ్య సిబ్బంది, విద్యాశాఖ సిబ్బంది మహిళా, శిశు అభివృద్ధి సంక్షేమ శాఖ సిబ్బంది హాజరయ్యారు.

# పివిఎన్ మాధవ్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి



జి.మాడుగుల, మార్చి 9 ప్రభాతవార్త

జి.మాడుగుల మండల కేంద్రంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా బీజేపీ బలపరిచిన ఎంఎల్‌సి అభ్యర్థి పివిఎన్ మాధవ్ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని జాతీయ కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ జయప్రకాష్ నారాయణ మండల బీజేపీ కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గిరిజన ప్రధాన కార్యదర్శి కూడా కృష్ణరావు, బీజేపీ మండల అధ్యక్షులు సలుగు సతీష్ పడాల్, జిల్లా ఉపాధ్యక్షులు బుచ్చి రెడ్డీ, ఏపీ మీడియా కన్వీనర్ గంగాధర్, రవి కుమార్ పబ్లిషర్ ఫ్లోర్ లీడర్, (రాష్ట్ర కార్య వర్గ సభ్యులు), లకే బాలయ్య దొరరేగం మత్యలింగం (బిజెవైఎం మండల కార్యదర్శి), కోటరి పార్వతమ్మ (జిల్లా మహిళా కార్యదర్శి), కవడం సోమలింగం (మండల కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు), కవడం ఈశ్వర్‌రావు (మండలం కిసాన్ మోర్చా కార్యదర్శి), కొర్ర రాజేశ్వరి (మహిళా మండల కార్యదర్శి) పాల్గొన్నారు.

# కోడల్ని హతమార్చిన అత్త

## మద్యం సేవించి వచ్చి దాడి -తరచూ గొడవలే కారణం

ముంచంగిపుట్టు, మార్చి 9 ప్రభాతవార్త

మద్యం మత్తులో ఓ అత్త కత్తితో దాడి చేసి కోడల్ని హతమార్చిన సంఘటన మండలంలోని జర్రెల పంచాయితీ సెల్లుంపుట్టు గ్రామంలో చోటుచేసుకుంది. జి.మాడుగుల సీఐ సత్యనారాయణ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మండలంలోని సెల్లుంపుట్టు గ్రామానికి చెందిన భార్యభర్తలు కోడా గోపాల్, బృంద నివసిస్తున్నారు. వీరికి ఎదురింటిలో గోపాల్ తల్లి దుహర్ని ఉంటోంది. ఆమె తరచూ మద్యం, జీలుగ కల్లు తాగి కోడలు బృందతో గొడవ పడుతుండేది. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి 9గంటల సమయంలో అత్త దుహర్ని పూటుగా మద్యం సేవించింది. కోడలు బృంద ఇంటికి కత్తి పట్టుకొని వెళ్లి గొడవపడింది. చేతిలో ఉన్న కత్తితో కోడలు తల, వీపు, చేతి భాగాల్లో బలంగా దాడి చేసింది. దీంతో కోడలు బృందకు రక్తస్రావం కావడంతో స్పృహ కోల్పోయింది. దీంతో భర్త గోపాల్, కుటుంబ సభ్యులు హుటాహుటిన స్థానిక సీహెచ్‌సీకి తీసుకువచ్చారు. బృందను పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్టు నిర్ధారించారు. పోలీసు కేసు నమోదు కాకుండా ఉండేందుకుగాను మేడపై నుంచి పడిపోవడంతో తీవ్రంగా గాయపడిందని వైద్యసిబ్బందికి చెప్పి మృతదేహాన్ని ఆస్పత్రి అంబులెన్సులో ఇంటికి తీసుకువెళ్లిపోయారు. ఈ విషయం తెలుసుకున్న మృతురాలి తమ్ముడు దొంబ్రు గురువారం ఉదయం స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ విషయాన్ని ఎస్ఐ రవీంద్ర, జి.మాడుగుల సీఐ సత్యనారాయణ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే సీఐ సెల్లుంపుట్టు వెళ్లి భర్త గోపాల్, అత్త దుహర్ని, కుటుంబ సభ్యులను విచారించారు. గ్రామస్తుల నుంచి వివరాలు సేకరించారు. స్థానిక సీహెచ్‌సీలో పోస్టుమార్టం అనంతరం బృంద మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ సత్యనారాయణ తెలిపారు.

# 5వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

పీఎం పాలెం, మార్చి 9 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల, కళాశాల (సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్) కొమ్మాది, మధురవాడ నందు 2023-24 విద్యా సం.కు గాను 5వ తరగతి, ఇంటర్‌మీడియట్ మొదటి సం.కి ప్రవేశం కోరు విద్యార్థులు ఈ నెల 24 మార్చి వరకూ ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ టి.నాగమణి తెలిపారు.

# ఎమ్మెల్సీగా వేపాడ చిరంజీవిని గెలిపించుకుందాం...

## గ్రామాల్లో టీడీపీ విస్తృత ప్రచారం





నక్కపల్లి, మార్చి 9 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేపాడ చిరంజీవిరావు గెలుపు ఉత్తరాంధ్రకు ఎంతో అవసరమని దాన్ని దృష్టిలో ఉంచుకుని మొదటి ప్రాధాన్యత ఓటు చిరంజీవిరావుకు వేయాలని కోరుతూ మండలంలోని టీడీపీ శ్రేణులు అయాయా గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. గురువారం మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో పార్టీ నాయకులు పట్టభద్రులను కలుస్తూ చిరంజీవి రావును గెలిపించకుండా మంటూ ప్రచారం సాగిస్తున్నారు. జానకయ్యపేట, రేబాక, డిఎల్ పురం, నక్కపల్లి తదితర గ్రామాల్లో ప్రచారం సాగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కురందాసు నూకరాజు, మీగడ సత్యనారాయణమూర్తి, అల్లాడ తాతారావు, సన్యాసిరావు, అద్దూరి లోవరాజు, పెదిరెడ్డి రమేష్, మీసాల బాబులు, శభాక రమేష్, పొడగట్ల రమణ, వైయిబోయిన రమణలతో పాటు దేవావరంలో మాజీ ఎంపీపీ దేవర సత్యనారాయణలు ప్రచారం నిర్వహించారు.

# ఎమ్మెల్సీగా సీతంరాజు సుధాకర్‌కు మెజార్టీ రావాలి : ఎమ్మెల్యే బాబూరావు





నక్కపల్లి, మార్చి 8 ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గం నుంచి ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం నుంచి వైకాపా అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్‌కు అత్యధిక రీతిలో మెజార్టీ రావాలంటే పట్టభద్రులందరూ ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి గెలిపించాలని శాసనసభ్యులు గొల్లబాబూరావు పిలుపునిచ్చారు. సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరుతూ పెద్ద ఎత్తున మండలంలోని చినదొడ్డిగల్లు, బంగారమ్మపేట, ఉద్దండపురం తదితర ప్రాంతాల్లో గురువారం ప్రచారం నిర్వహించారు. ఆయనతోపాటు సింహాచలం దేవస్థానం బోర్డు ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం, పార్టీ నాయకులు, మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జీ, శీరం నర్సింహమూర్తి, లొడగల చంద్రరావు, సూరకాసుల గోవిందు, గొర్ల బాబూరావు, గోసల రమణ, కొవిరి రమణ, ప్రసాదుల శ్రీను ఉన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ట భద్రత

## -పోలింగు బూత్‌లను పరిశీలించిన సీపీ శ్రీకాంత్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

ఉత్తరాంధ్ర పట్టుభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ట పోలీస్ భద్రతను ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో గురువారం విశాఖ నగర పోలీసు కమిషనర్ సిహెచ్. శ్రీకాంత్, స్పెషల్‌ఏ బ్రాంచ్ ఏడీసీపీ డీ.గంగాధర్ ఇతర అధికారులతో కలిసి నగరంలో ఏయూ ఇంజనీరింగ్ కాలేజీలో పోలింగు బూత్‌లను సందర్శించారు. స్ట్రాంగ్ రూములు, బ్యాలెట్ బాక్సులను పరిశీలించి, ఓటింగ్, కౌంటింగ్ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగేలా పటిష్ఠమైన భద్రతా చర్యలు ఏర్పాటుకు తగిన సూచనలు అందజేశారు.

# నాగాలాండ్‌లో బిజెపి కూటమికి ఎన్సీపి మద్దతు

## పవార్‌పై ఒవైసి తీవ్ర విమర్శలు



**కొహిమా, మార్చి 9:** నాగాలాండ్‌లో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డిపిపి, బిజెపి కూటమి విజ యం సాధించిన విషయం విదితమే. 60 సీట్లు ఉన్న అసెంబ్లీలో 37 సీట్లను కూటమి గెలు చు కుంది. ఈ నేపథ్యంలో ఎన్‌డిపిపి నేత, ముఖ్యమంత్రి నీఫ్యూ రియోకు మద్దతు ఇస్తున్నట్లు కాం గ్రెస్ మిత్రపక్షమైన ఎన్సీపీ ప్రకటించింది. దీనిపై ఎఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసి మండి పడ్డారు. ఎన్సీపీఅధినేత శరద్ పవార్‌ను విమర్శి స్తూ ట్వీట్ చేశారు. 'శరద్' ఒకవేళ 'షాదాబ్' అయ్యుంటే బిజెపికి 'బీటీమ్' అనే వారని ఎద్దేవా చేశారు. ఇదే సమయంలో లౌకికవాదులకు అంటరాని వాళ్లుగా మారిపోయే వారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'నేను బిజెపి ప్రభుత్వానికి ఎన్నడూ మద్దతు ఇవ్వలేదు. ఇకపైనా ఇవ్వబోను. బిజెపికి ఎన్సీపీ మద్దతు ఇవ్వడం ఇది రెండో సారి. ఇదే చివరిది కాకపోవచ్చు కూడా' అని ట్వీట్‌చేశారు. తన సొంత పార్టీ నేత నవాబ్ మాలిక్‌ను జైలులో పెట్టించిన వారికి మద్దతు ఇస్తున్నారని ఒవైసి విమర్శించారు. నాగాలాండ్ రాష్ట్ర ప్రయోజనాల కోసం నీఫ్యూ రియోకు మద్దతు ఇవ్వాలని శరద్ పవార్ నిర్ణయించారని ఎన్సీపీ నార్త ఈస్ట్ ఇన్‌ఛార్జ్ వ్యాఖ్యానించారు. సిఎం రియోకు మద్దతు ఇచ్చే పార్టీలతో కలిసివెళ్లాలని కూడా సూచించారని తెలిపారు. ఈ నేపథ్యంలో అసదుద్దీన్ ఒవైసి విమర్శలు చేశారు.

# పాన్..ఆధార్ 31 వరకల్లా లింక్ చేయాలి

## లేదంటే లావాదేవీలకు ఆటంకం: సెబి

**న్యూఢిల్లీ, మార్చి 9:** పాన్ కార్డును ఆధార్‌తో ఈ నెల 31 వరకెల్లా అనుసం ధానం(లింక్) చేసుకో వాలని, లేదంటే పాన్ కార్డు పని చేయదని స్టాక్ మార్కెట్ నియంత్రణసంస్థ సెబీ ఆదేశించింది. లింక్ చేసినవారికి స్టాక్‌మార్కెట్‌లో లావా దేవీలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉంటుందని సూచిం చింది. గతేడాది మార్చిలో కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు(సిబిడిటి) జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఈ యేడాది మార్చి 31 కల్లా పాన్‌కార్డు ఉన్నవారు ఆధార్‌తో లింక్ చేయకపోతే వారి పాన్‌కార్డు పని చేయదు. ఆదాయం పన్ను చట్టం ప్రకారం వారిపై చర్యలుంటాయి. ఒకవేళ ఎవరైనా ఆధార్‌తో పాన్ కార్డు లింక్ చేయకపోతే వారి పాన్‌కార్డు పని చేయదని, వారిని కెవైసి పూర్తి చేయని వారిగా (నాన్ కెవైసిగా) పరిగణించడంతోపాటు వారి లావాదేవీలపై పరిమితులు విధిస్తామని సెబీ పేర్కొంది. ఈ నెల 31లోగా లింక్ చేయడానికి రూ.1000ఆలస్య రుసుంను చెల్లించాల్సి ఉంటుంది. దీనికి సంబంధించి2021ఆర్థికబిల్లులో కేంద్రప్రభుత్వంకొత్తసెక్షన్ 234హెచ్‌ను ప్రవేశపెట్టింది.

# అమిత్‌షా కాన్వాయ్‌లోకి దూసుకెళ్లిన కారు

## త్రిపురలో జరిగిన ఘటనపై దర్యాప్తు

**అగర్తలా, మార్చి 9:** కేంద్ర హోంమంత్రి అమిత్‌షా త్రిపుర పర్యటనలో భద్రతా వైఫల్యం చోటుచేసుకుంది. ఆయన కాన్వాయ్‌లోకి ఓ కారు వేగంగా దూసుకు రావడం తీవ్ర అలజడి సృష్టించింది. అమిత్ షా అగర్తలా ఎయిర్‌పోర్టుకు వెళ్తున్నపుడు ఈ ఘటన జరిగింది. త్రిపుర ముఖ్యమంత్రి మాణిక్ సాహా ప్రమాణస్వీకార కార్యక్రమానికి అమిత్‌షా బుధవారంహాజరయ్యారు. ఆ కార్య క్రమం ముగించుకొని తిరిగి వెళ్తుండగా భద్రతా వైఫల్యం చోటుచేసుకుంది. గెస్ట్ హౌస్ నుంచి అగర్తలా విమానాశ్రయానికి అమిత్‌షా కాన్వాయ్ వెళ్తుండగా..ఆ మార్గంలో అధికారులు సాధారణ ట్రాఫిక్‌ను నిలిపివేశారు. కాగా, ఓ వ్యక్తి మాత్రం ఆగకుండా తనకారులో ముందుకొచ్చాడు. పోలీసులు ఆ కారును అడ్డుకునేందుకు ప్రయత్నించినప్పటికీ అతడువేగంగా కాన్వాయ్‌లోకి దూసుకురావడం కలకలంరేపింది. అయితే, ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదని తెలుస్తోంది.ఘటనపై పోలీసులు దర్యాప్తు సాగిస్తున్నారు. అయితే, ఇప్పటివరకు ఎవరినీ అరెస్ట్ చేయలేదు. కేంద్ర దర్యాప్తు సంస్థలు కూడా ఈ ఘటనపై దృష్టి సారించాయి. దీనిపై నివేదిక ఇవ్వాలని రాష్ట్ర పోలీసులను ఆదేశించినట్లు తెలు స్తోంది. మాణిక్ సాహా రెండోసారి త్రిపుర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆ కార్యక్రమానికి ప్రధాని మోడీ హాజరయ్యారన్నది గమనార్హం.

# ఒక్కరోజులో కరోనా కేసులు 379, మృతి ఒకరు

## దేశంలో మొత్తం బాధితులు 4,46,89,072

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి 9:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 379 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,89,072కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,55,119 మంది కోలుకోగా 3177 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,776కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,985కి చేరగా, 79,89, 207 మంది వరకు కోలుకు న్నారు. 1,48, 423 మంది ప్రాణాలు కోల్పో యారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,31,193కి చేరింది. అందులో 67,58,153మంది కోలు కున్నారు.71,588మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,74,327కి చేరింది. అందులో 40,33,585 మంది కోలుకున్నారు. 40,311మంది మరణిం చారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,95,089కి చేరింది. అందులో 35,56,854 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# ప్రపంచదేశాల్లో 68.10 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

## 68.08 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, మార్చి 9:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతూ పోతున్నాయి. చిన్న దేశాల్లో అయితే వైరస్ ఆందోళన మరింత ఎక్కువగా ఉంది. గురువారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 68.10కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.08 లక్షలమంది చనిపోయారు. మరో 40,467 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.40 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.02 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.67 కోట్ల మందికి కరోనాసోకి వారిలో 20.20 లక్షలమంది చనిపోయారు. మరో 6474 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.23 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.65 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.48 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 16.14 లక్షల మందిచనిపోయారు. మరో 7468 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.02 కోట్లకుపైగా నమోదుకాగా మరో 30.32 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 21.46 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 15.37 లక్షలమందిచనిపోయారు. మరో 15,554 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.92 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.80 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.51 లక్షలమంది చనిపోయారు. మరో 10,188 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.రికవరీలు 6.63 కోట్లకుపైగా నమోదు కాగా మరో 4,04,176 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగు తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లమంది వైరస్‌తో పోరాడుతుంటే వారిలో 2,58,610 మంది చనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,63,338 మందిపరిస్థితి ఇప్పటికీ ఆందోళనకరంగానే ఉంది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.40 కోట్లమందికి కరోనాసోకివారిలో 26,221 మంది చనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,39,851 మందిపరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు తేలింది.


# ఉక్రెయిన్‌పై 81 క్షిపణులతో రష్యా భారీ దాడి

## పలు నగరాల్లో విద్యుత్ వ్యవస్థల ధ్వంసం

**కీవ్, మార్చి 9:** ఉక్రెయిన్‌పై రష్యా క్షిపణుల వర్షం కురి పించింది. ఒక్కరోజులోనే పలు నగరాలపై 81 క్షిప ణులను ప్రయోగించింది. ఈ దాడుల్లో మొత్తం ఆరుగురు పౌరులు మరణించారు. క్షిపణి దాడుల్ని ఉక్రెయిన్ రక్షణశాఖ ధ్రువీకరించింది. తాము 34 క్షిపణులతోపాటు షాహిద్ డ్రోన్లను కూల్చివేసినట్లు ఉక్రెయిన్ తెలిపింది. రష్యా ల్వీవ్‌పై జరిపిన రాకెట్ దాడిలో ఐదుగురు చనిపోయారు. డెనిప్రోపెట్రోవస్క్‌పై జరిగిన క్షిపణి దాడిలో మరో వ్యక్తి చనిపోయాడు. ఈ క్షిపణి దాడుల సంద ర్భంగా జపోరిజియా అణు విద్యుత్ కేంద్రానికి ఉక్రెయిన్ నుంచి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ కేంద్రానికి విద్యుత్ సరఫరాను ఉక్రెయిన్ అధికారులే నిలిపి వేశారని రష్యా ఆరోపిస్తోంది. జపోరిజియాను గతంలోనే రష్యా ఆక్రమించుకొని ఈ కేంద్రాన్ని రష్యా అధికారులే నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం డీజిల్ ద్వారా ఈ కేంద్రానికి నిరంతర విద్యుత్ సరఫరా జరిగేలా చూస్తున్నామని రష్యా వెల్లడించింది. అణు విద్యుత్ కేంద్రం నడవాలంటే నిరంతర విద్యుత్ సరఫరా అవసరమన్నది గమనార్హం.

**కీవ్‌పైనా క్షిపణులు, 40 శాతం నిలిచిపోయిన విద్యుత్ సరఫరా:** గురువారం ఉదయం కూడా రష్యా దాడులు జరిపింది. క్షిపణులతోపాటు డ్రోన్లతో కీవ్‌లోని పశ్చిమ, దక్షిణ ప్రాంతాలపై రష్యాదాడులు జరిపింది. ఈ దాడుల్లో పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. ప్రజలు షెల్టర్లలోనే ఉండాలని కీవ్ మేయర్ విజ్ఞప్తి చేశారు. కీవ్‌లోని ప్రతి 10 ఇళ్లలో నాలుగు చోట్ల విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. రేవు నగరమైన ఒడెస్సాలోనూ విద్యుత్ వ్యవస్థలపై భారీగా క్షిపణి దాడులు జరిగాయి. దాంతో,చాలాచోట్ల విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఖర్కీవ్ నగరంపైనా రష్యా క్షిపణులు పడ్డాయి. పలుభవనాలు ధ్వంసమయ్యాయి.

ఈ యేడాది జనవరి తర్వాత ఉక్రెయిన్‌పై రష్యా జరిపిన అతిపెద్ద దాడి ఇదే. రష్యా అధ్యక్షుడు పుతిన్ ఈ యుద్ధాన్ని కొన్నేళ్లపాటు సాగదీస్తారని అమెరికాకు చెందిన నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ ఆవ్రియల్ హైనస్ వెల్లడించారు. భారీ దాడులు చేసే సామర్థ్యం రష్యా వద్ద లేదని, అందుకే విరామాలతో కూడిన సుదీర్ఘయుద్ధమే రష్యా ముందున్న ప్రత్యామ్నాయమని ఆమె పేర్కొన్నారు. బఖ్ముత్‌నగరంపై ఆధిక్యం కోసం రష్యా సేనలు పోరాడుతున్నాయి. తాజాగా రష్యా దళాలు ఈ నగరంలోకి కొంతమేర ముందుకు సాగాయి.



# కిరణ్ అబ్బవరం కొత్త చిత్రం ప్రారంభం

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం హీరోగా శివం సెల్యులాయిడ్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం2గా వస్తున్న సరికొత్త లవ్ యాక్షన్ డ్రామా రూపొందనుంది.. ఈచిత్రం ద్వారా విశ్వకరుణ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ఈచిత్రం ప్రారంభోత్సవం రామానాయుడు స్టూడియోస్‌లో ఘనంగా జరిగింది.. హీరోపై చిత్రీకరించిన తొలి సన్నివేశానికి ప్రముఖ దర్శకుడు వివి వినాయక్



క్లాప్ ఇవ్వగా, ప్రముఖ నిర్మాతలు దగ్గుబాటి సురేష్‌బాబు, ఎఎం రత్నం, కెమెరా స్విచ్చాన్ చేశారు. నిర్మాతలు కెఎస్ రామారావు, జెమినికిరణ్, శిరీష్ వల్లభనేని వంశీ, నల్లమలపు బుజ్జి, రామ్ తాళ్లూరి, దామోదర ప్రసాద్, కెకె రాధామోహన్, బెక్కం వేణుగోపాల్, ప్రసన్నకుమార్, తుమ్మలపల్లి రామసత్యనారాయణ తదితరులు అతిథులుగా హాజరైసినిమా విజయం సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈనెలలోనే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.. ఇతర వివరాలను త్వరలో వెల్లడిస్తామని తెలిపారు.

# సాయికుమార్ 'మూడో కన్ను' షూటింగ్ కంప్లీట్....

సెవెన్ స్టార్ క్రియేషన్స్, ఆడియెన్స్ పల్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సునీత రాజేందర్, సెప్లాన్‌బి డైరెక్టర్ కెవి రాజమహి నిర్మిస్తున్న చిత్రం మూడోకన్ను.. అమెరికాలో జరిగిన యదార్ధ సంఘటన ఆధారంగా నిర్మిస్తున్న ఈ అంథాలజీ చిత్రానికి నలుగురు కొత్త దర్శకులయిన సూరత్ రాంబాబు, కె.బ్రహ్మయ్య ఆచార్య, కృష్ణమోహన్, మావిటి సాయి సురేంద్రబాబు వీళ్లని పరిచయం చేస్తున్నారు. నాలుగు కథలు, నలుగురు దర్శకులు, ఈ కథలో ప్రధానపాత్ర పోషించిన సాయికుమార్ మాట్లాడారు. కొత్త కథతో వస్తున్న కొత్తవాళ్లను ఎంకరేజ్ చేయటానికి ఈసినిమా చేస్తున్నానని అన్నారు. ఈసినిమా చేయటం నాకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఈచిత్రంలో మరో





ప్రధానపాత్రలో నటిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ, కథ అత్యంత ఉత్కంఠ భరితంగా ఉంటుందని అన్నారు. అలాగే తెలుగు ఫిలిం దర్శకుల సంఘం అధ్యక్షుడు కాశీ విశ్వనాథ్ మాట్లాడుతూ, తొలిసారి తెలుగు ఫిలిం చరిత్రలో మా యూనియన్‌లో మెంబర్‌షిప్ ఉన్న నలుగురు కొత్త దర్శకులను పరిచయం చేస్తున్న మా మెంబర్ కెవి రాజమహికి ధన్యవాదాలు అన్నారు. ఈచిత్రం లో తాను కూడ భాగమైనందుకు ఆనందంగా ఉందన్నారు. చిత్ర నిర్మాతల్లో ఒకరైన కెవి రాజ మహి, సునీత రాజేందర్‌లు మాట్లాడారు. డిఫరెంట్ కాన్సెప్ట్‌తో వస్తున్న ఈచిత్రాన్ని ఆదరించాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈచిత్రం ఏప్రిల్‌లో రిలీజ్ చేయటానికి సన్నాహాలు చేస్తున్నా మన్నారు.

# 'శబ్దం'లో లైలా లుక్

డాషింగ్ హీరో ఆది పినిశెట్టి మరో ఎక్సయిటింగ్ ప్రాజెక్టుతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు.. వైశాలి సూపర్‌హిట్ తర్వాత దర్శకుడు అరివళగన్‌తో కలిసి ఆది పినిశెట్టి చేస్తున్న చిత్రం శబ్దం.. 7జి ఫిల్మ్స్ శివ, అల్ఫా ఫ్రేమ్స్ కలిసి ఈచిత్రాన్ని నిర్మించనుండగా, ఎస్ భానుప్రియ శివ సహనిర్మాత.. ద్విభాషా చిత్రంగా తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో రూపొందుతున్న ఈచిత్రంలో కథానాయికగా లక్ష్మిమీనన్ నటిస్తోంది.. తాజాగా ఈచిత్రంలో సీనియర్ హీరోయిన్ లైలా కీలకపాత్రలో నటిస్తున్నారని మేకర్స్ తెలిపారు. ఇందులో మునుపెన్నడూ చూడని పాత్రలో లైలా కన్పించనున్నారు.. ఈచిత్రం కోసం ప్రముఖ నటీనటులు, ప్రతిభావంతమైన సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్నారు.



# వరుణ్ సందేశ్ 'చిత్రం చూడర'

వరుణ్ సందేశ్ హీరోగా ధనరాజ్, కాశీ విశ్వనాథ్ ప్రధానపాత్రల్లో ఆర్ఎస్ హర్షవర్ధన్ దర్శకత్వంలో రూ పొందుతున్నసినిమా టైటిల్, ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. బిఎం సినిమాస్ బ్యానర్‌పై శేషు మారంరెడ్డి, బోయపాటి భాగ్యలక్ష్మి నిర్మిస్తు న్నారు.. ఈసినిమాకు చిత్రం



చూడర అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో వరుణ్‌సందేశ్, ధనరాజ్, కాశీ విశ్వనాథ్ ఏదోతప్పు చేసి పట్టుబడిన నిందితులుగా పోలీసు స్టేషన్‌లో కూర్చోవటం క్యూరియా సిటీని పెంచుతోంది.. అల్లరి రవిబాబు, తని కెళ్ళ భరణి, రాజా రవీంద్ర, శివాజీరాజా, శీతల్ భట్, మీనాకుమారి అన్నపూర్ణమ్మ కీలకపాత్రల్లో నటిస్తున్నారు.. ధన తుమ్మల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు..రాధన్ సంగీతం అందిస్తున్నారు.



న్యూ ఫోటోలుక్
కాజల్ అగర్వాల్

# వసంత్ రవి హీరోగా 'అశ్విన్స్'



శ్రీ వెంకటేశ్వర సినీ చిత్రం బ్యానర్‌పై వెర్సటైల్ యాక్టర్ వసంత్ రవి హీరోగా రూపొందుతున్న సైకలాజికల్ హారర్ థ్రిల్లర్ అశ్విన్స్... తరమణి, రాకీ వంటి చిత్రాల్లో అద్భుతంగా నటించి వర్సటైల్ యాక్టర్‌గా మెప్పించిన వసంత్ రవి తాజా చిత్రమిది.. శ్రీవెంకటేశ్వర సినీ చిత్రం అధినేత , సీనియర్ ప్రొడ్యూసర్ బివిఎస్ఎన్ ప్రసాద్, వి.బాపినీడు సమర్పణలో అశ్విన్స్ చిత్రాన్ని నిర్మిస్తు న్నారు.. ప్రవీణ్ డేనియల్ ఈచిత్రానికి సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సైకలాజికల్ హారర్ థ్రిల్లర్ జోనర్‌లో రూపొందుతోంది.. విదేశాల్లో ఉన్న మన ఇండియన్ డైరెక్టర్ తరుణ్ తేజ్ తెరకెక్కించారు. స్క్రీన్‌ప్లే రైటర్, ఫిల్మ్‌మేకర్‌గా తరుణ్ తేజ యూరప్‌లోని పలు యూరప్ ఇంటర్నే షనల్ ఫిల్మ్ ఫెస్టివల్స్, ఇండిపెండెంట్ ఫిల్మ్ కమ్యూనిటీల్లో తన షార్ట్‌ఫిలింస్ ద్వారా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు సంపాదించుకున్నారు.. గురువారం అశ్విన్స్ మూవీ ఫస్ట్‌లుక్‌ను బ్లాక్‌బస్టర్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచంద్రన్ విడుదల చేశారు. ప్రేక్షకుల, విమర్శకుల ప్రశంసలు పొందిన 20 నిముషాల పైలట్ ఫిల్మ్ ఆధారంగా అశ్విన్స్‌ను రూపొందించారు దర్శకుడు తరుణ్ తేజ, ఇదొక సైకలాజికల్ థ్రిల్లర్‌గా తెలిపారు. చీకటి ప్రపంచం నుంచి మానవులకు చెడును చేసే 1500 ఏళ్ల నాటి శాపం.. దీని కారణంగా అమాయకులైన కొంతమంది యూ ట్యూబర్స్ బలైపోతుంటారు. వసంత్ తోపాటు విమలారామన్, మురళీధరన్, సారస్ మీనన్, ఉదయదీప్ (జాతీయ అవార్డు గ్రహీత), సిమ్రాన్ పరీక్ నటిస్తున్నారు. విజయ్ సిద్ధార్ధ్ సంగీతం అందిస్తున్నారు.

# 'అగ్నినక్షత్రం' తెలుసా..తెలుసా.. పాట

మంచు మోహన్‌బాబు, మంచు లక్ష్మీప్రసన్న కలిసి నటించిన తొలి చిత్రం 'అగ్నినక్షత్రం'.. వంశీకృష్ణ మళ్ల దర్శకత్వం వహించారు.. లక్ష్మీప్రసన్న పిక్చర్స్, మంచు ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై మంచు మోహన్‌బాబు, మంచులక్ష్మి నిర్మిస్తున్నారు. ఈచిత్రంలోని తెలుసా తెలుసా.. పాటను ఉమెన్స్‌డే సందర్భంగా హీరోయిన్ సమంత తన సోషల్‌మీడియా ద్వారా



విడుదల చేశ్వారు. ఈపాటకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది.. ఈపాటలో లక్ష్మీప్రసన్నతోపాటు ఆమె తనయ విద్యా నిర్వాణ మంచు కూడ కనువిందు చేయటం విశేషం.. త్వరలో ఈచిత్రం విడుదల తేదీని ప్రకటించనున్నారు. ప్రముఖ మలయాళ నటుడు సిద్ధిక్, యువ హీరో విశ్వంత్,చైత్ర శుక్లతోపాటు భారీ తారాగణంతో ఈసినిమా తెరకెక్కుతోంది.. వంశీ కృష్ణ మళ్ల దర్శకత్వంలో రూపొందుతున్న ఈచిత్రానికి అచ్చు రాజమణి సంగీతం అందిస్తున్నారు. గోకుల్ భారతి సినిమాటోగ్రఫీ అందించారు. మధురెడ్డి ఎడిటర్‌గా పనిచేస్తున్నారు.

# బాలకృష్ణ మూవీ షూటింగ్‌లో జాయిన్

గాడ్ ఆఫ్ మాసెస్ నటసింహ నందమూరి బాలకృష్ణ, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్‌రావిపూడి క్రేజీ ప్రాజెక్టు ఎన్‌బికె 108... షైన్‌స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, హరీష్ పెద్ది ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. వరుస హిట్‌లతో దూసుకుపోతున్న నటి శ్రీలీల ఈసినిమాలో చాలాకీలకపాత్రలో నటిస్తున్నారు.. గురువారం హైదరాబాద్‌లో జరుగుతున్న ఈసినిమా షూటింగ్‌లో శ్రీలీల జాయిన్ అయ్యారు. ఈసందర్భంగా శ్రీలీల, బాలకృష్ణ చేయి పట్టుకున్నట్టుగా ఉన్న బ్యూటిఫుల్ స్టిల్‌ను విడుదల చేశారు. ఈ షెడ్యూల్‌లో ప్రధాన తారాగణంపై కొన్ని ముఖ్యమైన



సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు.. బాలకృష్ణను మునుపెన్నడూ చూడని పాత్రలో మనకు కన్పించనున్నారు. ఈసినిమాలో డిఫరెంట్ లుక్‌లో కన్పించనున్నారు. బాలకృష్ణ మార్క్ యాక్షన్, మాస్ ఎలిమెంట్స్, అనిల్ రావిపూడి మార్క్ ఎలిమెంట్స్ ఉండబోతున్నాయి.. ఈ మూవీలో ప్రముఖ నటీనటులు, సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు. బాలకృష్ణ గత రెండు సినిమాలకు సంగీతం అందించిన థమన్ ఈచిత్రానికి కూడ సంగీతం అందిస్తున్నారు.

# విశ్వక్‌సేన్ 'దాస్ కా ధమ్కీ' 22న రిలీజ్

డైనమిక్ హీరో విశ్వక్‌సేన్ తొలి పాన్‌ఇండియా చిత్రం దాస్ కా ధమ్కీ... విడుదలకు సిద్ధమవుతోంది. ఈచిత్రం మార్చి 22న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేస్తున్నట్టు మేకర్స్ అధికారికంగా తెలిపారు. సినిమాలో విశ్వక్ పాత్రలోని రెండు షేడ్స్‌ను చూపించే అనౌన్స్‌మెంట్ పోస్టర్ ఆసక్తికరంగా ఉంది.. పోస్టర్‌లో క్లాస్‌తోపాటు మాస్ అవతార్‌లో కన్పించారు.. అత్యంత



భారీ బడ్జెట్‌తో ఉన్నత ప్రమాణ విలువలతో రూపొందిన ఈచిత్రానికి విశ్వక్‌సేన్ హీరో.. దర్శకుడు, నిర్మాత... ఈచిత్రంలో ఆయనకు జోడీగా నివేదా పేతురాజ్ నటిస్తోంది.. మేకర్స్ ఇప్పటి వరకు విడుదల చేసిన మూడు పాటలు చార్ట్‌బస్టర్స్‌గా నిలిచాయి.. లియోన్ జేమ్స్ సంగీతం అందించారు.. వన్మయే క్రియేషన్స్, విశ్వక్‌సేన్ సినిమాస్ బ్యానర్లపై కరాటే రాజు నిర్మిస్తున్న ఈచిత్రానికి ప్రసన్నకుమార్ బెజవాడ డైలాగులు రాశారు.తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల

# 'లవ్ యూ రామ్' సాంగ్ రిలీజ్

క్లాసిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లతో ఆకట్టుకున్న దర్శకుడు కె.దశరథ్ అందిస్తున్న కథతో తెరకెక్కుతున్న చిత్రం లవ్ యూ రామ్.. ఈచిత్రానికి డివై చౌదరి దర్శకత్వం వహిస్తున్నారు. డివై చౌదరి, కె.దశరథ్ కలిసి మన ఎంటర్‌టైన్‌మెంట్స్, శ్రీ చక్ర ఫిలింస్ బ్యానర్లపై ఈచిత్రాన్ని



నిర్మిస్తున్నారు. రోహిత్ బెహల్, అపర్ణ జనార్ధనన్ జంటగా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పస్ట్‌లుక్, టీజర్, వీడియోకు మంచి స్పందన వచ్చింది.. తాజాగా ఈచిత్రం నుంచి ఉండాలని ఉంది నీతో.. అనే పాటను విడుదల చేశారు. కె.వేద ఈ పాటను లవ్లీగా కంపోజ్ చేశారు.. కథానాయిక మనసులోని భావాలను అందంగా ఆవిష్కరించింది.. రోహిత్, అపర్ణల కెమిస్ట్రీ ఆకట్టుకుంది.. సుధాకర్ బొర్రా, డి.నాగేశ్వరరావు సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు..



## ముగిసిన డోలోత్సవాలు

గార, మార్చి 8 ప్రభాతవార్త

శ్రీకూర్మంలోని శ్రీకూర్మనాధుని డోలోత్సవాలు బుధవారంతో ముగిసాయి. స్వామివారి ఉత్సవమూర్తులను ఊరేగింపుగా తీసుకుని డోల మండపం వద్ద ఊయలసేవలు జరిగాయి. ఆలయ ప్రధానార్చకులు సిహెచ్.సీతారామ నృసింహాచార్యులు ప్రత్యేక పూజలుచేశారు. ఆలయ ఇఒ జి.గురునాధరావు ఏర్పాట్లు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. గార ఎస్సై పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

## పశువులకు టీకాలు

గార, మార్చి 8 ప్రభాతవార్త



అంపోలు పశువైద్యశాలలో పశువులకు వచ్చే గాలికుంటు వ్యాధికి సంబంధించి టీకాలు బుధవారం వేశారు. సుమారు 150 పశువులకు ఈ టీకాలు వేసినట్లు డాక్టర్ జి.సుభాష్‌చంద్రబోస్ తెలిపారు.

## సీతంరాజు సుధాకర్‌ను గెలిపించండి

వీరఘట్టం, మార్చి 8 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి బహుమతిగా ఇవ్వాలంటూ బుధవారం ఎమె ్మల్యే విశ్వాసరాయి కళావతి, ఎమ్మెల్యేపాలవలస విక్రాంత్‌లు పిలుపునిచ్చారు. ఈ మేరకు వారు పట్టభద్రుల నివాసాలకు వెళ్లి ఓటు వేయాలని కోరారు. ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధి కోసం జగన్ ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని, ఇందులో భాగంగా విశాఖపట్నాన్ని పరిపాలనా రాజధానిగా మార్చబోతున్నారని అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి దేశ, విదేశాల నుంచి పెద్దఎత్తున దిగ్గజ పారిశ్రామికవేత్తలు విశాఖపట్నంలో నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌కు తరలి వచ్చారని వారు గుర్తు చేశారు. వెనుకబడిన కులాలు, దళితులు, మైనార్టీలు ఇలా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తున్నారని వారు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దమలపాటి వెంకటరమణనాయుడు, పిఎసిఎస్ అధ్యక్షులు కర్రి గోవిందరావు, రైతు సంఘ అధ్యక్షులు కర్రి లీలాప్రసాదరావు, వైకాపా సీనియర్ నాయకులు పాలవలస దవళేశ్వరరావు, చిదిమి సర్పంచ్ దమలపాటి ఉమామహేశ్వరరావు, పట్టణశాఖ అధ్యక్షులు దిబ్బ లలితకుమారి, భోగి లతామాణిక్య చంద్రశేఖరరావు, పోరెడ్డి వెంకటనాయుడు, పిన్నింటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సీతంరాజు సుధాకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపిద్దాం

ఆమదాలవలస, మార్చి 8 ప్రభాతవార్త



వైసీపీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ గెలుపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని నియోజకవర్గ వైకాపా సీనియర్ నాయకులు కోట గోవిందరావు అన్నారు. బుధవారం సరుబుజ్జిలి మండలంలో కూనజమ్మనపేట, విజయరాంపురం, బప్పడం, గోనెపాడు, పెద్దసవళాపురం, సిందువాడ, షలంత్రి పంచాయతీలలో పట్టభద్రులను కలిసి సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రతి పట్టభద్రుని ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోట గోవిందరావు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర గొంతు బలంగా వినిపించాలన్న ఈ ప్రాంతం సమస్యలపై మండలంలో చర్చ జరగాలన్నా సుధాకర్ లాంటి వ్యక్తులు అవసరమన్నారు. చరిత్రలో ఎన్నడు జరగని విధంగా ఎపిలో చక్కని పాలన ముఖ్యమంత్రి జగన్ అందిస్తున్నారని అన్నారు. ప్రజల్లో వైఎస్ జగన్ ప్రభుత్వంపై ఉన్న సానుకూల ధోరణికి ఓట్ల రూపంలో తెలియపర్చాలని ఓటర్లకు సూచించారు. ఆయన వెంట కోట జస్వంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపిద్దాం

మెళియాపుట్టి, మార్చి 8 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా వైఎస్సార్ సీపీ బలపర్చిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మద్దతుగా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించమని సుందరాడ గ్రామపంచాయతీ పరిధిలో ఎమ్మె ల్సీ గ్రాడ్యుయేట్ ఓటర్స్‌ను కలిసి వైస్ ఎంపీపీ సవర ఆదినాయుడు, సర్పంచ్ మామిడి ధర్మారావు, మాజీ సర్పంచ్‌మండల వైఎస్సార్ సీపీ ప్రధాన కార్యదర్శి పడాల శ్రీను ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు జనపరెడ్డి కన్నబాబు, పెద్దింటి చంద్రరావు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనపాన రాజశేఖర్‌రెడ్డి, సచివాలయం కన్వీనర్ శంకర్ బోరాడో, ఉపాధ్యాయులు ప్రకాష్ జెన్నా మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



## వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలి

మందస, మార్చి 8 ప్రభాతవార్త

76 ఏళ్ల స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఒకేసారి ఒక లక్ష యాభైవేలు ప్రభుత్వ సచివాలయం ఉద్యోగాలు నోటిఫికేషన్ తీసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యకి పరిష్కారం చూపించినందుకు, నిరుద్యోగ భృతి అంటూ మోసం చేసిన టీడీపీకి తలదన్నేలా రెండు లక్షల యాభై వేల మందికి వాలంటీర్ ఉద్యోగం ఇచ్చి ప్రజాసేవ చేసే అవకాశం కల్పించినందుకు, పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగం చేస్తున్న హోంగార్డు జీతాలు పెంచినందుకు, ఆశా కార్యకర్తల జీతాలు 3వేలు నుంచి 10వేలు జీతం పెంచినందుకు, ఆర్టీసీ ఉగ్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా పర్మినెంట్ చేసినందుకు, మూడు నెలలు ముందు 6వేల పోలీస్‌కానిస్టేబుల్ ఉద్యోగాలు తీసినందుకు, ప్రభుత్వ ఆసుపత్రిలలో 40వేలు ప్రభుత్వ ఉద్యోగాలు తీసినందుకు, వివిధ డిపార్ట్‌మెంట్‌లలో కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేసినందుకు, ఇప్పుడు మళ్లీ 13వేల మంది సచివాలయం ప్రభుత్వ ఉద్యోగాలు నోటిఫికేషన్ వేసిన సిఎం జగన్మోహన్‌రెడ్డికి వీరందరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు ద్వారా వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించి తద్వారా రుణం తీర్చుకోవడానికి సిద్ధంగా ఉన్నారని గర్వంగా ఉంది. ఈకార్యక్రమంలో బత్తిని లక్ష్మణ్, జుత్తు పాపారావు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

రేగిడి, మార్చి 8 ప్రభావార్త



మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని స్థానిక ఎస్సై ఈ.శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు ఆయన రాజాం నియోజకవర్గం రేగిడి మండలం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆ స్టేషన్‌లో పని చేస్తున్న నలుగురు మహిళా ఉద్యోగినులకు మహిళా దినోత్సవం సందర్భంగా దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మంచి పేరు ప్రఖ్యాతలు పొందాలని విధిగా ఉద్యోగం చేసి కీర్తి ప్రతిష్టలు పొందాలని ఆకాంక్షించారు. తమ వృత్తికి న్యాయం చేసినప్పుడే దానంతట అదే ప్రఖ్యాతలు, కీర్తిప్రతిష్టలు ప్రజల్లో వస్తాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రేగిడి పోలీస్‌స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

## మగపిల్లలతో పాటు ఆడపిల్లలందరినీ చదివించాలి

ఆమదాలవలస, మార్చి 8 ప్రభాతవార్త



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎపిఎం పైడి కూర్మారావు ఆధ్వర్యంలో మహిళలతో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల మహిళా సమాఖ్యలో తమ్మినేని ధనలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎపిఎం మాట్లాడుతూ మహిళలు అంతా మగ పిల్లలతో పాటు ఆడపిల్లలందరినీ చక్కగా చదివించాలని, కుటుంబంలో, సమాజంలో మహిళలు మానసికంగా, సామాజికంగా, ఆర్థికంగా, సాంస్కృతికంగా, రాజకీయంగా చైతన్యవంతులై గ్రామాల అభివృద్ధికి దోహదపడాలని సూచించారు. మండలస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన గ్రామస్థాయి మహిళా ప్రతినిధులు, సిబ్బందిని సన్మానించారు. మండలస్థాయి ముగ్గుల పోటీ, వంటల పోటీ, పాటల పోటీ, మ్యూజికల్ చైర్స్ తదితర విజేతలందరికీ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామ సంఘాల వివోఎ, క్లస్టర్ కోఆర్డినేటర్లు, అకౌంటెంట్ కళ్యాణి, డేటా ఎంట్రీ ఆపరేటర్ జగదీష్, తదితర మహిళా సంఘ ప్రతినిధులంతా పాల్గొన్నారు.

## సరికొత్త ఉషస్సుకు నాంది పలకాలి

ఆమదాలవలస, మార్చి 8 ప్రభాతవార్త

మహిళా సాధికారతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న తోడ్పాటును సద్వినియోగం చేసుకుని సరికొత్త ఉషస్సుకు మహిళలు నాంది పలకాలని కమిషనర్ కె.రవిసుందరనాయుడు (ప్ర.ఇ.ఛా) పిలుపునిచ్చారు. మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం మున్సిపల్ కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళా సాధికారతలో భాగంగా సంక్షేమ పథకాలు అమలులో మహిళలకే అగ్రతాంబూలం కల్పిస్తున్న విషయం గమనించాలని సూచించారు. ఈ దిశగా రాష్ట్రంలో దిశ చట్టం చేసి మహిళా భద్రతకు కల్పిస్తున్న ప్రాధాన్యం దేశానికే తలమానికమన్నారు. కార్యక్రమంలో భాగంగా కేక్ కట్ చేసి వేడుకను ప్రారంభించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఏవి శ్రీనివాస్, తదితర మెప్మా, మున్సిపల్ సిబ్బంది ఆర్పీలు పాల్గొన్నారు.

## అందుబాటులోకి ఎకో డాట్ ఫిఫ్త్ జెన్

సరుబుజ్జిలి, మార్చి 8 ప్రభాతవార్త

భారతదేశంలో అలెక్సా ఐదవ వార్షికోత్సవం పురస్కరించుకుని అమెజాన్ తమ పూర్తి సరికొత్త ఎకో డాట్ ఫిఫ్త్‌జెన్‌ను మెరుగైన ఆడియో, అల్ట్రా సౌండ్ మోషన్ డిటెక్షన్, ఉష్ణోగ్రత సెన్సార్, ట్యాప్ గెస్చర్ కంట్రోల్‌తో విడుదల చేసింది. అత్యుత్తమ సౌండింగ్ ఎకో డాట్ ఫిఫ్త్ జెన్ నిలుస్తుందని అమెజాన్ డివైసెస్ డైరెక్టర్ పరాగ్ గుప్తా చెప్పారు. ఇది స్పష్టమైన ఓకల్స్ అందించడంతో పాటుగా గతం కంటే రెట్టింపు బాస్‌ను అందిస్తుందని, అంతర్గతంగా నిర్మించిన అల్ట్రా సౌండ్ మోషన్ డిటెక్షన్ టెంపరేచర్ సెన్సార్‌తో ఇది వినియోగదారులు తమకు ఉపయుక్తమైన స్మార్ట్ హోమ్ రొటీన్స్‌ను అనుకూలంగా ఎలక్ట్రానిక్స్‌ను స్వయంచాలకంగా గదిలోని దీపాలను గదిలో ప్రవేశించినంతనే స్విచ్ ఆన్ చేయడం మరియు గది వేడిగా ఉంటే ఏసీలను స్విచ్ ఆన్ చేయడం వంటివి చేయవచ్చున్నారు. అమెజాన్‌పై అత్యుత్తమంగా విక్రయం చబడుతున్న స్మార్ట్ స్పీకర్ ఎకోడాట్ వినియోగదారులు కేవలం తమ గొంతు వినియోగించి, అలెక్సాను ఇంగ్లీష్, హిందీ, సంగీతం వినిపించడం, జోక్స్ వినిపించడం, గేమ్స్ ప్లే చేయడం, స్మార్ట్ హోమ్ ఉపకరణాలను నియంత్రించడం, టైమర్లను సెట్ చేయడం, లిస్ట్‌కు ఐటమ్స్ జోడించడం, రిమైండర్లను సృష్టించడం, బిల్లు చెల్లింపులు చేయడం వంటివెన్నో చేయవచ్చునని చెప్పారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న పిఏసిఎస్ అధ్యక్షులు 'చింతాడ'

కొత్తూరు, మార్చి 8 ప్రభాతవార్త



కొత్తూరు మండలంలోని నేరడి సచివాలయం పరిధిలో గల జోగిపాడు, ఉప్పరపేట, నేరడి, మురళిపేట తదితర గ్రామాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కొత్తూరు ప్రాథమిక సహకార సంఘం (పిఏసిఎస్) అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ ముమ్మరంగా ప్రచారం చేపట్టారు. ఈ మేరకు చింతాడ పలువురు గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కొత్తూరు మండల వైసీపీ కార్యదర్శి మఠం పూర్ణ, మెట్టూరు 2 సర్పంచ్ యర్లంకి ధర్మారావు, నేరడి సర్పంచ్ నక్క వెంకటరావు, డిజిటల్ మీడియా కోఆర్డినేటర్ గేదెల చినబాబు, మండల సోషల్ మీడియా కన్వీనర్, వైసీపీ మండల నాయకులు మంగి నరసింహరెడ్డి, గ్రామ వాలంటీర్ మురపాక రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం బోల్తా... యువకుడు మృతి

సంతబొమ్మాళి, మార్చి 8 ప్రభాతవార్త





సంతబొమ్మాళి మండలం హనుమంతునాయుడుపేట గ్రామ సమీపంలో బుధవారం ద్విచక్ర వాహనం అదుపుతప్పి జరిగిన రోడ్డు ప్రమాదంలో బొంగు రాజా (38) అనే యువకుడు మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే నౌపడకి చెందిన బొంగు రాజా (38) నౌపడా నుంచి కోటపాడు గ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ద్విచక్ర వాహనం అదుపు తప్పి పొలాల్లోకి దూసుకుపోయి బోల్తా పడింది. ఎదురుగా వస్తున్న గుర్తు తెలియని వాహనాన్ని తప్పించబోయి ద్విచక్ర వాహనం అదుపు తప్పడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలిసింది. మృతుడు రాజా జమ్ము కాశ్మీర్‌లో ఒక ప్రైవేటు కంపెనీలో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. తిరిగి విధుల్లో చేరడానికి వెళ్తున్నట్లు బంధువులకు చెప్పే క్రమంలో ఈ ప్రమాదం జరిగింది. మృతుడికి భార్య దివ్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. సమాచారం అందిన వెంటనే నౌపడ ఎస్సై మెట్ట చంద్రరావుసంఘటనా స్థలాన్ని పరిశీలించి పోస్టుమార్టం కోసం టెక్కలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నౌపడ ఎస్సై బి.లావణ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదంలో రాజా మృతి చెందగా కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగారు. గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

## నవజీవన్ ఆశ్రమంలో హోలీ, అంతర్జాతీయ మహిళా దినోత్సవం

పాతపట్నం, మార్చి 8 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యంలో మండలంలోని నవజీవన్ పేద విద్యార్థుల ఆశ్రమం నందు హోలీ మరియు అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదాలు తెలియని పెదాలకు అమృత వాక్యం అమ్మా మనల్ని కంటిపాపలా కాపాడే ఆ స్త్రీమూర్తికి శిరస్సు వంచి నమస్కరిస్తూ యాత్ర నార్యస్తు పుజ్యంతే రమంతే తత్ర దేవతా! అనేనానుడి ప్రతీ మగవాని విజయవం వెనుక ఒక స్త్రీ ఉంటుందని అన్నారు. మహిళా దినోత్సవాన్ని విద్యార్థినులతో కలిసి జరుపుకున్నారు. అనంతరం విద్యార్థులతో సరదాగా హోలీ రంగులు వేసుకుని ఆనందోత్సవంగా జరుపుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, నీలమ్మదుర్గ ఆలయ కమిటీ చైర్మన్ నూలు ఈశ్వరరావు, వైసీపీ మండల కార్యదర్శి గోకవలస రాము, కాపు యువజన నేత టంకాల సుధాకర్, కర్రి లక్ష్మీనారాయణ, వైసీపీ సీనియర్ మహిళా నాయకురాలు జానకమ్మ, కాగువాడ సర్పంచ్ జక్కర ఉమా, నవజీవన ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా హోలీ పండుగ

కంచిలి, మార్చి 8 ప్రభాతవార్త

హోలీ పండుగను కంచిలి మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. చిన్నా పెద్ద తేడా లేకుండా అందరూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ కేరింతలతో భాజా భజంత్రీలతో నృత్యాలుచేస్తూ పండగ జరుపుకున్నారు. చాలా చోట్ల మిఠాయిలు పంచి పెట్టారు.

## ఇంటింటా తెదేపా నాయకులు ప్రచారం

కంచిలి, మార్చి 8 ప్రభాతవార్త

కంచిలి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం ఇంటింటా ప్రచారం చేపట్టారు. తెలుగు యువత మండల అధ్యక్షులు దువ్వు కామేష్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ మురళీమోహన్ పట్నాయక్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు బొడ్డ హరిబాబు, వూనా రవికుమార్‌లు తెలుగుదేశం బలపర్చిన చిరంజీవిని గెలిపించాలని కోరారు.

## ప్రకృతి వ్యవసాయం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చు

పాతపట్నం, మార్చి 8 ప్రభాతవార్త



ప్రకృతి వ్యవసాయ విధానం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చునని ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ దుర్గాప్రసాద్ అన్నారు. రైతుకు ప్రకృతి వ్యవసాయమే శరణ్యం అను అంశంపై రైతులతో పొలంబడి నిర్వహించి రైతులకు వివరించారు. డోల జగన్ అనే రైతు పొలంలో కొంత మంది రైతులకు ప్రకృతి వ్యవసాయ విధానంపై శిక్షణ ఇస్తూ ఒకే పొలంలో 25 నుంచి 30 రకాల విత్తనాలు వేయించి వాటి యొక్క ఉపయోగాలు గూర్చి రైతులకు తెలియజేశారు. అదే విధంగా తొలకరి వర్షాల ముందు ప్రతిరైతు విత్తన బంతులను పొలాల్లో అమర్చుకోవాలని, తద్వారా పొలంలో చల్లిన విత్తనాలను పక్షులు గాని చీమలు గాని నాశనం చేయకుండా వాతావరణానికి అనుకూలంగా రక్షణగా ఉంటాయని అనువైన సమయంలో విత్తనాలు మొలకెత్తుతాయని రైతులకు వివరించారు. అందులో భాగంగా 50 మంది రైతులకు బీజామృతం తయారు చేయు విధానాన్ని తెలిపారు. వీటి ద్వారా విత్తన శుద్ధి జరుగుతుందని, తద్వారా మొక్కలకు చీడ పురుగుల బెడద తప్పుతుదందని అన్నారు. ప్రతి ఒక రైతు వేసవిలో పిఎండిఎస్ వేసుకుని రెండు ఇంచీల మందంలో పంట వ్యర్థాలను మల్చింగ్ చేసుకోవడం ద్వారా భూమిపై తేమ యధావిధంగా ఉంటుందని సూక్ష్మజీవుల బారి నుంచి పంటను కాపాడుకోవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ రైతులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా సీతంరాజును గెలిపించండి

బూర్జ, మార్చి 8 ప్రభాతవార్త



బూర్జ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మండల పార్టీ అధ్యక్షులు ఖండాపు గోవిందరావు పట్టభద్రులను కోరారు. బుధవారం గుత్తావల్లి, లాబామ్ గ్రామాల్లో ఆయనతో పాటు వైఎస్సార్ నాయకులు ప్రచారం చేశారు. ఆయనతో పాటు జెడ్పీటిసి బెజ్జిపురపు రామారావు, వైస్ ఎంపీపీ బుడుమూరు సూర్యారావు, కర్ణం కృష్ణమనాయుడు, మండల యువజన అధ్యక్షులు మామిడి శ్రీనివాసరావు, స్థానిక ఎంపీటీసీ అభ్యర్థి బొడ్డేపల్లి రమణమ్మ, సచివాలయం కన్వీనర్ గుమ్మడి రాంబాబు, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు సూరపు ఉదయ్‌కుమార్, డైరెక్టర్ వావిలపల్లి గోవిందరావు, ప్రత్యేక ఆహ్వానితులు బొడ్డేపల్లి నాగరాజు, స్థానిక సర్పంచ్ అభ్యర్థి బొడ్డేపల్లి నారాయణమూర్తి, లాభం సర్పంచ్ అభ్యర్థి బెజ్జిపురం అప్పలనాయుడు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, అభిమానులు నియోజకవర్గం సోషల్ మీడియా ఇన్‌చార్జ్ మామిడి కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.5లక్షల 50వేలు అందజేత

కోటబొమ్మాళి, మార్చి 8 ప్రభాతవార్త



ఇటీవల భవన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మండలంలో ఊడికలపాడు గ్రామానికి చెందిన నేతింటి సూర్యనారాయణ వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి 5లక్షల 50వేల రూపాయల చెక్కును ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ సూర్యనారాయణ సోదరుడు, వైఎస్సార్ సీపీ నాయకుడు నేతింటి అప్పలస్వామికి బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, మండల ఉపాధ్యక్షుడు బోయిన నాగేశ్వరరావు, దుక్క రోజా రామకృష్ణారెడ్డి, సర్పంచ్ కాళ్ల సంజీవరావు, ఎస్.జనార్ధనరావు తదితరులు ఉన్నారు.

## టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలి

కోటబొమ్మాళి, మార్చి 8 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావును పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మండలంలోని కురుడు గ్రామానికి చెందిన సీనియర్ టీడీపీ కార్యకర్తలు నాళ్ల ఆదినారాయణ (చిన్ని), గంగు సుదర్శనరావులు అన్నారు. బుధవారం కురుడు పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టభద్రులను ఓటర్లు కలిసి ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య, ఉద్యోగుల సమస్య తదితర సమస్యలున్నాయని వారన్నారు. చిన్ని ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రచారంలో టిఎన్‌టియుసి టెక్కలి నియోజకవర్గం అధ్యక్షుడు జి.నర్సింగరావు, బోర అప్పారావు, మెండ వీరాస్వామి, తదితరులు ఉన్నారు.

## అట్రాసిటి కేసులోని నిందితునికి రిమాండ్‌కు తరలింపు

కోటబొమ్మాళి, మార్చి 8 ప్రభాతవార్త

మండలంలోని దంత గ్రామంలో గత నెల 28న జరిగిన ఘర్షణలో బొమ్మాళి శివ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అదే గ్రామానికి చెందిన సూరపు గోవిందరావును బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై ఎస్.కె.మహమ్మద్ అలీ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం గత నెల 28న గ్రామంలో బొమ్మాళి శివను కులం పేరుతో దూషించి దాడికి పాల్పడ్డాడని దీనిపై శివ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కాశీబుగ్గ డిఎస్పీ శివరామరెడ్డి, టెక్కలి సిఐ సూర్యచంద్రమౌళిలు దర్యాప్తు నిర్వహించారు. నిందితుడు గోవిందరావును అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు ఆయన తెలిపారు.

# శ్రీకాకుళం వార్త



## అసంఘటిత రంగాలకు సమాన వేతనం

జలుమూరు/శ్రీకాకుళం, మార్చి 8 ప్రభాతవార్త



జిల్లా కేంద్రంలో ఏడు రోడ్ల జంక్షన్ నుంచి డైమాండ్ పార్కు వరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలు భారీ ర్యాలీ నినాదాలతో వెళ్లారు. డైమాండ్‌పార్కు వద్ద సిఐటియు నాయకులు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర నాయకులు నాగమణి, ధనలక్ష్మి, వాగ్దేవి, దమయంతి, స్వర్ణకుమారి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున ఒక్క రోజు గౌరవించినంత మాత్రాన ఒరిగేది ఏముందని అన్నారు. మహిళలు పట్ల నిత్యం గౌరవింపదగినప్పుడే నిజమైన మహిళా దినోత్సవంగా భావించవచ్చని తెలిపారు. ఉద్యోగులు తీవ్ర ఒత్తిళ్లలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల పట్ల అత్యాచారాలు ఎక్కువ అవుతున్నాయని వాటిని నిర్మూలించే బాధ్యతలు లేకుండా ప్రభుత్వాలు ఏమిచేస్తున్నట్లు ప్రశ్నించారు. ముఖ్యంగా అసంఘటిత రంగాలకు పని గంటలకు తగిన వేతనాలు ఇవ్వాలని యుటిఎఫ్ సహాయ అధ్యక్షురాలు ధనలక్ష్మి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా యుటిఎఫ్ కార్యదర్శులు వసుంధర, శారద, మహాలక్ష్మి, లక్ష్మి ఉపాధ్యాయినిలు, ఆశావర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, కార్మిక సంఘాలు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా ఎంఎంఎస్‌లో న్యాయవిజ్ఞానసదస్సు

కొత్తూరు, మార్చి 8 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ అమరావతి మరియు న్యాయసేవాధికార సంస్థ శ్రీకాకుళం వారి ఆదేశాల మేరకు ఎస్.మణి జూనియర్ సివిల్ జడ్జి, ఆమదాలవలస, ఇన్‌చార్జ్ చైర్‌పర్సన్, మండల న్యాయసేవా సంఘం, కొత్తూరు వారి ఆదేశాల మేరకు మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక మండల మహిళా సమాఖ్యలో న్యాయవిజ్ఞాన సదస్సును ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు బార్ అసోసియేషన్ అధ్యక్షులు అప్పారావు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మమిళలకుజరిగే అఘయిత్యాలు గూర్చి వివరించారు. అలాగే వాటిని ఏ విధంగా పరిష్కరించుకోవాలో మహిళలకు తెలియపరిచారు. వీటితోపాటు వరకట్న వేధింపులు నివారణ, భ్రూణహత్యల నివారణ, గృహహింస నిరోధకచట్టం, తదితర అంశాలతో పాటు మహిళలు మనోవర్తి ఎలా పొందాలోకూడా తెలియజేశారు. ముఖ్యంగా చిన్నపిల్లలు పట్ల జరుగుతున్న లైంగిక వేధింపుల చట్టం, మహిళల హక్కులు, బాధ్యతలు మరియు విధులు, బాల్య వివాహ నిరోధకచట్టం మరియు వివిధ రకాల చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో న్యాయవాదులు రాడ రాజు, సిహెచ్.రవికుమార్, సిహెచ్.ప్రసాద్‌లతోపాటు ఐకెపి ఎపిఎం తర్లి త్రినాధమ్మ మరియు మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రవ్వల జయమ్మ, ఉపాధ్యక్షులు గోర్జన సుదిష్ణ, కోశాధికారి బూరాడ గౌతమి, సిబ్బంది, స్వయంసహాయక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మహాన్నప్రసాదానికి నిత్యావసర సరుకులు వితరణ

కొత్తూరు, మార్చి 8 ప్రభాతవార్త



కొత్తూరు మండలంలోని వంశధార నిర్వాసిత గ్రామమైన గూనభద్ర ఆర్అండ్ఆర్ కాలనీలో జరుగుతున్న శ్రీశ్రీశ్రీ వనమహాలక్ష్మి సమేత లక్ష్మీనారాయణస్వామి దేవాలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో గురువారం జరిగే మహాన్న సంతర్పణ కోసం దిమిలి మరియు విస్తలి గ్రామస్తులుఆయా గ్రామాలకు చెందిన ఆడపడుచులు అందరూ కలిసి బియ్యం, చింతపండు, నూనెడబ్బాలు, పెరుగు మరియు వాటర్ గ్లాసులు కలిపి సుమారు లక్ష రూపాయలు విలువ చేసే ఆహార సామాన్లు ఆలయ కమిటీకి అందజేసినట్లు గూనభద్ర ఆర్అండ్ఆర్ కాలనీ సర్పంచ్ పెదకోట సాధుబాబు మరియు ఆలయ కమిటీ సభ్యులు స్థానిక విలేకర్లకు తెలిపారు. మహాన్న ప్రసాద వితరణకు సహకరించిన ప్రతి ఒక్కరికీ శ్రీవన మహాలక్ష్మిదేవి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆకాంక్షించారు.

## మండలంలో పలు పరామర్శ కార్యక్రమాల్లో పాల్గొన్న వైస్‌ఎంపీపీ 'లోతుగెడ్డ'

కొత్తూరు, మార్చి 8 ప్రభాతవార్త



కొత్తూరు మండలంలోని పలు పరామర్శ కార్యక్రమాల్లో కొత్తూరు వైస్ ఎంపీపీ పాతపట్నం నియోజకవర్గం నేత లోతుగెడ్డ తులసి వరప్రసాదరావు బుధవారం ముమ్మరంగా పాల్గొన్నారు. ప్రధానంగా జోగిపాడు గ్రామంలో లుకలాపు హరిదాసు ఇటీవల ఆకస్మికంగా మరణించిన కారణంగా అతని కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే గూనభద్ర ఆర్అండ్ఆర్ నిర్వాసిత గ్రామంలో తులసి వరప్రసాదరావు అభిమాని రేగాన తిరుపతిరావు రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఈ మేరకు ఆయన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెల్పడమే కాకుండా వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. వీరితో పాటు కొత్తూరు గ్రామంలో సన్నిబోయిన చంద్రరావు, వైశ్యరాజు ధర్మరాజు, బూరగాపు సింహాచలం భార్య రమణమ్మలు పలు ఆరోగ్య సమస్యలతో బాధ పడుతూ ఇటీవల మరణించిన కారణంగా వారి కుటుంబ సభ్యులను లోతుగెడ్డ కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెల్పడం విశేషం. అనంతరం కర్లెమ్మ పంచాయతీలోని అయ్యప్పస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు జరిపి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమాల్లో లోతుగెడ్డ వెంట కర్లెమ్మ మాజీ సర్పంచ్ పడాల వెంకటకృష్ణతో పాటు లోతుగెడ్డ అనుచరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


## నేడు మెడికవర్ హాస్పిటల్ కిడ్నీవ్యాధులపై అవగాహన

శ్రీకాకుళం, మార్చి 8 ప్రభాతవార్త

శ్రీకాకుళం మెడికవర్ హాస్పిటల్స్‌లో ఈ నెల 9వ తేదీ ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా గురువారం ఉదయం 10 గంటలకు కిడ్నీ వ్యాధులు, డయాలసిస్, కిడ్నీ మార్పిడి వంటి వాటిపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులతో పాటు ప్రతి ఒక్కరు పాల్గొనాలని ఆర్ఎస్‌విపి శ్రావణ్ కోరారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

ఇచ్ఛాపురం, మార్చి 8 ప్రభాతవార్త



స్థానిక ఆర్‌జె ఫంక్షన్ హాలులో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్, మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్‌లు లాబాల స్వర్ణమణి, ఉలాల భారతిదివ్యలను ఘనంగా సన్మానించారు. మహిళలకు 50శాతం రిజర్వేషన్, దిశా చట్టం వంటి కార్యక్రమంలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేపట్టారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, సోంపేట ఎంపీపీ నిమ్మన దాసు, ఉప్పాడ రాజారెడ్డి, చాట్ల తులసీదాస్‌రెడ్డి, సాలిన ఢిల్లీ, ఆశి పురుషోత్తం, తాడి ఆదిరెడ్డి, చిట్టిబాబు, ప్రదీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఆనందాల హోలీ వేడుకలు

ఇచ్ఛాపురం, మార్చి 8 ప్రభాతవార్త

రంగులతో నిండిన ఆనందాల హోలీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. గడచిన 3 సంవత్సరాలు కరోనా భయంతో హోలీ వేడుకలకు దూరంగా ఉన్నారు. ఈ ఏడాది ఆనందోత్సవాల మధ్య హోలీ వేడుకలు నిర్వహించుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ సంబరాలు నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి ఇంట హోలీ వేడుకలు జరిగాయి. బెల్లుపడ కాలనీ డోలమండపంపై డోలోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

### స్వేచ్ఛావతి అమ్మవారి సంబరాల శుభరాటకు వేళాయె

ఇచ్ఛాపురం, మార్చి 8 ప్రభాతవార్త



గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి సంబరాలకు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ఏప్రిల్ 15 నుంచి మే 15 వరకు నెలరోజుల పాటు సంబరాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ముందస్తుగా ఈ నెల 27న శుభరాట ఆవిష్కరించనున్నారు. అమ్మవారి చెల్లిగా భావించే ఉప్పలవీధిలో శుభరాట ఆవిష్కరణ నిర్వహిస్తారు. ఒకప్పటి సురంగి రాజుల సంస్థానాధీశులు, ఇలవేల్పు కురాసిని అమ్మవారు ఒరిస్సాలో 42 కిలోమీటర్ల దూరంలో కడియాగూడ బగలట్టి డ్యాం సమీపంలో తురుబడి అనే గ్రామంలో దేవాలయం ఉంది. కురాసిని అమ్మవారు కొలువుతీరిన ప్రాంతానికి ఆనుకుని ఉన్న అటవీ ప్రాంతం పశ్చిమ కనుమల్లో ముందుగా పూజ చేసిన పొడవాటి ఎదురు కర్రను శుభరాటగా వినియోగిస్తారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం అమ్మవారికి చీర, సారె సమర్పించి అక్కడ నుంచి ఎదురుకర్రను తీసుకువచ్చి సురంగిరాజా కోటలో భద్రపరుస్తారు. శుభరాట జరిగే రోజు కోట నుంచి ఉప్పలవీధి వరకు భారీ ఊరేగింపుతో తీసుకు వస్తారు. 2001 సంబరాల్లో సురంగిరాజా వారసులు రాజా ఉదయ్‌చంద్రదేవ్ శుభరాట తీసుకు వచ్చారు. 2013లో దేవ్ సోదరి నీలగిరి సంస్థానం రాణి మనోమంజిరిదేవి, మంజులదేవి షరాఫ్‌లు సంబరాల్లో శుభరాట ఆవిష్కరించారు. ఈ ఏడాది మనోమంజిరిదేవి శుభరాటను అందించేందుకు సమాచారం ఇచ్చారు.


అహ్మదాబాద్ స్టేడియంలో క్రీడావస్తువులను పరిశీలిస్తున్న ప్రధాని మోదీ, ఆస్ట్రేలియా ప్రధాని ఆల్బనీస్


భారతజట్టు క్రీడాకారులకు అభినందనలు తెలియజేస్తున్న ప్రధాని మోదీ

# తొలిరోజు ఆసీస్‌దే హవా

## నాలుగు వికెట్ల నష్టానికి 255 పరుగులు

### భారత్ బౌలర్లను పరుగులు పెట్టించిన ఆసీస్ బ్యాటర్లు




**అహ్మదాబాద్:** భారత్, ఆస్ట్రేలియాల మధ్య అహ్మదాబాద్ వేదికగా గురువారం ప్రారంభించిన నాలుగో టెస్టులో మొదటిరోజు ఆట ముగిసింది. మ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌చేస్తున్న ఆస్ట్రేలియా జట్టు ఆటముగిసేసమయానికి తొలి ఇన్నింగ్స్‌లో నాలుగువికెట్ల నష్టానికి 255 పరుగులు చేసింది. క్రీజులు ఉస్మాన్ ఖవాజా 251 బంతుల్లో 15 ఫోర్లతో 104 పరుగులుచేసి సెంచరీ నమోదుచేసాడు. అలాగే కామెరూన్‌గ్రీన్ 49 పరుగులుచేసాడు. 64 బంతుల్లో ఎనిమిది ఫోర్లుకూడా సాధించాడు. భారత బౌలర్లలో ఈరోజు మహ్మద్‌షమీ రెండు వికెట్లు తీయగా అశ్విన్ జడేజా చెరో వికెట్‌తీసారు. తొలిమూడు టెస్టుల్నీ స్పిన్‌కి అనుకూలించే ట్రాక్స్‌పై ఆడించిన భారత క్రికెట్ నియంత్రణ మండలి నాలుగోటెస్టును మాత్రం బ్యాటింగ్‌కి అనుకూలించే పిచ్‌పై ఆడిస్తోంది. దాంతో తొలిరోజు వికెట్లు తీసేందుకు భారత బౌలర్లు శ్రమించాల్సివచ్చింది. స్పిన్నర్లకి పిచ్‌నుంచి ఏమాత్రం సహకారం రాలేదు. దాంతో ఓపెనర్ ట్రావిస్ హెడ్ 32 పరుగులుచేసాడు. 44 బంతుల్లోనే ఏడు ఫోర్లుచేసి బ్యాట్ ఝుళిపించాడు. మార్కస్ లబుషేన్ 20బంతుల్లో మూడు మాత్రమే పరుగులుచేసి విఫలం అయ్యాడు.
ఇక కెప్టెన్ స్టీవ్‌స్మిత్ 125 బంతుల్లో మూడుఫోర్లతో 38 పరుగులుచేసి చాలా సేపు క్రీజులో ఉన్నా మెరుగైన స్కోరు అందించలేకపోయాడు. పీటర్ హ్యాండ్స్‌కబ్ 27 బంతుల్లో మూడు ఫోర్లతో 17 పరుగులుచేసి దూకుడుగా ఆడే ప్రయత్నంలో వికెట్ కోల్పోయాడు. ఈ నాలుగు వికెట్లుకూడా భారత్‌కి అంత సులువుగా ఏమీరాలేదు. ఒకానొక దశలో 40 ఓవర్లపాటు భారత్ కనీసం ఒక్క వికెట్‌కూడా తీయలేకపోయింది. ఇపుడు క్రీజులో ఉన్న ఖవాజా కామెరూన్‌గ్రీన్‌జోడీ కూడా ఐదో వికెట్‌కి అజేయంగా 116 బంతుల్లో 85 పరుగులు భాగస్వామ్యంతో కొనసాగుతోంది. ఈ జంట చివరి సెషన్‌లో 20 ఓవర్లపాటు వికెట్ ఇవ్వకుండా భారత్ బౌలర్లని ఎదుర్కొంది. తొలిమూడు టెస్టు మ్యాచ్‌లు రెండున్న రోజుల్లోనే ముగియగా ఇండోర్ పిచ్‌కి ఐసిసి పూర్‌రేటింగ్ ఇచ్చి మూడు డీమెరిట్ పాయింట్లు కేటాయించింది. దాంతో నాలుగోటెస్టు నాలుగైదురోజులు జరిగేలా పిచ్‌ని రూపొందించినట్లు తెలుస్తోంది.



## ఇషాన్‌ను కొట్టబోయిన రోహిత్!

**అహ్మదాబాద్:** టీమిండియా కెప్టెన్ ఆసీస్‌తో జరిగిన నాలుగో టెస్టులో కొంత సహనం కోల్పోయాడు. నాలుగో టెస్టులో భారత్ బౌలర్లు ఎక్కువ వికెట్లు తీయలేకపోయారు. దాంతో తీవ్ర అసహనంలో ఉన్న రోహిత్ శర్మ మ్యాచ్‌లో వాటర్‌బాయ్‌గా పనిచేస్తున్న యంగ్ వికెట్‌కీపర్ ఇషాన్‌కిషన్‌ని కోపంతో కొట్టబోయాడు. కానీ వేగంగా స్పందించిన ఇషాన్ దెబ్బనుంచి తప్పించుకున్నాడు. ఇంతకీ ఆతడు చేసిన తప్పిదం ఏంటంటే వాటర్‌బాటిల్‌ని చేజార్చడం. మ్యాచ్ ఇన్నింగ్స్ 60వ ఓవర్ ముగిసిన తర్వాత ఇషాన్‌కిషన్ ప్లేయర్లకోసం వాటర్ బాటిల్స్‌ని మైదానంలోకి తెచ్చాడు. ఈ క్రమంలో ఒక బాటిల్‌ని తీసుకున్న రోహిత్ నీళ్లు తాగుతుండగా మరో బాటిల్‌ని స్లిప్‌లోని ఫీల్డర్లకి తీసుకెళ్లి ఇషాన్ ఇచ్చాడు. ఆ వెంటనే స్లిప్‌లోని ఫీల్డర్లనుంచి బాటిల్‌ను కలెక్ట్ చేసుకున్న ఇషాన్ వేగంగా పరుగుత్తుతూ రోహిత్‌ను సమీపించాడు. అది గమనించిన రోహిత్ వాటర్ తాగేసి టర్న్ తీసుకుంటూనే ఇషాన్‌కి బాటిల్ ఇవ్వబోయాడు. కానీ ఇషాన్‌మాత్రం వేగంలో ఆ బాటిల్‌ను పట్టుకోలేకపోయాడు. దాంతో బాటిల్ కిందపడిపోగా మళ్లీ వెనక్కివచ్చిన ఇషాన్ అందుకోబోతే రోహిత్ ఆతడిని కొట్టేందకు చేయి ఎత్తాడు. అదిగమనించిన ఇషాన్ వేగంగా తప్పించుకుని అక్కడినుంచి పరుగెత్తాడు. గతంలోకూడా యంగ్‌పేసర్ అర్షదీప్‌సింగ్ పట్ల దురుసగా ప్రవర్తించాడు. సీనియర్లు దినేశ్‌కార్తీక్, భువనేశ్వర్‌కుమార్‌తోనూ రూడ్‌గా వ్యవహరించడాన్న విమర్శలున్నాయి. నాలుగు టెస్టుల సిరీస్‌కి ఇషాన్‌కిషన్ వికెట్‌కీపర్‌గా ఎంపికయ్యాడు. కానీ నాలుగు మ్యాచ్‌ల్లోను తెలుగు క్రికెటర్ కెఎస్‌భరత్‌కి కీపర్‌గా రోహిత్ ఛాన్స్ ఇచ్చాడు. దాంతో ఇషాన్ రిజర్వు బెంచ్‌కే పరిమితంఅయ్యాడు.

## క్రీజులో చాక్లెట్ తింటూ కోహ్లీ రిలాక్స్



**అహ్మదాబాద్:** భారత్‌మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తూ ఎనర్జీకోసం ప్రొటీన్‌బార్ చాక్లెట్ తినడం అందరినీ ఆశ్చర్య పరిచింది. నాలుగోటెస్టులో టాస్‌గెలిచిన ఆస్ట్రేలియా బ్యాటింగ్ చేస్తోంది. సికండ్ స్లిప్‌లో ఫీల్డింగ్‌చేస్తూ కనిపించిన విరాట్‌కోహ్లీ ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్‌మార్కస్ లబుషేన్ స్ట్రైక్‌తీసుకుంటున్న సమయంలో నింపాదిగా చాక్లెట్ తింటూ కనిపించాడు. ఈ విడియో సోషల్‌మీడియాలో వైరల్ అయింది. కోహ్లీ తన కెప్టెన్సీలో మైదానంలో చాలా ఏకాగ్రతతో ఉంటాడు. కానీ కెప్టెన్సీనుంచి తొలిగిన తర్వాతగ్రౌండ్‌లో చాలారిలాక్స్‌గా కనిపిస్తున్నాడు. గతవారం ఇండోర్ వేదికగా ముగిసిన మూడో టెస్టులో ఆసీస్ వికెట్లు పడకపో వడంతో భారత్ ఆటగాళ్లు తీవ్ర నిరాశలో ఉన్నపుడు విరాట్‌కోహ్లీ హుషారుగా స్లిప్‌లో డాన్స్‌చేస్తూ కనిపించాడు. ఈరోజు చాక్లెట్ తింటూ కనిపించాడు. విరాట్‌పక్కనే ఫీల్డింగ్‌చేస్తున్న శ్రేయాస్ అయ్యర్ తనకు సగం ఇవ్వాలనికోరాడు. దాంతో బౌలర్ మహ్మద్‌షమీ ఒక బంతిని విసిరి నెక్ట్స్‌బంతిని విసి రేందుకు రనప్‌కోసం వెళుతున్న సమయంలో ఆచాక్లెట్‌ని తన ప్యాకెట్‌నుంచి బయటికి తీసిన కోహ్లీ శ్రేయాస్ అయ్యర్‌కి విసిరాడు. స్లిప్‌లో రెప్పపాటులో దూసుకొచ్చే బంతుల్ని క్యాచ్‌గా పట్టుకోవాలంటే పీల్డింగ్ ప్లేయర్లు ఏకాగ్రతతోఉండాలి. అలాంటిది రిలాక్స్‌డ్‌గా కనిపించడం అందరినీ ఆశ్చర్యపరిచింది.



## ఇంగ్లండ్‌జట్టుకు తొలి టి20లో బంగ్లా షాక్

### ఆరువికెట్ల తేడాతో తొలి మ్యాచ్‌లో విజయం

**ఛట్టోగ్రామ్:** టి20 క్రికెట్ ఛాంపియన్ ఇంగ్లండ్ జట్టుకు బంగ్లాదేశ్ గట్టిషాక్ ఇచ్చింది. గురువారం జరిగిన తొలిటి20 మ్యాచ్‌లో బంగ్లాదేశ్ ఆరువికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. 51 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడిన నజ్మల్ హోసేన్‌షాంటోకు ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఈ విజయంతో బంగ్లాదేశ్‌మూడు మ్యాచ్‌ల టి20 సిరీస్‌లో 1:0తో ఆధిక్యంలోనిలిచింది. తొలుత బ్యాటింగ్‌చేసిన ఇంగ్లండ్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 156 పరుగులుచేసింది. కెప్టెన్ జోస్ బట్లర్ 42 బంతుల్లో 64 పరుగులుచేసాడు. నాలుగుఫోర్లు, నాలుగు సిక్సులు కూడా ఆడాడు. ఫిలిప్ సాల్ట్ 35 బంతుల్లో 39 పరుగులుచేసాడు. కాగా జట్టుబలోని మిగిలిన బ్యాటర్లు అంతగా రాణించలేదు. బంగ్లా బౌలర్లలో హసన్ మహ్మద్ రెండు వికెట్లు, షకీబ్, నసూమ్, తస్కిన్ అహ్మద్, ముస్తాఫిజుర్‌లు తలా ఒక వికెట్‌తీసారు. తర్వాత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 18 ఓవర్లలో లక్ష్యాన్ని ఛేదించింది. నజ్మల్ హోసెన్ షాంటో 30 బంతుల్లో 51 పరుగులుచేసాడు. అర్థసెంచరీ బోణీచేస్తే తౌహిద్ హృదోయ్ 24 పరుగులుచేసాడు. ఇరుజట్లమధ్య రెండో టి20 మ్యాచ్ 12వ తేదీ ఆదివారం ఢాకాలో జరుగుతుంది.

# వాణిజ్యం

## గడువు ముందే అప్పులు చెల్లిస్తున్న అదానీ



**ముంబై, మార్చి 9:** భారత కుబేరుడు గౌతమ్ అదానీ ప్రకటించినట్లుగానే తన వ్యాపార కార్యకలాపాలను వేగంగా ముందుకు తీసుకెళ్తున్నారు. తనపై నమ్మకం పెట్టుకున్న ఇన్వెస్టర్ల కోసం, వారిలో భయాలను తొలగించి నమ్మకాన్ని నింపేందుకు చర్యలు చేపట్టారు. అదానీ గ్రూప్ గురువారం చెల్లించాల్సిన రూ.4వేల కోట్ల బ్రిడ్జ్ లోన్‌ను తిగి చెల్లించింది. ఈ విషయంపై అవగాహన ఉన్న వ్యక్తులు వెల్లడించినదాని ప్రకారం అదానీ గ్రూప్ తన వ్యాపారాల ఆర్థిక ఆరోగ్యంపై విశ్వాసాన్ని తిరిగి పునరుద్ధరించేందుకు కృషి చేస్తోంది. ఇటీవలి కాలంలో రుణాలను వేగంగా చెల్లించడం ద్వారా ఇన్వెస్టర్లకు భరోసాను కల్పిస్తోంది. హిండెన్ బర్గ్ నివేదికను అనుసరించి కొన్ని బ్యాంకులు రుణాన్ని రీఫైనాన్స్ చేయడంలో వెనుకంజ వేసినట్లు బ్లూమ్‌బర్గ్ నివేదిక వెల్లడించిన విషయం విదితమే. అయితే బిలియనీర్ గౌతమ్ అదానీ నేతృత్వంలోని సామ్రాజ్యం దాదాపు రూ.16 వేల కోట్ల షేర్ బ్యాక్డ్ లోన్‌లను గడువు కంటే ముందుగా చెల్లించింది. దీనికితోడు సకాలంలో బాండ్ రీపేమెంట్స్ కూడా చేసింది. ఈ తరుణంలో జిక్యూజి పార్టనర్స్‌కు చెందిన స్టార్ ఇన్వెస్టర్ రాజీవ్ జైన్ వివిధ అదానీ గ్రూప్ కంపెనీల్లో మొత్తంగా రూ.15వేల కోట్ల పెట్టుబడి పెట్టనున్నట్లు ప్రకటించారు. ఈ పెట్టుబడితో మార్కెట్లో స్టాక్స్ కుదుటపడ్డాయి. ఇన్వెస్టర్లలో నమ్మకాన్ని నింపటంలో గౌతమ్ అదానీ విజయవంతం అయినట్లు కనిపిస్తోంది. దీంతో కంపెనీల మార్కెట్ విలువ కూడా తిరిగి పుంజుకుంటున్నాయి. గ్లోబల్ బ్యాంకులు అదానీకి గత సంవత్సరం హోల్సిమ్ లిమిటెడ్ సిమెంట్ ఆస్తుల కొనుగోలు కోసం రూ.36వేల కోట్లు అప్పుగా ఇచ్చింది.

## వన్నె తగ్గిన బులియన్ మార్కెట్



**ముంబై, మార్చి 9:** బులియన్ ఇటీవల భారీగా పెరిగిన బంగారం, వెండి ధరలు క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయి. తాజాగా బంగారం, వెండి ధరలు భారీగా తగ్గాయి. గురువారం ఉదయం వరకు నమోదైన ధరల ప్రకారం, దేశంలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.650 మేర తగ్గి, రూ.51వేలకు చేరింది. 24 క్యారెట్ల బంగారం ధరలు రూ.720 మేర తగ్గి రూ.55,630కి చేరింది. మార్కెట్లో కిలో వెండి ధర 65,550 రూపాయలుగా కొనసాగుతోంది. న్యూఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.51,150, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.55,780గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.51,000, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.55,630గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.51,620గా ఉంది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.56,320 గా ఉంది. కోల్‌కతాలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.51,000, 24 క్యారెట్లు 10 గ్రాముల బంగారం ధర రూ.55,630గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.51,050, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.55,680గా ఉంది. కేరళలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.51వేలుగా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.56,320గా ఉంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.51వేలుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.55,630 గా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.51వేలుగా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.55,630గా ఉంది. విశాఖపట్నంలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.51వేలుగా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.55,630గా ఉంది. ఢిల్లీలో కిలో వెండి ధర రూ.65,550లుగా ఉండగా, ముంబైలో కిలో వెండి ధర రూ.65,550గా, చెన్నైలో కిలోవెండి ధర రూ.67,500లుగా, బెంగళూరులో రూ.67,500లుగా, కేరళలో రూ.67,500 లుగా, కోల్‌కతాలో 65,550గా, హైదరాబాద్‌లో కిలో వెండి ధర 67,500 రూపాయలుగా, విజయవాడలో రూ.67,500లుగా, విశాఖపట్నంలో రూ.67,500లుగా ఉంది.

## రాత్రికిరాత్రే చైనా బిలియనీర్లు అదృశ్యం

**చైనా, మార్చి 9:** ఇటీవలి కాలంలో చైనా బిలియనీర్లు అకస్మాత్తుగా కనుమరుగవుతున్నారు. జీ జిన్ పింగ్ చైనా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత రాత్రికి రాత్రే వ్యాపారవేత్తలు కనిపించకుండపోవడం సర్వసాధారణమైంది. చైనా ప్రభుత్వం చేస్తున్న పనులను ప్రశ్నించే వారు పత్తా లేకుండా పోతున్నారు. వీరిలో చాలామంది జైలుకు వెళ్లడం లేదా దేశంనుంచి బహిష్కరణకు గురవుతున్నట్లు తెలుస్తోంది. అలా చైనాలో వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు, జర్నలిస్టులు లక్షల సంఖ్యలోకనుమగురయ్యారు. ఇ-కామర్స్ వ్యాపారంతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు. అలీబాబా వ్యవస్థాపకుడు జాక్ మా. 2018



లో చైనాపాలకులు ఆగ్రహానికి గురైనప్పటి నుంచి జాక్ మా పెద్దగా కనిపించడంలేదు. దీనికి ముందు కూడా హఠాత్తుగా కనిపించకుండా పోయిన వారి లిస్ట్ చాలా పెద్దదే. అయితే ఇప్పుడు తాజాగా బడా ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్ అదృశ్యం కలవరాన్ని కలిగిస్తోంది. 52యేళ్ల బావో ఫ్యాన్ చైనాలోని అతిపెద్ద పెట్టుబడి బ్యాంకర్లలో ఒకరు. 52యేళ్ల బావో రైన్నా హాంకాంగ్ కంపెనీకి యజమాని. ఆయన గత కొన్ని రోజులుగా కనిపించక పోవడంతో ఆ విషయాన్ని సంస్థ స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు తెలియచేసింది. అనేక ప్రయత్నాల తర్వాత కూడా ఆయనను చేరుకోలేకపోయామంటూ వెల్లడించింది. అయితే ఈవార్తల నేపథ్యంలో కంపెనీ షేర్లు దాదాపు 50శాతం వరకు కుప్పకూలాయి. అవినీతి నిరోధక విచారణ జరుగుతున్న నేపథ్యంలో బావో కనిపించకుండాపోవడం చర్చనీయాంశంగా మారింది. చైనా ప్రభుత్వాన్ని విమర్శించే వారెవరైనా అదృశ్యమవుతారు. గత సంఘటనలను పరిశీలిస్తే, రెన్ జికియాంగ్ చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌ను విమర్శించారు. కొన్ని రోజుల తర్వాత రన్ అదృశ్యమయ్యాడు. ఆ తర్వాత అతనికి 18 యేళ్ల జైలు శిక్ష పడింది. 2015లో గ్రూప్ ఫోసన్ ఇంటర్నేషనల్ చైర్మన్ గువో గ్వాంగ్‌చాంగ్ కూడా అదృశ్యమయ్యారు. అతన్ని చైనా వారెన్ బఫెట్ అని పిలిచేవారు. అలాగే జాక్ మా చైనా ప్రభుత్వాన్ని బహిరంగంగా విమర్శించడంతో అతను కూడా అదృశ్యమయ్యాడు.

## భారత్‌లో అమ్మకాలపై ఆపిల్ ఫోకస్

**వాషింగ్టన్, మార్చి 9:** భారత దేశంలో తమ ఉనికిని నిరంతరం విస్తరించుకోవడంలో భాగంగా ఆపిల్ కంపెనీ తమ నాయకత్వ నిర్మాణాన్ని పునర్వ్యవస్థీకరిస్తున్నట్లు తెలిపింది. కేవలం మార్కెట్ కోసం మాత్రమే కాకుండా దేశంలో తమ ఉత్పత్తులను తయారు చేయడానికి, అభివృద్ధి చేయడానికి కంపెనీ తగిన సన్నాహాలు సిద్ధం చేసుకుంటోంది. బ్లూమ్‌బెర్గ్ నివేదికల ప్రకారం, మాజీ ఉపాధ్యక్షుడు హ్యూగ్స్ అస్సేమాన్ పదవీ విరమణ తర్వాత ఇండియా, యూరప్, ఆఫ్రికా వంటి దేశాలలో ఈ మార్పు వచ్చింది. అస్సేమాన్‌స్థానంలో భారత అధినేత ఆశిష్ చౌదరి బాధ్యతలు స్వీకరించనున్నారు. ఆశిష్ చౌదరి ఆపిల్ ఉత్పత్తుల విక్రయాల అధిపతి మైఖేల్ ఫెంగర్‌కు రిపోర్ట్ చేస్తారు. వాస్తవానికి ప్రపంచ వ్యాప్తంగా ఆపిల్ విక్రయాలకు బాధ్యత వహించే ఇద్దరు వ్యక్తులలో మైఖేల్ ఫెంగర్ ఒకరు. అయితే ఈయన డాగ్ బెక్‌తో కలిసి నేరుగా టిమ్ కుక్‌కి రిపోర్ట్ చేస్తాడు. ప్రపంచ దేశాల్లో ఆపిల్‌కు భారత్ ముఖ్యమైన మార్కెట్. కంపెనీ ఇండియా నుంచి ప్రతి సంవత్సరం మంచి ఆదాయాన్ని గడిస్తోంది. ఆపిల్ కంపెనీ మరిన్ని అమ్మకాలను పొందడానికి ఈ సంవత్సరం చివరి నాటికి మొదటి రిటైల్ అవుట్‌లెట్‌లను ప్రారంభించాలని యోచిస్తోంది. భారతపర్యటన సందర్భంగా టిమ్‌కుక్ దేశం ప్రాధాన్యతను గురించి ప్రస్తావించారు. ఆపిల్ కంపెనీకి ఫాక్స్‌కాన్, పెగాట్రాన్, విస్ట్రాన్ వంటి మూడు ముఖ్యమైన సరఫరాదారులు ఉన్నారు.



## పాక్‌కు హోండా గుడ్‌బై

**న్యూఢిల్లీ, మార్చి 9:** తీవ్ర ఆర్థిక, ఆహార సంక్షోభంతో అల్లాడుతున్న పాకిస్థాన్‌కు మరోషాక్ తగిలింది. సరఫరాగొలుసులో తీవ్ర అంతరాయం ఏర్పడిందని పేర్కొంటూ మరో కార్ల తయారీ సంస్థ హోండా తన ప్లాంట్‌ను మూసివేస్తున్నట్లు ప్రకటించింది. ఇప్పటికే ప్రముఖ కంపెనీలు పాక్‌కు గుడ్‌బై చెబుతుండగా, ఈ జాబితాలో తాజాగా ఆటోమొబైల్ దిగ్గజం హోండా కూడా చేరింది. ప్రస్తుతం పాక్‌లోని హోండా అట్లాస్ కార్స్ పేరుతో కార్లను అసెంబుల్ చేస్తోంది. దేశంలోని ప్రస్తుత ఆర్థిక పరిస్థితులే మూసి వేతకు కారణమని ప్రకటించింది. పాక్ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ఉత్పత్తిని కొనసాగించలేని కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు అక్కడి స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు అందించిన సమాచారంలో కంపెనీ తెలిపింది. ప్రభుత్వం పూర్తి నాక్-డౌన్ కిట్ల దిగుమతి కోసం లెటర్ ఆఫ్ క్రెడిట్ నిషేధం, ముడిసరుకు, విదేశీ చెల్లింపుల స్తంభన లాంటి చర్యలతో సరఫరాగొలుసు తీవ్రంగా దెబ్బతిందని కంపెనీ తెలిపింది. కాగా అధిక ద్రవ్యోల్బణం, పాక్ కరెన్సీ క్షీణత, దిగుమతులపై ఎక్కువగా ఆధార పడిన పాకిస్థాన్ ఆటో పరిశ్రమ సంక్షోభంలో చిక్కుకుందన్న సంగతి తెలిసిందే. వాణిజ్య లోటును నియంత్రించేందుకు సంకీర్ణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దిగుమతుల ఆంక్షలతో ఆటో పరిశ్రమ కూడా దెబ్బ తిన్నదని వ్యాఖ్యానించింది. ఉత్పత్తి కార్యకలాపాలు దెబ్బతినడమే కాకుండా కంపెనీలు తమ సికెడి మోడళ్ల ధరలను కూడా పెంచాయి. ఇది ఇప్పటికే ప్రజల కొనుగోలు శక్తిని ప్రభావితం చేసిందని పేర్కొంది. ఇప్పటికే పాక్‌లోని టయోటా-బ్రాండ్ ఆటోమొబైల్స్‌కు చెందిన సుజుకీ మోటార్ కంపెనీ (పిఎస్‌ఎంసి) ఇండస్‌మోటార్స్ కంపెనీ (ఐఎంసి)అసెంబ్లర్లు తమ ఉత్పత్తి ప్లాంట్లను పూర్తిగా మూసివేస్తున్నట్లు ప్రకటించాయి.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, మార్చి 9:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిసాయి. వడ్డీరేట్ల పెంపుపై అమెరికా ఫెడరల్ రిజర్వ్ చీఫ్ జెరోమ్ పావెల్ చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయ మార్కెట్లను ప్రభావితం చేశాయి. దీంతో అమెరికా సహా ఇతర కేంద్ర బ్యాంకులు మరోసారి వడ్డీరేట్లు పెంచుతాయన్న అంచనాల నేపథ్యంలో మార్కెట్లు నష్టాల్లో ముగిసాయి. ఉదయం సెన్సెక్స్ 60,467 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమై చివరికి 541.81 పాయింట్ల నష్టంతో 59,806.28 పాయింట్ల వద్ద నిలిచింది. అదేవిధంగా నిఫ్టీ కూడా 164.80 పాయింట్లు క్షీణించి 17,589.60 పాయింట్ల వద్ద నిలిచింది. టాటాస్టీల్, ఎల్అండ్‌టి, భారతీఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంకు, ఎన్‌టిపిసి, నెస్లే ఇండియా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు మినహా అన్ని షేర్లు నష్టాల్లో ముగిశాయి. ఎఫ్ఎంసిజి, రియాల్టీ, ఆటో, ఐటి షేర్లలో అమ్మకాలు వెల్లువెత్తగా మెటల్, పవర్ షేర్లలో కొనుగోళ్ల జరిగాయి.

## మెర్సిడెస్ బెంజ్ ధరలు పెంపు

**న్యూఢిల్లీ, మార్చి 9:** ప్రముఖ లగ్జరీకార్ల తయారీ సంస్థ మెర్సిడెస్ బెంజ్ ఇండియా తన కార్ల ధరలను పెంచుతున్నట్లు ప్రకటించింది. వివిధ మోడళ్లపై రూ.2 లక్షల నుంచి రూ.12 లక్షల వరకు పెరుగుదల ఉంటుందని, పెంచిన ధరలు ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తాయని కంపెనీ వెల్లడించింది. పెరుగుతున్న ఇన్‌పుట్ ఖర్చులతో పాటు విదేశీ మారకం ఖరీదైన పరిణామాలను దృష్టిలో పెంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. దాంతో మూడు నెలల వ్యవధిలో మెర్సిడెస్ బెంజ్ తన వాహనాలధరలను పెంచడం ఇది రెండోసారి. కంపెనీ అధికారిక వివరాల ప్రకారం, కంపెనీ మోడళ్ల ఎక్స్‌షోరూమ్ ధరలపై 5శాతం వరకు పెంపు ఉండనుంది. గత కొన్ని నెలల నుంచి యూరో కరెన్సీతో పోలిస్తే భారత రూపాయి మారకం క్షీణిస్తోందని, అందుకే కార్ల ధరలు పెంచాలని నిర్ణయించినట్లు మెర్సిడెస్ బెంజ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒ సంతోష్ అయ్యర్ అన్నారు. ఏప్రిల్ 1 నుంచి మెర్సిడెస్ బెంజ్ ఏ-క్లాస్ లిమోసిన్ ధర రూ.2లక్షలు, జిఎల్ఎ ఎస్‌యువి ధర రూ.7 లక్షల వరకు పెరగనుంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.